ఈనాడు
కృష్ణా
గురువారం 4 జనవరి 2018 16 పేజీలు

మందులోళ్లు.. మాయలోళ్లు

- రెండు జిల్లాల్లో నకిలీ మందులు
- నాసిరకం ఔషధాలతో అనారోగ్యం
- అవగాహనతో గుర్తించే అవకాశం



ఈనాడు - అమరావతి

నాసిరకం మందుల వ్యవహారం రాజధాని జిల్లాల్లో కలకలం సృష్టిస్తోంది. ఇప్పటికి బయటపడినవి కాకుండా ఇంకా ఉన్నాయన్న ఆందోళన వ్యక్తమవుతోంది. చాలా మంది తమ సంపాదనలో 40 శాతం ఆరోగ్యం కోసమే వెచ్చిస్తున్నారు. తాము వాడుతున్నవి అసలువో, నకిలీవో తెలియక సతమతమవుతున్నారు. పర్యవేక్షించాల్సిన ఔషధ నియంత్రణ అధికారులు పట్టించుకోవడం లేదు. తూతూమంత్రంగా దాడులు చేస్తూ చేతులు దులుపుకుంటున్నారు. సంబంధిత కంపెనీలు ఫిర్యాదు చేసే వరకు (మిగతా 2వ పేజీలో)

ముంగిట దారుణం.. మనసుకు గాయం..



తిరువూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గతంలో నిర్మించిన మరుగుదొడ్లు



బాలబాలికలకు వేర్వేరుగా మరుగుదొడ్లు, మూత్రశాలలు ఏర్పాటు చేయాలి. పది మంది విద్యార్థులకు ఒకటి చొప్పున ఉండాలని దేశ అత్యున్నత న్యాయస్థానం జారీ చేసిన మార్గదర్శకాలు సక్రమంగా అమలు కావడంలేదు. ఇప్పటికీ జిల్లాలోని ప్రభుత్వ కళాశాలల్లో మరుగుదొడ్లు, మూత్రశాలల కొరత నేటికీ విద్యార్థులను వేధిస్తూనే ఉంది. పిల్లల అవసరాల మేరకు లేకపోవటంతో అవస్థలు పడుతున్నారు. కొన్ని కళాశాలల్లో అరకొరగా ఉన్నా వీటి నిర్వహణ లోపంతో అలంకారప్రాయంగా దర్శనమిస్తున్నాయి కాలకృత్యాలు తీర్చుకునేందుకు విద్యార్థులు అవస్థలు పడాల్సిన దుస్థితి నెలకొంది.

జిల్లా సమాచారం:
ప్రభుత్వ జూనియర్ కళాశాలలు: 25
విద్యార్థుల సంఖ్య: సుమారు 9 వేలు



కంభంపాడు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మరుగుదొడ్ల పరిసరాల్లో ఏపుగా పెరిగిన పిచ్చిమొక్కలు

ఎ.కొండూరు మండలం కంభంపాడు జూనియర్ కళాశాలలో 156 మంది విద్యార్థులు ఉన్నారు. వీరిలో బాలికలు 48 మంది ఉండగా వీరికి 4 మూత్రశాలలు, 4 మరుగుదొడ్లు ఉన్నాయి. 108 మంది బాలురు ఉన్నారు. వీరు వినియోగించడానికి ఒక్క మూత్రశాల లేదు, మరుగుదొడ్డి లేదు. వీరు మూత్ర విసర్జన కోసం ఆరుబయటకే వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. తాజాగా కళాశాలల ఆవరణలో సుమారు రూ. 52 లక్షలతో నాలుగు గదులతో నూతన భవన సముదాయంతో పాటు రెండు మూత్రశాలలు, రెండు మరుగుదొడ్లు కూడా నిర్మాణం చేస్తామని సిబ్బంది చెబుతున్నారు. బాలికల కోసం ఉన్న మరుగుదొడ్ల సమీపంలో పిచ్చి మొక్కలు, ముళ్లపొదలు ఏపుగా పెరిగి ఉన్నాయి. వాటిని వెంటనే తొలగించాల్సి ఉంది.

అరకొరగా మరుగుదొడ్లు.. ❖ ఇంటర్ విద్యార్థుల ఇక్కట్లు

న్యూస్‌టుడే, తిరువూరు,విస్సన్నపేట,గంపలగూడెం,ఎ.కొండూరు

భారత అత్యున్నత న్యాయస్థానం మార్గదర్శకాల నేపథ్యంలో జిల్లాలోని కొన్ని కళాశాలల్లో మూత్రశాలలతో కూడిన మరుగుదొడ్లను బాలబాలికలకు వేర్వేరుగా నిర్మించారు. కొన్నిచోట్ల గుత్తేదార్లు ఏళ్ల తరబడి జాప్యం చేస్తుండటంతో నిర్మాణాలు సాగుతున్నాయి. మరికొన్ని చోట్ల నిర్మాణాలను ప్రారంభించాల్సి ఉంది. నిర్మించిన మరుగుదొడ్లు, మూత్రశాలలను నిత్యం శుభ్రం చేయటానికి పారిశుద్ధ్య కార్మికులు అవసరమనే విషయాన్ని అధికారులు గుర్తించటం లేదు. నిర్మించి చేతులు దులుపుకొంటూ నిర్వహణను విస్మరిస్తున్నారు. వీటిని శుభ్రం చేయించటానికి అధ్యాపకులే ఆర్థిక భారం మోయాల్సి వస్తోంది. నెలకు కనీసం రూ. 1000 నుంచి రూ.2,000 వరకు తమ జేబుల్లో నుంచి ఖర్చు చేయాల్సి వస్తోందని అధ్యాపకులు వాపోతున్నారు. కొన్ని చోట్ల ప్రైవేటు కార్మికులతో వారానికోసారి శుభ్రం చేయిస్తున్నా సమస్య మొదటికొస్తోంది. పాఠశాలల్లో వీటిని శుభ్రం చేయటానికి (మిగతా 2వ పేజీలో)

తిరువూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 115 మంది బాలికలు, 254 మంది బాలురు విద్యనభ్యసిస్తున్నారు. ఇక్కడ బాలబాలికలకు ఇటీవల స్వచ్ఛభారత్‌లో భాగంగా వేర్వేరుగా పది గదులతో కూడిన రెండు మరుగుదొడ్లు నిర్మించారు. దాదాపు రెండేళ్ల క్రితం నిర్మాణం చేపట్టిన ఈ మరుగుదొడ్లు గుత్తేదారు నిర్లక్ష్యం వల్ల ఇటీవల వినియోగంలోకి వచ్చాయి. విద్యార్థుల అవసరాల మేరకు మరికొన్ని నిర్మించాల్సి ఉంది. గతంలో నిర్మించిన నాలుగు మరుగుదొడ్లలో రెండు విద్యార్థులు, రెండు అధ్యాపకులు వినియోగిస్తున్నారు. ప్రైవేటు కార్మికులతో వారానికోసారి వీటిని శుభ్రం చేయిస్తున్నారు. బాలురకు ప్రత్యేకంగా ఉన్న మూత్రశాలలో నీటి వసతి లేకపోవటంతో వినియోగించటం లేదు.

ఎవరి దారి వారిదే...!



- పరువు పోతున్నా పట్టని పాలకులు
- ఇదీ ఈవో, పాలకమండలి తీరు...

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే

ఇంద్రకీలాద్రిపై దుర్గామల్లేశ్వర స్వామి దేవస్థానంలో సాగుతున్న అవినీతితో భక్తుల మనోభావాలు దెబ్బతింటున్నా... పట్టనట్టు వ్యవహరిస్తున్న ఈవో, వైదిక కమిటీ, పాలక మండలి తీరుతో ప్రభుత్వ ప్రతిష్ఠ బజారున పడుతోంది. రాష్ట్రంలో ప్రతిష్ఠాత్మకమైన దుర్గామల్లేశ్వర ఆలయంలో సంబంధం లేని వ్యక్తులు అంతరాలయంలో ప్రవేశించి, అర్ధరాత్రి వేళ పూజలు, అలంకారాలు చేయడం వారి బాధ్యతారాహిత్యాన్ని తేటతెల్లం చేస్తోంది. సాధారణంగా అమ్మవారి ఆలయంలో వేకువ జామున 3 గంటలకు సుప్రభాత సేవతో అమ్మవారికి అలంకరణ పూర్తిచేసిన తర్వాత 4 గంటల నుంచి 5గంటల వరకు నిత్యం ఖడ్గమాల పూజను రుత్వికులు నిర్వహిస్తారు. ఉదయం 5గంటల నుంచి సామాన్య భక్తులను అమ్మవారి దర్శనానికి అనుమతించి, రాత్రి 10 గంటలకు (మిగతా 2వ పేజీలో)

లక్షణంగా స్థల యోగం



- జన్మభూమి దరఖాస్తులకు మోక్షం
- క్రమబద్ధీకరణ అర్జీదారులకు అవకాశం
- కార్యాచరణ దిశగా అధికారుల కసరత్తు

న్యూస్‌టుడే-కలెక్టరేట్

ప్రతి నిరుపేదకు సొంతిల్లు ఓ కల. దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న ప్రతి ఒక్కరికీ కూడు, గూడు, గుడ్డ కల్పించాలన్నది ప్రభుత్వ లక్ష్యం. వీటిల్లో మిగిలిన వాటి పరిస్థితి ఫర్వాలేదనిపిస్తున్నా, గూడు విషయంలో మాత్రం ఆశించిన లక్ష్యాలు ఎండమావులుగానే మిగులుతున్నాయి. అవసరార్థులు ఎక్కువ మంది ఉండటం. . అందుకు తగ్గ విధంగా స్థలం సమకూర్చలేకపోవడం ప్రధాన సమస్యగా మారుతోంది. ఈ నేపథ్యంలో గడచిన జన్మభూమి కార్యక్రమాల ద్వారా వచ్చిన అర్జీలతో పాటు ప్రభుత్వ స్థలాల్లో నివాసముంటూ క్రమబద్ధీకరణకు అర్హులైన వారికి స్థలాలు ఇవ్వాలంటూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దీంతో జిల్లాలో దాదాపు లక్ష మంది వరకూ స్థల యోగం కలగనుంది. సమాజంలో అందరికి గృహయోగం కల్పించాలన్న లక్ష్యంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వివిధ కార్యక్రమాలు అమలు చేస్తున్నాయి. రాష్ట్ర విభజన జరగక ముందు వరకూ పేద వర్గాలకు సంబంధించి గృహ నిర్మాణాల్లో పురోగతి ఉన్నా విభజన సమయంలో ఆటంకం ఏర్పడింది. ప్రస్తుత ప్రభుత్వం అధికారం చేపట్టాక గృహ నిర్మాణాలపై దృష్టి సారించింది. గడచిన ఆర్థిక సంవత్సరంలో ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకం ద్వారా (మిగతా 2వ పేజీలో)

ముంగిట దారుణం.. మనసుకు గాయం..

(మొదటిపేజీ తరువాయి) నెలవారీ వేతనం చెల్లించే పద్ధతిలో స్వయం సహాయక సంఘాల మహిళలకు అప్పగించిన ప్రభుత్వం కళాశాలల విషయంలో మాత్రం మరిచిపోయింది.

కష్టాలివిగో.. : ❖ గంపలగూడెం మండలం పెదకొమిరలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రథమ, ద్వితీయ ఇంటర్ అభ్యసించే విద్యార్థులు 170 మంది ఉన్నారు. వీరి అవసరాలకు నాలుగు మరుగుదొడ్లు ఉన్నాయి. వాటిలో కొన్ని వినియోగ రహితమే. 128 మంది బాలురు మరుగుదొడ్లు సౌకర్యంగా లేవని వినియోగించడం లేదు. 42 మంది బాలికలు తప్పనిసరై వినియోగిస్తున్నారు. నీటి సౌకర్యం ఉన్నా ప్రతి రోజూ శుభ్రం చేసే సిబ్బంది లేరు. బాలికలు, బాలురు మరుగుదొడ్లు వేర్వేరుగా లేకపోవడంతో మరింత ఇబ్బందులకు గురవుతున్నారు.

❖ విస్సన్నపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 186 మంది విద్యార్థులున్నారు. వీరికి, కళాశాలలో పనిచేసే అధ్యాపకులు, సిబ్బందికి కలిపి ప్రభుత్వం నిర్మించింది కేవలం ఎనిమిది మరుగుదొడ్లు మాత్రమే. వీటిలో రెండు వినియోగించేందుకు అనువుగా లేకపోవటంతో తాళాలు వేశారు. మరొకటి మరమ్మతులకు గురవ్వడంతో మూసివేశారు. ఉన్న ఐదింటిలో ఒకటి మహిళా అధ్యాపకులకు కేటాయించారు. మిగిలిన నాలుగు బాలికలు వినియోగిస్తున్నారు. పురుష అధ్యాపకులు, విద్యార్థువినియోగానికి కళాశాలలో మరుగుదొడ్ల సదుపాయం ప్రస్తుతం లేదని, నిర్మాణానికి అనుమతులు కోరుతూ లేఖ రాసినట్లు కళాశాల ప్రధానాచార్యులు పి.మల్లయ్యస్వామి తెలిపారు.

బాలికల అవస్థలు: ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో సరైన మరుగుదొడ్లు, మూత్రశాలలు లేకపోవటం వల్ల 9 గంటలకు కళాశాలకు వచ్చే విద్యార్థినులు సాయంత్రం ఇంటికి వెళ్లిన తరువాత కాలకృత్యాలు తీర్చుకోవాల్సి వస్తోంది. తద్వారా అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారు. వ్యర్థాలు గంటల తరబడి

శరీరంలో నిల్వ ఉండటం వల్ల కడుపునొప్పి, మూత్రపిండాల సంబంధిత వ్యాధులకు గురవుతున్నారు. కొందరైతే ఎక్కడ మూత్రవిసర్జనకు వెళ్లాల్సి వస్తోందనే భయంతో చివరకు దాహం వేసినా దప్పిక తీర్చుకోవటం లేదు. శరీర సమతుల్యతను కాపాడుకునేందుకు రోజుకు కనీసం ఏడెమిది లీటర్ల నీరు తాగాలని వైద్యులు సూచిస్తున్నారు.

ఇవి అనర్థాలు: ❖ సకాలంలో కాలకృత్యాలు తీర్చుకోకపోతే మూత్ర, మలవిసర్జన సకాలంలో చేయకపోతే పెద్దపేగు క్యాన్సర్, 24 గంటల కడుపునొప్పి, అతిసారం, కిడ్నీలో రాళ్లు, కడుపులో అల్సర్, నులిపురుగులు వంటి సమస్యలు తలెత్తే అవకాశం ఉంది.

❖ శరీరానికి నీరు చాలా అవసరం. నీరు తాగకపోయినా, మలవిసర్జన సకాలంలో చేయకపోయినా జీర్ణవ్యవస్థ, గర్భసంచిపై కూడా తీవ్ర ప్రభావం చూపే ప్రమాదం ఉంది.

❖ ఇటీవల కాలంలో 18 ఏళ్లలోపు విద్యార్థినులు ఇలాంటి సమస్యలతోనే వస్తున్నట్లు వైద్యులు చెబుతున్నారు. ఇది ఆందోళన కలిగించే విషయం.



మరుగుదొడ్లు సమస్యగానే ఉంది

గంపలగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మరుగుదొడ్లు విద్యార్థుల అవసరాల మేరకు లేవు. బాలురు మూత్ర విసర్జనకు బయటకు వెళ్లాల్సి వస్తోంది. నీటి సౌకర్యం ఉన్నా శుభ్రం చేసేవారు లేరు. ఒక భవనంలో బాలికలు, బాలురకు మరుగుదొడ్లు నిర్మించడంతో బాలికలకు అసౌకర్యం ఉండకూడదని బాలురు బయటకు వెళుతున్నారు. **– జె.వంశీ, ఎం.గోపి, సీనియర్ ఇంటర్ విద్యార్థులు గంపలగూడెం**



మలినాలు బయటకు పంపటానికి నీరు దోహదం

నీటిని తాగటం వల్ల దాహార్తి తీర్చుకోవడమే కాదు. రక్తశుద్ధికి, శరీరంలోని మలినాలను బయటకు పంపించడానికి నీరు దోహదం చేస్తుంది. మూత్రాన్ని గంటల తరబడి తిత్తిలో నిల్వ ఉంచితే కండరాలు దెబ్బతిని ఇబ్బందులు ఎదురవుతాయి. ఒత్తిడికి మూత్రం సరఫరా చేసే నాళాలు దెబ్బతింటాయి. మూత్ర సంబంధ వ్యాధులకు సకాలంలో వైద్యం అందకపోతే మూత్రపిండాలపై ప్రభావం చూపి ఇన్‌పెక్షన్ వస్తుంది. శరీరానికి తగినంత నీరు అందించకపోతే తిత్తిలో మూత్రం చిక్కబడి విసర్జన సమయంలో మంట, దురద వస్తుంది. చర్మం పొడిబారి చర్మ వ్యాధులు వస్తాయి.

– డాక్టర్ మానస, గైనకాలజిస్టు, తిరువూరు.

సమస్య ఉన్నచోట పరిష్కారానికి చర్యలు

విద్యార్థుల అవసరాల మేరకు మరుగుదొడ్లు లేని చోట పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం. కళాశాల వారీగా మరుగుదొడ్లు, భవనాలు, ఇతరత్రా వివరాలను ఎప్పటికప్పుడు ఈ విభాగం పర్యవేక్షించే డీవీఈవో సేకరిస్తుంటారు. అందుకు తగిన విధంగా ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపిస్తున్నారు. **– సీఎస్ రెడ్డి, ఇన్‌ఛార్జి ఆర్ఐవో**

ఎవరి దారి వారిదే...!

(మొదటిపేజీ తరువాయి) దర్శనాన్ని నిలిపివేయడం జరుగుతుంది. ❖ గుడి మూసివేసిన సమయం మించిన తర్వాత అంతరాలయంలో దేవస్థానానికి సంబంధం లేని ఇద్దరు వ్యక్తులు ప్రవేశించిన విషయం డిసెంబరు 26న విధి నిర్వహణలో ఉన్న సూపరింటెండెంట్, టెంపుల్ ఇన్‌స్పెక్టర్, క్యూలైన్ ఇన్‌స్పెక్టరు, ఎస్పీఎఫ్ సిబ్బంది, శాంతిభద్రతల విభాగం విధులు పర్యవేక్షించే వన్‌టౌన్ సిబ్బంది, ఓపీడీఎస్ సిబ్బంది ఎవరూ గుర్తించక పోవడం దేవస్థానం భద్రతలోని డొల్లతనాన్ని స్పష్టం చేస్తోంది. పైగా అజ్ఞాత వ్యక్తులు అర్ధరాత్రి 12.30 గంటలకు ఆలయం నుంచి బయటకు వెళుతున్న సమయంలోనూ, భద్రతా సిబ్బంది ఒక్కరు కూడా వారి నుంచి గుర్తింపు కార్డులను అడిగిన దాఖలాలు లేవు.

ఈవోకు ఆ మాత్రం తెలియదా?

ఈ విషయం మొత్తం పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియా కోడై కూసినా, ఈవో సూర్యకుమారికి నాలుగు రోజుల వరకు ఎవరు లోపలికి వచ్చారో తెలుసుకోలేనంత తీరకలేదన్నట్లు, ఆమె మీడియాకు ఇచ్చిన పరస్పర విరుద్ధ సమాచారాలతో స్పష్టమైంది. అయిదో రోజున ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా అర్ధరాత్రి పూజలు జరుగుతున్న విషయాన్ని వరుస కథనాలతో ప్రసారం చేసిన తర్వాత కూడా, దేవస్థానానికి బాధ్యత వహించాల్సిన పాలక మండలి, ఈవో, వైదిక కమిటీ ఒకే వేదిక మీదకు వచ్చి సమాధానం చెప్పడంలో పూర్తిగా విఫలమయ్యారు. ❖ ఈ మొత్తం వ్యవహారానికి కారణమైన వారిలో ప్రధానర్చకుడు బద్రీనాథ్‌బాబు, అర్చకుడు ప్రణవ్, దేవస్థానానికి సంబంధంలేని పార్థసారథి, సుజన్‌పై సుమోటోగా కేసును స్వీకరించిన వన్‌టౌన్ పోలీసులు, విచారణ జరిపేసరికి పరస్పర విరుద్ధంగా ప్రకటనలు జారీ చేయడం దారుణం.

❖ పైగా దేవస్థానానికి సంబంధించిన అధికారులు, వైదిక కమిటీ సభ్యులు ఒకరు శుద్ధి చేశారు, బొద్దింకలను తోలారని నమ్మబలికేందుకు ప్రయత్నించడం గమనార్హం. కాగా పోలీసు విచారణలో దేవస్థానానికి సంబంధం లేని వ్యక్తులు తమను అమ్మవారి పూజలు, అలంకరణ నిమిత్తం పిలిపించారని తమ స్టేట్‌మెంట్లలో స్పష్టంగా పేర్కొన్న తర్వాతగానీ డొంక కదలడం ఆలోచించాల్సిన అంశం.

అధికారుల తీరుపై దుమ్మెత్తి పోసిన పాలకమండలి

దేవస్థానంలో అర్ధరాత్రి గుడి తలుపులు తెరచి పూజలు నిర్వహించడానికి కారణమైన అధికారులు, ప్రత్యక్షంగా పాల్గొన్న వారిని కఠినంగా శిక్షించాలని దుర్గగుడి పాలకమండలి సభ్యులు తమ వాణి వినిపించారు. ఈవో, వైదిక కమిటీ ఒక వర్గంగా ఏర్పడి ఆలయంలో ఎలాంటి పూజలు నిర్వహించలేదని చెప్పడంతో సరిపెట్టారు. దేవస్థానం అధికారులు, వైదిక కమిటీ సభ్యులు కనీసం పాలకమండలి ఛైర్మన్, సభ్యులతో చర్చించి సమస్యను ఏవిధంగా అధిగమించాలో చర్చించకుండా, ఒకరిపై ఒకరు దుమ్మెత్తి పోసుకునేందుకు ప్రెస్‌మీట్లను వేదికగా చేసుకోవడం భక్తుల హృదయాలను కలిచివేసింది. జగన్మాత దుర్గమ్మే అన్ని సమస్యలను పరిష్కరిస్తుందని ఆశాభావంతో ఉన్నారు. ఇకనైనా దుర్గమ్మ చెంత జరుగుతున్న అరాచకాలకు చరమగీతం పాడేందుకు ప్రభుత్వం స్పందించాలని ఉభయ తెలుగు రాష్ట్రాల ప్రజలు కోరుకుంటున్నారు.

సీఎం వద్దకు పంచాయితీ

దుర్గగుడిలో పూజల పంచాయితీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడి వద్దకు వెళ్లడంతో పోలీస్ కమిషనర్ గౌతమ్‌సవాంగ్‌తో ఆయన మాట్లాడారు. విజయవాడలోని సీఎం క్యాంపు కార్యాలయంలో గౌతమ్ సవాంగ్ ముఖ్యమంత్రిని కలిసి ప్రాథమిక విచారణలో తేలిన అంశాలను ఆయన దృష్టికి తీసుకెళ్లినట్టు తెలిసింది. ఆలయంలో ఆ సమయంలో రికార్డయిన సీసీటీవీ ఫుటేజీని భద్రపరచమంటూ పోలీసులు ఈవోకు లేఖను బుధవారం పంపించారు. దానికి సంబంధించిన ఒక కాపీని తమకు అందించాలని కోరారు.

వ్యవహారంపై రెండు ఫిర్యాదులు..

దుర్గగుడిలో పూజల వ్యవహారంపై ఇప్పటికే నగరానికి చెందిన న్యాయవాదులు, రామరప్పాడుకు చెందిన మరో వ్యక్తి వన్‌టౌన్ పోలీసులకు బుధవారం ఫిర్యాదు చేశారు. ఈ ఘటనకు బాధ్యులైన ఏడుగురిపై కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని కోరారు. అయితే.. ఈ విషయంపై కేసు నమోదు చేయొచ్చా.. లేదా అనేది పోలీసులు న్యాయ సలహా కోసం పంపించారు. ఘటన జరిగింది.. ఆలయంలో కనుక అక్కడి సిబ్బంది నుంచి ఫిర్యాదు అందితేనే కేసు నమోదు చేస్తారు. బయటనుంచి వచ్చిన మూడో పక్షం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం సాధ్యమో.. కాదో పరిశీలిస్తున్నట్టు పోలీసులు పేర్కొంటున్నారు.

మందులోళ్లు.. మాయలోళ్లు

(మొదటిపేజీ తరువాయి) అధికారులకు తెలియడం లేదు. ఎక్కువ ఆదరణ ఉన్న వాటికి నకిలీలు తయారవుతున్నాయి.

కృష్ణా, గుంటూరు జిల్లాల్లో ఆనవాళ్లు

విజయవాడలో బయటపడిన నకిలీ మందుల వ్యవహారానికి సంబంధించి నగర టాస్క్‌ఫోర్స్ పోలీసులు, డ్రగ్స్ కంట్రోల్ అధికారులు పలు దఫాలు దిల్లీ, ఉత్తరాఖండ్ వెళ్లి పరిశోధన కొనసాగించారు. అధికారుల తనిఖీల్లో కేవలం జాన్సన్ కంపెనీ మందులే కాకుండా ఇంకా పలు బ్రాండ్ల ఔషధాలు దొరికాయి. ప్రముఖ కంపెనీలైన సన్ ఫార్మా, టొరెంట్, కేడిలా, అజంతా ఫార్మా, తదితర సంస్థలకు చెందిన బాగా అమ్ముడయ్యే బిళ్లలు, ఆయింట్‌మెంట్లు కూడా ఉన్నట్లు గుర్తించారు. ఏ కంపెనీకి చెందిన మందులను అయినా నకిలీ తయారు చేయమని ఆర్డర్ ఇస్తే చాలు అచ్చుగుద్దినట్లు అలాగే తయారు చేస్తారు.

ఓ కన్నేస్తే మంచిది : ❖ ఔషధాలు కొనుగోలు చేసేటప్పుడు దుకాణం నుంచి విధిగా బిల్లు తీసుకోవాలి. ❖ మందుల్లో ఏదైనా సమస్య తలెత్తితే.. బిల్లు ఆధారంగా ఔషధ నియంత్రణ శాఖకు ఫిర్యాదు చేసే అవకాశం ఉంది. లేనిపక్షంలో వినియోగదారుల ఫోరాన్ని కూడా ఆశ్రయించవచ్చు.

❖ వైద్యుల సూచన లేకుండా మందులు కొనకూడదు. దుకాణదారులు కూడా అమ్మకూడదు. ❖ మందుల ప్యాకింగ్‌పై బార్‌కోడ్ కచ్చితంగా ఉంటుంది. ❖ ఔషధ లేబుల్‌పై పేరులో ఏవైనా అక్షరం తప్పుగా ఉంటే నకిలీవిగా భావించాలి.

❖ మందులు వాడేటప్పుడు ప్రతికూల ఫలితం వస్తే.. వెంటనే వాటిని ఆపేయాలి. సంబంధిత ఔషధ నియంత్రణ అధికారికి ఫిర్యాదు చేయాలి.

అప్రమత్తతే శ్రీరామరక్ష : ❖ మందులకు సంబంధించి బ్యాచ్ నెంబరు, తయారీ, గడువు తేదీలు, కంపెనీ చిరునామా, లైసెన్సు నెంబరు.. తప్పనిసరిగా ఉండాలి. వీటిని పరిశీలించి కొనడం మంచిది. ❖ ఈ వివరాలు కేవలం ప్యాకింగ్‌పైనే కాదు మందు బిళ్లల అట్టపైన కూడా ముద్రించాలి. ❖ ఆ ఔషధంలో ఏయే మూల పదార్థాలు ఉన్నాయో స్పష్టంగా తెలియజేయాలి. నకిలీ వాటి విషయంలో ఈ వివరాలు అస్పష్టంగా ఉంటాయన్న విషయం గమనించాలి.

కొంతవరకు గుర్తించవచ్చు.. : నకిలీ ఉత్పత్తులకు అడ్డుకట్ట వేసేందుకు ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌ను అభివృద్ధి చేయబోతున్నారు. ఏపీలో ప్రయోగాత్మకంగా సమగ్ర ఔషధ నియంత్రణ వ్యవస్థ (సీడీఎంఎస్)ను తీసుకొస్తున్నారు. ఇకపై స్టాకిస్టులు, డిస్ట్రిబ్యూటర్లు, దుకాణదారులు ఈ సాఫ్ట్‌వేర్‌లో నమోదుకావాల్సిందే. తర్వాత మాత్రమే మందులను అమ్మాలి. దీని వల్ల తయారీదారుడి నుంచి బయటకు వచ్చిన మందుల వివరాలు తెలుస్తాయి. ఇది రావడం కొంత ఆలస్యమవుతుంది. ఈలోగా ప్రస్తుతం ఉన్న పద్ధతులలో కొన్నింటి ద్వారా వివరాలు తెలుసుకునే అవకాశం ఉంది. ❖ మనం కొంటున్న మందులు నకిలీవా, అసలైనవా అన్నది పాక్షికంగా తెలుసుకోవచ్చు. ఎస్ఎంఎస్ పంపిస్తే చాలు వివరాలు వస్తాయి. పతి మందు లేబుల్‌పై తొమ్మిది అంకెల విశిష్ట సంఖ్య ఉంటుంది. దీనిని 99010 99010 అనే నెంబరుకు ఎస్ఎంఎస్ చేయాలి. కొద్ది సేపటికే తిరిగి స్పందన వస్తుంది. ఇందులో ఫార్మా కంపెనీ పేరు, తయారీ తేదీ, బ్యాచ్ నెంబరు, తదితర వివరాలు వస్తాయి. వీటిని మనం కొన్న వాటి వివరాలతో పోల్చాలి. సరిపోతే ఫర్వాలేదు. లేనిపక్షంలో అదే మెసేజ్‌ను తిరిగి పంపాలి. ఇది ఫిర్యాదుగా నమోదవుతుంది.

వినియోగదారులు అప్రమత్తంగా ఉండాలి

ప్రభుత్వ అనుమతి పొందిన మందుల దుకాణాల్లోనే ఔషధాలు కొనాలి. విధిగా మాత్రల స్ట్రిప్‌పై విధిగా అన్ని వివరాలు ఉన్నాయో లేదో సరిచూసుకోవాలి. ఏమాత్రం తేడా అనిపించినా ఫిర్యాదు చేయాలి. మందులు వాడుతున్నా ఎటువంటి ఫలితం లేకుంటే అనుమానించాల్సిందే. నకిలీ మందులకు సంబంధించి ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నాం. అయినా ప్రతి ఒక్కరూ ప్రాథమిక వివరాలు తెలుసుకోవడం మంచిది. కొద్దిపాటి మందులు కొన్నా వాటికి సంబంధించి బిల్లు తీసుకోవడం మర్చిపోవద్దు.

– విజయ్‌కుమార్, సహాయ సంచాలకుడు, ఔషధ నియంత్రణ శాఖ, గుంటూరు

లక్షణంగా స్థల యోగం

(మొదటిపేజీ తరువాయి) జిల్లాకు 16,990 ఇళ్లు మంజూరు చేశారు.. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంతో పాటు వచ్చే ఏడాది లక్ష్యాన్ని కూడా కలుపుకొని స్టేట్ రిజర్వ్ కోటాతో మొత్తం 27,897 గృహాలు కేటాయించారు. మంజూరైన వాటికి ఎన్టీఆర్ గృహ నిర్మాణం పథకం ద్వారా యూనిట్‌కు రూ.1.50 లక్షలు, ఎన్టీఆర్ గ్రామీణ ప్రధానమంత్రి ఆవాస యోజన పథకం ద్వారా రూ. 2 లక్షలు ఇస్తున్న విషయం తెలిసిందే. సొంత స్థలం ఉన్నవారికి మాత్రమే గృహ నిర్మాణాలు చేసుకొనే అవకాశం ఉంది. జిల్లాలో సొంత స్థలం లేని వారు అసంఖ్యాకంగానే ఉన్నారు. ప్రభుత్వం గృహనిర్మాణాల కోసం సహకారం అందిస్తున్నా స్థలం లేమితో సొంతగూడు ఏర్పరుచుకొనే అవకాశం లేకుండా పోతోంది. వ్యక్తిగత అవసరాలైన రేషన్, పింఛన్ల తర్వాత స్థలాల కోసం వచ్చే అర్జీల శాతమే ఎక్కువగా ఉంటోంది. ప్రతి సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించే 'మీకోసం' కార్యక్రమంతో పాటు మండలాల్లో నిర్వహించే సమావేశాలు, ప్రజాప్రతినిధుల పర్యటనల సందర్భంగా ఇచ్చే అర్జీల్లో ఎక్కువగా ఇళ్ల స్థలాల కోసం సంబంధించే ఉంటున్నాయి. గడచిన నాలుగు విడతల జన్మభూమి గ్రామసభల్లో కూడా స్థలాల కోసం భారీ సంఖ్యలోనే దరఖాస్తులు అందాయి. అర్హులకు స్థలాలు కేటాయించే విషయంలో అవసరాలకు అనుగుణంగా ప్రభుత్వ స్థలాలు లేకపోవడంతో అర్జీ పరిష్కారం విషయంలో అలసత్వం కొనసాగుతూ వస్తోంది. ప్రైవేటు భూములు కొనుగోలు చేసి పంపిణీ చేయాలనుకున్నా మార్కెట్ ధరకూ ప్రభుత్వం ఇచ్చే ధరకూ పొంతన లేకపోవడంతో స్థలాల సమస్య అపరిష్కృతంగానే మిగిలిపోతోంది. జిల్లాలో వేలాది మంది చాలా ఏళ్లుగా ప్రభుత్వ స్థలాల్లో ఏదో రూపంలో తాత్కాలికంగా నీడ కల్పించుకొని నివాసం ఉంటున్నారు. కాస్తోకూస్తో స్థోమత ఉండి సదరు స్థలాల్లో పక్కా గృహ నిర్మాణం చేయాలనుకుంటే ప్రభుత్వ నిబంధనలు అంగీకరించవు. అంతేకాకుండా ఆ నివాస స్థలాల్లో ప్రభుత్వ పరంగా అమలు చేస్తున్న గృహనిర్మాణ పథకం వర్తింపచేయడానికి కూడా వీలుపడదు. దీంతో వేలాది మంది ఉన్న స్థలం వదులుకోలేక, అందులో పక్కా గృహం ఏర్పాటు చేసుకోలేక అవస్థలు పడుతూ అభద్రతాభావంతో కాలం నెట్టుకొస్తున్నారు.

ముఖ్యమంత్రి ఆదేశాలతో కదలిక : ప్రజల సంతృప్తే ప్రామాణికంగా భావిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయంతో సుదీర్ఘకాలంగా ఎదురుచూపుల్లో ఉన్నవారికి స్థల యోగం కలగనుంది. అభ్యంతరం కాని ప్రభుత్వ స్థలాల్లో స్థిర నివాసం ఏర్పరుచుకున్న వారికి నిర్ణీత విస్తీర్ణంలో పట్టాలు ఇచ్చి యాజమాన్య హక్కులు కల్పించాలన్న నిర్ణయాన్ని ప్రభుత్వం గతంలోనే ప్రకటించింది. తొలుత పట్టాలకే పరిమితం చేసినా తదనంతరం గ్రామాలకు కూడా వర్తించేలా నిర్ణయం తీసుకున్నారు. స్థల క్రమబద్ధీకరణ కోసం ఇప్పటికే లక్షకు పైగా దరఖాస్తులు అధికారులకు అందాయి. ఐదో విడత జన్మభూమి నిర్వహించే క్రమంలో అధికారులతో సమీక్ష నిర్వహించిన ముఖ్యమంత్రి గడచిన జన్మభూమి కార్యక్రమాల్లో స్థలాల కోసం వచ్చిన అర్జీలు పరిశీలించి అర్హులందరికీ స్థలాలు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు జిల్లాలో ఇప్పటి వరకూ గడచిన నాలుగు జన్మభూమి గ్రామసభల్లో వచ్చిన దరఖాస్తులను మండలాల వారీ వడపోసి 21,617 అర్హత ఉన్నవిగా నిర్ధరించారు. స్థలాల కోసం వచ్చిన దరఖాస్తుల్లో నూజివీడు డివిజన్ ప్రథమ స్థానంలో, మచిలీపట్నం డివిజన్ ఆఖరి స్థానంలో ఉంది. నూజివీడు డివిజన్‌లో 9,645, గుడివాడ డివిజన్ నుంచి 5,890, విజయవాడ డివిజన్ పరంగా 4,682, మచిలీపట్నం డివిజన్‌కు చెందినవి 1,400 దరఖాస్తులు అధికారులు లెక్కతేల్చారు. ప్రభుత్వ స్థలాల క్రమబద్ధీకరణ కోసం కూడా జిల్లాలో భారీ ఎత్తున దరఖాస్తులు అందాయి. వీటిలో విజయవాడ డివిజన్‌లో రమారమి 55,000 పైగా అర్జీలు అర్హత ఉన్నవిగా గుర్తించిన అధికారులు తగు అనుమతుల కోసం భూపరిపాలనా శాఖకు నివేదించారు. జిల్లాలో ఇతర ప్రాంతాల నుంచి మరో 30,000 వరకూ దరఖాస్తులు ఉన్నాయి. క్రమబద్ధీకరణకు సంబంధించి దాదాపు 80,000 అర్జీల వరకూ ఆమోదయోగ్యమైనవి అధికార యంత్రాంగం భావిస్తోంది.

ఒకేసారి పంపిణీకి సన్నాహాలు : జన్మభూమి కార్యక్రమాల్లో దరఖాస్తు చేసుకున్నవారు, ప్రభుత్వ స్థల క్రమబద్ధీకరణ కోసం దరఖాస్తు చేసుకున్న వారి సంఖ్య లక్ష వరకూ ఉన్నట్టు గుర్తించారు. అర్జీదారులకు ఐదో విడత జన్మభూమి కార్యక్రమం ద్వారా పట్టాలు ఇవ్వాలని తొలుత భావించారు. సాంకేతిక పరమైన ఇబ్బందులు, స్థల సమస్య వంటి కారణాల వల్ల అర్హులందరికి స్వల్ప వ్యవధిలో పట్టాలు ఇవ్వడం సాధ్యపడదు. లబ్ధిదారుల సంఖ్య ఎక్కువగా ఉండటంతో స్థల పంపిణీ కార్యక్రమం ఒకేసారి భారీ ఎత్తున నిర్వహించాలని కలెక్టర్ లక్ష్మీకాంతం భావిస్తున్నారు. విశాఖలో ముఖ్యమంత్రి చేతుల మీదగా ఒకే రోజు స్థలాలు పంపిణీ చేసిన విధంగా జన్మభూమి కార్యక్రమం ముగిశాక ఒకే వేదికపై ఆయన చేతుల మీదగా అర్హులకు స్థలయోగం కల్పించేలా ప్రణాళిక సిద్ధం చేస్తున్నారు.

భూమిలిచ్చి.. బతుకు కల్పించండి!

జలగం వెంకట్రావ్ సొసైటీ భూముల పంపిణీ ❖ గత ప్రభుత్వం కుట్రవల్లే కొల్లేరు ప్రజలకు ఈ దుస్థితి

మండవల్లి, న్యూస్‌టుడే: కొల్లేరు ఆపరేషన్ తర్వాత లంక గ్రామాల్లో జీవిస్తున్న వేలమంది మత్స్యకార్మికులు ఇతర రాష్ట్రాలకు వలస వెళ్లిపోయారని.. భూమిలిచ్చి కొల్లేరు వాసులకు ముద్దపెట్టాలని మంత్రి కామినేనిని చింతపాడు ప్రజలు కోరారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు కొల్లేరు కాంటూరును 5 నుంచి 3కు కుదిస్తామని వాగ్దానం చేసినా ప్రస్తుతం అది నెరవేరే వీలులేదని తేలిపోయిందన్నారు. గతంలో జలగం వెంకట్రావు ఇచ్చిన సొసైటీ భూములైనా తప్పక ఇప్పించి ప్రజలను ఆదుకోవాలని తెలిపారు. కొల్లేరులో ఆదనంగా కొట్టేసిన భూమిని సర్వే చేయించే విధంగా కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకురావాలని కోరారు. దేశంలోనే ఎంతో ప్రసిద్ధి చెందిన కొల్లేరు మంచినీటి సరస్సు పక్కన జీవిస్తున్నా తీవ్ర నీటికష్టాలను ఎదుర్కొంటున్నట్లు వివరించారు. తక్కెళ్లపాడు సీపీడబ్ల్యూఎస్ పథకం ద్వారా నీరు నిలిచిపోయిందన్నారు. కొల్లేరు శివారు గ్రామాల తాగునీటి కష్టాలకు శాశ్వత పరిష్కారాన్ని చూపించాల్సింగా కోరారు. దీనిపై మంత్రి కామినేని స్పందిస్తూ గత ప్రభుత్వాల తప్పిదాల వల్లే కొల్లేరు ప్రజలకు ఈ కష్టాలు వచ్చాయన్నారు. కొట్టేసినంత తేలిగ్గా తీసుకురావడం కుదరదని తెలిపారు. ప్రస్తుతం కొల్లేరుపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, పర్యావరణ, అటవీ శాఖలతోపాటు సుప్రీంకోర్టు నుంచి అనుమతులు తీసుకోవాల్సిన పరిస్థితి ఉందన్నారు. ఇప్పటికే కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు కొల్లేరుపై సుప్రీంకోర్టుకు నివేదికలను అందించారని, దీనిపై సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసిందని తెలిపారు. కొల్లేరు ప్రవాహానికి అడ్డు లేకుండా సొసైటీలను ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించిందన్నారు. ప్రస్తుతం కృష్ణాలో 46, పశ్చిమ గోదావరిలో 87 సొసైటీలు ఉన్నాయని, వీటిలో కొన్ని 3వ కాంటూరు లోపల ఉన్న చెరువులు ఉన్నాయన్నారు. వీటన్నిటిని ఒకే చోట ఇచ్చేందుకు సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తున్నట్లు వివరించారు. కొల్లేరు లంకగ్రామాల్లోని ప్రజల ఆరోగ్య పరిస్థితిని మెరుగుకు చింతపాడులో రూ.1.18 కోట్ల వ్యయంతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. దాహార్తిని తీర్చేందుకు పోల్‌రాజ్ కాలువ నుంచి ప్రత్యేక పైపు లైను నిర్మిస్తామని చెప్పారు. గ్రామంలో తాగునీటి కష్టాలను గట్టెక్కించేందుకు రూ.29 లక్షలతో ఓహెచ్ ఆర్‌ను నిర్మిస్తాన్నారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఇందులో మాజీ ఎమ్మెల్సీ కమ్మిలి విఠల్‌రావు, ప్రత్యేక అధికారి నాగలింగాచారి, సర్పంచి సైదు లక్ష్మిజయంతి, పలువురు అధికారులు, పెద్దఎత్తున నాయకులు ప్రజలు పాల్గొన్నారు.


చింతపాడులో గ్రామస్థుల సమస్యలను వింటున్న మంత్రి కామినేని

ఈనాడు-ఈటీవీ ఆంధ్రప్రదేశ్

నిర్వహిస్తున్న ముత్యాల ముగ్గుల పోటీ

జనవరి 2, 2018 విజేతలు

1. సి.హెచ్ జ్యోతి నిఖిల, జగ్గయ్యపేట; 2. వి. రమ్య, మధిర; 3. కె.పద్మ భారతి, యలమంచిలి; 4. ఎస్. శైలజ, జగ్గయ్యపేట; 5. కె. పూజిత, చిలకలూరిపేట; 6. డి. నాగయశస్వి, వైజాగ్; 7. దుర్గా స్రవంతి, కనుమోలు, కృష్ణా; 8. కె. వి. లావణ్య, బుచ్చిరెడ్డి పాలెం; 9. సి.హెచ్. సంధ్యారాణి, చీరాల; 10. శైలజ, రామదుర్గం, బళ్ళారి. విజేతల వివరాలు ఈనాడు డాట్ నెట్‌లో చూడవచ్చు.

ముగిసిన ఎమ్మార్పీఎస్ ఉపవాస దీక్షలు

గాంధీనగర్ (విజయవాడ) న్యూస్‌టుడే: ఎస్సీ వర్గీకరణ కోరుతూ మూడు రోజులుగా అలంకార్ ధర్నా చౌక్ వద్ద నిర్వహిస్తున్న ఎమ్మార్పీఎస్ ఉపవాస దీక్షలు బుధవారంతో ముగిశాయి. సంఘం జాతీయ అధికార ప్రతినిధి దొండపాటి సుధాకర మాదిగ, కార్యదర్శి పరసా రామయ్యలు దీక్షా శిబిరాన్ని సందర్శించి దీక్షలను విరమింపజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శాంతియుత దీక్షలకు తెలంగాణ ప్రభుత్వం దీక్షలకు అనుమతివివ్వకుండా జాతీయ అధ్యక్షుడు మందా కృష్ణమాదిగను అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. రానున్న ఎన్నికల్లో తెరాస, తెదేపాలకు తగిన గుణపాఠం చెబుతామన్నారు. అధికారంలోకి వస్తే దళితుడిని ముఖ్యమంత్రి చేస్తానని కేసీఆర్, వర్గీకరణ చేసి పెదమాదిగనవుతానని ఏపీలో చంద్రబాబు మోసపూరిత వాగ్దానాలతో మాదిగలను మోసం చేశారని విమర్శించారు. ఉద్యమాన్ని అణచివేయడంలో ఇద్దరు ముఖ్యమంత్రులు నియంతల్లా వ్యవహరిస్తున్నారని చిత్తశుద్ధి ఉంటే ఇప్పటికైనా అఖిల పక్షాన్ని దిల్లీ తీసుకెళ్లి కేంద్రంపై వత్తిడి తేవాలని డిమాండ్ చేశారు. సంఘం జిల్లా అధికార ప్రతినిధి మానికొండ శ్రీధర్ మాదిగ, నాయకులు వైఎస్ రాజు, కోటా డానియేలు, దూడల నరసింహారావు, లింగాల నర్సింహులుమాదిగ, పి.చర్చిల్, ఎల్.వెంకటేశ్వరరావు, ఎం.వీరయ్య, చిట్టిబాబు, కాంపాటి వెంకటేశ్వరరావు మాదిగ, టోని, కె.సైదులు, ఏలియా, దూడల నర్సి, నారాయణ, మందా రాజు, వి.పృథ్వీ, వంశీ, వంగూరి వెంకన్న, మామిడి రాంబాబు, మురికిపూడి దాసు, మహిళా నాయకులు లంకా బుజ్జిమాదిగ, మాదాసు వాణి తదితరులు దీక్షల్లో పాల్గొన్నారు.


దీక్షలో పాల్గొన్న ఎమ్మార్పీఎస్ నాయకులు

నేటి నుంచి ఆటలపోటీలు

తిరువూరు, న్యూస్‌టుడే: స్థానిక శ్రీవాహినీ ఇంజినీరింగ్ కళాశాల పదవ వార్షికోత్సవం సందర్భంగా అంతర డిగ్రీ కళాశాలల స్థాయి ఆటల పోటీలు గురువారం ప్రారంభించనున్నారు. బాలబాలికలకు వేర్వేరుగా నిర్వహిస్తున్న కబడ్డీ, క్రికెట్, ఖోఖో, వాలీబాల్, షటిల్, త్రోబాల్ పోటీలకు తిరువూరు, మైలవరం, నూజివీడు నియోజకవర్గాల పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేట్ డిగ్రీ కళాశాలలకు చెందిన విద్యార్థినీ, విద్యార్థులు హాజరవుతారు. అన్ని విభాగాల్లో ప్రథమ, ద్వితీయ స్థానాల్లో విజేతలుగా నిలిచిన వారికి బహుమతులు అందజేస్తారు. మూడు రోజుల పాటు జరిగే ఆటల పోటీలను గురువారం ఉదయం 10 గంటలకు ప్రారంభిస్తారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఛైర్మన్ పసుమర్తి వెంకటేశ్వరరావు, ప్రిన్సిపల్ డాక్టర్ రంగా నాగేంద్రబాబు కోరారు.


ఖోఖోలో ముందస్తు తర్ఫీదు పొందుతున్న బాలికల జట్టు

వర్గోన్నతి పాఠశాలల్లో విద్యార్థులను చేర్చుకోండి

పెడన గ్రామీణం, న్యూస్‌టుడే: జిల్లాలో ప్రాథమికస్థాయి నుంచి ప్రాథమికోన్నతకు వర్గోన్నతి సాధించిన పాఠశాలల్లో విద్యార్థుల్ని చేర్చుకోవచ్చునని ఎస్ఎస్ఏ ఉర్దూ ఏఎంవో సిలార్ తెలిపారు. ఎస్పీడీ జి.శ్రీనివాసరావు ఆదేశాల మేరకు ఆయా మండలాల ఎమ్మీవోలు, ప్రధానోపాధ్యాయులు ఈ విషయాన్ని గమనించాలని సూచించారు. విద్యా సంవత్సరం మధ్యలోనైనా ఉర్దూ విద్యార్థుల్ని ప్రాథమికోన్నత పాఠశాలల్లో ఆరో తరగతిలో చేర్చుకోవటానికి అవకాశం ఉందని తెలిపారు. జిల్లాలో 13 ప్రాథమిక ఉర్దూ పాఠశాలలు ప్రాథమికోన్నత పాఠశాలలుగా వర్గోన్నతి సాధించాయన్నారు. జిల్లాలో యూ-డైస్ సమాచారాన్ని ఇప్పటి వరకు 2,500 పాఠశాలలకు సంబంధించి అప్‌లోడ్ చేశారు. మరో 2,100 పాఠశాలల సమాచారాన్ని అప్‌లోడ్ చేయాల్సి ఉంది. ఈమేరకు ప్రధానోపాధ్యాయులు చొరవ తీసుకొని అప్‌లోడ్ చేయాలని తెలిపారు.

ఉత్తమ ఉపాధ్యాయినులకు పురస్కారాలు

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే, తొలి మహిళా ఉపాధ్యాయిని సావిత్రి బాయి పూలే జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా రాష్ట్రప్రభుత్వం నిర్వహిస్తోంది. ఈ సందర్భంగా విద్యారంగంలో ఉత్తమ సేవలందించిన ఉపాధ్యాయినులకు ఆంధ్ర విశ్వవిద్యాలయం స్నాతకోత్సవ మందిరంలో బుధవారం మంత్రి గంటా శ్రీనివాసరావు పురస్కారాలను సర్వశిక్షా అభియాన్ ఆధ్వర్యంలో అందించారు. జిల్లాకు చెందిన ఉపాధ్యాయినుల్లో కస్తూరిబా బాలికా విద్యాలయాల విభాగంలో ఎన్.అంజలిదేవి (ఎ.కొండూరు), కస్తూరిబా బాలికా విద్యాలయం ప్రత్యేకాధికారుల విభాగంలో ఎం.వెంకటలక్ష్మి (ఎ.కొండూరు), స్కూల్ అసిస్టెంట్లలో పి.నాగలక్ష్మి (ఏకేటీపీఎంజీహెచ్ఎస్, గుడివాడ), సెకండరీ గ్రేడ్ టీచర్స్ (ఎస్‌జీటీ) విభాగంలో బి.విజయలక్ష్మి (సుల్తానగరం, మచిలీపట్నం), ఐఈఆర్‌టీ విభాగంలో కె.వెంకటసుధ (విజయవాడ)లు పురస్కారాలు పొందారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ మాధవ్, ఎస్ఎస్ఏ రాష్ట్ర ఈడీ శ్రీనివాస్, ఏయూ వీసీ ఆచార్య నాగేశ్వరరావు, రెక్టార్ ఆచార్య గాయత్రిదేవి తదితరులు పాల్గొన్నారు.

నేడు ఏజేఎఫ్‌సీఎం కోర్టు నూతన భవనం ప్రారంభం


సాంకేతిక పరిజ్ఞానంతో నూతన భవన ప్రారంభోత్సవ ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న జిల్లా అదనపు న్యాయమూర్తి వేణుగోపాలరావు

తిరువూరు, న్యూస్‌టుడే: తిరువూరు ఏజేఎఫ్‌సీఎం కోర్టు నూతన భవనాన్ని హైకోర్టు న్యాయమూర్తి వి.రామసుబ్రమణియన్ గురువారం సాయంత్రం 5 గంటలకు హైదరాబాద్ నుంచి చరవాణి ద్వారా ప్రారంభించనున్నారు. ప్రారంభోత్సవ కార్యక్రమం సన్నాహక ఏర్పాట్లను విజయవాడ 12వ జిల్లా అదనపు న్యాయమూర్తి టి.వేణుగోపాలరావు, స్థానిక జేఎఫ్‌సీఎం కోర్టు న్యాయమూర్తి పి.రాజుతో కలిసి బుధవారం సాయంత్రం పర్యవేక్షించారు. ఈ సందర్భంగా స్థానిక శ్రీవాహినీ ఇంజినీరింగ్ కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించిన పైలాన్ ఆవిష్కరణ తీరును వీడియో కాన్ఫరెన్సు ద్వారా బుధవారం జిల్లా ప్రధాన న్యాయమూర్తి వై.లక్ష్మణరావు వీక్షించి సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రాజవరపు శ్రీనివాసరావు, కృష్ణారెడ్డి, న్యాయవాదులు సంకురాత్రి జనార్ధనరావు, కనకపూడి అబ్రహం, చింతల వెంకటరెడ్డి, తదితరులు ఉన్నారు.

గ్రామాల అభివృద్ధికి ‘దశ’ దిశా నిర్దేశం

నక్షత్రాల మెరుపులతో ప్రగతి మలుపులు ★ కలెక్టరు లక్ష్మీకాంతం

విజయవాడ సబ్‌కలెక్టరేట్, న్యూస్‌టుడే: గ్రామాల అభివృద్ధిని పది నక్షత్రాల (స్టార్‌ల) కొలమానంతో గుర్తించనున్నట్టు కలెక్టరు బి.లక్ష్మీకాంతం తెలిపారు. నగరంలోని తమ విడిది కార్యాలయంలో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో కలెక్టరు మాట్లాడుతూ గ్రామాల సంపూర్ణ అభివృద్ధికి, గ్రామీణుల ఆరోగ్య పరిరక్షణకు చేపట్టే కార్యక్రమాలకు స్టార్ రేటింగు ఇవ్వనున్నట్లు వెల్లడించారు. గ్రామంలోని అన్ని గృహాలకు మరుగు దొడ్డి ఉంటే ఒక స్టార్ కేటాయిస్తామన్నారు. అందరికీ విద్యుత్తు సౌకర్యం ఉంటే రెండు స్టార్లుగా గుర్తింపు ఉంటుందన్నారు. ఇలా వంట గ్యాస్, తాగునీటి కుళాయి, సాలిడ్ వేస్టు (డంపింగు యార్డు), రహదారుల అభివృద్ధి, ఫైబర్ నెట్, కుటుంబ కనీస ఆదాయం రూ.10 వేలు, పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు, ఆరోగ్యం, పోషకాహారం వంటి అంశాల్లో ప్రగతి సాధిస్తే వరుసగా పది స్టార్ల రేటింగ్ ఇవ్వనున్నట్లు తెలిపారు. జిల్లాలో రూ. 850 కోట్లతో గ్రామాల్లో ఇంటింటికి కుళాయి మంజూరు చేస్తున్నట్లు తెలిపారు.


స్టార్ రేటింగు వివరాల పత్రాన్ని చూపుతున్న కలెక్టరు లక్ష్మీకాంతం

11న మెగా గ్రౌండింగు మేళా

ఈనెల 11 వ తేదీన జిల్లాలోని అన్ని మండల కేంద్రాల్లో మెగా గ్రౌండింగు మేళాను నిర్వహించనున్నట్టు కలెక్టరు తెలిపారు. రూ.1300 కోట్లతో ఉపకరణాలు, ఉపకార వేతనాలు, బ్యాంకు అనుసంధాన రుణాలు తదితరాలను పంపిణీ చేయనున్నట్లు పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్య పరిస్థితులపై ఆరా తీస్తే మధు మేహ వ్యాధి గ్రస్తులు ఎక్కువగా ఉన్నట్టు తేలిందన్నారు. భౌతికంగా వ్యాయామం లేకపోవడం వల్ల ఈపరిస్థితి ఏర్పడిందని, ప్రతి వ్యక్తి ప్రతి రోజూ 9 వేల అడుగులు నడవాలన్నారు. ఇది మూడు కి.మీ. నడకతో సమానం అన్నారు. ఈక్రమంలో గ్రామాల్లో వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ప్రజాసాధికారిత సర్వేలో ఉండి, అర్హులైన వారికి రేషను కార్డు రాకుంటే, మొబైల్ యాప్ ద్వారా పంపితే కార్డు వస్తుందన్నారు. గ్రామాల్లో పశు వైద్య శిబిరాలను కూడా నిర్వహించనున్నట్టు తెలిపారు. జిల్లాలో జన్మభూమి 1247 గ్రామసభలను నిర్వహించాల్సి ఉండగా, రెండు రోజుల్లో 240 గ్రామ సభలను నిర్వహించామన్నారు.

ఆర్థికేతర అంశాల పరిష్కారంలో మొదటి స్థానం

అర్జీల పరిష్కారంలో ముఖ్యంగా ఆర్థికేతర అంశాల అర్జీల పరిష్కారంలో జిల్లా ప్రథమ స్థానంలో ఉన్నట్టు కలెక్టరు తెలిపారు. 1,84,766 వినతుల్లో 1,84,482 వినతులను పరిష్కరించి 99.85 శాతంతో రాష్ట్ర స్థాయిలో జిల్లా ముందంజలో ఉందని వివరించారు. డ్వామా, డీఆర్డీఏ, పీఆర్, వంటి రంగాల్లో నూరు శాతం పురోగతి సాధించినట్టు వివరించారు.

మచిలీపట్నం

ధర వరలు

రైతుబజారు కూరగాయల ధరలు(నిన్నటివి) వంగ 20, బెండ 22, దొండ 14, టమాట 10, సొర 10, 08, దోస 20, బంగాళదుంప 13, పచ్చిమిర్చి 20, బీర 26, బీట్‌రూట్ 24, బీన్స్ 34, అలసందలు 25, చిలకడదుంప 22, క్యాబేజీ 13, అరటికాయ 5, 6, మునగ 10, 08, చామ 33, కాకర 20, కంద 26, కీరదోస 16, క్యాప్సికం 44, ఉల్లిపాయలు 38, క్యారెట్ 44, కొత్తిమీర 07, 03, గోరుచిక్కుడు 22 గురువారం ఉదయం 7గంటలవరకు మాత్రమే ఈ ధరలు వర్తిస్తాయి. ఫిర్యాదులుంటే ఎస్టేట్ అధికారి బలిచక్రవర్తి ల్యాండ్‌ఫోన్ 220100కు చేసి సంప్రదించవచ్చు.

సినిమాలు

శ్రీనటరాజ్- ప్రాజెక్ట్, **రేవతి-** మళ్లీరావా **శ్రీవినాయక్-** 2 కంట్రీస్ **మినీరేవతి-** జూలియట్ లవర్‌ఆఫ్ ఇడియట్ **సిరికృష్ణ-** ఒక్కక్షణం **సిరివెంకట్-** ఎమ్‌సిఏ **వెంకటేశ్వర-** జ్యూమాంజి **రాంశాంతి-** సీత రామునికోసం **రామరాజు-** హలో **బృందావన్-** తొలి పరిచయం

నియోజకవర్గంలో నేడు

భాస్కరపురం,న్యూస్‌టుడే: పట్టణ పరిధిలోని జిల్లా కోర్టు, జిల్లా ఆసుపత్రి, భాస్కరపురం, సర్కారుతోట తదితర ప్రాంతాలలోని సాయిబాబా దేవాలయాల్లో ఉదయం నుంచి పలు విశేష పూజా కార్యక్రమాలను నిర్వహిస్తారు.

★ పట్టణంలోని 9,10,11,12 వార్డులు, మండల పరిధిలోని చినకరగ్రహారం, చిరివెళ్లపాలెం, మేకావారిపాలెం గ్రామాల్లో జన్మభూమి కార్యక్రమం నిర్వహిస్తారు.

★ కృష్ణా విశ్వవిద్యాలయంలోని జర్నలిజం అండ్ మాస్ కమ్యూనికేషన్ విభాగంలో మొట్టమొదటిసారిగా వైవా నిర్వహించనున్నారు. డా. వినయ్‌కుమార్ పర్యవేక్షణలో భారతీయ సినిమాపై గ్లోబలైజేషన్ ప్రభావం: ఎంపిక చేసిన తెలుగు సినిమాలపై అధ్యయనం అనే అంశంపై పరిశోధన పూర్తి చేసిన జె. జనార్ధన్ తన పరిశోధన విషయాలను నిపుణుల సమక్షంలో చర్చించనున్నారు. కార్యక్రమంలో పలువురు ప్రముఖులు, వివిధ విభాగాధిపతులు, విద్యార్థులు పాల్గొంటారు.

కాలనీ కబుర్లు

భాస్కరపురం,న్యూస్‌టుడే: పట్టణ పరిధిలోని పలు ప్రాంతాలలో వేగ నిరోధకాలు ఏర్పాటు చేయాలని ఆయా ప్రాంతాల ప్రజలు కోరుతున్నారు.

★ గాంధీనగర్, చిలకలపూడి, కోటావారితుళ్ల సెంటరు, చల్లరస్తా సెంటరు తదితర ప్రాంతాలలో మలుపుల వద్ద వీటిని ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

★ బస్‌స్టాండ్ సమీపంలోని పలు ఆటోమొబైల్ దుకాణాల కారణంగా ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ఆయా దుకాణాల నిర్వాహకులు రహదారులపైనే వాహనాల మరమ్మతులు జరపడంతో ప్రజలు అసౌకర్యానికి గురవుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

★ పట్టణంలోని 1,5,7, 8 వార్డులకు చెందిన పలువురు లబ్ధిదారులు తమకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని కోరుతున్నారు. తాము అర్జీలు పెట్టుకున్నా ఉపయోగంలేదని అంటున్నారు.

★ చిలకలపూడి, కోనేరుసెంటరు తదితర వ్యాపార కూడళ్లలో విద్యుత్ సమస్య రాకుండా నూతన ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేయాలని పలువురు వ్యాపారులు కోరుతున్నారు.

అవీ..ఇవీ

భాస్కరపురం,న్యూస్‌టుడే:

★ సుల్తానగరంలో పలు అంతర్గత రహదారులను అభివృద్ధి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

★ పోతేపల్లిలోకి వెళ్లే ప్రవేశ మార్గంలో రహదారి అధ్వానంగా ఉంది. పలు భారీ వాహనాల రాకపోకలతో రహదారి ధ్వంసం అవుతుందని గ్రామస్థులు తెలిపారు.

★ మండల పరిధిలోని పలు అంతర్గత రహదారులలో వీధి దీపాలు ఏర్పాటు చేయాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

104 సమాచారం

గొడుగుపేట,న్యూస్‌టుడే: బందరు మండల పరిధిలోని తాళ్లపాలెం, జొన్నలవారిమోడి గ్రామాల్లో గురువారం 104 వాహనం ద్వారా రోగులకు వైద్యసేవలు అందిస్తారు. ఆయా గ్రామాల ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని వైద్యులు కోరారు.

ఒక్కటి పూర్తయితే ఒట్టు

★ చెత్తనుంచి ఆదాయం ఎప్పుడో

★ నత్తనడకన నిర్వహణ కేంద్రాల ఏర్పాటు

★ పట్టించుకోని అధికారులు



పోతేపల్లి ప్రధాన రహదారి పక్కన పేరుకొన్న చెత్త

న్యూస్‌టుడే: గొడుగుపేట:

మండల వ్యాప్తంగా ఉన్న 34 పంచాయతీల పరిధిలోని ఆయాగ్రామాల్లో ఎక్కడ పడితే అక్కడ చెత్తా చెదారం పేరుకుపోతోంది. ఇటీవల నిర్వహించిన ఆత్మగౌరవదీక్షా కార్యక్రమాల్లో భాగంగా చెత్త తొలగింపు పనులు చేపట్టినా చెత్త నుంచే ఆదాయం సృష్టించాలన్న లక్ష్యంతో మంజూరు చేసిన చెత్తనిర్వహణ కేంద్రాల లక్ష్యం మాత్రం నెరవేరడంలేదు. ప్రతి గ్రామంలో చెత్త నిర్వహణ కేంద్రం ఏర్పాటు చేసి ఆయా గ్రామాల్లోని చెత్తా చెదారాలను తొలగించి నిర్వహణ కేంద్రానికి తరలించాలి. అక్కడ చెత్త పశువుల వ్యర్థాలను కలిపి వర్మికంపోస్టు ఎరువు తయారు చేయడం ద్వారా ఆ పంచాయతీలకు ఆదాయవనరులు కల్పించవచ్చు. అందుకోసమే ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని ఈ కేంద్రాలను ఏర్పాటు చేయడానికి సంకల్పించింది. పాలకుల అలసత్వమో అధికారుల నిర్లక్ష్యమో కానీ కేంద్రాల ఏర్పాటు ప్రక్రియ ఎక్కడవేసిన గొంగళి అక్కడే అన్నచందాన తయారైంది. దీంతో గ్రామాల్లో మేటవేసుకుపోతున్న చెత్త, చెదారాల వల్ల ప్రజలు ఇబ్బందులు పడటంతోపాటు పంచాయతీలకు వచ్చే ఆదాయాన్ని కోల్పోవాల్సి వస్తుంది.

పేరుకుపోతున్న చెత్త

పట్టణానికి కూతవేటు దూరంలో ఉన్న పోతేపల్లికి వెళ్లే ప్రధాన రహదారి వెంబడి చెత్త చెదారాలు మేటవేసుకుపోయాయి. సుల్తానగరం, అరిశేపల్లి, చిట్టిపాలెం, తాళ్లపాలెం, కానూరు, ఎస్‌ఎన్‌గొల్లపాలెం, సీతారామపురం, బోగిరెడ్డిపల్లి, చినయాదర, పెదయాదర ఇలా అన్నిగ్రామాల్లోనూ ఇదే పరిస్థితి. వారం వారం సమీక్షా సమావేశాలు పెట్టి ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేసినా ఏమాత్రం ప్రయోజనం లేకుండా పోతుంది.

ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాలపై అధికారుల పర్యవేక్షణ లేకపోతే ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉంటుంది. చెత్త నిర్వహణ కేంద్రాల ఏర్పాటు సరిగ్గా ఈకోవలోకే వస్తుంది. ప్రతి గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడంతోపాటు చెత్తనుంచి పంచాయతీలకు ఆదాయం సమకూర్చేందుకు ప్రభుత్వం చెత్త నిర్వహణ కేంద్రాలను ఏర్పాటు చేయాలని చెప్పినా అధికారుల నిర్లక్ష్యం వల్ల పలు గ్రామాల్లో వాటి ఊసే లేదు. మరికొన్ని గ్రామాల్లో నత్తనడకన సాగుతున్నాయి. అవి ఎప్పటికి పూర్తవుతాయో లక్ష్యం ఎప్పటికి అధిగమిస్తారో అధికారులకే తెలియాలి.



సుల్తానగరంలో చెత్త నిర్వహణకేంద్ర పనులు ప్రారంభిస్తున్న తహసీల్దారు, సర్పంచి (దాచిన చిత్రం)

నిధుల కొరత లేదు

మండలంలోని 34 పంచాయతీలకుగాను తొలుత 29 పంచాయతీలకు నిధులు మంజూరు అయ్యాయి. వీటిలో ఆయా పంచాయతీల జనాభా, కేంద్రం విస్తీర్ణాన్ని బట్టి ఒక్కో కేంద్రానికి రూ. 3లక్షల నుంచి రూ. 10లక్షలవరకు అందిస్తున్నారు. ఇందుకు నిధులు కూడా సిద్ధంగా ఉన్నాయి. ఇంత చేస్తున్నా మండలంలో ఒక్కటి కూడా పూర్తికాని దుస్థితి. సుల్తానగరంలో శంకుస్థాపన చేశారు కానీ ఇంతవరకు పనులు ప్రారంభించలేదు. మేకావానిపాలెం, పెదపట్నం ప్రాంతాల్లో పాకలు వేసే ప్రక్రియ ప్రారంభమైంది. దీంతోపాటు అక్కడక్కడా కొన్ని గ్రామాల్లో శంకుస్థాపన చేసి వదిలేస్తే మరికొన్ని గ్రామాల్లో అసలు వాటి ఊసే ఎత్తడంలేదు. చెత్త నిర్వహణ కేంద్రాల నిర్వహణపై అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం ఆయా గ్రామాల కార్యదర్శులకు అవగాహన సదస్సులు నిర్వహించేందుకు చర్యలు తీసుకుంది. పలు గ్రామాల్లో పనులు జరుగుతున్నాయని సిబ్బంది చెబుతున్నా క్షేత్రస్థాయిలో పరిస్థితులు మాత్రం అందుకు భిన్నంగా ఉన్నాయి. పక్కనున్న మండలాల్లో పనులు వేగవంతంగా సాగుతున్నా ఇక్కడ మాత్రం పట్టించుకోవడంలేదన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. కొన్ని గ్రామాల్లో స్థల సేకరణ సమస్య కూడా అడ్డంకిగా మారింది. కార్యదర్శులు, రెవెన్యూ సిబ్బంది పట్ల సమన్వయ లోపం, సర్పంచుల చొరవచూపకపోవడం లాంటి సమస్యలు పనులు వేగవంతాన్ని అడ్డుకుంటున్నాయి. ఇప్పటికైనా అటు పాలకులు, ఇటు అధికారులు సమన్వయంతో వ్యవహరిస్తే పనులు వేగవంతం అవుతాయి. ఆదిశగా చొరవ చూపాలని ప్రజలు కోరుతున్నారు.



వేగవంతం చేస్తాం: జీవీ సూర్యనారాయణ, ఎంపీడీవో

మండలంలోని మేకవానిపాలెం, పెదపట్నం, చిన్నాపురం గ్రామాల్లో పనులు సాగుతున్నాయి. మిగిలిన గ్రామాల్లో కూడా పనులు ప్రారంభించాం. ఐదు పంచాయతీలకు కూడా ప్రతిపాదనలు పంపించగా అనుమతులు వచ్చాయి. మండలంలోని అన్ని పంచాయతీల్లో చెత్త నిర్వహణకేంద్రాలు ఏర్పాటు చేస్తాం. సర్పంచులను కూడా సమన్వయం చేసుకుని పనులు వేగంగా సాగేల చర్యలు తీసుకుంటాం

సందేశాత్మకం.. సృజనాత్మకం

ఆకట్టుకున్న రంగవల్లులు

భాస్కరపురం,న్యూస్‌టుడే: పట్టణంలో సంక్రాంతి సంబరాలు మొదలయ్యాయి. స్థానిక శ్రీనివాసా కల్యాణ మండపంలో బంధన్ బృందం ఆధ్వర్యంలో నిర్వహించిన వివిధ పోటీలు ఆకట్టుకున్నాయి. ముగ్గుల పోటీల్లో పాల్గొన్న మహిళలు రకరకాల రంగులతో రంగవల్లులను వేశారు. కొన్ని ముగ్గులు సందేశాత్మకంగా ఉన్నాయి. వాటిలో ఆడపిల్లను కాపాడదాం, భూమిని రక్షించుకుందాం, సంక్రాంతి సంబరాలు ఇలా పలు విధాలుగా తీర్చిదిద్దిన రంగవల్లులు చూపరులను ఆలోచింపజేశాయి. గాలిపటాలు ఎగురవేసే పోటీల్లోనూ పలువురు మహిళలు పాల్గొన్నారు. అనంతరం పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. బుధవారం నిర్వహించిన పోటీల్లో విజేతలైన వారికి గురువారం బహుమతులు అందజేయనున్నట్లు నిర్వాహకురాలు జెట్టిదుర్గా తెలిపారు.





ముగ్గులను తిలకిస్తున్న న్యాయనిర్ణేతలు, బాలికలను కాపాడుదాం అంటూ వేసిన ముగ్గు

యువత కృషి అభినందనీయం

పోర్టురోడ్డు : హెల్పింగ్ స్పాట్ పేరుతో స్వచ్ఛంద సంస్థను స్థాపించి పేదలకు సేవచేస్తున్న యువత సేవా దృక్పథం అభినందనీయమని బందరు మాజీ శాసనసభ్యుడు పేర్ని వెంక్రటామయ్య(నాని) అన్నారు. హెల్పింగ్‌స్పాట్ ఆర్గనైజేషన్ 3వ వార్షికోత్సవాన్ని బుధవారం 19వ వార్డులోని ఎస్టీ కాలనీలో నిర్వహించారు. పేర్ని వెంకట్రామయ్య ముఖ్య అతిథిగా విచ్చేశారు. సంస్థ వ్యవస్థాపకుడు వెంట్రప్రగడ భార్గవ్, గాయత్రీ లేఖ, సుకన్యలతో పాటు వార్డు సభ్యులు పాల్గొన్నారు.

మచిలీపట్నం

ఉచిత హోమియో శిబిరం

పోర్టురోడ్డు: జన్మభూమి కార్యక్రమాన్ని పురస్కరించుకుని పట్టణ పరిధిలోని పద్మావతి మహిళా డిగ్రీ కళాశాలలో బుధవారం ఉచిత హోమియో శిబిరం నిర్వహించారు. 12వ వార్డు కౌన్సిలర్ వెంకటస్వామి, ప్రిన్సిపల్ డా. మాలతీరేఖ, ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ డా. కె. రాజమాణిక్యం, అధ్యాపకులు డా. కృష్ణా డిటెక్టివ్, హిమాలినీదేవి, నిర్మలా జ్యోతి, ఉషారాణి, నాగరాణి, మేరీ కృపాబాయి, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

వేగం కంటే ప్రాణము మిన్న

డిప్యూటీ ట్రాన్స్‌పోర్టు కమిషనర్ మీరాప్రసాద్

భాస్కరపురం, న్యూస్‌టుడే: వేగం కన్నా ప్రాణం చాలా గొప్పదని డిప్యూటీ ట్రాన్స్‌పోర్టు కమిషనర్ మీరా ప్రసాద్ అన్నారు. ఇటీవల జరుగుతున్న వరుస రహదారి ప్రమాదాలపై ముఖ్యమంత్రి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో అన్ని జిల్లాల్లో రవాణాశాఖ అధికారులు తమతమ పరిధిలోని పలు వాహనాల యూనియన్లకు, ఆటో యజమానులకు అవగాహన సదస్సులను ఏర్పాటు చేస్తున్నారు. ఈ సందర్భంగానే బుధవారం స్థానిక పంపులచెరువు సమీపంలోని ఓ ఫంక్షన్‌హాలులో పట్టణంలోని ఆటోయజమానులకు, ఆటోయూనియన్ నాయకులకు అవగాహన సదస్సు నిర్వహించారు. సదస్సులో పాల్గొన్న కమిషనర్ మాట్లాడుతూ ప్రయాణ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఆటో డ్రైవర్లు తమ ఆటోలలో కేవలం ముగ్గురు ప్రయాణికులను మాత్రమే ఎక్కించుకోవాలని స్పష్టం చేశారు. డ్రైవర్లు, తప్పనిసరిగా ఖాకీ చొక్కా ధరించాలని, మైలవరం, గుంటూరు ప్రాంతాలలో జరిగిన ప్రమాదాల్లో ఎక్కువగా ఆటోల వల్ల జరిగినవని అభిప్రాయపడ్డారు. డ్రైవర్లు ఆదాయం కోసం ఎక్కువ మంది ప్రయాణికులను ఎక్కించుకోకుండా ప్రమాద రహిత సమాజ స్థాపనకు తమ వంతు కృషి చేయాలని కోరారు. ప్రమాదాలు జరగకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందని అన్నారు. పలువురు అధికారులు సదస్సుని ఉద్దేశించి ప్రసంగించారు. పలు ప్రమాదాలు జరిగిన తీరుని టీవీలో ప్రదర్శించారు. ప్రమాదాలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో మచిలీపట్నం ట్రాఫిక్ డీఎస్పీ సిహెచ్‌వెంకటేశ్వర్లు, గుడివాడ ఆర్‌టీవోలు సీతాపతిరావు, సురేష్, పట్టణ ట్రాఫిక్ ఎస్సైలు మస్తాన్‌ఖాన్, వెంకటేశ్వరరావు, సిబ్బంది ఆటోయూనియన్ నాయకులు, డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మీరాప్రసాద్

మహాపాదయాత్రను విజయవంతం చేయండి: కాంగ్రెస్



గోడపత్రికను ఆవిష్కరిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

పోర్టురోడ్డు, న్యూస్‌టుడే: పోలవరం సాధన కోసం ఏపీసీసీ అధ్యక్షుడు ఎన్. రఘువీరారెడ్డి ఆధ్వర్యంలో ఈనెల 7, 8, 9 తేదీల్లో తూర్పుగోదావరి జిల్లా ధవళేశ్వరం నుంచి పశ్చిమగోదావరి జిల్లా పోలవరం వరకు నిర్వహించనున్న మహాపాదయాత్రను విజయవంతం చేయాలని కాంగ్రెస్‌పార్టీ నియోజవర్గ ఇన్‌ఛార్జి రామిశెట్టి ప్రసాద్, పట్టణ అధ్యక్షుడు అబ్దుల్ మతీన్‌లు కోరారు. పోలవరం వరకు నిర్వహించనున్న పాదయాత్రకు సంబంధించిన గోడపత్రికను బుధవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రామిశెట్టి ప్రసాద్, అబ్దుల్ మతీన్‌లు మాట్లాడుతూ పోలవరం నిర్మాణం త్వరితగతిన చేపట్టాలని కోరుతూ ఈనెల 10 వతేదీన సామూహిక సత్యాగ్రహాన్ని నిర్వహించనున్నామన్నారు. ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించనున్న ఈ పాదయాత్రకు పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు తరలివచ్చి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఏపీసీసీ సభ్యుడు దాదా సాహెబ్, నల్లబ్రోలు కుమారి, పెయ్యల మధు, కల్లు వెంకటేశ్వరరావు, జోగి అంజయ్య, ఖదీర్, కూరాళ్ల రాజా, చిలుకోటి ప్రసాద్, రజియా, చంద్రమోహన్, సత్యనారాయణ, నరేష్, శామ్యూల్ పాల్గొన్నారు.

ప్రణాళికతో సాగితే ఉత్తమ ఫలితాలు



విజేతలకు ధ్రువపత్రాలు అందజేస్తున్న వాసవి కళాశాల అధ్యాపకుడు గుప్తా

పోర్టురోడ్డు, న్యూస్‌టుడే: పోటీప్రపంచంలో విద్యార్థులు రాణించాలంటే ప్రత్యేక నైపుణ్యం అవసరమని వాసవి ఇంజినీరింగ్ కళాశాల సీఎస్‌ఈ విభాగాధిపతి గుప్తా అన్నారు. స్థానిక డీఎంఎస్‌ఎస్వీహెచ్ ఇంజినీరింగ్ కళాశాలలో బుధవారం సీఎస్‌ఈ విభాగం ఆధ్వర్యంలో సెస్టా2కె 18 కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన గుప్తా మాట్లాడుతూ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలంటే ప్రణాళికతో ముందుకు సాగాలని సూచించారు. కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రస్తుతం స్మార్ట్‌ఫోన్లు రాజ్యమేలుతున్న పరిస్థితుల్లో విద్యార్థులు యాప్‌లను రూపొందించడం నేర్చుకోవాలని సూచించారు. పేపర్‌ప్రజెంటేషన్, పోస్టర్‌ప్రజెంటేషన్ తదితర పోటీల్లో విజయం సాధించిన వారికి బహుమతులను అందజేశారు. సీఎస్‌ఈ విభాగాధిపతి చంద్రజిత్‌యాదవ్, వివిధ విభాగాధిపతులు, స్టాఫ్ కో-ఆర్డినేటర్ సుష్మలత తదితరులు పాల్గొన్నారు.

సిబ్బంది సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తాం: ఏఎస్పీ

మచిలీపట్నం క్రైం: పోలీస్ శాఖలో పనిచేసే సిబ్బంది సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తామని జిల్లా ఏఎస్పీ సోమంచి సాయికృష్ణ అన్నారు. గతేడాది మృతిచెందిన కానిస్టేబుల్ కుటుంబ సభ్యులకు ఆయన బీమా చెక్కును అందజేశారు. గిలకలదిండి మెరైన్ స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా పనిచేసే ఎం. వెంకటేశ్వరరావు గడచిన ఏడాది జనవరి 16వ తేదీన రహదారి ప్రమాదబారిన పడి చికిత్స పొందుతూ మృతిచెందారు. ఆయనకు ఇన్సూ్యరెన్స్ ద్వారా రూ.5 లక్షలు మంజూరయ్యాయి. ఆ చెక్కును మృతుని భార్య జమునారాణికి బుధవారం ఏఎస్పీ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెంకటేశ్వరరావుకు శాఖాపరంగా అందాల్సిన ప్రయోజనాలను త్వరితగతిన అందేలా చూస్తామని చెప్పారు.



చెక్కును అందజేస్తున్న ఏఎస్పీ సాయికృష్ణ


రుణాలతో లబ్ధి

భాస్కరపురం: విఘ్నేశ్వరా క్యాటరర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కుటుంబరావు గొల్లపూడిలోని కార్పొరేషన్ ఛైర్మన్ వేమూరి ఆనందసూర్యను బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కుటుంబరావు మాట్లాడుతూ కార్పొరేషన్ అందిస్తున్న రుణాల ద్వారా పేదబ్రాహ్మణులకు ఎంతో లబ్ధి చేకూరుతుందని అన్నారు. ఛైర్మన్ నాయకత్వంలో బ్రాహ్మణులు ఐకమత్యంగా ఉంటూ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు తమ వంత సహాయం అందిస్తామని తెలిపారు.. సంఘ నాయకులు పీవీ ఫణికుమార్, జిశ్రీనివాస్, చలం, ఎం. ప్రసాద్, ప్రసూన, కృష్ణ, శేషు తదితరులు ఛైర్మన్‌ను కలిసిన వారిలో ఉన్నారు.

విద్యాప్రదాత సావిత్రీబాయి పూలే

ఘనంగా నివాళులు

పోర్టురోడ్డు, న్యూస్‌టుడే: మహిళలు చైతన్యవంతులైతేనే సమాజం చైతన్యవంతమవుతుందని విశ్వసించి మహిళలకు చదువు నేర్పించిన విద్యా ప్రదాత సావిత్రీ బాయి పూలే అని బహుజన టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు చేబ్రోలు శరత్‌చంద్ర అన్నారు. సావిత్రీ బాయి పూలే జయంతిని జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. బీటీఏ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో సావిత్రీ బాయి పూలే చిత్రపటానికి శరత్‌చంద్ర, తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేష్ రాష్ట్ర కార్యదర్శి అబుతురాబ్ అలీ, అసోసియేట్ అధ్యక్షుడు రవికుమార్, కోశాధికారి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు. జైహింద్ పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రిన్సిపల్ సూర్యనారాయణ, ఉపాధ్యాయులు పాల్గొని సావిత్రీబాయిపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బహుజన సమాజ్‌వాదీ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ కన్వీనర్ ఆర్మగం మహాలక్ష్మి విజయలక్ష్మి, సుశీల, శ్రీకృష్ణజ్యోతి, శామ్యూల్, రమేష్ తదితరులు పాల్గొన్నారు. జ్యోతిరావుపూలే విజ్ఞానకేంద్రంలో పలువురు మహిళలు పాల్గొన్నారు.



బీఎస్పీ ఆధ్వర్యంలో



బీటీఏ ఆధ్వర్యంలో..

చదరంగం పోటీల్లో భాష్యం విద్యార్థుల ప్రతిభ

పోర్టురోడ్డు: ఇటీవల నిర్వహించిన జిల్లా స్థాయి చెస్ పోటీల్లో స్థానిక భాష్యం పాఠశాల విద్యార్థులు ప్రతిభ చాటుకున్నారు. 6వ తరగతి చదువుతున్న జంపాన శివరామకృష్ణ సీనియర్స్ విభాగంలో విజేతగా నిలిచాడు. బాలికల విభాగంలో జంపాన లక్ష్మీతేజస్వీ ప్రథమ బహుమతి, చావల శైలజ ప్రోత్సాహక బహుమతి, చావల హారతి ద్వితీయ బహుమతిని గెలుచుకున్నారు. ఈ సందర్భంగా ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రిన్సిపల్ చంద్రశేఖర్, నరసింహారావు, ఛాంప్స్ ప్రిన్సిపల్ సత్యప్రియలు అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలను సాధించాలని ఆకాంక్షించారు.

స్వచ్ఛత..ప్రతి ఒక్కరి బాధ్యత



గ్రామస్థులతో కలిసి అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న మురళి

బోగిరెడ్డిపల్లి(పోర్టురోడ్డు), న్యూస్‌టుడే: స్వచ్ఛతను ప్రతి ఒక్కరి బాధ్యతగా స్వీకరించినప్పుడే ఆరోగ్యకరమైన సమాజం ఏర్పడుతుందని బోగిరెడ్డిపల్లి గ్రామ తెదేపా ఇన్‌ఛార్జి తమ్మన మురళి అన్నారు. మండల పరిధిలోని బోగిరెడ్డిపల్లిలో నిర్వహిస్తున్న స్వచ్ఛభారత్ కార్యక్రమం మూడో రోజు కూడా కొనసాగింది. గ్రామస్థులంతా కలిసి గ్రామంలోని శివాలయం ప్రాంతంలో రహదారులను ఊడ్చి శుభ్రం చేశారు. చెరువుగట్టుపై ఉన్న చెత్తాచెదారాన్నితొలగించారు. తమ్మన మురళి మాట్లాడుతూ స్వచ్ఛకలను సాకారం చేసుకునే క్రమంలో తమ వంతు బాధ్యతగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. అనంతరం గ్రామంలో స్వచ్ఛభారత్‌పై అవగాహన ర్యాలీ నిర్వహించారు.

చేతివృత్తులతో ఆర్థిక స్వావలంబన

గొడుగుపేట : చేతివృత్తులు ఆర్థిక స్వావలంబనకు దోహదపడతాయని ఇండియన్‌బ్యాంకు చీఫ్ మేనేజరు టిరాధాకృష్ణ పేర్కొన్నారు. పట్టణ పరిధిలోని డా. పట్టాభి స్మారకగ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన శిక్షణ ముగింపు కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేతివృత్తుల కోసం బ్యాంకులు పలు రుణాలను అందించేందుకు సిద్ధంగా ఉందని తెలిపారు. ఎస్ఎన్‌గొల్లపాలెం సర్పంచి మట్టా మోహన నాంచారయ్య మాట్లాడుతూ సంస్థ ద్వారా అనేక మందికి వివిధ వృత్తుల్లో శిక్షణ ఇవ్వడం అభినందనీయమన్నారు. సంస్థ డైరెక్టర్ దిట్టకవిశ్రీనివాసాచార్యులు మాట్లాడుతూ శిక్షణలో మెలకువలు తెలుసుకున్న అభ్యర్థులు నేడు సొంత యూనిట్లు ఏర్పాటు చేసుకుని అత్యున్నత స్థాయిలో స్థిరపడ్డారని తెలిపారు. అనంతరం శిక్షణ పూర్తి చేసుకున్న 45 మందికి ముఖ్యఅతిథుల చేతుల మీదుగా శిక్షణ ముగింపు ధ్రువ పత్రాలను అందజేశారు. ఫ్యాకల్టీ రాజేందర్, సంస్థ సిబ్బంది, యేసురత్నం, కిషోర్, ప్రసాద్, రమేష్ పాల్గొన్నారు.



ధ్రువపత్రాలను అందజేస్తున్న అధికారులు

EENADU CLASSIFIEDS

BUSINESS SERVICES

WANTED DEALERS / AGENTS

ప్రముఖ నెట్‌వర్క్ మార్కెటింగ్ కొరకు డీలర్స్ డిస్ట్రిబ్యూటర్స్ కావలెను. Franchise కొరకు సంప్రదించండి. 8142657223, 040 38163916.

BUSINESS OFFER

ఫ్రీ ట్రైనింగ్.. ఫ్రీ ట్రైనింగ్.. మీకు మీరుగా సంపాదించుకొనే విధంగా స్వతంత్రంగా, ఆర్థికంగా అభివృద్ధి చెందేవిధంగా షేర్ మార్కెట్ నందు ట్రైనింగ్ ఇవ్వబడును. ✆ 99517 83555.

హోల్‌సేల్ వస్త్రవ్యాపారులకు మాపద్ద ఆఫ్ శారీస్, డ్రెస్‌మెటీరియల్స్, షూటింగ్ షర్టింగ్ మ్యానుఫ్యాక్చరింగ్ కాస్ట్‌కు లభించును. Hyd: 7095930991/ 9121017798/ E/G ద్వారపూడి: 7337530469

థర్మోకోల్ & పేపర్‌ప్లేట్స్, టీ కప్స్, అగరబత్తి తయారీ మెషిన్లు & రా మెటీరియల్ కలవు. నెల 20 వేలు ఆదా, బై బ్యాక్ అగ్రిమెంట్, (నో చార్జెస్). శ్రీ ఇంజినీరింగ్, విజయవాడ - 88972 67259.

ఏదైనా సొంతంగా వ్యాపారం పెట్టాలనుకునేవారికి గొప్ప అవకాశం. మీ ప్రాంతంలోనే ఉంటూ తక్కువ పెట్టుబడితో నెలకు 25 వేలు ఆపైన సంపాదించుకోవచ్చు. ✆ 99661 44067.

PACKERS & MOVERS

మీరు ఇల్లు మారాలంటే అమ్ములు ప్యాకర్స్ & మూవర్స్ ప్యాకింగ్/ లోడింగ్/ అన్‌లోడింగ్ ట్రాన్స్‌పోర్టేషన్ ఏ ప్రాంతానికైనా సరే సంప్రదించండి. ✆ 96662 49249, 90520 16555.

EDUCATION

Core & Adv.Java by Mr. Surya 10+ Yrs. Real Time Faculty 4 Weeks (Sat & Sun- 50 Hrs.) Batch Starts: 05-01-2018. ✆ 83412 62728.

HEALTH CARE

బొల్లి, తెల్లమచ్చలు, సోరియాసిస్‌లకు ఎటువంటి పత్యంలేని చికిత్స కలదు. మందులు ఉచితముగా ఇవ్వబడును. సంప్రదించండి 79953 92747, 96030 55647.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసింది గా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటన ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్ లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

HOME NEEDS

MOSQUITO SCREENS

Image మస్కిటోనెట్స్ డోర్స్ & విండోస్, మాడ్యులర్‌కిచెన్, చిమ్నీ + Hobs @ పాలిక్లినిక్‌రోడ్, బెంజిసర్కిల్ దగ్గర VJA ✆ 98494 23555, 98661 56677.

PEST CONTROL

చెదల నివారణ భారతదేశం పెస్ట్ కంట్రోల్ చెదలకు 5 సం.లు, బల్లులు బొద్దింకలకు 6 నెలలు. వాసనలేని మరకలుపడని ఇమ్యు సంస్థ. VIJ. ✆ 94411 06194, 98669 30889.

FURNITURE & FURNISHING

HOME FURNISHING



PEOPLE CARE

OLD AGE HOME

విజయ్ ఓల్డేజ్ హోం & హోంకేర్ సర్వీస్. వృద్ధులు, మంచాన ఉన్నవారికి 24 గం॥ సేవలు చేయుటకు ఆయా/ అటెండర్లను మీ ఇంటికి పంపగలము. ✆ 99121 73322, 99124 53322.

REAL ESTATE

A.P.Govt అమరావతి రాజధాని నిర్మాణములకు రైతులనుంచి తీసుకొన్న భూములకు ప్రతిగా సచివాలయం/VIT ప్రాంతంలో రైతులకిచ్చిన స్థలము అమ్మకము. J.P.రావు. ✆ 84640 37777.

రాజధాని అమరావతి రాయపూడి మండదం, ఉద్దండరాయునిపాలెం వెలగపూడికి అతి దగ్గరలో గ॥ 7500/- అపార్ట్‌మెంట్ ప్లాట్ 15 లక్షలు. బ్యాంక్‌లోన్ కలదు. 92464 70909.

FLAT FOR SALE

గన్నవరంలో Sft Rs.2,500/-, 2 BHK & 3 BHK అమ్మకం. గేటెడ్ కమ్యూనిటీ, 80% బ్యాంక్ లోన్, ఎయిర్‌పోర్టుకి 1.5 Km. కోటేశ్వరరావు. ✆ 93949 99945.

3 BHK ఇండివిడ్యువల్ ఫ్లోర్ 2200 S.Ft. బందరురోడ్డు పొదరపేట Vertex దగ్గర మెలామిన్ పాలిష్ డోర్స్ & విండోస్ 2 కార్ల పార్కింగ్, ఆటోమేటిక్ లిఫ్ట్, జనరేటర్, వుల్‌పర్నిష్డ్ ఫ్లాట్ N/Fతో గృహప్రవేశానికి సిద్ధముగా ఉన్నవి. ✆ 99853 04967.

HOUSE FOR SALE

42 లక్షలకే Benz Circle కు 12 KM పరిధిలో 183 చ॥గ॥లలో నిర్మిస్తున్న ఇండివిడ్యువల్ & Duplex హౌస్‌లు 80% Loan సౌకర్యంతో అమ్మకం. ✆ 80961 23123.

41 లక్షలకే ఇండివిడ్యువల్ & Duplex హౌస్‌లు. బందరు రోడ్డుకి సమీపంలో 100 అడుగుల రోడ్ ఫేస్. రైల్వేస్టేషన్‌కి 4 KM & ఎయిర్‌పోర్టుకి 8 KM దూరంలో 80% లోను M.P డెవలపర్స్. ✆ 98481 34126.

99 హౌసెస్ గల హౌసింగ్ కాలనీలో 200/ 254 చ॥గ॥లలో మీ ప్లాన్ ప్రకారం హౌసెస్ నిర్మించబడును. ఎయిర్‌పోర్ట్, HCL, L&T, IT పార్క్‌లకు సమీపమున కేసరపల్లిలో బ్యాంక్‌లోన్ సౌకర్యం కలదు. ✆ 92489 31111.

LAND FOR SALE

కృష్ణాజిల్లా నూజివీడు దగ్గర ముసునూరు గ్రామ పరిధిలో నల్లరేగడి ఆనుకొని బోరు వసతి గల 6 ఎకరముల మాగాణి భూమి అమ్మకమునకు కలదు. ఎకరం రేటు17 లక్షలు. ✆ 94906 36217.

వణుకూరు, పెనమలూరు మండలం, R.N.B. రోడ్డు ప్రక్కన, బందరురోడ్డుకి దగ్గరలో 1 ఎకరం, 60 సెంట్లు పొలం అమ్మబడును. సంప్ర: ✆ 99893 60614.

కృష్ణాజిల్లా జి.కొండూరు (మం) తెల్లదేవరపాడు (గ్రా). 1 ఎ॥ కానీ 2 ఎ॥ 65 సెంట్లుగాని మామిడితోట అమ్మబడును. బోర్, మోటారు కలవు. ✆ 79974 37146, 94903 07146.

గన్నవరం ఎయిర్‌పోర్ట్‌కు అతిదగ్గరలో 60 సెంట్లు పొలం అమ్మకము. కావలసినవారు సంప్రదించండి. ✆ 90304 89489.

PLOT FOR SALE

మధ్యతరగతి వారు కోటీశ్వరులయ్యే మంచి అవకాశం. తక్కువ పెట్టుబడి ఎక్కువ భూమి 22 సెంట్లు 100 ఎర్రచందనం చెట్లు (పట్టాదారు పాస్‌బుక్‌తో) స్పాట్ రిజి॥ 8వ సం నుండి ఆదాయం 15 గ్రా॥ గోల్డ్‌ఫ్రీ. ✆ 88018 03689.

Kankipadu, Vijayawada: CRDA Aprvd. Plots: 143, 183, 200, 220, 234, 250 & 327 Sq.Yds @ Rs: 11,999/- Per Sq.Yd. Ph: 9959834503 & 9030262246.

విజయవాడ బందరురోడ్డు, కంకిపాడు నందు CRDA ప్లాట్స్ ఇల్లుకట్టుకొనుటకు అనుకూలంగా బ్యాంక్‌లోన్ సౌకర్యంతో కలవు. ✆ 98481 83304.

మంగళగిరి నుండి రాజధాని వైపు గేటెడ్ కమ్యూనిటీ వెంచర్‌లో ప్లాట్లు, విల్లాలు, LEPL వారి సౌజన్యంతో డ్రీమ్‌సిటీ ఫేజ్ -1,2,3, లోన్ సౌకర్యం. శ్రీసాయిప్రగతి ఇన్‌ఫ్రా & డెవలపర్స్. ✆ 99661 49858.

కృష్ణాజిల్లా, గన్నవరం గర్ల్స్ హైస్కూల్ దగ్గరలో 10 సెంట్లు ఇళ్లస్థలము (నార్త్ ఈస్ట్ కార్నర్ బిట్) అమ్మబడును. నో బ్రోకర్స్. ఫ్రీ సంప్రదించండి. 93475 08464.

తేలప్రోలు సరోజినిదేవి ఇంజనీరింగ్ కాలేజ్ ప్రక్కన పద్మశ్రీ వెంచర్‌లో 278 చ.గ. N/E కార్నర్ ప్లాట్ అన్ని సదుపాయాలతో అమ్మకం ✆ 90304 89489.

గన్నవరం ఎయిర్‌పోర్ట్ వెనుక శుభగృహ వెంచర్‌లో N/E కార్నర్ 400 చ.గ. ప్లాట్ అన్ని సౌకర్యాలతో అమ్మకం. ✆ 90304 89489.

నంబూరు VVIT కాలేజ్ దగ్గర్లో పంచాయితీ ప్లాట్లు 110 చ.గ.లు రూ. 5 లక్షలు & చెవిటికల్లు, నందిగామ హైవే ఆనుకొని CRDA LP No's గల ప్లాట్లు అమ్మకం. ✆ 99081 66858.

కుంచనపల్లి: హార్ట్ ఆఫ్ ది సిటీలో రెండు ఎకరాల్లో రాబోతున్న దూప్లెక్స్ విల్లాస్‌కి ఆనుకొని గజం 16 వేలకే అమ్మకం. 1000 గజాలు మాత్రమే. ✆ 94944 98809.

400 చ॥గ॥ ప్లాటు గోసాల to కంకిపాడు 200 అ॥ బందరురోడ్డు ఆనుకుని గోసాల చైతన్య టెక్నోస్కూల్ ప్రక్కన 400 చ॥గ॥లు అమ్మకం.
✆ 98487 14252

TO-LET

2 B/R 1st Floor D.No-297. Left Side V Lane, Veerakakani St, Srinivasa Nagar Bank Colony, Ring Road. ✆ 89784 58577.

పటమట 3rd ఫ్లోర్‌లో 2 రూములు అన్ని సౌకర్యాలతో అద్దెకు కలదు. బ్యాచిలర్, ఎంప్లాయిస్‌కు అనుకూలం. కోనేరువారి వీధి, Opp: సోనోవిజన్. ✆ 93947 48101.

ఇళ్లు, అపార్టుమెంట్లు 2,3 B/R కమర్షియల్ ఆఫీస్ గోడౌన్స్ కావాలన్నా, ఇవ్వాలన్నా సం॥ శ్రీ సాధన రెంటల్ ఏజెన్సీ. ✆ 0866 - 2470680, 92464 77680.

WANTED

విజయవాడ టౌన్ మరియు పరిసర ప్రాంతాలలో ప్రముఖ చాయ్ బాబు చాయ్ 'టీ' అవుట్‌లెట్స్‌కి మంచి కమర్షియల్‌లో షాపులు అద్దెకు కావలెను. ✆ 93935 25252, 93930 40404.

JOBS

Ignis Careers Pvt Ltd., An English Training Frim is Recruiting Sales/ Marketing: 3 Years Exp. in School Related Business, Banking, Insurance Etc., Salary: 20K to 30K. Locations: Krishna, Guntur. Apply with CV/ Resume to hr@igniscareers.com, ✆ 9100778563/ 9989027755. (Call Between Mon-Sat 9.30 AM- 6 PM)

Lady Clerk to Work 10-7, Qua: Deg, Age: 25 Below, Sal: 7,000+1000/- Comn Cost with Originals. Rajiv Academy, VJA-10. ✆ 9392762257

Wanted Experienced Male RM's and Team Leaders Q: Degree / MBA Sal: 15k-30k+Incentive+ Bonus ✆ 98497 44553, 91821 70966.

సూపర్‌వైజర్స్ కావలెను. ప్రభుత్వరంగ సంస్థ కాంట్రాక్టర్ వద్ద లైట్ వెహికల్స్ (కార్స్) మెయింటెనెన్స్ చూసుకొనుటకు అనుభవం గలవారు కావలెను. ఆకర్షణీయమైన జీతం. ✆ 99121 26115.

కారు డ్రైవర్స్ కావలెను. ప్రభుత్వరంగ సంస్థ కాంట్రాక్టర్ వద్ద పనిచేయుటకు మంచి నడవడిక + LMV లైసెన్స్ + బ్యాడ్జి కలిగిన డ్రైవర్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం. ✆ 99121 26115.

Domestic కాల్ సెంటర్‌లో పనిచేయుటకు స్త్రీ/పు 120 మంది కావలెను. Qly: 10 to PG. ✆ 98856 62957, 98856 63761. ఏలూరు రోడ్, VJA.

SNAP Advertising నందు గ్రాఫిక్ డిజైనర్ కావలెను. (2 సం. అనుభవం), snapcommunication@gmail.com ✆ 88974 96676.

BANSALS రెడీమేడ్ లేడీస్‌వేర్ షోరూమ్ నందు పనిచేయుటకు అనుభవం గల సేల్స్‌గర్ల్స్ కావలెను. జీతం: 10,000/- పైన. బీసెంట్‌రోడ్, VJA. ✆ 98490 81159.

ప్రముఖ కంపెనీలో పనిచేయుటకు మేనేజర్స్, టెలికాలర్స్ కావలెను. (ఫ్రెషర్స్ కూడా అర్హులే. Age: 25 - 55. ✆ 98664 17445.

స్వగృహఫుడ్స్‌లో పనిచేయుటకు సేల్స్ గర్ల్స్, సేల్స్ బాయ్స్ కావలెను. Contact: స్వగృహఫుడ్స్, బందరురోడ్, విజయవాడ-10 ✆ 99498 45000.

స్వగృహఫుడ్స్‌లో పనిచేయుటకు కంప్యూటర్ బిల్లింగ్ ఆపరేటర్స్ కావలెను. అర్హత డిగ్రీ. ★ స్వగృహఫుడ్స్, M.G. రోడ్డు, VJA-10 ✆ 99498 45000.

Leading Financial Services Invites Retd/ Un Employed/ House Wives/ Businessmen. P/F Time. Earn upto 50K P.M. Age: 25-65. Q: Inter+ ✆ 84639 93595, 93932 12324.

E-Commerce Officer's for BBonline Solutions for Vijayawada, Gudivada, Nuzivid, Machilipatnam. Qul-Any Degree, 2-Y Exp/MBA-Freshers Attractive Sly+Incentives. Interview on 04,05,06 Jan. ✆ 80734 31658, 97664 34204.

Req Civil Eng(JR/SR) with 2 to 15 yrs Exp To work in Railway BGLINE Project. ✆ 82973 13335. E-mail:irpinfratech@yahoo.in.

Work from Home are you looking for PartTime Job. bbcpro.com ✆ 70957 80343, 72880 52346.

Wanted Lady Accountant with B.Com & Tally 3 Years Experience needed. Mail: fortunefeeds.com ✆ 88866 69436.

B.Sc/ M.Sc/ B.Pharmacy (QC)/ Lab Technicians/ Telecallers/ Front Office/ Cashier/ Banking/ Mechanical/ Storse/ Net Working. ✆ 0866-6641333.

Computer Operator Jobs for Freshers/ Females. Free Training, No Target, Direct Placement. Q: Inter/ Deg/ Diploma. ✆ 98481 89218.

స్త్రీ/పు కర్సు, టెలికాలర్స్, రిసెప్షనిస్ట్, కంప్యూటర్ ఆపరేటర్స్ ఏజెంట్స్ ఎగ్జిక్యూటివ్స్ మా బ్రాంచ్ నందు చేయుటకు అర్హతను బట్టి జీతం, డిగ్రీ ఆపైన. రోహిణి ✆ 94904 16355, 94401 57931.

రెడీమేడ్ షాపులో 2 సం.లు పైన అనుభవంగల కంప్యూటర్/ బిల్లింగ్ ఆపరేటర్, సేల్స్‌మెన్ M/F కావలెను. విజయ డ్రెస్సెస్, VJA. ✆ 98491 43822.

ఎలక్ట్రీషియన్స్, హెల్పర్స్ కావలెను. నెల జీతం లేక రోజువారి వేతనం SN పురం, గాంధీ కో ఆపరేటివ్ బ్యాంక్ ప్రక్కన, VJA ✆ 95053 46392, 77939 66328

విజయవాడలోని లోన్స్ & బీమా కంపెనీలో స్త్రీ/పురుష అభ్యర్థులు కావలెను. Q: డిగ్రీ to PG, Age: 23 to 30, Sal: 11,000/- to 15,000/- ✆ 80745 99880.

విజయవాడ బందరురోడ్డు M&M షోరూం దగ్గర ముస్తిఫ్స్ ఇంటిలో వంట చేయుటకు వంటమనిషి (F) పనిచేయుటకు పనిమనిషి (F) కావలెను. పనినిబట్టి జీతం. ✆ 99893 50403.

హైదరాబాద్‌లోని ఇళ్ళల్లో 24 గం.లు వృద్ధులకు సేవచేయడానికి, పిల్లలను చూసుకోవడానికి 100 మంది ఆడ/మగవారు కావలెను. జీతం:10 వేలు, భోజనం+వసతి ఫ్రీ.✆ 7032025222

Jr. అకౌంటెంట్స్– 02, Tally నందు 2- 5 సం. అనుభవం & Sr. సివిల్ ఇంజనీర్ B.Tech/ M.Tech కలిగి అపార్ట్‌మెంట్స్ కన్‌స్ట్రక్షన్ రంగంలో 10 - 15 సం. అనుభవం. ✆ 94942 53749.

విజయవాడలో ప్రముఖ యాడ్ ఏజెన్సీలో కోరల్‌డ్రా, అడోబ్‌ఇల్లస్ట్రేటర్, ఫోటోషాపులలో 2 సం.ల అనుభవం కలిగిన గ్రాఫిక్ డిజైనర్ కావలెను. సం॥ ✆ 94914 14477.

వాటర్‌ప్లాంట్ నందు పనిచేయుటకు హౌస్‌కీపింగ్ (F), ఆఫీస్‌బాయ్, మార్కెటింగ్ (M) కావలెను. ఆటోనగర్ 100 అడుగులరోడ్, హిందూపాఠశాల ప్రక్కన. ✆ 0866-2551955.

విజయవాడలోని ప్రైవేటు బ్యాంకులలో ఉద్యోగాలకు M/F కావలెను. ఖాళీలు: 18, జీతం: 18K - 22K, Q: ఇంటర్ - PG. ✆ 90590 23542, 90529 40550.

పటమట పంటకాలువ రోడ్డులో బీమా ఆఫీస్ నందు పనిచేయుటకు లేడీ టెలికాలర్స్ మరియు పికప్‌బాయ్స్ కావలెను. Q: ఇంటర్. ★ జీతం + ఇన్సెంటివ్స్. ✆ 92980 56789.

గన్నవరం దగ్గరలో ఉన్న స్కూల్‌లో పనిచేయుటకు 1st క్లాస్ అన్ని సబ్జెక్టులు చెప్పుటకు టీచర్ కావలెను. ✆ 89850 58168.

Children Homeలో పనిచేయుటకు లేడీ సూపర్‌వైజర్ కావలెను. వయస్సు: 35 - 40. ✆ 89850 58168.

Walk In Interview ప్రకాశం జిల్లాలోని ప్రముఖ చిట్‌ఫండ్ నందు పనిచేయుటకు B.M, రికవరీ మేనేజర్, కలెక్షన్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. మరియు విజయవాడ H.O నందు చిట్‌ఫండ్ సంస్థనందు లీగల్ యాక్టివిటీస్ తెలిసిన లీగల్ ఆఫీసర్ & ఆఫీస్ బాయ్స్ కావలెను. ✆ 83675 56969.

ప్రముఖ సెక్యూరిటీ సంస్థలో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్/ వాచ్‌మెన్ M/F వెంటనే కావలెను.✆ 70133 34507, 93999 91929.

హోమ్‌లోన్స్ అసోసియేట్ ఆఫీస్‌లో వర్క్ చేయుటకు డిగ్రీ (or) ఇంటర్ (M) చదివి కంప్యూటర్ నందు అనుభవం ఉన్నవారు కావలెను. ✆ 98662 47581.

Airtel సంస్థ నందు పనిచేయుటకు టెలికాలర్స్ కావలెను. Opp. SBI, గాంధీనగర్, విజయవాడ. ✆ 99084 42541, 80997 77577.

రెడీమేడ్ మెన్స్‌వేర్ నందు మార్కెటింగ్ అనుభవం కలిగిన మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ కర్నూలు జిల్లాలో పనిచేయుటకు కావలెను. సిద్ధ రెడీమేడ్స్ నంద్యాల, కర్నూలు జిల్లా. Cell: 93922 14856.

సెక్యూరిటీ మార్కెటింగ్‌లో 2సం॥ల అనుభవం, విజయవాడలో పనిచేయాలి. ఏదైనా డిగ్రీ, స్వంత వాహనం, మంచి జీతం, అలవెన్సులు, మొబైల్ సౌకర్యం, ఇన్సెంటివ్‌లు పొందవచ్చు. సురభి సెక్యూరిటీ సర్వీసెస్, విజయవాడ ✆ 7995599940

ఆంధ్రామేడ్ సేల్స్ & డిస్ట్రిబ్యూషన్ ప్రై.లి.కి లోన్స్ డిపార్ట్‌మెంట్ నందు పనిచేయుటకు టెలికాలర్స్ - (F), ఎగ్జిక్యూటివ్స్ - (M) కావలెను. మరియు నూజివీడు, గుడివాడ, గుంటూరులలో ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ✆ 93479 00192.

CNC ఆపరేటింగ్ & Artcam, Coreldraw అనుభవంగల యువకులు మరియు మార్కెటింగ్‌కి ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ✆ 0866 - 6570789.

ఇడిలో పనిచేయుటకు వాచ్‌మెన్ కుటుంబంతో నివాసముండుటకు కావలెను. వ: 40 సం॥ to 50 సం॥లలోపు. సంప్ర॥ ఆర్.కె. హైస్కూల్, కామకోటినగర్, విద్యాధరపురం, RTC వర్క్‌షాపు రోడ్డు, విజయవాడ. ✆ 98491 48241.

ప్రముఖ బ్యాంకు సంబంధిత సంస్థ విజయవాడలో పనిచేయుటకు ★ అనుభవం గల కలెక్షన్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. 2 వీలర్ తప్పనిసరి. ✆ 90321 34222/ 90307 44999.

నాగార్జున సిమెంట్స్ కొండపల్లి నందు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. జీతం, 8 గం. డ్యూటీ+ OT. ఫ్రీ రూం. క్యాంటీన్ సదుపాయం, నో ఫీజు ✆ 70754 36284, 97035 02634.

TOURS & TRAVELS

గోవా, కర్ణాటక 20 క్షేత్రాల యాత్ర జనవరి 19న జనవరి 29న శిరిడీ+ 5 జ్యోతిర్లింగాలతో 21 క్షేత్రాలు, శివరాత్రికి రామేశ్వరం+ 30 క్షే॥ ఫిబ్రవరి 7న. ✆ 98662 46466.

కర్ణాటక టూర్ మైసూర్, శృంగేరి, కుక్కే శ్రీరంగం 8 రో॥ 6800/- 27-1 బయ॥ ★ కాశీ మినిటూర్ 3 రో॥ కాశీ, ప్రయాగ, సీతామడి, 3300/- వయ॥ 31-1 & 22-2 సత్యసాయి టూరిజం 7674806567.

శబరిమలై యాత్ర 23 యాత్రలు, 9 రోజులు. భోజనం+ 2 పూటల టిఫిన్, రూ.4500, 9-1-18న బయలుదేరును. మాటూర్స్. ✆ 92488 08361, 97031 04453.



పరువు కోసం ప్రాణం తీశాడు..!

కన్నబిడ్డను చంపిన తండ్రి ★ పోస్టుమార్టం నివేదికతో హత్య కేసుగా మార్చిన పోలీసులు

అజిత్‌సింగ్‌నగర్, న్యూస్‌టుడే: పాయకాపురంలో నాలుగురోజుల కిందట జరిగిన ఓ బాలిక మరణంపై విచారణ చేపట్టిన పోలీసులకు బహిర్గతమైన విషయాలు దిగ్భ్రాంతికి గురి చేశాయి. కన్నతండ్రే కర్కశంగా మారి మద్యం మత్తులో కన్నబిడ్డను హతమార్చి తనకేం తెలియనట్లుగా కుటుంబసభ్యులను ఒప్పించాడు. దీంతో అంతా ఆ బాలిక అంత్యక్రియలకు సిద్ధం చేశారు. రోజూ పాఠశాలకు వెళ్లే బాలిక మృతి చెందడం ఏమిటని చుట్టుపక్కల వారి అనుమానాలు కాస్తా పోలీస్‌స్టేషన్‌కు చేరాయి. కుటుంబసభ్యులను ఒప్పించి తప్పించుకునేందుకు ప్రయత్నించిన అతడ్ని విధి మాత్రం వదిలి పెట్టలేదు. ఎదిగిన కుమార్తెను పరువు కోసం కాటికి పంపించాడని పోస్టుమార్టం నివేదిక, పోలీసుల దర్యాప్తులో తేలింది. అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసిన కేసును పోలీసులు హత్యానేరంగా మార్చారు.

పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పాయకాపురం ఉడాకాలనీ ప్రాంతానికి చెందిన అల్లు రమణ, లక్ష్మిలకు ముగ్గురు సంతానం. పెద్దకుమార్తె అల్లు కృష్ణవేణి(14) స్థానికంగా ఉన్న పుచ్చలపల్లి సుందరయ్య పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతోంది. ఈ నెల 30వ తేదీన బాలిక మృతి చెందింది. కడుపునొప్పితో చనిపోయిందని కుటుంబ సభ్యులకు చెప్పి గుట్టుచప్పుడు కాకుండా అంత్యక్రియలు చేసేందుకు తండ్రి రమణ ప్రయత్నించాడు. అతని ప్రవర్తనలో మార్పు రావడం.. ఆరోగ్యంగా ఉండే బాలిక అకస్మాత్తుగా మరణించడం చుట్టుపక్కల వారిని కదిలించింది. వెంటనే నున్న పోలీసులకు సమాచారం అందించారు. దీంతో రంగ ప్రవేశం చేసిన పోలీసులు బాలిక మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం అదే రోజు రాత్రి ఆసుపత్రికి తరలించారు. ముందుగా అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టగా పోలీసులకు వాస్తవాలు తెలిశాయి. అల్లు కృష్ణవేణి తన తండ్రి అల్లు రమణ



మృతి చెందిన బాలిక (పాతచిత్రం)

ఫోన్‌లో నుంచి గుర్తు తెలియని వ్యక్తితో మాట్లాడిందని.. ఈ విషయంపై ఈ నెల 29వ తేదీ రాత్రి బాయ్‌ఫ్రెండా? స్నేహితుడా? ఎవరితో మాట్లాడావంటూ బాలికను తీవ్రంగా కొట్టాడు. మరుసటి రోజు మధ్యాహ్నం మద్యం తాగి వచ్చి కుమార్తెను ప్రశ్నిస్తూ తీవ్రంగా కొట్టాడు. అడ్డొచ్చిన భార్యను కూడా కొట్టడంతో ఆమె స్పృహ కోల్పోయింది. పరువు తీస్తావా? అంటూ బాలిక మెడకు చీరవేసి లాగడంతో అక్కడికక్కడే మృతి చెందింది. ఏమీ తెలియనట్లుగా ఆమెను బీరువా పక్కన పడుకోబెట్టి నిద్రపోయాడు. తర్వాత బాలిక తల్లి లేచి చూసేసరికి చనిపోయినట్లు గ్రహించారు. ఎలా మృతి చెందిందని అతడ్ని ప్రశ్నించడంతో తనకేం తెలియదని చెప్పాడు. ఈ విషయం బయటకి రాకుండా కుటుంబ సభ్యులకు మాయమాటలు చెప్పి అంత్యక్రియలు నిర్వహించేందుకు ప్రయత్నించాడు. దీనిపై బుధవారం పోస్టుమార్టం నివేదిక రావడంతో బాలికది బలవన్మరణంగా తేలినట్లు పోలీసులు చెప్పారు. అనుమానాస్పద మృతి కేసును హత్యానేరంగా నమోదు చేశారు. నిందితుడ్ని అదుపులోకి తీసుకుని ప్రశ్నిస్తున్నారు. పరువు కోసం కన్నబిడ్డను తండ్రే చంపినట్లు పోలీసులు తెలిపారు.

నిల్వ చేసిన ఇసుక పట్టివేత

పెదకొమిర (గంపలగూడెం), న్యూస్‌టుడే: మండలంలోని పెదకొమిర శివారు తోటమూలకు సమీపంలోని మామిడితోటలో అక్రమంగా నిల్వ చేసిన ఇసుకను బుధవారం సాయంత్రం రెవెన్యూ అధికారులు పట్టుకున్నారు. వినగడపలో ఇసుక అక్రమ రవాణాపై వైకాపా, తెదేపా వర్గీయుల మధ్య వాగ్వాదం జరిగిన నేపథ్యంలో అధికారులు అప్రమత్తమయ్యారు. తోటమూల నుంచి వినగడప వెళ్లే రహదారిలో మామిడి తోటలో నిల్వ చేసిన ఇసుక నిల్వలను గుర్తించిన ఎస్సై పి.శివరామకృష్ణ తహసీల్దారు షాకీరున్నీసాబేగంకు సమాచారం ఇచ్చారు. ఆమె ఆదేశాల మేరకు ఆర్ఐ నాగమల్లేశ్వరరావు, వీఆర్వోలు మామిడి తోటలో ఉన్న 35 ట్రాక్టర్ల ఇసుకను స్వాధీనం చేసుకున్నారు. కోన గోపాలరావు, పీట్ల రాంబాబు సిమెంట్ ఇటుకల తయారీకి ఇసుక అక్రమంగా నిల్వ చేసినట్లు గుర్తించారు. మామిడి తోటలో నిల్వ చేసిన ఇసుకను జేసీబీ, ట్రాక్టర్లు ఏర్పాటు చేసి రెవెన్యూ కార్యాలయం వద్దకు తరలిస్తున్నారు. 29 ట్రాక్టర్ల ఇసుక తరలించగా మరో ఏడు ట్రాక్టర్ల ఇసుక తరలించాల్సి ఉంది. గంపలగూడెం, పెదకొమిర గ్రామాల పరిధిలో సిమెంట్ ఇటుకల తయారీదారులు వందలాది ట్రాక్టర్ల ఇసుకను కట్లేరు నుంచి అక్రమంగా తరలిస్తూ వ్యాపార అవసరాలకు వినియోగిస్తున్నారు.



తోటమూల సమీప మామిడి తోటలో నిల్వ చేసిన ఇసుక కుప్పలు

తాళాలు వేసి ఉన్న ఇళ్లే లక్ష్యం..!

ఆకివీడు, న్యూస్‌టుడే: తాళాలు వేసి ఉన్న ఇళ్లే లక్ష్యంగా దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరు సభ్యుల ముఠాను పోలీసులు బుధవారం అరెస్టు చేశారు. ఇందుకు సంబంధించి.. ఆకివీడు, పాలకోడేరు ఎస్సైలు సుధాకర్‌రెడ్డి, వెంకటేశ్వరరావు కథనం మేరకు.. ఆకివీడు మండలం దుంపగడప గ్రామానికి చెందిన పులవర్తి లీలాసాయిగుప్తపై గతంలో కృష్ణాజిల్లా కైకలూరు గ్రామీణ, ఆకివీడు పోలీస్‌స్టేషన్ల పరిధిలో పలు కేసులు నమోదయ్యాయి. ఇతను ఆకివీడుకు చెందిన బొల్లా అభిరామ్‌తో పరిచయం పెంచుకుని, సులువుగా డబ్బు సంపాదించాలనే దురాశతో తాళం వేసి ఉన్న ఇళ్లలో రాత్రి సమయాల్లో దొంగతనాలకు పాల్పడుతూ వచ్చారు. ఈక్రమంలో గుంటూరు జిల్లా తాడేపల్లి, విజయవాడ నగరంలోని సత్యనారాయణపురం, మాచవరం, కృష్ణా జిల్లా వీరవల్లి, పశ్చిమ గోదావరి జిల్లా పెదపాడు, ఉండి, పాలకోడేరు పోలీస్‌స్టేషన్ల పరిధిలో దొంగిలించిన సొత్తును విజయవాడ చిట్టినగర్, ఆకివీడులోని మణప్పురం సంస్థలో, దుంపగడపలోని లీలా సాయిగుప్త తల్లి పులవర్తి భాగ్యవెంకటలక్ష్మీ ఇంట్లో దాచారు. ఏడాది పాటు చోరీలకు పాల్పడి దాచిన బంగారం, వెండిని అమ్మేందుకు భీమవరం వెళుతుండగా.. భీమవరం గ్రామీణ సీఐ నాగరాజుకు అందిన సమాచారం మేరకు.. పాలకోడేరు మండలం గొల్లలకోడేరు వద్ద వాహనాలు తనిఖీ నిర్వహించి.. సాయిగుప్త, అభిరామ్‌లను అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి రూ.10లక్షల విలువజేసే సుమారు 25 కాసుల బంగారం, మూడు కిలోల వెండి వస్తువులు, ఓ ద్విచక్రవాహనం, ల్యాప్‌ట్యాప్ స్వాధీనం చేసుకున్నారు. నిందితులను గురువారం భీమవరం కోర్టులో హాజరుపరుస్తామని వెల్లడించారు.



నిందితుల నుంచి పోలీసులు స్వాధీనం చేసుకున్న బంగారం, వెండి వస్తువులు

'నాటుసారా తయారు చేస్తే ప్రభుత్వ పథకాలకు అనర్హులు'

చినగొల్లపాలెం (కృత్తివెన్ను), న్యూస్‌టుడే: నాటుసారా తయారు చేస్తే, సంబంధిత వ్యక్తులకు ప్రభుత్వ పథకాలు రద్దు చేయాల్సిందిగా కలెక్టర్‌కు సిఫారసు చేస్తామని ఎక్సైజు సూపరింటెండెంటు ఎం.మనోహ తెలిపారు. బుధవారం కృత్తివెన్ను మండలంలోని చినగొల్లపాలెం దీవిలో ఎక్సైజు దాడులు నిర్వహించి 14 కేసులు నమోదు చేసి ఎనిమిది మందిని అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాటుసారా తయారు చేస్తే భవిష్యత్తులో ప్రభుత్వ నుంచి వచ్చే అన్ని రకాల సంక్షేమ పథకాలను పూర్తిగా రద్దు చేయాల్సిందిగా కలెక్టర్‌కు నివేదిక పంపనున్నట్లు ఆయన తెలిపారు. చినగొల్లపాలె దీవిలో 18 లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఆరు మద్యం బెల్టు దుకాణాలపై కేసులు నమోదు చేసి, ఆరుగురిని అరెస్టు చేశామని, 12 లీటర్ల మద్యం స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నిరంతరం నాటుసారా తయారీపై దాడులు కొనసాగిస్తామన్నారు. గ్రామాల్లో నవోదయం సాధించేందుకు కృషి చేస్తున్నట్లు మనోహ తెలిపారు. ఎక్కడైనా నాటుసారా తయారు చేస్తున్నట్లు అనుమానం ఉంటే 94409 02441 ఫోన్ నంబరుకు సమాచారం ఇవ్వాలని ప్రజలను కోరారు.



నాటుసారా బట్టీలను ధ్వంసం చేస్తున్న ఈఎస్ మనోహ, సిబ్బంది.

వానర మూక హల్‌చల్

కంచికచర్ల: కంచికచర్లలో బుధవారం వానరాల మూక హల్‌చల్ చేసింది. పలువురిపై దాడి చేశాయి. స్థానిక వసంత కాలనీలో ఒక్కసారిగా గుంపులుగా రావడంతో స్థానికులు హడలి పోయారు. దాడి చేయడంతో ఒక చిన్నారితో సహా ఐదుగురు గాయపడ్డారు. చింపిరాల భార్గవి, మోగులూరి రామకృష్ణ, తోట కృష్ణ, పారేపల్లి వెంకటేశ్వరరావు, సాయిలు గాయపడ్డారు. వానరాల సంచారంతో కాలనీ వాసులు పరుగులు తీశారు. ఈక్రమంలో పలువురు కింద పడటంతో గాయాలయ్యాయి.

పాఠశాల బస్సు- లారీ ఢీ



ఎదురెదురెదురుగా ఢీకొన్న పాఠశాల బస్సు, లారీ

కనుమూరు(గ్రామీణ పామర్రు), న్యూస్‌టుడే: మండలంలోని కనుమూరులోని విజయవాడ- మచిలీపట్నం జాతీయ రహదారిపై బుధవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. వివరాల్లోకి వెళ్తే ఉయ్యూరు శ్రీ విశ్వశాంతి ఆంగ్ల మాధ్యమం పాఠశాలకు చెందిన బస్సు 40 మంది విద్యార్థులతో కనుమూరు మీదుగా మొవ్వ మండలం పెడసనగల్లు వెళ్తోంది. బస్సు స్థానిక కనుమూరు చెక్‌పోస్టు సమీపంకి రాగానే పామర్రు వైపు నుంచి ఉయ్యూరు వైపు వెళ్తున్న లారీ ఎదురుగా ఢీకొన్నాయి. దీంతో పెడసనగల్లుకి చెందిన 7వ తరగతి విద్యార్థిని సంజన, మొవ్వకి చెందిన పాఠశాల బస్సు డ్రైవర్ శ్రీనివాసరావుకి తీవ్ర గాయాలయ్యాయి. మరో నలుగురు విద్యార్థులకు స్వల్ప గాయలయ్యాయి. ఈ సంఘటనను వి.వి.ఎస్.ప్రసాద్ (కనుమూరు జడ్పీ పాఠశాల పీఈటీ), తెలుగుయువత జిల్లా ఉపాధ్యక్షుడు దగ్గుపాటి ఫణీంద్రనాథ్, జడ్పీ గణిత ఉపాధ్యాయుడు యానాదయ్యలు గుర్తించి స్పందించారు. వెంటనే 108కి సమాచారం అందించారు. బస్సులో ఇరుక్కుపోయిన విద్యార్థినిని బయటకు తీసి ఆటోలో ఉయ్యూరు ఆసుపత్రికి తరలించారు. బస్సు డ్రైవర్‌ని రాడ్‌ల సాయంతో బయటకు తీశారు. క్షతగాత్రుడిని 108 వాహనంలో తరలించారు. లారీ డ్రైవర్ పరారవ్వగా, రెండు వాహనాల ముందుభాగాలు నుజ్జయ్యాయి.

దాడి ఘటన కేసులో నిందితులకు జైలుశిక్ష

గొడుగుపేట, న్యూస్‌టుడే: ఓ దాడి ఘటనకు సంబంధించిన కేసులో నిందితులపై నేరం రుజువు కావడంతో జైలు శిక్ష విధిస్తూ న్యాయమూర్తి తీర్పు ఇచ్చారు. ప్రాసిక్యూషన్ తెలిపిన వివరాల మేరకు వాడపాలెంకు చెందిన వెంకటేశ్వరరావుపై 2013 సెప్టెంబరు 11 తేదీన అదే గ్రామానికి చెందిన కె.భాస్కరరావు, మరికొందరు దాడికి పాల్పడ్డారు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదుపై తాలూకా స్టేషన్‌లో కేసు నమోదైంది. కేసు విచారణలో నిందితులపై నేరం రుజువు కావడంతో భాస్కరరావు, కె.వెంకటేశ్వరరావులకు హత్యాయత్నంపై నాలుగు సంవత్సరాల జైలు శిక్ష, రూ.10వేల జరిమానా చొప్పున, మిగిలిన నిందితులైన శివగణేష్, లక్ష్మణరావు, శంకర్, రాము, శ్రీనివాసరావులకు రెండు సంవత్సరాల జైలుశిక్ష, రూ.500 చొప్పున జరిమానా విధించారు. శిక్షలన్నీ ఏకకాలంలో అమలు చేయాలని ప్రిన్సిపల్ అసిస్టెంట్ సెషన్స్ జడ్జి కృష్ణవేణి తీర్పు ఇచ్చారు. ఏపీపీ పద్మజ ప్రాసిక్యూషన్ నిర్వహించి 12 మంది సాక్షులను విచారించారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

అజిత్‌సింగ్‌నగర్, న్యూస్‌టుడే : రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన బుధవారం మధ్యాహ్నం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గుంటూరు తాడేపల్లి ప్రకాష్‌నగర్‌కు చెందిన ముత్యాల దుర్గారావు(55) కప్‌బోర్డుల పని చేస్తుంటాడు. ఇందిరానాయక్‌నగర్‌లోని పనులు ముగించుకుని అజిత్‌సింగ్ నగర్‌లో నివసిస్తున్న కుమారుడు వద్దకు బుధవారం మధ్యాహ్నం పైపులరోడ్డు నుంచి జక్కంపూడికి వెళ్లే అంతర్వలయ రహదారిలో సైకిల్‌పై వస్తుండగా లారీ వెనుక భాగం తలిగింది. అతడ్ని 108 వాహనంలో ప్రభుత్వాసుపత్రికి తరలిస్తుండగా మృతి చెందాడు. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

మత్స్యయంత్రం! రాయితీ మంత్రం!



డాలర్ల కొద్దీ మారకం రాబట్టే పంటల్లో అగ్రస్థానం ఆక్వారంగానిదే. రెండంకెల వృద్ధిలోనూ దీనిదే ప్రాధాన్యం. అందుకే ప్రభుత్వం ఆక్వా సాగును ప్రోత్సహించేందుకు వివిధ రాయితీ పథకాలను ప్రవేశపెట్టింది. ప్రత్యేక విధానం ద్వారా రూ.వేల కోట్లు కేటాయించింది. రాష్ట్రంలో అధికారికంగా, అనధికారికంగా సుమారు 1.45 లక్షల ఎకరాలకు పైగా ఆక్వాసాగు జరుగుతోంది. రొయ్యలు సుమారు 80 వేల ఎకరాల్లో సాగవుతున్నట్లు అంచనా. వీటి సాగులో రైతులు రాత్రింబవళ్లు కష్టపడి దిగుబడులు సాధిస్తున్నారు. అన్నీ బాగుండి కాలం కలిసొస్తే... రొయ్యతో పాటు రైతు కూడా మీసం మెలేసే సాగు ఇది. రూపాయి పెట్టుబడికి రూ. మూడు లాభంతో లక్ష్మీదేవి వరిస్తుంది. వాతావరణం ప్రతికూలించినా.. రొయ్య పిల్లల్లో నాణ్యత లోపించినా అప్పుల ఊబిలో కూరుకుపోవాల్సిందే. అందుకే ఇలాంటి ఒడుదొడుకుల నుంచి రైతులను ఆదుకోవడానికి ప్రభుత్వం మత్స్యరంగంలో యాంత్రీకరణకు 50 శాతం రాయితీలను ఇస్తోంది. ఈ నేపథ్యంలోనే ఆక్వా జోన్లను ఏర్పాటుచేయాలని నిర్ణయించింది.



కైకలూరు, న్యూస్‌టుడే

ఆక్వా సాగు విస్తరణకు అడ్డంకిగా ఉన్న విషయాలను అధిగమించడానికి సాగు ప్రాంతాల్లో మండళ్ల (జోన్లు) ఏర్పాటుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వం ఆక్వా జోన్ల ఏర్పాటుకు 2015 మే 25నే జీవో 13 ద్వారా ఉత్తర్వులు జారీచేసింది. ఈ జీవోలో తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణా, గుంటూరు, ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లో ఆక్వా జోన్ల ఏర్పాటు నిమిత్తం జిల్లా కమిటీలను నియమించింది. కృష్ణా జిల్లా కలెక్టర్ లక్ష్మీకాంతం 2017 అక్టోబరు 13న మండల కమిటీలను నియమించారు. ఈ కమిటీలో తహసీల్దార్ ఛైర్మన్‌గా, మత్స్యాభివృద్ధి అధికారి కన్వీనరుగా, ఇతర అధికారులు సభ్యులుగా ఉంటారు.

ఇదీ ఉద్దేశం

సారవంతమైన వ్యవసాయ భూములు ఆక్వా సాగుకు వినియోగించకుండా చూడటం కోసమే జోన్లను ఏర్పాటు చేయ దలిచారు. లోతట్టు ప్రాంతాలు, సరిగ్గా ఫలవంతం కాని భూములని మాత్రమే ఆక్వా సాగుకి వినియోగించాలని ఈ ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు. రాష్ట్రంలోని అనేక జిల్లాల్లో ఈ కమిటీ సభ్యులు గ్రామాల్లో సర్వే చేసి నివేదికను ప్రభుత్వానికి అందజేశారు. దీనిపై ప్రజల నుంచి అభ్యంతరాలు సేకరించాల్సి ఉంది. మండల, జిల్లా కమిటీలు సమావేశమై తుది నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంది. త్వరలో ప్రభుత్వం ఆక్వా జోన్లపై విధాన నిర్ణయాన్ని ప్రకటించాల్సి ఉంది.

- అనుకూలమైన ప్రదేశాల గుర్తింపు
- ఆక్వాలో యాంత్రీకరణకు రాయితీలు
- జిల్లాలో ఐదు జోన్ల ఏర్పాటు
- త్వరలో అమలుకు రంగం సిద్ధం

సాగు క్రమబద్ధీకరణకే..

ప్రస్తుతం చేపలు, రొయ్యల చెరువుల తవ్వకాలు ఇష్టారాజ్యంగా జరుగుతున్నాయి. దీనికి అనుమతులు ఇవ్వడానికి ఉన్న నిబంధనలను ఎవరూ పట్టించుకోవడం లేదు. ఫలితంగా పర్యావరణానికి ముప్పు వాటిల్లుతోంది. జోన్లను ప్రకటించిన తరవాత ఆ ప్రాంతాల్లో మాత్రమే చేపల, రొయ్యల చెరువుల తవ్వకానికి అనుమతులు ఇస్తారు. ఆ ప్రాంతంలో సాగుకు అవసరమైన అన్ని సదుపాయాలను కల్పిస్తారు. రహదారులను అభివృద్ధి చేస్తారు. విద్యుత్తు సమస్యలు లేకుండా తగు చర్యలు తీసుకుంటారు. మార్కెటింగ్ సౌకర్యాలు, మార్కెట్ ధరలు తెలియజేస్తారు. ప్రభుత్వం ఇస్తున్న రాయితీలు ఈ ప్రాంతాల్లోని రైతులకు మాత్రమే అందిస్తారు.

అన్ని జిల్లాల ప్రతిపాదనలు తీసుకుంటున్నాం



రాష్ట్రంలో ఆక్వా సాగయ్యే అన్ని జిల్లాల నుంచి ప్రతిపాదనలు తీసుకుంటున్నాం. కొన్ని జిల్లాల్లో న్యాయపరమైన సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయి. వీటి అన్నింటికి ఆయా జిల్లాల కలెక్టర్ల ఆధ్వర్యంలో పరిష్కరించుకుని ప్రతిపాదనలు తీసుకుంటున్నాం. తూర్పు, పశ్చిమగోదావరి, కృష్ణా, గుంటూరు వంటి జిల్లాల్లో దాదాపు ప్రతిపాదనలు పూర్తయ్యాయి. ప్రజల నుంచి అభ్యంతరాలు స్వీకరిస్తున్నాం. అన్ని జిల్లాల నుంచి వచ్చిన ప్రతిపాదనలను ప్రభుత్వానికి పంపుతాం. ప్రభుత్వం ఆమోదం తరువాత జోన్లుగా ప్రకటిస్తాం. ఈలోగా రాష్ట్రాన్ని 181 క్లస్టర్లుగా విభజించి ఆక్వా రైతులకు రాయితీలు, సాంకేతిక సాయాన్ని అందిస్తున్నాం. రానున్న కాలంలో మరింత దిగుబడులు సాధిస్తాం. ఆక్వాను అన్ని రంగాల కంటే ముందు ఉంచుతాం. – **రామ్‌శంకర్‌నాయక్, రాష్ట్ర మత్స్యశాఖ కమిషనర్**

మత్స్యశాఖ అందించే ప్రయోజనాలు



ఏరియేటర్లు

మంచినీటి రొయ్యల పెంపకం చేపట్టే యజమానులకు ఏరియేటర్లు (ప్రాణవాయువు ఉత్పత్తి చేసే యంత్రాలు) 50 శాతం రాయితీపై ఇస్తారు. ఒక్కో యంత్రం ధర రూ.40 వేలు కాగా అందులో రూ.20 వేలు రాయితీ ఉంటుంది. రెండు హెక్టార్లలోపు ఉన్న రైతులకు నాలుగు చొప్పున మంజూరు చేస్తారు.

సౌర ఏరియేటర్లు

మంచినీటి రొయ్యల పెంపకానికి అవసరమైన సోలార్ ఏరియేటర్లను ప్రభుత్వం రాయితీపై అందిస్తుంది. సోలార్ ఏరియేటర్ ధర రూ.2.50 లక్షలు కాగా అందులో రూ.1.25 లక్షలు రాయితీ లభిస్తుంది. రెండు హెచ్‌పీ ఏరియేటర్లు నాలుగు, 4 హెచ్‌పీతో రెండింటిని ఇస్తారు. 23 వాట్స్ ఎల్‌ఈడీ బల్బులతో పాటు 12 అడుగుల విద్యుత్తు స్తంభం ఏర్పాటుకు అయ్యే రూ. 18 వేలలో సగం రాయితీ లభిస్తుంది.

నీటి నాణ్యత పరికరం

నీటి పరీక్షల కోసం సాగుదార్లు దూర ప్రాంతాలకు వెళ్లడం వ్యయప్రయాసలతో కూడుకున్నది. దీన్ని దృష్టిలో ఉంచుకుని వారికే నీటి నాణ్యత పరికరాలు అందిస్తే ప్రభుత్వం ఒక రైతుకు రెండు యూనిట్ల చొప్పున రాయితీ అందిస్తుంది. దీనిధర రూ.80 వేలు, రాయితీ పోగా రూ.40 వేలకు లభిస్తుంది.

నిఘా కోసం

చెరువులపై కాపలా లేకుంటే తెల్లవారే సరికి చెరువులోని రొయ్యలు, చేపలు, మేతలు మాయం అయిపోతుంటాయి. అదీకాక కొందరు విరోధులు విషప్రయోగం చేసే సంఘటనలు ఉంటాయి. దీంతో చెరువులపై పహారాకు నిఘా నేత్రాల (సీసీ కెమెరా)ను, టీవీతో కలిపి సరఫరా చేయనున్నారు. వీటికయ్యే రూ.70 వేల వ్యయంలో రూ.35 వేలు రాయితీ ఇస్తారు.

ఆటోఫీడ్ డిస్పెన్సరీ

రొయ్యలు పెరగాలంటే మేత నాణ్యత ముఖ్యం. ఆక్వా సాగుదార్లు మేతలకు మాత్రమే అధిక పెట్టుబడి పెడతారు. మేతలు నాణ్యమైనవి కాకపోతే దిగుబడులు రావు. రొయ్యలు సాగు చేసే వారికి మేతల నాణ్యతలను తెలుసుకునేందుకు సోలార్ ఆటో ఫీడ్ డిస్పెన్సరీ పరికరాన్ని అందించనుంది. దీని ఖరీదు రూ.60 వేలు కాగా రూ. 30 వేలు రాయితీ ఇస్తారు.

పంపుసెట్లు

రొయ్యల చెరువుల్లో నీటిని తోడుకునేందుకు రైతులు ఎక్కువ ఖర్చులు భరించాల్సి వస్తుంది. ఇంధనం ఖర్చు లేకపోతే విద్యుత్తు బిల్లులు చెల్లించాల్సి ఉంటుంది. ఆక్వా సాగులో పెట్టుబడులు పెరగడానికి ఇదో కారణం. దీనికోసం రైతులకు ప్రభుత్వం పంపుసెట్లను రాయితీపై ఇస్తుంది. యూనిట్ ఖరీదు రూ. 5 లక్షలు కాగా రూ.2.50 లక్షలు రాయితీ ఇస్తుంది.

ఆకర్షణీయం.. ఆధ్యాత్మికం

- మేరీమాత పుణ్యక్షేత్రానికి నూతన సొబగులు
- గుణదలలో అభివృద్ధి పనులు
- ఉత్సవాల నాటికి సిద్ధం



అంతర్గత రహదారి పనులు

గుణదల, న్యూస్‌టుడే

ప్రసిద్ధ పుణ్యక్షేత్రం గుణదల మేరీమాత ఆలయం నూతన రూపు సంతరించుకోనుంది. సుమారు వంద సంవత్సరాల చరిత్ర ఉన్న ఈ గుడిని అధునాతన సౌకర్యాలతో తీర్చిదిద్దుతున్నారు. తమిళనాడులోని నాగపట్నంలోని వేళాంగణి మాత ఆలయం మాదిరిగా అభివృద్ధి చేయనున్నారు. నాగపట్నంలో అధిక శాతం ప్రజలు తమ కోరికలు తీర్చాలంటూ మొక్కుబడుల నిమిత్తం ఇసుకలో నడుస్తుంటారు. ఇక్కడ కూడా ఇలాంటి సంప్రదాయాన్ని అమల్లోకి తేవాలని ఏర్పాట్లు చేస్తున్నారు. రూ.80లక్షల వ్యయంతో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ఫిబ్రవరిలో నిర్వహించే మేరీమాత ఉత్సవాల నాటికి పూర్తి చేసేలా చర్యలు తీసుకోనున్నట్లు రెక్టార్ యేలేటి విలియం జయరాజ్ అన్నారు.

సమష్టి దివ్యపూజాబలి పీఠం ఆధునికీకరణ

ఫిబ్రవరిలో మూడు రోజుల పాటు వైభవంగా నిర్వహించే మేరీమాత తిరునాళ్లలో సమష్టి దివ్యపూజా బలి ప్రత్యేకతగా నిలుస్తోంది. దీనిని నిర్వహించే పీఠం వేదికను విస్తరిస్తున్నారు. ఈ వేదికపై ప్రత్యేక ప్రార్థనలు, సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయి. ఇప్పుడు దానిని గతంలో కంటే విస్తీర్ణం పెంచి మరింత శోభాయమానంగా తీర్చిదిద్దుతున్నారు.

ఆహ్లాదకరంగా అంతర్గత రహదారి

భక్తులకు ప్రధాన రహదారి వద్ద నుంచే నేరుగా ఆలయం కనపడేలా నూతనంగా ఇరువైపులా రహదారి, మధ్యలో ఇసుకతో మార్గం ఏర్పాటు చేస్తున్నారు. గుణదలలో భక్తులు మోకాలిపై కొండ ఎక్కుతూ మొక్కులు చెల్లించుకుంటారు. ఈ నేపథ్యంలో వారు ఇబ్బందులు పడకుండా ఇసుక మార్గంలో మోకాళ్లపై మొక్కుబడులు తీర్చుకునే విధంగా వీలు కల్పిస్తున్నారు. దీంతో పాటు నడిచి వచ్చిన వారి మోకాళ్లను తడిపేలా ఫౌంటేన్లను సిద్ధం చేస్తున్నారు.

ట్రాఫిక్ ఇక్కట్లు తీరేలా..

తిరునాళ్ల సమయంలో భక్తుల రద్దీతో గుణదలలో ట్రాఫిక్ ఇక్కట్లు తీవ్రమవుతున్నాయి. దీనిని నియంత్రించడం పోలీసులకు సవాలుగా మారుతుంది. ఈ సారి ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా ప్రత్యేకంగా కారు పార్కింగ్‌కు స్థలాన్ని సిద్ధం చేస్తున్నారు. ఉత్సవాల నాటిని 70 శాతం పనులు పూర్తయ్యేలా చూస్తామని నిర్వాహకులు తెలిపారు.

వ్యాపారులకు కొత్త దుకాణాలు

కొన్నేళ్ల నుంచి పుణ్యక్షేత్రం ముందు రోడ్డుకు ఇరువైపులా చిరువ్యాపారులు దుకాణాలు ఏర్పాటు చేసుకుని జీవిస్తున్నారు. అభివృద్ధి పనుల్లో భాగంగా కార్పొరేషన్ సహకారంతో వాటిని తొలగించారు. బిషప్ గ్రాసీ పాఠశాల వెనుక భాగం ఆవరణలో నూతనంగా కొన్ని దుకాణాలను నిర్మించి వాటిని వ్యాపారులకు కేటాయించారు.



గుణదలలో మేరీమాత పుణ్యక్షేత్రం



సమష్టి దివ్య పూజాబలి వేదిక విస్తరణ పనులు

పరీక్షల సమయం.. పౌష్టికం కీలకం

- సమతుల ఆహార లోపంతో చదువుపైనా ప్రభావం
- పోషకాహారం అందకపోతే ఇబ్బందులే

ఆరోగ్యమే మహాభాగ్యమన్నారు పెద్దలు. యుక్తవయసులో చదువుపై పెడుతున్న శ్రద్ధ తినే తిండిపై చూపకపోవడంతో పరీక్షల సమయంలోనూ, ఆ తరవాత రుగ్మతల బారిన పడుతున్నారు. దీని ప్రభావం పరీక్ష ఫలితాలపై కూడా పడుతోంది. పరీక్షలు సమీపిస్తున్న ప్రస్తుత తరుణంలో పౌష్టికాహారం, సమతుల ఆహారంపై విద్యార్థుల తల్లిదండ్రులు దృష్టిసారించాలని నిపుణులు పేర్కొంటున్నారు.



ముదినేపల్లి, న్యూస్‌టుడే

కౌమారం జీవితంలో ముఖ్యమైన దశ. బాల్యం నుంచి యువతగా మారే వయసు 10 నుంచి 19 ఏళ్లుగా గుర్తించారు. ఈ వయసులో శారీరక మార్పులతో పాటు మానసిక పెరుగుదల కూడా ఉంటుంది. ఈ వయసే చదువులోనూ కీలకం. వారి భావి జీవితాన్ని నిర్దేశించే పదో తరగతి, ఇంటర్మీడియట్ చదువుకునే సమయంలో సమతుల ఆహారం లోపిస్తే దాని ప్రభావం శారీరకంగానే కాకుండా చదువుల ఫలితంపై కూడా పడుతుందని నిపుణులు చెబుతున్నారు. జిల్లాలో ఏడో తరగతి నుంచి పదో తరగతి వరకు చదువుతున్న వారి సంఖ్య దాదాపు లక్షకు పైగా ఉండగా ఇంటర్మీడియట్ చదువుతున్నవారు సుమారు 60 వేల మంది ఉన్నారు. డిగ్రీ, పాలిటెక్నిక్, ఇంజినీరింగ్, ఒకేషనల్ చదువుతున్న వారు మరో 50 వేల మంది వరకూ ఉన్నారు. దేశంలో 48 శాతం, రాష్ట్రంలో 43 శాతం మందికి వయసుకు తగిన విధంగా శారీరక ఎదుగుదల లేదు. ఈ లోపం భవిష్యత్తులో అనేక రుగ్మతలకు దారితీస్తుంది.

బాలికల్లో మార్పులు.. ఆరోగ్య సమస్యలు

కౌమారదశలో శారీరక మార్పులు బాలికల్లో కొంత తొందరగా చోటు చేసుకుంటాయి. ఈ దశలో సరైన పోషకాహారం అందకపోతే బాలికలకు వచ్చే అనారోగ్యాల్లో రక్తహీనత ప్రధానమైనవి. మన దేశంలో 60 నుంచి 80 శాతం ఆడపిల్లలు రక్తహీనత కలిగి ఉన్నారనేది సర్వేలు తేటతెల్లం చేస్తున్నాయి. ఈ వయసులో వచ్చే మార్పులు వారికి ఆందోళన కలిగించేవిగా గందరగోళంగా ఉండవచ్చు. ఒక ఏడాదిలో బాలికలు 9-10 సెంటీమీటర్ల వరకు ఎదిగితే బరువు 8-10 కిలోల వరకు పెరుగుతారు. ఈ దశలో ఎముకల్లో కీలకమైన పదార్థాల ఉత్పాదన జరుగుతుంది. శరీరంలో నీరు, కండరాలు, ఎముకలు, కొవ్వుల నిష్పత్తి బాల్యం నుంచి కౌమార దశ వరకు పెరుగుతూ 18 ఏళ్లు వచ్చే సరికి వయోజన స్థాయి విలువలకు చేరుకుంటాయి.



పౌష్టికాహారం ముఖ్యం..

మనిషి ఎదుగుదల గర్భంలో ఉన్నప్పుడు తల్లి తీసుకునే ఆహారం, పుట్టిన తర్వాత కౌమార దశలో తీసుకునే ఆహారంపైనే ఆధారపడి ఉంటుంది. ఈ వయసులో ఉన్న వారి ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి. పరాన్నజీవుల నివారణకు డీవార్మింగ్ మందు బిళ్లలు క్రమం తప్పకుండా వేయాలి. స్థానికంగా లభించే ప్రోటీన్లు, ఇనుము, ఫోలిక్ యాసిడ్, విటమిన్ ఏ, సీ పుష్కలంగా లభించే ఆహారం అందించాలి. వారి వయసును బట్టి ఎత్తు, బరువు ఉన్నారో, లేదో చూసుకుని పౌష్టికాహారం అందించాలి. సరైన ఎదుగుదల లేకుంటే వైద్యుడిని సంప్రదించాలి.

శ్రద్ధ తీసుకోకపోతే ఇబ్బందులు

కౌమార దశలోనే బాలబాలికలు సరైన పౌష్టికాహారం తీసుకోవాలి. ముఖ్యంగా ఆకుకూరలు, పండ్లు, పాలు, తగు మోతాదులో మాంసాహారం, ఇనుము అధికంగా ఉండే పదార్థాలు తీసుకోవాలి. అదేవిధంగా విటమిన్ ఏ, డీ ఉన్న వాటిని తీసుకోవాలి. తల్లిదండ్రులు ఈ దశలో చదువుతో పాటు వారి ఆరోగ్యంపైనా, తీసుకుంటున్న పౌష్టికాహారంపైనా ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి.



– **సుదర్శనరావు, వైద్యాధికారి, గురజ**

సమస్యలు ఇవీ..

బలహీనత, త్వరగా ఆలసిపోవడం, ఊపిరి తీసుకోవడం కష్టంగా ఉండటం, ఏకాగ్రత కోల్పోవడం, చదువులో వెనుకబాటు, పని చేయలేకపోవడం, ఆత్మస్థైర్యం కోల్పోవడం వంటివి చోటుచేసుకుంటాయి. వీరు తక్కువ బరువు, ఎత్తు ఉంటారు. శారీరక ఎదుగుదల ఆగిపోతుంది. లావు అవుతామన్న భయంతో తక్కువ తినడం వల్ల వయసుకు తగ్గ శారీరక పెరుగుదల ఆగిపోయి యవ్వన దశకు చేరడం ఆలస్యమవుతుంది. రక్తహీనతకు గురవుతారు. ఆహార సంబంధమైన వ్యాధులకు గురవుతారు. సరైన ఆహారం తీసుకోకపోవటం వల్ల అస్టియో అర్థరైటిస్ అనే కీళ్ల నొప్పులు, డయాబెటిస్, ఎథిరోక్లిరోసిస్ వంటి జబ్బులు తర్వాతి కాలంలో రావటానికి అవకాశముంది.

ద్విచక్రం.. పంచపత్రం!

వాహనదారులకు ధ్రువీకరణ పత్రాలు తప్పనిసరి

- *గత సంవత్సరం అక్టోబరు 24న మండవల్లి పోలీస్‌స్టేషన్ సమీపంలో ముగ్గురు యువకులు ద్విచక్ర వాహనంపై అతివేగంతో ఎదురుగా వెళ్లే వాహనాన్ని గమనించకపోవడంతో బలంగా ఢీకొట్టారు. ఈ ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి చెందారు. ఆ కుటుంబాలు చిన్న పిల్లలతో రోడ్డున పడ్డాయి.*
- *డిసెంబరు 12న కొవ్వాడలంకకు చెందిన యువకుడు ద్విచక్ర వాహనంపై వెళ్తూ బస్సు ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు.. ఈ ప్రమాదంలో మృతిచెందిన వ్యక్తికి కనీసం చోదక లైసెన్సు లేదు. చేతికి అందివచ్చిన కొడుకు కానరాని లోకాలకు వెళ్లిపోవడంతో ఆ తల్లిదండ్రులకు తీరని శోకం మిగిలింది.*

రహదారి ప్రమాదాల్లో యువతే అధికం

మండవల్లి, న్యూస్‌టుడే

కొత్త బైక్ కొని హుషారుగా రోడ్డుపై వెళుతున్నారా.. అయితే తస్మాత్ జాగ్రత్త..వాహనం నడపడానికి అనుమతి (లైసెన్సు) లేకున్నా.. ముగ్గురితో ప్రయాణించినా.. అతి వేగంగా వెళ్లినా ఇబ్బందే.. మద్యం మత్తులో ఇష్టారాజ్యంగా వాహనం నడిపారంటే ముప్పు తప్పదు.. ప్రమాదాలకు అడ్డుకట్ట వేసి వాహనదారులు నిబంధనలు పాటించే విధంగా పోలీసులు, రవాణా శాఖ అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. ఇందులో భాగంగా సరైన పత్రాలు లేకపోయినా.. నిబంధనలు పాటించకున్నా.. జరిమానాతోపాటు జైలుశిక్ష తప్పదని హెచ్చరిస్తున్నారు. జిల్లాలోని రహదారి ప్రమాదాలపై పోలీసులు, రవాణా శాఖ అధికారులు ప్రత్యేకంగా దృష్టి సారించారు. ప్రమాదాల్లో ఎక్కువగా ద్విచక్ర వాహనదారులే ఉన్నట్లు గుర్తించారు. దీంతో ఆకస్మిక తనిఖీలు చేస్తూ నిబంధనలు పాటించని వారిని కఠినంగా శిక్షిస్తున్నారు. అనుమతి పత్రాలు చూపించని పక్షంలో భారీగా జరిమానా విధిస్తున్నారు. ఆపై వాహనాన్ని సీజ్ చేయడానికి, లైసెన్సు రద్దు చేసేందుకు వెనుకాడటం లేదు. మరోవైపు కోర్టులో హాజరుపరిచి శిక్ష పడేలా చర్యలు తీసుకుంటున్నారు. రూ.వేలు ఖర్చుచేసి ద్విచక్ర వాహనం కొనుగోలు చేస్తున్న యజమానులు డీలర్ల దగ్గరే రిజిస్ట్రేషన్లు చేయించాలి. నడిపేందుకు లైసెన్సు, కాలుష్య ధ్రువ పత్రం, వాహన బీమా తదితర అనుమతి పత్రాలన్నీ పొందాలి. వాటిని వెంట తీసుకెళ్లాలి.

> **“జిల్లాలో గత ఏడాది డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో దొరికిన 624 మందికి న్యాయస్థానం శిక్ష విధించింది. వీరిలో 93 మందికి సామాజిక బాధ్యత గుర్తెరిగే విధంగా గ్రామాల్లో స్వచ్ఛభారత్ నిర్వహించాల్సిందిగా ఆదేశించింది.”**

ఈ అయిదూ తప్పనిసరి..

- 18 ఏళ్ల వయసుదాటిన వారే ద్విచక్ర వాహనం నడపటానికి అర్హులు.
- చోదక అనుమతి పత్రం..
- వాహన రిజిస్ట్రేషన్ పత్రం
- వాహన బీమా
- కాలుష్య నియంత్రణ పత్రం

జరిమానాలు ఇలా..

- నంబరు లేకుంటే : రూ.100
- లైసెన్సు లేకపోతే : రూ.1,500
- రిజిస్ట్రేషన్ లేదంటే: వాహనం సీజ్
- బీమా లేకుంటే : రూ.1,000
- కాలుష్య ధ్రువపత్రం లేకుంటే: రూ.1,000
- తాత్కాలిక లైసెన్సు లేకపోతే: రూ.1,500
- ముగ్గురు వెళుతుంటే: రూ.1,000
- సెల్‌ఫోన్ మాట్లాడుతూ నడిపితే: రూ.1,000
- అతివేగం..ఆపై నిర్లక్ష్యం: రూ.1,000.
- మద్యం తాగి వాహనం నడిపితే : వాహనం సీజ్.. మూడునెలల పాటు లైసెన్సు రద్దు



2017లో జరిమానాలు (రూ.)

డ్రంక్ అండ్ డ్రైవ్	98,78,700
శిరస్త్రాణం లేనివారు	30,24,300
ట్రిపుల్ రైడింగ్	20,16,100
లైసెన్సు లేని కేసులు	20,67,900
సెల్‌ఫోన్ మాట్లాడుతూ	7,94,100
అతివేగం, నిర్లక్ష్యంతో..	17,16,800

ప్రమాదాల నివారణే లక్ష్యం..



రహదారి ప్రమాదాల నివారణే లక్ష్యంగా పెద్దఎత్తున వాహనాల తనిఖీలను నిర్వహిస్తున్నాం. అతివేగం, నిర్లక్ష్యం, మద్యం మత్తును వదలగొట్టేందుకు ప్రత్యేక చర్యలు పాటిస్తున్నాం.. మద్యం తాగి వాహనాలు నడుపుతున్న వారిపై రోజూ బ్రీత్ ఎన్‌లైజర్ ద్వారా గుర్తించి కేసులు నమోదు చేస్తున్నాం. అనుమతి పత్రాలు లేకపోయినా అపరాధ రుసుం విధిస్తూ కఠిన చర్యలు తీసుకుంటున్నాం. జిల్లాలో సుమారు 60 వేల కేసులు నమోదు చేసి రూ.2 కోట్లు అపరాధ రుసుము వసూలు చేశాం. – **పరిటాల మహేశ్, డీఎస్పీ, గుడివాడ**


ధ్రువపత్రాల పునరుద్ధరణ ఇలా..

- డ్రైవింగ్ లైసెన్సు పునరుద్ధరణకు రవాణా శాఖ కార్యాలయంలో రూ.665ను రుసుంగా చెల్లించాలి. గడువు ముగిసిన తర్వాత అంటే నెలరోజుల్లోపు నవీకరించుకోవాలి. జాప్యమైతే ప్రతి నెలకు రూ.100 ప్రకారం అదనంగా రుసుము చెల్లించాలి.
- వాహన రిజిస్ట్రేషన్ కాలపరిమితి 15 ఏళ్లు.. ఆ తర్వాత రిజిస్ట్రేషన్ నవీకరణకు వాహన సామర్థ్యాన్ని పరిశీలించిన తర్వాత రూ.685 రుసుం చెల్లించాలి.
- చోదక అనుమతికి దరఖాస్తు చేసుకున్న వ్యక్తికి 20 ఏళ్ల అనుభవం లేదా 50 ఏళ్ల వయసు.. ఏది ముందైతే ఆ ప్రకారం చోదక అనుమతికి గడువు నిర్ణయిస్తారు.
- ప్రతి ఆరు నెలలకు ఒకసారి తప్పక వాహనం నుంచి వెలువడే కాలుష్యాన్ని తనిఖీ చేయించుకోవాల్సి ఉంటుంది. ద్విచక్ర వాహనానికి ఒక్కింటికి రూ.60 రుసుము చెల్లిస్తే సరిపోతుంది.

వాహన బీమాతో ఇదీ మేలు..

బీమా ఏడాదికి ఒకసారి చెల్లించాల్సి ఉంటుంది.. వాహన ఖరీదు ఆధారంగా ఒకో బీమా కంపెనీ ఒక్కో విధంగా రుసుం వసూలు చేస్తున్నారు. బీమా చేయించడం వల్ల వాహనం నడుపుతున్న వ్యక్తి చనిపోతే అతడి కుటుంబ సభ్యులకు పరిహారం అందుతుంది. బీమా చేయించకుంటే పరిహారం అందదు. చనిపోయిన వ్యక్తి వయసు, సంపాదన లెక్కలు కట్టి కుటుంబికులకు పరిహారం అందజేస్తారు.

జిల్లాలో కేసుల పరిస్థితి





ప్రపంచ వాణిజ్య సంస్థ అంతర్జాతీయ వాణిజ్యాన్ని నియంత్రించడానికి ఏర్పాటైంది. ఇది ప్రపంచంలోనే అతిపెద్ద అంతర్జాతీయ ఆర్థిక సంస్థ. భాగస్వామ్య దేశాల మధ్య జరిగే వస్తువులు, సేవలు, మేధోసంపత్తి హక్కుల వాణిజ్యాన్ని నియంత్రించడం, వాణిజ్య సంబంధాలను సమర్థంగా నిర్వహించేందుకు అనువైన కార్యాచరణను రూపొందించడం, వివాదాలను పరిష్కరించడం దీని ప్రధాన బాధ్యతలు. తాజాగా జరిగిన ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యూటీఓ) 11వ మంత్రుల స్థాయి సదస్సు ఎన్నో ఏళ్లుగా అపరిష్కృతంగా ఉన్న సమస్యలకు ఏ పరిష్కారం చూపకుండానే ముగిసింది.

ప్రతిభ

ఆహారానికి ఏదీ భద్రత...?

జనరల్ స్టడీస్

డబ్ల్యూటీవో మంత్రుల స్థాయి సదస్సు - 2017

ప్రపంచ వాణిజ్య సంస్థ 11 వ మంత్రులు స్థాయి సదస్సు అర్జెంటీనా రాజధాని బ్యూనస్ ఎయిర్స్‌లో డిసెంబరు 10 నుంచి 13 వరకు నాలుగురోజుల పాటు జరిగింది. ఈ సదస్సులో 164 సభ్య దేశాలు పాల్గొన్నాయి. సేవా వాణిజ్యాన్ని సులభతరం చేయడం, ఈ-కామర్స్ సేవలు, మార్కెట్ సౌలభ్యం, దేశీయ నియంత్రణలు, ఆహారభద్రత, వాణిజ్యం - మహిళా సాధికారిత తదితర అంశాలపై చర్చ జరిగింది. ఈ సమావేశాల్లో ఆహారధాన్యాల నిల్వ, రాయితీల సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఆశించినా ఎలాంటి పరిష్కారం చూపకుండానే చర్చలు ముగిశాయి. బహుళైచ్ఛిక వాణిజ్య విధానాల విషయంలోనూ ఎలాంటి పురోగతి లేదు. అయితే మత్స్య సంపదపై రాయితీల నిషేధం విషయంలో సభ్యదేశాలకు ఉన్న నిబద్ధతపై 2019 కల్లా పరిష్కారాన్ని చూపుతామనే భరోసా ఇచ్చేందుకు మంత్రుల స్థాయి సమావేశం ప్రయత్నించింది.

- భారత్, చైనా సహా పలు అభివృద్ధి చెందుతున్న దేశాలు ఎలాంటి కఠినతర నిబంధనలు లేకుండా తమ తమ దేశాల్లో ఆహారభద్రతా కార్యక్రమాలను అమలు చేసేందుకు అమెరికా మోకాలడ్డింది. దీంతో చర్చలు విఫలమయ్యాయి. ప్రధాన విషయాలకు సంబంధించి నిర్ణయాలు తీసుకోవడంలో ప్రపంచ వాణిజ్య సంస్థలోని భాగస్వామ్య దేశాలన్నీ మూకుమ్మడిగా ఏకాభిప్రాయానికి రావాల్సి ఉంటుంది. కాబట్టి ఏ ఒక్క దేశమైనా కావాలనుకుంటే ప్రక్రియను ముందుకు సాగనీయకుండా చేయొచ్చు.
- 2001 లో ప్రపంచ వాణిజ్య సంస్థ ఆవిర్భావం నుంచి నేటి వరకు ఎన్నో అపరిష్కృత సమస్యలకు పరిష్కారాలను ప్రతిపాదించకుండానే 'కొత్త అజెండా'ను తెరమీదకు తెచ్చేందుకు యూరోపియన్ సమాఖ్య (ఈయూ) దేశాలు పావులు కదుపుతున్నాయి. ఆహారభద్రత సాధనలో అభివృద్ధి చెందుతున్న దేశాల హక్కులపై 2001 లో దోహాలో జరిగిన చర్చలు ఎటూ తేలకుండా ముగిశాయి. నాటి నుంచి నేటి వరకు ఆహారభద్రత హక్కుల విషయమై ఇతమిద్ధంగా తేలిందేమీ లేదు. సమావేశం అనంతరం వెలువరించాల్సిన మంత్రుల ప్రకటన కూడా రద్దయ్యింది. దీంతో భారత్ సహా పలు అభివృద్ధి చెందుతున్న దేశాలు తీవ్ర నిరాశకు గురయ్యాయి.
- సభ్య దేశాలు నిరాశకు గురవడం కొంత కటువైందైనప్పటికీ అవి ఆత్మపరిశీలన చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని డబ్ల్యూటీఓ డైరెక్టర్ జనరల్ రాబెర్టో అజ్వేడో వ్యాఖ్యానించడం గమనార్హం. ఈ సమావేశాలకు భారత్ తరపున కేంద్రమంత్రి సురేశ్ ప్రభు హాజరయ్యారు. ఒక సభ్య దేశం వైఖరి కారణంగా ఎలాంటి నిర్ణయాలు లేకుండానే సమావేశాలు ముగిశాయని భారత్ ప్రకటించింది.

భద్రతలేని ఆహార హక్కు

ప్రపంచ వాణిజ్య సంస్థ మంత్రులు స్థాయి సమావేశంలో అమెరికా వ్యతిరేకత చూపినా భారత్ మాత్రం ఆహార భద్రత హక్కు విషయంలో అభివృద్ధి చెందుతున్న దేశాల పక్షాన గట్టిగానే వాదించింది. గత దశాబ్ద కాలంగా తమ దేశాల్లోని వ్యవసాయోత్పత్తులకు మద్దతు ధరలను చెల్లిస్తూ రైతులకు అండగా నిలుస్తున్న అమెరికా, యూరోపియన్ సమాఖ్య దేశాలు ఇదే విషయంలో అభివృద్ధి చెందుతున్న దేశాలకు మాత్రం మోకాలడ్డుతున్నాయి.

- సంపన్న దేశాలకు అనుకూలంగా రూపొందించుకున్న డబ్ల్యూటీఓ నిబంధనలను సవరించాలని భారత్, చైనా ప్రతిఘటించినా అడుగు ముందుకు పడలేదు. ఆది నుంచి భారత్ ఈ దిశగా పట్టిన పట్టు విడవకుండా కృషి చేస్తోంది. సన్న, చిన్నకారు, అల్పాదాయవర్గ రైతుల నుంచి సరైన మద్దతు ధరకు ధాన్యాన్ని సేకరించి, తిరిగి దారిద్ర్యరేఖకు దిగువనున్న ప్రజలకు ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా సరఫరా చేసే యంత్రాంగాన్ని మెరుగుపరిచి, పటిష్టవంతం చేసే దిశగా భారత్ సుదీర్ఘ కసరత్తు చేస్తోంది.
- డబ్ల్యూటీఓ నిబంధనల ప్రకారం రైతుల నుంచి సేకరించే వ్యవసాయ ఉత్పత్తులకు, ఆహార రాయితీల కింద ఇచ్చే మొత్తం సొమ్ము, ఆ దేశ మొత్తం ఆహార ఉత్పత్తుల విలువలో (1986-88 నాటి ధరల ప్రకారం) 10 శాతానికి మించకూడదు. ఒకవేళ అభివృద్ధి చెందుతున్న దేశాలు రైతులకు అంతకు మించి చెల్లించినట్లయితే దాన్ని వాణిజ్య నిబంధనల ఉల్లంఘనగా పరిగణిస్తారు. ఇలాంటి పరిమితులు తాము అమలు చేస్తున్న 'ఆహారభద్రత' కార్యక్రమానికి విఘాతం కలిగిస్తాయంటూ భారత్ తీవ్ర అభ్యంతరాన్ని వ్యక్తం చేసింది. 2013 లో బాలిలో జరిగిన సమావేశంలో కూడా దీనిపై చర్చించారు. అప్పట్లో ఈ విషయమై ఒక అంగీకారానికి వచ్చి 'శాంతి నిబంధన' ప్రతిపాదించారు. ఇది ఒకరకంగా భారత్ లాంటి అభివృద్ధి చెందుతున్న దేశాలకు రక్షణ కవచం లాంటిది. దీని ప్రకారం ఏ దేశమైనా ఈ 10 శాతానికి మించి చెల్లించరాదనే నిబంధనను ఉల్లంఘిస్తే దాన్ని డబ్ల్యూటీఓలో సవాలు/ ఫిర్యాదు చేయకూడదనేది ప్రధాన సారాంశం. ఈ శాంతి నిబంధన ఉన్నా భారత్ లాంటి అభివృద్ధి చెందుతున్న దేశాల సార్వభౌమ హక్కులను కాలరాసి, రైతులకు ఆహార రాయితీలు ఇవ్వకుండా, కనీస మద్దతు ధర చెల్లించకుండా సంపన్న రాజ్యాలు ఒత్తిడి చేస్తున్నాయి. కాబట్టే భారత్ ఈ బ్యూనస్ ఎయిర్స్ సమావేశంలో 'శాంతి నిబంధన' లోని అంశాలను మరింత మెరుగుపరచి, ఆహార భద్రత సమస్యలకు శాశ్వత పరిష్కారాన్ని కనుక్కునేలా దీన్ని తీర్చిదిద్దాలని డిమాండ్ చేసింది. తృతీయ ప్రపంచ దేశాలు సైతం ఈ విషయంలో భారత్‌లో గొంతు కలిపాయి.
- నిజానికి అమెరికా, యూరోపియన్ దేశాలు ఉమ్మడిగా తమ రైతులకు ఏటా 16 వేల కోట్ల డాలర్లకు పైగా భారీ రాయితీలు ఇస్తున్నాయి. స్థూలదేశీయోత్పత్తిలో వ్యవసాయరంగం నుంచి సమకూరుతున్న వాటాలో అమెరికా తిరిగి సగభాగాన్ని రైతుల సబ్సిడీల కోసమే కేటాయిస్తోంది. అమెరికాతో పోలిస్తే భారత్ రాయితీల రూపంలో రైతులకు చెల్లిస్తున్నది అత్తెసరు మాత్రమే.

> *అమెరికా సేంద్రియ సాగు, పర్యావరణ పరిరక్షణ పేరు చెప్పుకుని వ్యవసాయ స్థూలదేశీయోత్పత్తి వాటాలో 40 శాతం నిధులను 'గ్రీన్ బాక్స్' పేరిట రాయితీల రూపంలో రైతులకు చెల్లిస్తోంది. అయినా ప్రపంచవాణిజ్య సంస్థ వీటిని మార్కెట్ విచ్ఛిన్నకర రాయితీలుగా పరిగణించకపోవడం దారుణం. అమెరికా లాంటి సంపన్న దేశాలు 'గ్రీన్ బాక్స్' పేరుతో డబ్ల్యూటీఓ నిబంధనలకు చిక్కకుండా తప్పించుకుంటున్నాయి.*

- సగానికిపైగా జనాభాకు వ్యవసాయమే జీవనాధారంగా ఉన్న, మూడోవంతు జనం అర్ధాకలితో అలమటిస్తున్న భారత్ లాంటి దేశంలోని పరిస్థితులు అమెరికాకు పూర్తి భిన్నం. రైతులకు మద్దతు ధరలు చెల్లించడంతోపాటు వ్యవసాయ ఉత్పాదకాలపై రాయితీలు ఇవ్వక తప్పదు. ఈ తరహా చర్యలు ప్రపంచ వాణిజ్య సంస్థ నిర్దేశించిన 'మార్కెట్ విచ్ఛిన్నకర' రాయితీల పరిధిలోకి వస్తాయని ఐరోపా, అమెరికా దేశాలు గొంతు చించుకుంటున్నాయి. ఈ రకమైన సంపన్న దేశాల దాష్టీకాన్ని భారత్ మొదటి నుంచీ అనేక వేదికలపై ఎప్పటికప్పుడు ఎండగడుతూనే వస్తోంది.
- 2013 లో బాలిలో, 2015 లో నైరోబీ సదస్సుల్లో వర్ధమాన దేశాలను కూడగట్టుకుని, న్యాయమైన తమ హక్కులు, బడుగు బలహీన వర్గాల ఆహార భద్రత కోసం, రైతులను ఆదుకోవడానికి భారత్ తన వాదనను గట్టిగానే వినిపించింది. ఆహార భద్రత హక్కుల కోసం కృషి చేస్తున్న అభివృద్ధి చెందుతున్న దేశాలపై 10 శాతం పరిమితి నిబంధనను ఎత్తేయాలని గతంలోనే 45 దేశాలను కూడగట్టుకుని డబ్ల్యూటీఓలో వాదించింది. కానీ అమెరికా, యూరోపియన్ సమాఖ్య దేశాలు భారత్ వాదనను తోసిపుచ్చాయి. ఈసారి మాత్రం వర్ధమాన దేశాల గళం మరింత పదునెక్కింది. చైనాతో సహా 100 కు పైగా దేశాలు మద్దతు ఇచ్చాయి. ఎలాంటి నిర్ణయం లేకుండా సమావేశాలు ముగిసినా అమెరికా తీరుపై ధిక్కార స్వరం మరింత పెరగడం ఆ దేశ వైఖరిలో మార్పు తెస్తుందేమో చూడాలి.

ప్రపంచ వాణిజ్యం - మహిళా సాధికారత

ఆహారభద్రత విషయంలో ఎటూ నిర్ణయం తీసుకోలేకపోయిన డబ్ల్యూటీఓ - 17 సమావేశం 'మహిళా సాధికారత' పట్ల మాత్రం చారిత్రాత్మక నిర్ణయాన్ని ప్రకటించింది. ప్రపంచంలో నాలుగింట మూడోవంతు దేశాలు సభ్యులుగా ఉన్న డబ్ల్యూటీఓ వర్తక, వాణిజ్యాల్లో మహిళల భాగస్వామ్యంపై ఎదురవుతున్న అవరోధాలను తొలగించడానికి సత్వర చర్యలకు ఉపక్రమించాలని నిర్ణయించింది. లింగ సమానత, మహిళా సాధికారత కోసం విశేషంగా మద్దతు ఇస్తున్న భారత్ డబ్ల్యూటీఓలో మైనార్టీ వర్గంలో ఉన్నా, బాగా ప్రభావితం చేసేదిగా ఉండి కూడా ఈ విషయంపై సానుకూలంగా వ్యవహరించలేదు. లింగ భేదం వాణిజ్య సంబంధమైన విషయం కాదని, వాణిజ్య సంబంధిత అంశాలకు - మహిళా సాధికారకతకు లంకె పెట్టడం సమంజసం కాదనే అభిప్రాయాన్ని వ్యక్తం చేసింది.

- అభివృద్ధి చెందిన దేశాలు అవలంబిస్తున్న లింగపరమైన విధానాల్లో ఉన్నత ప్రమాణాలుగా పేర్కొంటున్నవి అభివృద్ధి చెందుతున్న దేశాల ఎగుమతులకు అడ్డుకట్ట వేయడమేకాక అభివృద్ధి చెందుతున్న దేశాలు తమ మహిళలకు ప్రోత్సాహం కల్పించడాన్ని పరోక్షంగా నియంత్రిస్తున్నాయి. అలాగే లింగసంబంధమైన అంశాలపై చర్యలు చేపట్టడానికి డబ్ల్యూటీఓ వేదికగా, ఒక సరైన వేదిక అవసరమని భారత్ అభిప్రాయపడింది. ఎందుకంటే ప్రపంచ వాణిజ్య సంస్థ అనేది కేవలం వాణిజ్య సంబంధ సంస్థ. వాణిజ్యేతర అంశాలైన కార్మికులు, పర్యావరణం- ప్రమాణాలు మొదలైనవి చర్చించడానికి డబ్ల్యూటీఓలో మరొక విభాగాన్ని ఏర్పాటు చేయడం సమంజసమని భారత్ అభిప్రాయం.
- ప్రపంచ వాణిజ్య సంస్థ చరిత్రలోనే తొలిసారిగా 119 సభ్య దేశాలు 'మహిళలు - వాణిజ్యం' అనే బ్యూనస్ ఎయిర్స్ డిక్లరేషన్‌కు మద్దతు ఇచ్చేందుకు అంగీకరించాయి. మహిళల వాణిజ్య భాగస్వామ్యంలోని ప్రతిబంధకాలను తొలగించేందుకు, ఆర్థిక - వాణిజ్య రంగంలో మహిళా సాధికారతను వేగవంతం చేసేందుకు ఇది దోహదం చేస్తుంది. డిక్లరేషన్‌లో పొందుపర్చిన కార్యాచరణ మహిళలకు మరిన్ని మెరుగైన ఉపాధి అవకాశాలను కల్పిస్తుందని డబ్ల్యూటీఓ పేర్కొంది. లింగ సమానత ద్వారా సాధికారత సాధ్యమవుతుందని, తద్వారా ఐక్య రాజ్య సమితి నిర్దేశించిన సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను సాధించేందుకు ఇవి దోహదం చేస్తాయని పేర్కొంది.
- వాణిజ్యంలో మహిళల భాగస్వామ్యాన్ని పెంచడం ద్వారా మహిళలకు సమానావకాశాలను కల్పించడం సాధ్యమవుతుందని, తద్వారా ప్రపంచ స్థూల దేశీయోత్పత్తికి 2025 నాటికి 28 ట్రిలియన్ డాలర్లు జతకూడతాయని ఇంటర్నేషనల్ ట్రేడ్ సెంటర్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అర్చనా గోంజాలెజ్ అభిప్రాయపడ్డారు.
- ఈ డిక్లరేషన్ మహిళల అభ్యున్నతికి ప్రతిబంధకంగా నిలుస్తున్న డబ్ల్యూటీఓ నిబంధనలను గురించి వెల్లడించడంలో విఫలమైందని, దీనికి బదులు అసమానతలు, అణిచివేతలకు దోహదం చేస్తున్న డబ్ల్యూటీఓ విధానాలకు ముసుగువేసి చూపించినట్లు ఉందని 160 దేశాలకు చెందిన మహిళా హక్కుల సంస్థలు ఒక సంయుక్త ప్రకటనలో ఖండించాయి. ప్రపంచంలోని అన్ని మహిళా హక్కుల సంఘాలు ఈ డిక్లరేషన్‌ను తిరస్కరించాయని, డబ్ల్యూటీఓ అనుసరిస్తున్న హానికారక విధానాల నుంచి దృష్టి మళ్లించడానికి చేపపిల్లలకు వేసిన ఎరగా దీన్ని ప్రకటించారని మహిళల న్యాయం, సంక్షేమ విభాగం, ఆసియా ఎకనామిక్ ఫోరం, గ్లోబల్ కో-ఆర్డినేటర్ కేట్ లాపిన్ అభిప్రాయపడ్డారు.

> *ప్రపంచ వ్యవసాయ వాణిజ్య నిబంధనలను ప్రజాస్వామికంగా సంస్కరించాలన్నదే భారత్ ప్రధాన ఆశయం. ఆకలి, దారిద్ర్యం నుంచి ప్రపంచానికి విముక్తి కల్పించాలనేది ఐక్య రాజ్య సమితి సుస్థిరాభివృద్ధి లక్ష్యాల్లో కీలకమైంది. ఆహారభద్రత కల్పనలో అభివృద్ధి చెందుతున్న దేశాల హక్కులను గౌరవించాల్సిన ఆవశ్యకత సుస్పష్టం.*

- డబ్ల్యూటీఓ సభ్య దేశాలు, మద్దతుదారులు మాత్రం వాణిజ్య, ఆర్థిక లావాదేవీల్లో మహిళల వెనుకబాటుతనాన్ని సరిదిద్ది, వారిని ప్రోత్సహించేదిగా ఉందని, మహిళల ఆర్థిక స్వావలంబనకు ఇది దోహదం చేస్తుందని చెబుతున్నాయి. లింగ సమానత్వాన్ని దృష్టిలో ఉంచుకుని సభ్య దేశాలు విధానాలను రూపొందించి, మదింపు చేస్తాయని, దీని ప్రగతి నివేదిక 2019 లో విడుదల చేసే అవకాశం ఉందని ప్రపంచ వాణిజ్య సంస్థ పేర్కొనడం గమనార్హం. భారత్ మాత్రం ఈ చర్యను నిర్ద్వంద్వంగా తోసిపుచ్చింది.

ఈ-కామర్స్

ఈ-కామర్స్ సేవలపై ప్రపంచవ్యాప్త నిబంధనలు ఉండకూడదని భారత్ వాదిస్తోంది. ఇలాంటి నిబంధనలకు తాము వ్యతిరేకం కాకపోయినా ఇవి తమకు ఇబ్బందికరంగా ఉంటాయని భారత్ అభిప్రాయం. ఈ-ట్రాన్స్‌మిషన్‌పై సభ్యదేశాలు కస్టమ్ డ్యూటీ విధించడాన్ని నిషేధించేందుకు ఉద్దేశించిన మారటోరియాన్ని విస్తరించడంపై అంగీకారం తెలిపేందుకు భారత్ ముందస్తు షరతులు విధించింది.

- 1998 లో జరిగిన రెండో మంత్రుల స్థాయీ సమావేశంలో 'గ్లోబల్ ఈ-కామర్స్ డిక్లరేషన్'లో ఈ మారటోరియాన్ని అమల్లోకి తెచ్చారు. దీని ప్రకారం సభ్య దేశాలు తమ ఈ-ట్రాన్స్‌మిషన్ కార్యకలాపాలపై కస్టమ్స్ సుంకం విధించడాన్ని కొనసాగించవచ్చని నిర్ణయించారు. ఇది తాత్కాలికమే అయినా ప్రతి రెండేళ్లకోసారి జరిగే మంత్రుల స్థాయీ సమావేశంలో దీన్ని పొడిగించుకుంటూ వస్తున్నారు. అభివృద్ధి చెందిన దేశాలు మాత్రం ఈ-ట్రాన్స్‌మిషన్ కార్యకలాపాలపై కస్టమ్స్ సుంకం విధించేందుకు 'శాశ్వత మారటోరియం' విధించాలని డిమాండ్ చేస్తున్నాయి. ఈ చర్య అభివృద్ధి చెందుతున్న దేశాలు చూపుతున్న చొరవను ప్రభావితం చేసేదిగా ఉందని భారత్ అభిప్రాయపడింది. ఇలాంటి చర్యలు భారత్ సహా పలు దేశాల్లోని దేశీయ ఔషధ తయారీ పారిశ్రామిక రంగానికి హాని కలిగించవచ్చనేది అభివృద్ధి చెందుతున్న దేశాల వాదన. ప్రపంచ వాణిజ్య సంస్థకు చెందిన విభాగాల్లో రూపొందించిన వర్క్ ప్రోగ్రామ్ మార్గదర్శకాలు, ప్రస్తుతం అమల్లో ఉన్న విధానాన్ని అనుసరించి ఈ-కామర్స్‌పై చర్చలు కొనసాగించడానికి ఇతర సభ్యదేశాల అంగీకారాన్ని, మద్దతును బట్టి మారటోరియంపై భారత్ తన నిర్ణయాన్ని వెల్లడిస్తుందని పేర్కొంది.
- మొత్తానికి ఈ-కామర్స్‌పై ప్రతిబంధకంగా పరిణమిస్తున్న నిబంధనలను ఎత్తివేయాలని భారత్ లాంటి అభివృద్ధి చెందుతున్న దేశాలు అభిప్రాయపడుతున్నాయి. అలాగే తమ దేశ సాఫ్ట్‌వేర్, అకౌంటింగ్ నిపుణులు, నర్సులకు ఇతర దేశాల్లో అవకాశాలు కల్పించాలని భారత్ కోరుతోంది.



రచయిత:
డాక్టర్ జి.వి.ఎల్. విజయ్‌కుమార్

ఏపీ టెట్

చరిత్ర

ఆహార సేకరణ నుంచి ఆహార ఉత్పత్తి వరకు ఆదిమానవుడు

- భారతదేశంలో నివసించిన ఆదిమానవుడిని రామా పిథికస్ అంటారు.
- ఐరోపాలో నివసించిన ఆదిమానవుడిని నియాండెర్తల్ నరుడు అంటారు.
- మొదటి మేధావి మానవుడిగా హోమో ఎరక్టస్‌ను పేర్కొంటారు.
- ఆధునిక మానవుడి శాస్త్రీయ నామం హోమో సెపియన్
- మానవుడి అభివృద్ధి మొత్తం 5 దశల్లో జరిగింది.
- ఆదిమానవుడి కాలాన్ని మూడు యుగాలుగా విభజించారు. అవి: 1. ప్రాచీన శిలాయుగం, 2. మధ్య శిలాయుగం, 3. నవీన శిలాయుగం
- ప్రాచీన, మధ్య శిలాయుగాల్లో మానవుడు వేటను ప్రధాన వృత్తిగా చేసుకుని సంచార జీవితాన్ని గడిపేవాడు. ఈ యుగాల్లో మానవుడు ఆహార సేకరణ/ ఆహార అన్వేషణ దశలో ఉండేవాడు.
- ప్రాచీన శిలాయుగంలో మానవుడు పెద్ద పెద్ద బండరాళ్లను పెచ్చులుగా కొట్టి ఆయుధాలుగా ఉపయోగించేవాడు. వాటినే ఛేదకాలు, దరకాలు, చేతి గొడ్డళ్లు అనేవారు.
- మానవుడు చేతి గొడ్డలిని వాడిన కాలం ప్రాచీన శిలాయుగం.
- మధ్య శిలాయుగంలో అతిచిన్న రాళ్లను ఆయుధాలుగా ఉపయోగించాడు. కాబట్టి ఈ యుగాన్ని సూక్ష్మ శిలాయుగం అంటారు.
- సూక్ష్మ శిలాయుగంలో మానవుడు నిప్పును కనుక్కున్నాడు. జంతువులను మచ్చిక చేసుకున్నాడు.
- నవీన శిలాయుగంలో మానవుడు వ్యవసాయాన్ని ప్రధాన వృత్తిగా మార్చుకుని, స్థిర నివాసాన్ని ఏర్పాటు చేసుకున్నాడు. ఈ యుగంలో రాతి గొడ్డలి, రాతి కొడవలి, రాతి పారలను ఆయుధాలుగా ఉపయోగించాడు.
- మధ్యప్రదేశ్‌లోని నంద్రా గ్రామంలో రాతి పనిముట్లు లభించాయి.
- జమ్మూ కశ్మీర్‌లో రాతితో చెక్కిన పరికరాలు లభించాయి.
- ఝార్ఖండ్‌లో పురాతన రాతి పనిముట్లు లభించాయి.
- తమిళనాడులోని గుడియం గుహల నుంచి సూక్ష్మరాతి పరికరాలను వెలికితీశారు.
- మహారాష్ట్రలోని నెవాస ప్రాంతంలో నవీన శిలాయుగపు పనిముట్లు లభించాయి.
- ఆదిమానవుడు ఉపయోగించిన రాతి గొడ్డలి ఆంధ్రప్రదేశ్‌లోని పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలోని కామకూర్‌లో లభించింది.
- కర్నూలు జిల్లాలోని బెలూమ్ గుహలు, బేతంచెర్ల, బనగానపల్లి ప్రాంతాల్లో ఆదిమానవుడి ఆనవాళ్లను కనుక్కున్నారు.
- ఎముకలతో చేసిన పనిముట్లు కర్నూలు జిల్లాలోని ముచ్చర్ల చింతమానులో లభించాయి (ఇవి భారత ఉపఖండంలో ఇంకెక్కడా దొరకలేదు).
- ఆదిమానవుడు గుహల్లో చిత్రాలను గీసేవాడు.
- వై.ఎస్.ఆర్. కడప జిల్లా, ముద్దనూరు మండలంలోని చింతకుంట గ్రామంలో ఆదిమానవుడి పది రాతి చిత్రకళా స్థావరాలు లభించాయి.
- చింతకుంట రాతి చిత్రకళా స్థావరాల్లో మొత్తం 200 చిత్రాలున్నాయి. వీటిలో 10 తెలుపు రంగులో ఉండగా మిగిలినవి ఎరుపు రంగులో ఉన్నాయి.
- ఎరుపు రంగు చిత్రాల్లో ఒకే గుహలోని మూపురం ఉన్న ఎద్దు చిత్రం ప్రసిద్ధి చెందింది. ఈ గుహను స్థానికంగా ఎద్దుల, ఆవుల గుండు అని పిలుస్తారు.

ఆంధ్రదేశంలో ఉన్న ఇతర రాతి చిత్ర కళా స్థావరాలు

- బొల్లారం, కాలువబుగ్గ, కేతవరం, ఆథోని - కర్నూలు జిల్లా.
  - శ్రీకాళహస్తి, రేణిగుంట, వెంబ ఖండ్రిగ - చిత్తూరు
  - నాయుడుపల్లె, సింగరాయకొండ - ప్రకాశం
  - వేల్పుమడుగు, భోగదవి తెనగల్ - అనంతపురం
  - చింతకుంట, దాపల్లి - కడప
  - కావలి, నందిపాడు - నెల్లూరు
  - వినుకొండ - గుంటూరు
- 12000 సంవత్సరాల నుంచి మానవులు వ్యవసాయం చేసి, పంటలు పండించడం ద్వారా ఆహారాన్ని పొందుతున్నారు.

- సుమారు 100 కోట్ల సంవత్సరాల కిందట భూమి ఏర్పడింది.
- భూమిపై ఆవిర్భవించిన తొలి జీవ పదార్థం లార్వా.
- ప్లాజిల్లేటాను ప్రాథమిక జీవరాశిగా పేర్కొంటారు.
- ఏప్స్ అనే తోకలేని కోతి నుంచి మానవుడు ఆవిర్భవించాడు.
- మానవుడు నివసించిన తొలి ఖండం ఆఫ్రికా. ఆఫ్రికాలోని ఆదిమానవుడిని ఆస్ట్రలో పిథికస్ అంటారు.

ప్రతిభ

భారత్‌లో ఆవిర్భవించిన తొలి సామ్రాజ్యం..?



రచయిత
బొత్స నాగరాజు
విషయ నిపుణులు

- **భారతదేశంలో ఆదిమానవుల ప్రారంభ వ్యవసాయ ఆనవాళ్లు లభించిన ప్రాంతాలు**

  బెలూచిస్థాన్ - 9000 సంవత్సరాల కిందటి ఆనవాళ్లు
  కశ్మీర్ - 5000 సంవత్సరాల కిందటి ఆనవాళ్లు
  బిహార్ - 4000 సంవత్సరాల కిందటి ఆనవాళ్లు
- ఆంధ్ర, కర్ణాటక రాష్ట్రాల్లో 5000 సంవత్సరాల కిందటి బూడిద దిబ్బలు బయటపడ్డాయి.
- అనంతపురం జిల్లాలోని పాళ్వాయిలో బూడిద దిబ్బలు/ మసి దిబ్బలు వెలుగు చూశాయి.
- ఆదిమానవులు అటవీ ప్రాంతంలో పోడు వ్యవసాయం చేసేవారు.
- మన రాష్ట్రంలో నేటికీ యానాదులు, చెంచులు సంచార జీవితాన్ని గడుపుతున్నారు.
- ఆదిమానవులు పురుషులు, స్త్రీలు, పిల్లలు అంతా కలిసి గుంపులు, గుంపులుగా వేటకు వెళ్లేవారు.
- వేట బాగా జరగాలని జంతువులు, వృక్షాలు, నదులు, పర్వతాలను పూజించేవారు.
- ఆదిమానవుడు తన ఆహార పదార్థాలను మట్టి పాత్రలు/ కుండల్లో దాచుకునేవాడు.
- చనిపోయిన వారికి రాక్షసగుళ్ల పేరుతో సమాధులు నిర్మించేవారు.

సామ్రాజ్యాలు, గణతంత్రాల ఆవిర్భావం

- 2700 సంవత్సరాల కిందట ప్రజలు గంగా, యమునా పరీవాహక ప్రాంతాల్లో స్థిరపడ్డారు.
- సంస్కృత భాషలో జన అంటే తెగ, పదం అంటే స్థిరపడిన ప్రాంతం.
- మహా జనపదాల కాలంలో దిల్లీ, ఆత్రంజిఖేర, కౌశాంబి, పట్నా, అయోధ్య, రాజగర్ లాంటి నగరాలు అభివృద్ధి చెందాయి. (రెండో నగరీకరణ).
- గమనిక: సింధు నాగరికత కాలాన్ని తొలి నగరీకరణగా పేర్కొంటారు.
- 16 మహాజనపదాల్లో 14 జనపదాలు రాచరిక వ్యవస్థను, 2 జనపదాలు గణతంత్రాలను కలిగి ఉండేవి.
- వజ్జి, మల్ల నాటి రెండు గణతంత్రాలు.
- ఎన్నికైన రాజ్యాధినేత ఉన్న రాజ్యాలను గణతంత్రాలుగా పేర్కొంటారు.
- భారతదేశంలో ఆవిర్భవించిన తొలి సామ్రాజ్యం మగధ సామ్రాజ్యం.
- వజ్జి గణరాజ్యం మగధకు ఉత్తర దిక్కులో ఉండేది.
- మహిళలు, బానిసలు, సేవకులకు గణరాజ్య సభల్లో పాల్గొనే హక్కు లేదు.
- బుద్ధుడు, మహావీరుడు గణ రాజ్యాలకు చెందినవారే.
- **మగధ తొలి సామ్రాజ్యంగా ఆవిర్భవించడానికి దోహదపడిన అంశాలు:**
  - శక్తిమంతమైన రాజులు, వంశాల పాలన
  - ఇనుప గనులు విస్తారంగా ఉండటం
  - సారవంతమైన నదీ తీరప్రాంతాలు ఉండటం.
- మగధ రాజ్యం గంగానదికి రెండు వైపులా విస్తరించి ఉంది.
- మగధ దక్షిణ భాగంలో ఇనుప గనులు విస్తారంగా ఉన్నాయి.
- హర్యంక వంశానికి చెందిన బింబిసారుడు, అజాతశత్రువు మగధను బలమైన రాజ్యంగా తీర్చిదిద్దారు.
- మహాపద్మనందుడి కాలంలో మగధ వాయవ్యం నుంచి ఒడిశా వరకూ విస్తరించింది.
- మహాజనపదాల కాలంలో భూయజమానులను గృహపతి/ గాహపతి అనేవారు.
- వ్యవసాయ కూలీలను భర్తుకా అని, బానిసలను దాసులు అని పిలిచేవారు.
- యుద్ధంలో ఓడిపోయిన సైనికులను దాసులుగా మార్చేవారు.
- రాజులు సిరిసంపదలతో ఉండటానికి పన్నులు అధికంగా వసూలు చేయడంతోపాటు నిత్యం ఇతర రాజ్యాలపై దండయాత్రలు చేసేవారు.
- పట్టణాల్లో ఉండే వృత్తిపనివారు ఒకరోజు రాజు పొలంలో ఉచితంగా పని చేయడం ద్వారా వృత్తి పన్ను చెల్లించేవారు.
- రైతులు రాజుకు చెల్లించే భూమి శిస్తును 'భాగ' అనేవారు. ఇది పంటలో 1/6 వంతు.
- గోండుల గ్రామపెద్ద పట్లాను పోలి ఉండేవాడు.
- గ్రామంలో అధిక ధనవంతుడైన వ్యక్తిని గ్రామపెద్దగా నియమించేవారు.
- గ్రామపెద్ద పాలనా, న్యాయ, పోలీస్ విధులు నిర్వహించేవాడు.
- నాణేల ముద్రణ, ఉపయోగం మహాజనపదాల కాలంలోనే ప్రారంభమైంది.

మొదటి సామ్రాజ్యాలు

- మౌర్య వంశ, మౌర్య రాజ్య స్థాపకుడు చంద్రగుప్త మౌర్యుడు. గొప్పవాడు అశోకుడు.
- మౌర్యుల పాలనకు ఆధారాలు: అశోకుడి శాసనాలు, అర్థశాస్త్రం, ఇండికా.
- కౌటిల్యుడు సంస్కృత భాషలో రచించిన అర్థశాస్త్రం ఒక పాలనాశాస్త్రం.
- గ్రీకు రాయబారి మెగస్తనీస్ చంద్రగుప్త మౌర్యుడి ఆస్థానంలో ఇండికా గ్రంథాన్ని గ్రీకుభాషలో రాశాడు.
- మౌర్యుల కాలంలో రాజ్యం నేటి అఫ్గనిస్థాన్ నుంచి దక్షిణాన కర్ణాటక వరకు, తూర్పున బెంగాల్ వరకు విస్తరించింది.
- మౌర్యుల రాజధాని పాటలీపుత్రం.
- పాటలీపుత్రం, దాని చుట్టూ ఉన్న ప్రాంతం చక్రవర్తి ప్రత్యక్ష పర్యవేక్షణలో ఉండేది.
- అధికారుల పనితీరును వేగుల ద్వారా రాజులు తెలుసుకునేవారు. దూతల ద్వారా రాజు తన సందేశాలను అధికారులకు పంపేవాడు.
- తక్షశిల, ఉజ్జయిని, సువర్ణగిరి, తోశాలి లాంటి ప్రాదేశిక రాజధానులను రాజకుమారులు పరిపాలించేవారు. వారిని గవర్నర్లు/ కుమారామాత్యులుగా పిలిచేవారు.
- మౌర్యుల కాలంలో సువర్ణగిరి బంగారు గనులకు ఎంతో ప్రసిద్ధి చెందింది.
- తక్షశిలలో విదేశీ వస్తువులు విరివిగా దొరికేవి.
- భారతదేశంలో తొలి శాసనాలు వేయించింది అశోకుడు. అతడి శాసనాలు ఎక్కువగా ప్రాకృత భాషలో, బ్రాహ్మీలిపిలో ఉన్నాయి.
- 'నేను చక్రవర్తి అయిన 8 సంవత్సరాలకు కళింగయుద్ధం (క్రీ.పూ. 261) చేశాను' అని అశోకుడు తన 13 వ శిలాశాసనంలో (ధౌళి/ జౌగాడ శాసనం) పేర్కొన్నాడు.
- కళింగ యుద్ధంలో లక్షమందికి పైగా మరణించడంతో అశోకుడు హృదయ పరివర్తన చెంది, యుద్ధాన్ని త్యజించాడు.
- ఉపగుప్తుడి సలహాతో అశోకుడు బౌద్ధ మతాన్ని స్వీకరించాడు.
- ధమ్మ/ ధర్మ సిద్ధాంతాన్ని ప్రచారం చేయడానికి ధర్మ మహామాత్రులు అనే ఉద్యోగులను నియమించాడు.
- ధమ్మ ప్రాకృత పదం కాగా ధర్మ అనేది సంస్కృత పదం.
- సిరియా, ఈజిప్ట్, గ్రీస్, శ్రీలంక దేశాల్లో ధర్మాన్ని ప్రచారం చేయడానికి రాయబారులను పంపాడు.
- మనుషులకే కాకుండా జంతువులకు కూడా వైద్య సదుపాయాలు కల్పించిన తొలి భారతీయ చక్రవర్తిగా అశోకుడు పేరొందాడు.
- మౌర్యులకు సామంతులుగా ఉన్న శాతవాహనులు దక్కన్‌లో స్వాతంత్ర్యాన్ని ప్రకటించుకున్నారు.
- శాతవాహనుల రాజధాని ధాన్యకటకం (అమరావతి).
- గౌతమీపుత్ర శాతకర్ణి, వాశిష్ఠీ పుత్ర పులోమావి, యజ్ఞశ్రీ శాతకర్ణి లాంటి రాజులు గొప్పవారు.
- అమరావతి, భట్టిప్రోలు, వడ్డమానుకొండ లాంటి ప్రాంతాల్లో బౌద్ధ ఆలయాలు, స్తూపాలను నిర్మించారు.
- రోమ్, బెంగాల్‌తో సముద్ర వ్యాపారం చేశారు.
- రోమన్ నాణేలు, రోమ్ శైలి కుండలు వీరి రాజ్య భాగాల్లో లభించాయి.
- పులోమావి పాలనాకాలం నాటి మ్యాకదోని శాసనం కర్ణాటక రాష్ట్రంలోని బళ్లారి జిల్లాలో దొరికింది.
- పులోమావి 8 వ పాలనా సంవత్సరంలో మాక్యదోని శాసనం వేశారు.
- పులోమావి మహాసేనాపతి స్కందనాగుని శాతవాహన ఆహారంలో కుమారదత్త అధిపతిగా ఉన్న వేపుర గ్రామంలో కాంత తెగ నాయకుడు సవ్వ ఒక చెరువును తవ్వించినట్లు మాక్యదోని శాసనం పేర్కొంటోంది.
- వేపుర గ్రామాధిపతి - కుమారదత్త. కాంత తెగ నాయకుడు - సవ్వ
- శాతవాహనులను ఓడించి క్షాంతామూలుడు ఇక్ష్వాక రాజ్యాన్ని స్థాపించాడు.
- ఇక్ష్వాకుల రాజధాని విజయపురి (కృష్ణానది తీరం, నాగార్జున కొండ ప్రాంతం)
- వీరు రాముడి వంశానికి చెందినవారుగా చెప్పుకున్నారు.
- క్షాంతామూలుడు, వీరపురుషదత్తుడు లాంటి రాజులు అశ్వమేధ, రాజసూయ యాగాలు చేశారు.
- నాగార్జున కొండవద్ద అతిపెద్ద ఆరామం, స్తూపం నిర్మించారు. (స్తూపం, చైత్యం, విహారం ఈ మూడూ ఉన్న ప్రాంతాన్ని ఆరామం అంటారు.)

భారత ఉపఖండంలో కొన్ని ముఖ్యమైన సామ్రాజ్యాలు

కుషాణులు

- కుషాణులు రెండువేల సంవత్సరాలకు పూర్వమే చైనా ప్రాంతం నుంచి వలస వచ్చి అఫ్గనిస్థాన్ కేంద్రంగా తమ సామ్రాజ్యాన్ని స్థాపించారు.
- కుషాణుల్లో గొప్పవాడు కనిష్కుడు.
- కనిష్కుడు క్రీ.శ. 78 లో సింహాసనాన్ని అధిష్ఠించి, శక యుగాన్ని ప్రారంభించాడు.
- శక యుగాన్నే శాలివాహన శకం లేదా శతాబ్దంగా పేర్కొంటున్నారు.
- భారతదేశం శక క్యాలండర్‌ను అనుసరిస్తోంది. శక యుగం సాధారణ యుగానికి 78 సంవత్సరాల తర్వాత ఉంటుంది.
- భారత్‌లో కుషాణుల కాలంలో ఇరాన్, చైనా, రోమ్ దేశాలతో వ్యాపారం బాగా జరిగేది.

గుప్తులు

- గుప్తులు బిహార్‌లోని పాటలీపుత్రాన్ని రాజధానిగా చేసుకుని సామ్రాజ్యాన్ని స్థాపించారు.
- గుప్త వంశ మూలపురుషుడు శ్రీగుప్తుడు. (క్రీ.శ. 320 లో శ్రీగుప్తుడు గుప్త సామ్రాజ్యాన్ని స్థాపించినట్లు చెబుతారు)
- గుప్త రాజ్య స్థాపకుడు మొదటి చంద్రగుప్తుడు.
- గుప్త రాజుల్లో గొప్పవాడు రెండో చంద్రగుప్తుడు. ఇతడి బిరుదు విక్రమార్కుడు.
- రెండో చంద్రగుప్తుడి కాలాన్ని స్వర్ణయుగంగా పేర్కొంటారు.
- రెండో చంద్రగుప్తుడి ఆస్థానంలో నవరత్నాలు అనే కవులు ఉండేవారు. నవరత్నాల్లో కాళిదాసు గొప్పకవి.
- **ముఖ్యమైన గుప్తరాజులు:** మొదటి చంద్రగుప్తుడు, సముద్రగుప్తుడు, రెండో చంద్రగుప్తుడు, కుమారగుప్తుడు, స్కంధగుప్తుడు.

అన్ని వార్డులూ అభివృద్ధి చేస్తాం

మున్సిపల్ ఛైర్మన్ బాబాప్రసాద్



జన్మభూమిలో ప్రతిజ్ఞ చేయిస్తున్న మున్సిపల్ ఛైర్మన్ బాబాప్రసాద్, తదితరులు

భాస్కరపురం,న్యూస్‌టుడే: అన్ని వార్డులూ అభివృద్ధి చేయడంతోపాటు ప్రజలందరికీ సంక్షేమ ఫలాలు అందించడమే లక్ష్యంగా కృషి చేస్తున్నామని మున్సిపల్ ఛైర్మన్ ఎం.బాబాప్రసాద్ అన్నారు. జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని పట్టణంలోని 5,6,7,8 వార్డుల్లో నిర్వహించారు.. కార్యక్రమంలో భాగంగా తొలుత ప్రజలతో జన్మభూమి ప్రతిజ్ఞ చేయించి ముఖ్యమంత్రి సందేశాన్ని వినిపించారు. అనంతరం ఆయా వార్డులలో గత మూడు సంవత్సరాలుగా చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఛైర్మన్ మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలు ప్రతి ఒక్కరికి చేరేలా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. గడిచిన జన్మభూమి కార్యక్రమాలలో వచ్చిన అర్జీలు 95శాతం పరిష్కరించామని, రేషన్‌కార్డులు, పింఛన్లు, దీపం పథకం, మరుగుదొడ్లు, వివిధ కార్పొరేషన్‌ల ద్వారా రుణాలు, వివిధ పథకాలను ప్రజలకు చేరువ చేసింది కేవలం తెలుగుదేశం ప్రభుత్వమే అని తెదేపా నాయకుడు కొనకళ్ల బుల్లయ్య అన్నారు. ప్రజలు ఆయా ప్రాంతాలలో ఎదుర్కొంటున్న సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తే తక్షణమే పరిష్కరిస్తామని చెప్పారు. పలువురు అధికారులు,. ప్రజాప్రతినిధులు కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసంగించారు. అనంతరం పలువురు అర్జీలను అందించారు. స్థానికంగా ఏర్పాటు చేసిన మెప్మా బజారు, వైద్యశిబిరాలను అధికారులు, ప్రజాప్రతినిధులు సందర్శించి పలు సలహాలు సూచనలు చేశారు. ఆయా వార్డుల్లో ఉన్న గర్భిణులకు సీమంతం కార్యక్రమాన్ని నిర్వహించారు. జన్మభూమి ప్రత్యేక అధికారి, వైస్‌ఛైర్మన్ కాశీవిశ్వనాధం, పట్టణ పార్టీ అధ్యక్షుడు ఇలియాస్‌పాషా, వంపుగడలచౌదరి, ఎఎంసీఛైర్మన్ తాతయ్య, కౌన్సిలర్లు చలమలశెట్టి లక్ష్మీమాధురి, ముంతా అన్నపూర్ణమ్మ, కొట్టే వెంకట్రావు, కమిషనర్ ఎం. జశ్వంతరావు, అసిస్టెంట్ కమిషనర్ ఎ.చంద్రిక, పలువురు పురపాలక సంఘ అధికారులు, సిబ్బంది ప్రజాప్రతినిధులు ఆయా వార్డు ప్రజలు పాల్గొన్నారు

జన్మభూమిలో సమస్యలు పరిష్కారం : ఎంపీపీ

తుమ్మలచెరువు, కేపీటీపాలెం(పోర్టురోడ్డు), న్యూస్‌టుడే: జన్మభూమి ద్వారా అనేక సమస్యలను ప్రభుత్వం పరిష్కరిస్తుందని ఎంపీపీ కాగిత వెంకటేశ్వరరావు అన్నారు. జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని కేపీటీపాలెం, వాడపాలెం, తుమ్మలచెరువు, నెలకుర్రు గ్రామాల్లో బుధవారం గ్రామసభలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ గత జన్మభూమిలో వచ్చిన అర్జీలను పరిష్కరించడం ద్వారా ప్రజలకు జన్మభూమిపై విశ్వాసం కలిగించామన్నారు. జడ్పీటీసీ సభ్యుడు లంకె నారాయణప్రసాద్ మాట్లాడుతూ అర్హులైన ప్రజలకు రేషన్‌కార్డులు,పింఛన్లు మంజూరు చేసి వారి జీవితాల్లో వెలుగులు నింపిన ప్రభుత్వం తెదేపా ప్రభుత్వమని పేర్కొన్నారు. తుమ్మలచెరువు గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో సీమంతాలు నిర్వహించడంతో పాటు చిన్నారులకు అన్నప్రాశన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఓ చిన్నారికి ఎంపీడీవో జీవీ సూర్యనారాయణ, తహసీల్దారు నారదముని, గ్రామ సర్పంచి తలారి రామవెంకటలక్ష్మిలు అన్నప్రాశన చేయించారు. నోడల్ అధికారి, ఎంపీడీవో సూర్యనారాయణ సదరు చిన్నారికి రూ.2వేలు అందజేశారు.

మా సమస్యలు పరిష్కరించండి..

కేపీటీపాలెంలో నిర్వహించిన గ్రామసభలో ప్రజలు పలు సమస్యలను సభ దృష్టికి తీసుకువచ్చారు. తమకు సీపీడబ్ల్యూఎస్ పథకం ద్వారా భవానీపురం-ఉల్లిపాలెం వైపు నుంచి నీరు అందించాలని కోరారు. తాము చేస్తున్న ఆక్వాసాగు నిమిత్తం తమకు సాగు ధ్రువీకరణపత్రాన్ని తక్షణమే అందించాలని వారు డిమాండ్ చేశారు. గ్రామంలో చేపలు, రొయ్యలు ఎండబెట్టుకునేందుకు నిర్మించిన ఫ్లాట్‌ఫాంలలో ఎంతమాత్రం నాణ్యత లేదని దీనిపై అధికారులు వివరణ ఇవ్వాలని వారు కోరగా, సదరు అంశంపై విచారణ జరిపించి నాణ్యత నిర్ధరణ చేయిస్తామని ఎంపీడీవో సూర్యనారాయణ తెలిపారు. తుమ్మలచెరువు గ్రామసభలో తలారి శ్రీనివాసరావు సమక్షంలో ప్రజలు పలు అర్జీలను అధికారులకు అందజేశారు. గ్రామసభల్లో ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, మండల ప్రత్యేకాధికారి శ్రీనివాసరావు, ఏఆర్ఐ అనూరాధ, ఆయా విభాగాలకు చెందిన ఏఈలు తదితరులు పాల్గొన్నారు.



కేపీటీపాలెం సభలో ప్రసంగిస్తున్న ఎంపీపీ కాగిత వెంకటేశ్వరరావు

ఆత్మవిశ్లేషణతో మంచి వ్యక్తిత్వం



సూర్యనారాయణశర్మను సత్కరిస్తున్న రమణ మహర్షి భక్తబృంద సభ్యులు

గొడుగుపేట,న్యూస్‌టుడే: ఆత్మవిశ్లేషణతో ఉత్తమ వ్యక్తిత్వాన్ని రూపొందించుకోవచ్చని విష్ణుభట్ల సూర్యనారాయణశర్మ ఘనాపాఠి అన్నారు. పట్టణంలోని రామలింగేశ్వరస్వామి దేవాలయ ఆవరణలో రమణ మహర్షి 138వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన పాల్గొని రమణమహర్షి చిత్రపటానికి ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన భక్తులను ఉద్దేశించి ప్రవచిస్తూ అరుణచలాన్ని ఉత్తమ జ్ఞానకేంద్రంగా భగవాన్ రమణులు తీర్చిదిద్దారని అన్నారు. ఆత్మజ్ఞాన వికాసానికి అగ్రతాంబూలం ఇచ్చి ఆనంద నిలయంగా రూపొందించడంతో ప్రపంచ ప్రజలను విశేషంగా ఆకర్షిస్తుందని అన్నారు. ఉత్తమ గుణాలతో ప్రతి ఒక్కరూ మెలగాలని అన్నారు. రమణమహర్షి బోధనలు, గురుతత్వాన్ని భక్తులకు వివరించారు. రమణభక్తబృందం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో భక్తులు అధికసంఖ్యలో పాల్గొని పూజలు చేశారు. చేవెండ్ర హనుమంతరావు, కొల్లిపర నాగేశ్వరప్రసాదు, ఏవీఆర్ రాజా, పవన్‌కుమార్, ఫణికుమార్, ఈవో తిక్కిశెట్టి రామ్మోహనరావు తదితరులు పాల్గొన్నారు. అనంతరం అన్నసమారాధన నిర్వహించగా భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

'అవగాహనతోనే ఆహారం తీసుకోవాలి'



మాట్లాడుతున్న గాపియోసంస్థ ప్రతినిధి డా.సంకు సురేంద్రరావు

గొడుగుపేట,న్యూస్‌టుడే: అవగాహనతోనే ఆహారాన్ని తీసుకోవాలని అమెరికాకు చెందిన గాపియోసంస్థ ప్రతినిధి డా. సంకు సురేంద్రరావు అన్నారు. పట్టణానికి చెందిన పలువురు వైద్యుల బృందం స్థానిక హిందూ కళాశాల ఆడిటోరియంలో విద్యార్థులతో సమావేశమై కంటి సంబంధిత వ్యాధుల నివారణ, వ్యాధులు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన సదస్సు నిర్వహించారు. తొలుత ఆయన విలేకరులతో మాట్లాడుతూ తమ సంస్థ ద్వారా ప్రపంచంలోని పలుదేశాల్లో వైద్యసేవలు అందిస్తున్నామన్నారు. ఇతరదేశాలతో పోల్చితే భారతదేశంలో ప్రజలే త్వరగా రోగాలబారిన పడుతున్నారని, ప్రధానంగా పారిశుద్ధ్యం, నీటికాలుష్యం ద్వారానే ఎక్కువ మందికి రోగాలు సోకుతున్నాయని చెప్పారు. వాటి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. రాజమండ్రికి చెందిన గౌతమినేత్రాలయం ఆధ్వర్యంలో కంటిసంబంధిత వ్యాధులకు చికిత్స, అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. గౌతమి నేత్రాలయ ప్రతినిధులు వీవీ కుమార్ మాట్లాడుతూ నేత్రాలయం ఆధ్వర్యంలో అంధత్వ నివారణకు ప్రత్యేక కార్యచరణతో కృషిచేస్తున్నామని అన్నారు. నేత్రాలయ ఫౌండర్ వీకే రాజు రెట్‌క్యామ్ అనే అత్యాధునిక పరికరాన్ని నేత్రాలయంలో అందుబాటులో ఉంచారని, దీని ద్వారా వివిధ రకాల పరీక్షలు సులువుగా పరిష్కరించవచ్చని చెప్పారు. అలాంటి పరికరాన్ని మచిలీపట్నంలో ఏర్పాటు చేసిన విజన్‌సెంటర్‌కు అందించామని చెప్పారు. ఐఎంఏ పట్టణ అధ్యక్షుడు డా.బి. శ్రీనివాసాచార్య, డా.శ్రీనివాసరెడ్డి, హిందూకళాశాల ప్రిన్సిపల్ ఉషారాణి తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులకు డిజిటల్‌స్క్రీన్‌పై కంటిసంబంధిత పరీక్షలు, నివారణపై అవగాహన కల్పించారు.

విజన్ సెంటర్ ప్రారంభం

పట్టణంలోని రాజుపేటలో నూతనంగా ఏర్పాటు చేసిన గౌతమి నేత్రాలయ విజన్ సెంటరును ప్రారంభించారు. కేంద్రం ఏర్పాటుకు 832 గజాలస్థలంలో ఉన్న భవనాన్ని శిష్ట్లారామ్మోహన్, నాగమణిలు వితరణగా అందించగా దాన్ని వారిచేత ప్రారంభించారు.



మిరపలో తెగుళ్ల నివారణ

వాణిజ్య పంటలలో ప్రధానమైనది మిరప. ఈ పంటను ఎక్కువగా కృష్ణా, గుంటూరు, ప్రకాశం, కర్నూలు జిల్లాలో పండిస్తారు. నష్టమైనా, లాభమైనా ఏటా ఎంతో కొంత విస్తీర్ణంలో సాగు చేస్తారు. అలాంటి మిరపకు కొన్నేళ్లుగా చీడపీడలు అధికమయ్యాయి. పెట్టుబడి ఎక్కువగా పెట్టే ఈ పంట సాగులో సరైన జాగ్రత్తలు తీసుకోకుంటే నష్టాలు తప్పవు. ప్రస్తుతం మిరప పూత, పిందె, కాయ దశలో ఉంది. ఈ ఏడాది బొబ్బర తెగులు (వైరస్) సోకి చాలా మంది రైతులు నష్టపోయారు. మిరపలో చేపట్టాల్సిన సస్యరక్షణ చర్యలను పిడుగురాళ్ల ఉద్యానశాఖ అధికారి మోహన్ వివరించారు.

పైముడత: తామర పురుగులు ఆకుల అడుగు భాగంలో చేరి రసం పీల్చడం వల్ల ఆకులు పైకి ముడుచుకొని ఉంటాయి. దీని నివారణకు లీటరు నీటికి ట్రైజోఫాస్ 1.25 మి.లీ. లేదా పిప్రోనిల్ 2 మి.లీ. వేపనూనె 5 మి.లీ. జిగురు 1.5 మి.లీ. (గమ్)తోకలిపి పిచికారి చేయాలి.

కింది ముడత: ఇది నల్లి వల్ల వస్తుంది. నల్లి ఆశించిన ఆకులు కిందికి ముడుచుకొని తిరగబడిన పడవ ఆకారంలో కనిపిస్తాయి. ఇంకా ముదిరితే ఆకు పసుపు రంగులోకి మారి పూత, పిందె రావటం తగ్గిపోయి, వచ్చినవి రాలిపోతాయి. దీని నివారణకు ఫాసలోన్ 3 మి.లీ. డైకోపాల్ 5 మి.లీ. లీటరు నీటికి చొప్పున పిచికారి చేయాలి. దీనికి వేపనూనె, జిగురు కలపాలి. పైముడత, కింది ముడత రెండూ ఉన్నట్లయితే పెగాసిస్ లీటరు నీటికి 2 గ్రా. చొప్పున పైరుపై చల్లుకుని బొబ్బర తెగులు ఆశించకుండా చూసుకోవచ్చు.



పైముడత తెగులు

పేనుబంక: చిన్న పురుగులు గుంపులు గుంపులుగా చేరి లేత కొమ్మలు, ఆకుల కాండంపై చేరి రసం పీల్చడం వల్ల నల్లగా మారి వైరస్‌ను వ్యాప్తి చెందిస్తాయి. దీని నివారణకు ఇమిడాక్లోప్రిడ్ 0.3 మి.లీ. లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి. అంతేగాక పేనుబంక, తెల్లదోమను ముందుగానే గుర్తించి సస్యరక్షణ చర్యలు చేపట్టి, బొబ్బర తెగులు రాకుండా అరికట్టవచ్చు.

ఆకుమచ్చ: సర్కోస్పోర తెగులు వల్ల ఆకులపై గోధుమరంగు మచ్చలు ఏర్పడతాయి. నివారణకు బ్లైటాక్స్ 3 గ్రా. గానీ డైథేన్-ఎం-45 2.5 గ్రా./లీటరు నీటికి చొప్పున కలిపి, దానికి + స్ట్రెప్టోసైక్లిన్ 1 గ్రాము 10 లీటర్ల నీటికి చొప్పున కలిపి పిచికారి చేయాలి.

బూడిద తెగులు: బూడిద తెగులు సోకిన ఆకులపై తెలుపురంగులో బూడిదలా కనిపించే మచ్చలు ఏర్పడతాయి. తెగులు మరింత ఉధృతమైనప్పుడు ఆకులు పుసుపు వర్ణంలోకి మారి రాలిపోతాయి. దీని వల్ల పూత, పిందె నిలబడకుండా రాలిపోతాయి. దీని నివారణకు కెరాథేన్ 1 మి.లీ. లీటరు నీటికి చొప్పున కలిపి పిచికారి చేయాలి.

ఎండు తెగులు: ఎండు తెగులు భూమిలోని శిలీంధ్రం వల్ల వస్తుంది. దీని వల్ల మొక్కలు గుంపులు గుంపులుగా ఎండిపోతాయి. దీని నివారణకు కిలో ట్రైకోడర్మావిరిడీ శిలీంధ్రాన్ని 100 కిలోల పశువుల ఎరువులో కలిపి పైరులో చల్లుకోవాలి. పంటకు నీటి తడులు అందించినప్పుడు ఈ శిలీంధ్రం వ్యాప్తి చెంది తెగులు పెరగకుండా ఆపుతుంది. అంతేగాక బ్లైటాక్స్ 3 గ్రా. లీటరు నీటికి చొప్పున కలిపి మొక్కలపై చల్లాలి.

పూత రావటానికి : పూత బాగా రావటానికి పొటాషియం నైట్రేట్ (13-0-45) 10 గ్రాములు లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి. అంతేగాక వచ్చిన పూత పిందెగా మారి రాలుతుంటే ప్లానోఫిక్స్ 4 మి.లీ., 5 లీటర్ల నీటికి చొప్పున కలిపి పిచికారి చేయాలి. సూక్ష్మపోషకాల లోపం తలెత్తినప్పుడు ఫార్ములా-4, 5 గ్రా. + బోరాన్ 1 గ్రాము లీటరు నీటికి కలిపి పైరుపై పిచికారి చేయాలి.

– న్యూస్‌టుడే, మాచవరం (గుంటూరు జిల్లా)

పాడి పరిశ్రమలో పాకల ప్రాధాన్యం

పాకలను ఒక వరుసలో కానీ, రెండు వరుసల్లో కానీ కట్టేసేలా నిర్మించుకోవచ్చు. ఈ పాకల నిర్మాణానికి ప్రభుత్వం- ఉపాధి హామి పథకం ద్వారా తోడ్పాటునిస్తోంది. గాలి, వెలుతురు ధారాళంగా వచ్చేలా పాకలను గడ్డితో గానీ, షెడ్ రేకులతో గానీ కప్పి, నిర్మించుకోవచ్చు. పాకల్లో దాణా, పశుగ్రాసం తినేందుకు 'మేంజర్' ఏర్పాటుచేయాలి. పాకల్లో నేల జరుడుగా కాక, కాస్త గరుకుగా ఉండాలి. పాడి పశువులు కూర్చున్నప్పుడు, శరీర బరువులో సగానికిపైగా వాటి మోకాళ్ళపై పడుతుంది కాబట్టి రబ్బర్‌మ్యాట్లను పరచాలి.. తక్కువ ధరలో పాకల నిర్మాణం చేపట్టాలి. పశువుల మల మూత్రాలు నీటితో జారిపోయేలా వాలు ఉండేలా పాకలు నిర్మించాలి. షెడ్‌కు దగ్గరలోనే నీటి సౌకర్యం ఉండాలి. షెడ్‌నుండి వచ్చే పశువుల మూత్రం, పేడ, దగ్గరలోని పశుగ్రాస క్షేత్రాలకు మళ్ళించాలి. పాకల వల్ల చలి, ఎండబారి నుండి పశువులకు రక్షణ లభిస్తుంది. పశువుల ఆరోగ్యం మెరుగ్గా ఉండి, పాల దిగుబడి పెరుగుతుంది.

కానూరు, న్యూస్‌టుడే : నారాయణ విద్యా సంస్థల సహకారంతో స్థానిక వీఆర్ సిద్ధార్థ ఇంజినీరింగ్ కళాశాలలో జరుగుతున్న స్ప్రైట్ ఈసీసీ కప్-2017 పోటీలు తుది అంకానికి చేరుకుంటున్నాయి. బుధవారం జరిగిన మ్యాచ్‌లలో క్రీడాకారులు అటు బ్యాటింగ్‌లోను.. ఇటు బౌలింగ్‌లోను రాణించారు. జూనియర్స్ విభాగంలో రాజీవ్‌గాంధీ ట్రిపుల్‌ఐటీ, పీబీ సిద్ధార్థ జట్లు విజయం సాధించి సెమీస్‌కు చేరాయి. సీనియర్స్ విభాగంలో శ్రీవిద్యా ఆర్ట్సు అండ్ సైన్స్ జట్టు విజయం సాధించింది. సీనియర్స్ విభాగంలో జరిగిన మరో మ్యాచ్‌లో ఆంధ్రా లయోల డిగ్రీ కళాశాల జట్టు.. ఆంధ్ర లయోల ఇంజినీరింగ్ కళాశాల జట్టుపై విజయం సాధించి సెమీస్‌లోకి ప్రవేశించింది.

సత్తాచాటారు..

- సెమీస్‌కు చేరిన రాజీవ్‌గాంధీ ట్రిపుల్‌ఐటీ, పీబీ సిద్ధార్థ, ఆంధ్రా లయోల డిగ్రీ కళాశాల జట్లు
- తుది అంకానికి స్ప్రైట్ ఈసీసీ కప్-2017 జిల్లా స్థాయి పోటీలు


విజయం సాధించిన రాజీవ్ గాంధీ ట్రిపుల్ ఐటీ జట్టు

రాజీవ్‌గాంధీ ట్రిపుల్‌ఐటీ జట్టు సునాయాస విజయం

జూనియర్స్ విభాగంలో రాజీవ్‌గాంధీ ట్రిపుల్‌ఐటీ జట్టు.. శ్రీకాకతీయ జూనియర్ కళాశాల జట్టుపై 9 వికెట్ల తేడాతో విజయం సాధించి సెమీస్‌లోకి ప్రవేశించింది. టాస్ గెలిచి రాజీవ్ గాంధీ జట్టు మొదట బౌలింగ్ ఎంపిక చేసుకుంది. మొదట బ్యాటింగ్‌కు దిగిన శ్రీకాకతీయ జట్టు నిర్ణీత 10 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 58 పరుగులు చేసింది. నరేష్ 22 బంతుల్లో 15 పరుగులు, గణేష్ 8 బంతుల్లో 5 పరుగులు చేశారు. రాజీవ్‌గాంధీ జట్టు బౌలర్లలో సాయి 2, కిరణ్ 1 వికెట్ తీశారు. అనంతరం బ్యాటింగ్‌కు రాజీవ్‌గాంధీ ట్రిపుల్ ఐటీ జట్టుగ 6.5 ఓవర్లలో కేవలం ఒక వికెట్ కోల్పోయి 59 పరుగులు సాధించి సునాయాస విజయం సొంతం చేసుకుంది. ఈ జట్టులో కిరణ్ 14 బంతుల్లో 2 ఫోర్లతో 23, జీవన్ 23 బంతుల్లో 2 ఫోర్లతో 22 పరుగులు చేశారు. కాకతీయ బౌలర్లు బాలరాజు 1 వికెట్ తీశారు. కిరణ్‌కు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు ప్రకటించారు.


కిరణ్

పీబీ సిద్ధార్థ దూకుడు


పవన్‌కుమార్

జూనియర్స్ విభాగంలో పీబీ సిద్ధార్థ జూనియర్ కళాశాల జట్టు.. ఉషారామా పాలిటెక్నిక్ కళాశాల జట్టును 29 పరుగులతో చిత్తు చేసి సెమీస్‌లోకి ప్రవేశించింది. టాస్ గెలిచి పీబీ సిద్ధార్థ మొదట బ్యాటింగ్ ఎంపిక చేసుకొని నిర్ణీత 10 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 60 పరుగులు చేసింది. హరికృష్ణ 14 బంతుల్లో 2 ఫోర్లతో 17, ప్రసాదు 19 బంతుల్లో 1 ఫోర్‌తో 17 పరుగులు చేశారు. ఉషారామా బౌలర్లలో నరసింహారావు, రవి చెరో రెండు వికెట్లు తీశారు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన ఉషారామా జట్టు 9.3 ఓవర్లలో 31 పరుగులకే ఆలౌట్ అయింది. పీబీ బౌలర్లలో పవన్‌కుమార్ 4, కల్యాణ్ 3 వికెట్లు తీశారు. పవన్‌కుమార్‌కు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు ప్రకటించారు.


సత్తాచాటిన పీబీ సిద్ధార్థ జట్టు

నేటి మ్యాచ్‌లు >>>

జూనియర్స్ విభాగం

- మిక్‌పాలిటెక్నిక్ కళాశాల జట్టు × శ్రీచైతన్య జూనియర్ కళాశాల జట్టు
- ఎంవీఆర్ పాలిటెక్నిక్ కళాశాల జట్టు × కేబీఎన్ జూనియర్ కళాశాల

సీనియర్స్ విభాగం

- పీబీ సిద్ధార్థ ఆర్ట్స్ అండ్ సైన్సెస్ × లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజినీరింగ్ జట్టు
- కేబీఎన్ డిగ్రీ కళాశాల జట్టు × శ్రీవిద్య ఎడ్యుకేషన్ సొసైటీ

13 పరుగుల తేడాతో 'శ్రీవిద్య' విజయం

సీనియర్స్ విభాగంలో జరిగిన మ్యాచ్‌లో శ్రీవిద్యా ఆర్ట్సు అండ్ సైన్స్ జట్టు.. ఎన్ఆర్ఐ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ జట్టుపై 13 పరుగులతో విజయం సాధించింది. టాస్‌గెలిచి శ్రీవిద్యా జట్టు మొదట బ్యాటింగ్ ఎంపిక చేసుకొని నిర్ణీత 10 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 57 పరుగులు చేసింది. అఖిల్ 18 బంతుల్లో 3 ఫోర్లతో 19, సందీప్ 15 బంతుల్లో 1 ఫోర్‌తో 15 పరుగులు చేశారు. ఎన్ఆర్ఐ బౌలర్లు రవీంద్ర, సువర్ణ చెరో రెండు వికెట్లు తీశారు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన ఎన్ఆర్ఐ జట్టు 10 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి 44 పరుగులు చేశారు. ఆ జట్టులో పవన్ కార్తీక్ 27 బంతుల్లో 1 ఫోర్‌తో 23, సువర్ణరాజ్ 15 బంతుల్లో 6 పరుగులు చేశారు. శ్రీవిద్యా బౌలర్లు శివగోపాల్ 2, బాషా 1 వికెట్ తీశారు. శివగోపాల్‌కు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు ప్రకటించారు.


శివగోపాల్


గెలుపొందిన శ్రీవిద్యా ఆర్ట్స్ అండ్ సైన్స్ జట్టు

ఆంధ్రా లయోల డిగ్రీ కళాశాల జట్టు సత్తా

సీనియర్స్ విభాగంలో జరిగిన మరో మ్యాచ్‌లో ఆంధ్రా లయోల డిగ్రీ కళాశాల జట్టు.. ఆంధ్రా లయోల ఇంజినీరింగ్ కళాశాల జట్టుపై 16 పరుగుల తేడాతో విజయం సాధించి సెమీస్‌లోకి ప్రవేశించింది. టాస్ గెలిచి లయోల డిగ్రీ జట్టు.. మొదట బ్యాటింగ్ ఎంపిక చేసుకొని నిర్ణీత 10 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 61 పరుగులు చేసింది. జయప్రకాష్ 14 బంతుల్లో 2 ఫోర్లతో 16, షానవార్ 11 బంతుల్లో 2 ఫోర్లతో 9 పరుగులు చేశారు. లయోల ఇంజినరింగ్ జట్టు బౌలర్లలో రఫీ 2, పవన్ 1 వికెట్ తీశారు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన లయోల ఇంజినీరింగ్ జట్టు 10 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 45 పరుగులు చేసి పరాజయం పాలైంది. లయోల డిగ్రీ కళాశాల జట్టు బౌలర్లలో అఖిల్, భాగ్యరాజ్ చెరో రెండు వికెట్లు తీశారు. జయప్రకాష్‌కు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు ప్రకటించారు.


ప్రతిభ చూపిన ఆంధ్రా లయోల డిగ్రీ జట్టు


జయప్రకాష్

5న బాడీ బిల్డింగ్ జిల్లా జట్టు ఎంపిక

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: జిల్లా బాడీ బిల్డింగ్ సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 5వ తేదీన రైల్వే స్టేషన్ సమీపంలోని ఆర్ఈ కాలనీలో జిల్లా బాడీ బిల్డింగ్ జట్లను ఎంపిక చేస్తామని ఆ సంఘం కార్యదర్శి తుమ్మల వరప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపిక పోటీలు జూనియర్, మాస్టర్స్, ఫిజికల్లీ ఛాలెంజ్డ్ విభాగాల్లో నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఒక్కో విభాగంలో ఎనిమిది వెయిట్ కేటగిరీల్లో ఎంపిక పోటీలు నిర్వహిస్తామన్నారు. ఎంపికైన క్రీడాకారులు ఈనెల 7వ తేదీన యానాంలో జరిగే రాష్ట్ర జట్టు ఎంపిక పోటీల్లో జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తారని ఆయన తెలిపారు. మరిన్ని వివరాలకు ఫోన్ 86396 41948 నంబరుపై సంప్రదించాలన్నారు.

విమానాశ్రయంలో క్యాంటీన్ ప్రారంభం

విమానాశ్రయం (గన్నవరం), న్యూస్‌టుడే : గన్నవరం విమానాశ్రయంలో ఉద్యోగుల క్యాంటిన్‌ను బుధవారం పునఃప్రారంభించారు. విమానాశ్రయ డైరెక్టరు జి.మధుసూదనరావు దీనిని ప్రారంభించారు. ఏజీఎం ప్రభాహరన్ ఉద్యోగుల విభాగం, భారత విమానయాన సంస్థ ఉద్యోగుల సంఘం విజయవాడ రీజియన్ కార్యదర్శి మోహన ప్రసాద్ ప్రారంభించారు. డైరెక్టరు మాట్లాడుతూ.. అంతర్జాతీయ విమానాశ్రయానికి తగిన విధంగా మౌలిక వసతులు సమకూర్చుతున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో విమానాశ్రయం సంయుక్త జీఎంలు రామాచారి, లోకనాధన్, ఉప జీఎం కె.ఎస్.ఎన్.రాజు, ముఖ్య భద్రతాధికారి రాజశేఖర్, ఉద్యోగుల సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.


క్యాంటిన్ ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్న ఏపీడీ, ఇతర ఉద్యోగులు

5న మానస సరోవర ధ్యాన ఆశ్రమ వార్షికోత్సవం

తాడేపల్లి, న్యూస్‌టుడే: విజయవాడ సమీప మణిపాల్ ఆసుపత్రి వద్ద కృష్ణా నదీ తీరంలోని ఈనెల 5వ తేదీన మానస సరోవర ధ్యాన ఆశ్రమ వార్షికోత్సవం నిర్వహించనున్నట్లు ఆశ్రమ వ్యవస్థాపకులు కళ్లం రామిరెడ్డి తెలిపారు. పిరమిడ్ ధ్యాన కేంద్రాల వ్యవస్థాపకులు బ్రహ్మర్షి పత్రీజీ ఆధ్వర్యంలో ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ప్రత్యేక ధ్యాన్య తరగతులు, పత్రీజీ వేణునాదం, పిరమిడ్ మాస్టర్ల సందేశాలు, అనంతరం సాంస్కృతిక ప్రదర్శనలు ఉంటాయని పేర్కొన్నారు.

హాయ్! బుజ్జీ!!



రంగు రంగుల పేపర్ వెయిట్‌లు...
వాటి లోపల్లోపల చిత్రమైన ఆకారాలు...
మధ్య మధ్యలో గాలి బుడగలు...
అక్కడక్కడా అలంకారాలు...
అన్నీ కలిసి గుండ్రటి ఆ గాజులో...
ఎలా దూరాయి చెప్మా?

పేపర్ వెయిట్.. తయార్!

మనం స్కూళ్లలో, కార్యాలయాల్లో గాజు పేపర్ వెయిట్‌లను చూస్తూనే ఉంటాం కదూ. పరీక్షించి వాటిని ఎప్పుడైనా చూశారా? లోపల బోలెడు రంగులుంటాయ్. ఆకులు, పువ్వుల్లాంటి డిజైన్‌లుంటాయ్. మధ్య మధ్య నీటి బిందువుల్లా కనిపించే గాలి బుడగలుంటాయ్. అవన్నీ లోపలికి ఎలా వెళ్లి ఉంటాయ్? ఎప్పుడైనా ఆలోచించారా? లోపలికి వెళ్లినట్టు ఎక్కడా దారి కనిపించదు. ఎక్కడా అతికినట్టూ అనిపించదు. మరి అంత అందంగా, గుండ్రంగా అవి ఎలా తయారవుతాయబ్బా?

తయారీ ఎలా?



◆ గాజు పేపర్ వెయిట్‌లను తయారు చేయడానికి మూల పదార్థంగా కరిగి ఉన్న గాజు ద్రవాన్ని వాడతారు. గాజు ముక్కల్ని 2000డిగ్రీల ఫారన్‌హీట్ దగ్గర మండించి ద్రవరూపంలోకి మారుస్తారు. అది ఒక కొలిమి దగ్గర ద్రవరూపంలో పై నుంచి కారుతుంటుంది. అక్కడ దూరం నుంచి గాలి ఊదడానికి వీలుగా ఉండేలా స్ట్రాలాంటి ఇనుప గొట్టాన్ని వాడతారు. దాని చివరను గాజు ద్రవం పడే దగ్గర పెట్టి గుండ్రంగా తిప్పుతూ ఉష్ణోగ్రతని తగ్గిస్తారు.



◆ అది కొంచెం కొంచెం గట్టి బడే సమయంలో చమ్కీల్లాంటివాటిని, రంగుల్నీ అద్దుతారు. పొడవు గొట్టాన్ని అటూ ఇటూ తిప్పుతూ మెత్తగా ఉన్న గాజును మెలికలు తిప్పి రకరకాల ఆకారాలు సృష్టిస్తారు.



◆ లోపలి డిజైన్ పూర్తయిన తర్వాత పైన మరోసారి గాజు ద్రవం పోసి గొట్టాన్ని గుండ్రంగా తిప్పుతారు. దాన్ని ఓ గుంట గరిటలాంటి దాంట్లో పెట్టి గుండ్రంగా తిప్పుతూ బంతి ఆకారం తెస్తారు.



◆ గొట్టానికి చివరిగా ఉన్న గాజు బంతిని చాకుతో కత్తిరించి అడుగుభాగాన్ని చదును చేస్తారు. అంతే. వేడి పూర్తిగా చల్లారే వరకూ పక్కన పెట్టి తర్వాత దాన్ని ప్యాక్ చేసేస్తారు. వాటినే మనం బజార్‌లో కొనుక్కుంటాం.

◆ ఇది సాధారణంగా గాజు పేపర్ వెయిట్ తయారీలో పాటించే విధానం. ప్రాంతాల్ని బట్టి ఈ విధానంలో కొన్ని మార్పులు ఉంటుంటాయి. కొన్నింటిని ఒక్కొక్కటిగా మనుషులే తయారు చేస్తే మరి కొన్ని ఫ్యాక్టరీల్లో పెద్ద ఎత్తున తయారవుతున్నాయి. గాజు పేపర్ వెయిట్‌లతోపాటు ఇప్పుడు ప్లాస్టిక్, రెజీన్‌లతో చేసిన పేపర్ వెయిట్‌లనూ ఎక్కువగా వాడుతున్నారు.

పుట్టింది ఎప్పుడంట?


- 1845 నుంచి 1860ల మధ్యలో తొలిసారిగా యాంటిక్ పేపర్ వెయిట్‌లను తయారుచేశారు.
- జస్టిన్ స్క్యాబర్ట్ అనే ఆయన మొదటగా వీటిని తయారు చేశారని చెబుతారు. ఎక్కడంటే ఫ్రాన్స్‌లో.
- ఇప్పుడు మనం చూస్తున్న గాజు వెయిట్‌లు మాత్రం 1940ల తర్వాత పుట్టినవే.

లోపల పువ్వులెలా?

- ద్రవపు గాజు మెత్తబడే సమయంలో ప్రత్యేకమైన పరికరాల్ని ఉపయోగించి చిన్న పువ్వులు, ఆకుల్లాంటి డిజైన్‌లను ముందే చేసి పెట్టుకుంటారు. వాటిని వెయిట్ తయారు చేసేప్పుడు లోపలే ముందు అందంగా పేరుస్తారు. రంగులు అద్దడం అయినా అంతే. నీటి బిందువుల్లా కనిపించాలనుకున్న చోట స్ట్రాలాంటి గొట్టంలో నుంచి గాలిని ఊదుతారు. దీంతో లోపల సన్నని గాజు బుడగలొస్తాయి.



బిజ్జిబాబ్లీ & బబ్లూ



ఛత్తీస్‌గఢ్ రాజధాని ఏది?

స్కూల్ సవాల్

1. మన దేశంలో సిపాయిల తిరుగుబాటు ఎప్పుడు జరిగింది?
2. వాస్కోడీగామా ఏ దేశస్థుడు?
3. ఛత్తీస్‌గఢ్ రాజధాని ఏది?



- షణ్ముఖరావు, తొమ్మిదో తరగతి
బి. నేతాజీ, ఏడో తరగతి,
జడ్‌పీ హెచ్ స్కూల్, చల్లవానిపేట, శ్రీకాకుళం జిల్లా

ఆణిముత్యం

మంచిపనిని మించిన పూజలేదు, మానవత్వాన్ని మించిన సంపద లేదు


- మదర్ థెరిసా

నేర్చుకుందాం!


ఆంగ్లంలో చాలా పదాల్లో సైలెంట్ లెటర్స్ ఉంటాయి. తెలియక మనం వాటిని తప్పుగా పలికేస్తుంటాం. వాటి సరైన ఉచ్ఛారణ తెలుసుకుంటే సరి.

Thumb - థమ్
Subtle - సటల్

కవలలేవి? ఒకేలా ఉన్న జతను పట్టుకోండి



దారి కనుక్కోండి!



సబ్జెక్ట్ ల్యాబ్ సైన్స్

ఇక్కడున్న బొమ్మలు, వాక్యాల ఆధారంగా ఖాళీల్లో వచ్చే పదాలేంటో కనుక్కోగలరా?

1. We [ ] with our (nose)
2. We [ ] with our (eyes)
3. We [ ] with our (ear)
4. We [ ] with our (tongue)
5. We [ ] with our (hands)

జవాబులు: స్కూల్ సవాల్: 1. 1857 2. పోర్చుగీస్ 3. రాయ్‌పూర్
కవలలేవి: 2,4 సబ్జెక్ట్ ల్యాబ్ - సైన్స్: 1.Smell 2.See 3.Listen 4.Taste 5.Touch

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: సొంతింటి కల నెరవేరాలంటే చేయాల్సిన దానాలు?, వాస్తురీత్యా విద్యుత్ ఉపకరణాలు ఏ దిశలో ఉండాలి?, 08-30: టాలీవుడ్ టైమ్, 09-00: ఈనాడు సినిమా: ఆడదే ఆధారం (సీత, విసు).

మధ్యాహ్నం

12-00: తెలుగు'రుచి': ఘుమఘుమలు 'వంకాయ ఉలవకారం', మీ చేతివంట 'పన్నీర్ చెనా కర్రీ', 'ఆలూ పాలక్‌రైస్', జస్ట్ ఎ మినిట్ 'కాజూ గోబీపకోడీ' తయారు చేసే విధానం, ఇంటింటి వంటింటి చిట్కాలు, 01-00: స్టార్ మహిళ (మెగా గేమ్ షో), 02-00: అభిషేకం (డైలీ సీరియల్), 02-30: అత్తారింటికి దారేది (డైలీ సీరియల్), 03-00: సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి 2) (డైలీ సీరియల్), 03-30: ఆడదే ఆధారం (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00: ఋతుగీతం (డైలీ సీరియల్), 04-30: వసంతం (డైలీ సీరియల్), 05-00: జీన్స్-2 (రిపీట్), 06-00: ఒకరి ఒకరు (డైలీ సీరియల్), 06-30: తేనెమనసులు (డైలీ సీరియల్).

రాత్రి

07-00: సావిత్రి (డైలీ సీరియల్), 07-30: మనసు మమత (డైలీ సీరియల్), 08-00: స్వాతిచినుకులు (డైలీ సీరియల్), 08-30: నా పేరు మీనాక్షి (డైలీ సీరియల్), 09-00: ఈటీవీ న్యూస్, 09-30: జబర్దస్త్ - సూపర్‌హిట్ కామెడీ షో, 10-30: జబర్దస్త్ జల్సాటైం...

ఈటీవీ ప్లస్

ఉదయం

11:00 కిక్ రిపీట్

మధ్యాహ్నం

12:00 జబర్దస్త్ రిమిక్స్
01:00 డీజే రిపీట్
01:15 స్టే..పూలిష్ రిపీట్
01:30 పటాస్ రిపీట్
02:00 అల్లరే అల్లరి రిపీట్
02:30 సరదాగా కాసేపు రిపీట్
03:00 తారక్ మామా అయ్యోరామ రిపీట్
03:30 నా షో నా ఇష్టం రిపీట్

సాయంత్రం

04:30 ఎక్స్‌ప్రెస్ రాజా
05:00 జిల్ జిల్ జిగా
06:00 అమృతం రిపీట్
06:30 ఎక్స్‌ప్రెస్ రాజా

రాత్రి

07:30 తారక్ మామా అయ్యోరామ
08:00 పోవే..పోరా
09:00 పటాస్
09:30 టాప్స్
10:00 కిర్రాక్ కిడ్స్ రిపీట్
11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

- ★ మానస - బ్రహ్మకుమారి (ఉ.6:00, రా.11:30)
- ★ యోగమంత్ర (ఉ.7:00, సా.6:00, రా.10:30)
- ★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ.7:30, సా.6:30, రా.10:00)
- ★ అమృతం: డైరీ డిలైట్స్ (ఉ.8:00, మ.12:30, రా.8:00)
- ★ హెల్దీ & టేస్టీ (ఉ.8:30, మ.1:00, రా.8:30)
- ★ కౌంట్ యువర్ కేలరీస్ (మ.1:30)
- ★ జీవనరేఖ చైల్డ్‌కేర్: మీ పిల్లలు ఆడుకునే బొమ్మలు - తీసుకోవాల్సిన జాగ్రత్తలు (ఉ.9:30)
- ★ జీవనరేఖ చైల్డ్‌కేర్: మీ పిల్లలు తక్కువ బరువుతో పుట్టారా? (మ.2:00, రా.7:00)
- ★ సుఖజీవనం (ఉ.10:00, మ.2:30, రా.9:30)
- ★ ఆరోగ్యమస్తు: 1. చెడు అలవాట్లు - కీళ్ల నొప్పులు, 2. నొప్పి నివారణ మాత్రలు - వాస్తవాలు, 3. చెవిలో శబ్దాలు (ఉ.10:30)
- ★ ఆరోగ్యమస్తు: 1. మీ జుట్టు తీరు - మీ ఆరోగ్య స్థితి, 2. బాడీ పెయిన్స్ రావడానికి కారణాలు - పరిష్కారాలు, 3. మీ పళ్ళు జుంమంటున్నాయా? (మ.3:00, రా.9:00)
- ★ డా. ఈటీవీ: క్యాన్సర్ కేర్ (ఉ.11:00)
- ★ డా. ఈటీవీ: దంత సంరక్షణ (ఉ.11:15)
- ★ డా. ఈటీవీ: అజీర్తి సమస్యలు (మ.3:30, రా.7:30)
- ★ డా. ఈటీవీ: జనరల్ హెల్త్ (మ.3:45, రా.7:45)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: టెలిషాపింగ్, 7-00: సన్‌రైజ్ సినిమా: ఇద్దరు కొడుకులు (శోభన్‌బాబు, రాధ) 10-00: మార్నింగ్ షో: నిత్యాకల్యాణం పచ్చతోరణం (చలం) మధ్యాహ్నం: 1-00: మాట్నీ: దొంగమొగుడు (చిరంజీవి, రాధిక) సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: ఒక సినిమాకథ (రాజేంద్రబాబు) రాత్రి: 7-00: ఫస్ట్ షో: వాడె వీడు (ఎన్టీఆర్, మంజుల) 10-00: ప్రముఖ దర్శకుడు పి.సి.రెడ్డితో గుర్తుకొస్తున్నాయి... (రెండవ భాగం).

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - కాబూలీ చెనా ముల్లంగి పరాటా & మష్రూమ్ మఫిన్స్, **ఉ.8.00, రా.9.00: బ్రేక్ ఫాస్ట్ షో** - కీన్వ కాబూలినా టిక్కీ & జుకిని మిల్లెట్ మఫిన్స్, **ఉ.8.45: టేస్ట్ ఆఫ్ ఇండియా (కర్ణాటక క్యూసైన్)** - మసాలా ఎనగై, **ఉ.9.30: సూపర్ భీమ్** - గేమ్ షో, **ఉ.11.00: గోరుముద్దలు** - సగ్గుబియ్యం టిక్కీస్, **ఉ.11.15, రా.8.30: డైట్ మెనూ (మైగ్రేన్ నివారణకు)** - బ్రొకోలి సూప్, **ఉ.11.30, రా.8:00: గోదావరి నెయ్యి "బాబాయ్ హోటల్"** - జొన్న రొట్టె & పండుమిరపకాయ పచ్చడి, **మ.12.00, సా.5.45: టేస్ట్ ఆఫ్ ఇండియా (కర్ణాటక క్యూసైన్)** - మిక్స్డ్ వెజ్ సాగూ, **మ.12.15, రా.10.15: మమ్మీస్ కిచెన్** - చెనా ఝూర్ గరం, **మ.12.30, రా.8.45: సూపర్ చెఫ్ (మొగలై స్టైల్)** - బెండకాయ మటన్ కర్రీ, **మ.12.45, సా.6.15: ఛాట్స్ & సూప్స్** - మేతి బార్లీ సూప్, **మ.1.00, సా.4.30: వావ్ ఏమి రుచి (పార్సీ క్యూసైన్)** - పార్సీ బిర్యానీ & పాలక్ ఈడ, **మ.1.30, రా.10.00: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్)** వంకాయ బజ్జీ, **మ.1.45, రా.7.30: పెరటి రుచులు** - ఆయుర్వేదిక పెరటి మొక్కలు - ఇంటి చిట్కాలు, **మ.2.15: మటన్‌తో మస్తీ మస్తీ** - మటన్ ఖీమ బగానీ రైస్ & గోంగూర మటన్, **మ.2.30, సా.6.00: మంత్రా డిటర్జెంట్ సోప్ "చోటా షెఫ్"** - టమాటో అటుకులు, **మ.2.45, రా.10.30: కారాలు, పొడులు** - ఉసిరి కారం & రాగి తీపి అట్టు పొడి, **మ.3.30: భళా మిస్టర్ బ్రహ్మచారి** - చికెన్ ఫ్రైడ్ రైస్.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360 ⁰, 08-30 యువ (రి), 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్ (రిపీట్), 11-00 ఘంటారావం,11-30 ఇదీ సంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360 ⁰, 02-30 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: పిల్లలు.. అత్యవసర పరిస్థితులు, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: శ్రీ సాయిబాబా మందిరం, అలంపురం, పశ్చిమ గోదావరి జిల్లా, 05-00 ఘంటారావం, 05-30 కమర్షియల్ స్లాట్, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం,07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360 ⁰, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 బీబీసీ ప్రపంచం, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి.

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రి), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360 ⁰, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్, 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ, 11-00 ఘంటారావం, 11-30 ఇదీసంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360 ⁰, 02-30 సఖి, 03-00 ఘంటారావం, 03-30 తీర్థయాత్ర: శ్రీ సాయిబాబా మందిరం, గంగారం, వికారాబాద్ జిల్లా, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ: పిల్లలు.. అత్యవసర పరిస్థితులు, 05-00 ఘంటారావం, 05-30 కమర్షియల్ స్లాట్, 06-00 ఘంటారావం, 06-30 జైకిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360 ⁰, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 బీబీసీ ప్రపంచం, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి.

ఏ ఛానల్లో ఏముంది.. 04-01-2018

SVBC: **ఉదయం:** 05-30 తిరుప్పావై - గోదాస్తుతి, 06-30 శుభోదయం + నిత్యపూజలివిగో, 07-00 విష్ణు సహస్రనామస్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు (తిరుప్పావడ సేవ), 08-00 శతమానం భవతి, 08-30 పూజకువేళాయె - దత్తాత్రేయస్వామి, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీతమాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు - కన్నడ, 10-30 లైవ్ శ్రీపద్మావతి అమ్మవారి కల్యాణం - తిరుచానూరు, 11-30 స్పెషల్ న్యూస్ + ఆముక్తమాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణుసహస్ర నామామృతం + లైవ్ డోలోత్సవం, 02-00 లైవ్ ఆర్జిత బ్రహ్మోత్సవం, 02-30 లైవ్ వసంతోత్సవం, 03-00 అన్నమయ్య పాటకు పట్టాభిషేకం, **సాయంత్రం:** 04-30 యక్షప్రశ్నలు, 05-00 లైవ్ ఎస్.డి. సేవ + స్పెషల్ న్యూస్ + ఆళ్వార్ శ్రీసూక్తి, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + ఖడ్గమాలస్తోత్రం, 08-00 లైవ్ అధ్యయనోత్సవాలు నేను.. నా.. స్వామి, 08-30 మల్లికార్జున సుప్రభాతం - చాగంటి, 09-00 ఆలయదర్శనం - రామేశ్వరలక్ష్మణేశ్వర దేవస్థానం, 09-30 శివమహాపురాణం - శ్రీసామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 శ్రీరామ రసవాహిని - సాటులూరి గోపాల కృష్ణమాచార్యులు.

భక్తి TV: **ఉదయం:** 6-00 శ్రీసాయి హారతి, 6-30 సద్గురుస్తోత్రం, 7-00 అర్చన, 7-30 సాయి గీతామృతం, 8-00 పుణ్యక్షేత్రం, 8-30 జ్యోతి స్వరూపా అయ్యప్ప, 9-00 సంపూర్ణ మహాభారతం, 11-00 ధర్మసందేహాలు, **సాయంత్రం:** 4-30 పుణ్యక్షేత్రం, 5-00 శ్రీకనకధారాస్తోత్రం, 5-30 సాయిగీతామృతం, 6-00 సద్గురుస్తోత్రం, 7-00 భక్తివిశేషాలు,7-30 అమృతకలశం, 8-00 పరిహారం, 8-30 శ్రీమద్భగవద్గీత 9-00 దుర్గాసప్తశతి, 9-30 మహాభారత పాత్రలు, 10-00 ధర్మ సందేహాలు, 10-30 భక్తివిశేషాలు, 11-00 గోదామృతం.

ZEE తెలుగు: **ఉదయం:** 06-30 ఎంజాయ్ ఎవ్రిడే లైఫ్, 07-00 టెలిషాపింగ్, 07-30 శుభోదయం, 08-30 సినిమా: నాగవల్లి 11-30 వారెవా, **మధ్యాహ్నం:** 12-00 గోల్డ్‌రష్ 01-00 బతుకు జట్కా బండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం (రిపీట్), 03-30 కల్యాణ వైభోగం (రిపీట్), **సాయంత్రం:** 04-00 బిగ్ సెలబ్రిటి చాలెంజ్ ఇంటర్‌నేషనల్, 05-00 జై కృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమ భాగ్య, 06-00 పక్కింటి అమ్మాయి, 06-30 పున్నాగ, **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్దమందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మీ, 08-30 ఎవరే నువ్వు మోహిని, 09-00 కల్యాణ వైభోగం, 09-30 ముత్యాల ముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 నా కోడలు బంగారం (రిపీట్),11-00 బిగ్ సెలబ్రిటి ఛాలెంజ్ ఇంటర్‌నేషనల్ (రిపీట్).

maa: **ఉదయం:** 06-30 సిల్వర్ స్క్రీన్, 07-00 హరహర మహాదేవ, 08-00 రాశి ఫలాలు దినఫలం, 08-30 జానకి రాముడు, 09-00 సినిమా: చంద్రలేఖ, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 అగ్నిసాక్షి (రిపీట్), 01-00 కుంకుమపువ్వు (రిపీట్), 01-30 చూపులు కలిసిన శుభవేళ, 02-00 కార్తీక దీపం, 02-30 సినిమా: యమదొంగ, **సాయంత్రం:** 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 అగ్నిసాక్షి, **రాత్రి:** 07-00 లక్ష్మీ కల్యాణం, 07-30 కార్తీకదీపం, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమ పువ్వు, 09-00 సుందరకాండ, 09-30 పవిత్రబంధం, 10-00 నీలికలువలు, 10-30 దసరా వచ్చిందయ్య (రిపీట్).

GEMINI: **ఉదయం:** 06-00 టెలిషాపింగ్, 07-00 అమృతకలశం, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం (రిపీట్), 08-30 సినిమా: దేవుళ్లు, 11-30 నాగిని -2 (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 నువ్వు నాకు నచ్చావ్ (రిపీట్) 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్), 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి, 02-30 శిరిడి సాయి, 03-00 సినిమా: ఆ నలుగురు, **సాయంత్రం:** 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 జై జై వినాయక, 08-00 మాతృదేవోభవ, 08-30 శనీశ్వరుని దివ్యచరిత్ర, 09-00 నందిని, 09-30 బోల్ బేబీ బోల్ - సీజన్ 10, 10-30 సినిమా: ఆర్య.

HBO: **ఉదయం:** 06-00 స్టార్ ట్రెక్ 2: ది రాత్ ఆఫ్ ఖాన్, 07-56 ది కరాటే కిడ్ పార్ట్ 2, 09-59 బ్యాక్ టు ది ఫ్యూచర్ పార్ట్ 3, **మధ్యాహ్నం:**12-03 మ్యాన్ ఆఫ్ స్టీల్, 02-27 పుష్ ఇన్ బూట్స్, **సాయంత్రం:** 04-03 వే ఆఫ్ ది డ్రాగన్, 5-53 ది డిక్టేటర్ **రాత్రి:** 07-08 ది లాస్ట్ ఎయిర్‌బెండర్, 09-00 కుంగ్ ఫూ పాండా 2, 10-40 పాల్.

ప్రభుత్వ పథకాల అమలులో పారదర్శకత

★ ఆన్‌లైన్‌లో గ్యాస్ సరఫరాదారుల ఎంపిక ★ జిల్లా కలెక్టరు కోన శశిధర్



మాట్లాడుతున్న జిల్లా కలెక్టరు కోన శశిధర్, చిత్రంలో పశ్చిమ ఎమ్మెల్యే మోదుగుల, జేసీ క్రితికా శుక్ల

జిల్లాపరిషత్తు(గుంటూరు), న్యూస్‌టుడే: ప్రజల ఆలోచనలకు అనుగుణంగా అభివృద్ధి పథకాలను పారదర్శకంగా అమలు చేయటమే లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని జిల్లా కలెక్టరు కోన శశిధర్ తెలిపారు. జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో ఎల్‌పీజీ పంపిణీదారుల ఎంపిక ప్రక్రియలో భాగంగా కంప్యూటరైజ్డ్ ఆన్‌లైన్ డ్రా కార్యక్రమం జిల్లా పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. జిల్లా సంయుక్త కలెక్టరు క్రితికా శుక్ల అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన కలెక్టరు మాట్లాడుతూ ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్, భారత్ పెట్రోలియం, హెచ్.పి. గ్యాస్ కంపెనీలకు సంబంధించి పంపిణీదారుల ఎంపికను కంప్యూటరైజ్డ్ ఆన్‌లైన్‌లో చేపట్టడాన్ని అభినందించారు. ఎలాంటి అనుమానాలు, అపోహలకు తావు లేకుండా కలెక్టరేట్‌లోని నిక్ కేంద్రంలోని అంతర్జాలం ద్వారా చేపట్టారన్నారు. ఆన్‌లైన్ డ్రాలో పంపిణీదారులుగా ఎంపికైన వారు ప్రజలకు సకాలంలో ఎల్‌పీజీ గ్యాస్ సిలిండర్లను చేరవేసినపుడే ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుందన్నారు. గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే మోదుగుల వేణుగోపాలరెడ్డి మాట్లాడుతూ ప్రజల వద్దకు పాలన అందజేయటమే ప్రభుత్వ ఉద్దేశమన్నారు. గతంలో గ్యాస్ కోసం 20 కిలో మీటర్ల దూరం వరకు వెళ్లి సిలిండర్ తెచ్చుకునే వారని, ప్రజలకు అందుబాటులోకి గ్యాస్‌ను తెచ్చేందుకు మారుమూల ప్రాంతాల్లోనూ పంపిణీదారులను ఏర్పాటు చేస్తున్నారని వివరించారు. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ డీజీఎం మీరానాయర్ ఎల్‌పీజీ పంపిణీదారుల కంప్యూటరు ఆన్‌లైన్ డ్రా ప్రక్రియను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా తెలియజేశారు. కృష్ణా జిల్లా ఊటుకూరు కేంద్రానికి సంబంధించి ఆన్‌లైన్ డ్రా ద్వారా ఎంపిక చేశారు. కృష్ణా, గుంటూరు, ప్రకాశం జిల్లాలకు చెందిన 257 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా 230 మందిని ఎంపిక చేశారు. సమావేశంలో హెచ్‌పీసీఎల్ డీజీఎం ఖాద్రీ, డీఎస్‌వో చిట్టిబాబు, ఆయా గ్యాస్ కంపెనీల అధికారులు, అభ్యర్థులు పాల్గొన్నారు.

జాతీయ సీనియర్ బాల్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌కు రాష్ట్ర జట్లు



ఎంపికైన రాష్ట్ర జట్లతో శాప్ ఎండీ బంగారరాజు, రాష్ట్ర సంఘం కార్యదర్శి ఆర్.వెంకటరావు, తదితరులు

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: హరియాణా రాష్ట్రం గుర్గాన్‌లో ఈ నెల 5 నుంచి అయిదు రోజుల పాటు జరిగే 63వ జాతీయ సీనియర్ స్త్రీ, పురుషుల బాల్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌లో పాల్గొనే రాష్ట్ర జట్లను రాష్ట్ర బాల్ బ్యాడ్మింటన్ సంఘం కార్యదర్శి ఆర్.వెంకటరావు బుధవారం వెల్లడించారు. ఎంపికైన జట్టు సభ్యులను శాప్ వైస్ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ నల్లపరాజు బంగారరాజు అభినందిస్తూ.. జాతీయ ఛాంపియన్‌షిప్‌లో మెరుగైన ప్రతిభను ప్రదర్శించి రాష్ట్ర ఖ్యాతిని ఇనుమడింపజేయాలన్నారు. జట్టు సభ్యుల వివరాలు ఇలా ఉన్నాయి.

పురుషుల జట్టు : ఎంవీఎస్ సురేష్‌కుమార్, కె.శివశంకనాయుడు(కర్నూలు), వైవీఎస్‌కే రెడ్డి, ఆర్.అనిల్‌కుమార్(తూర్పు గోదావరి), ఎం.సురేష్, ఎస్‌కే ఛాంద్‌బాషా (నెల్లూరు), పి.కార్తీక్ (చిత్తూరు), పి.శ్యామ్‌కుమార్(విశాఖ), బి.రవికుమార్ (అనంతపురం), ఎస్‌వీఎస్ఆర్‌కృష్ణ(కృష్ణా) ఎంపికయ్యారు. ఈ జట్టుకు మేనేజరుగా డి.శ్రీనివాసరావు, కోచ్‌గా ఎం.చిట్టిబాబు నియమితులయ్యారు.

మహిళల జట్టు : ఆర్.అపర్ణ, పి.ప్రభావతి(విశాఖ), పీవీవీఎస్ ఐశ్వర్య, పీవీఎస్ఎన్ జయలక్ష్మి, ఎ.పార్వతి(విజయనగరం), బి.కల్యాణి(కృష్ణా), డి.శ్రావణి (గుంటూరు), కె.ఫణితా, చౌదరి, జి.శిరీష (కర్నూలు), జీవీవీఎస్ వరలక్ష్మి(తూర్పుగోదావరి) ఎంపికయ్యారు. ఈ జట్టుకు మేనేజరుగా వేణు, కోచ్‌గా బి.ప్రేమ్‌సాయి నియమితులయ్యారు.

ఫిబ్రవరి 26, 27 తేదీల్లో

బాపట్లలో జాతీయ సదస్సు

జిల్లాపరిషత్తు(గుంటూరు), న్యూస్‌టుడే: వ్యవసాయంలో సాంకేతికత, డిజిటల్, ఇంజినీరింగ్ టెక్నాలజీలపై జాతీయ సదస్సును బాపట్లలోని వ్యవసాయ ఇంజినీరింగ్ కళాశాలలో నిర్వహిస్తున్నట్లు ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉప కులపతి డాక్టరు వి.దామోదరనాయుడు తెలిపారు. గుంటూరు లాంలోని విశ్వవిద్యాలయం పరిపాలన భవన్‌లో జాతీయ సదస్సుకు సంబంధించి కరపత్రాలను బుధవారం ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. వ్యవసాయంలో తక్కువ ఖర్చుతో ఎక్కువ ఉత్పత్తులు రైతులు సాధించేలా డిజిటల్, సాంకేతికత సద్వినియోగంపై అవగాహన కల్పించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. సదస్సును బాపట్ల వ్యవసాయ ఇంజినీరింగ్ కళాశాల, ఆగ్రోస్, భారతీయ ఇంజినీరింగ్ సమాజం-ఆంధ్రప్రదేశ్ ఛాప్టర్ సహకారంతో నిర్వహిస్తున్నారని వివరించారు. ఇతర వివరాలకు విశ్వవిద్యాలయ వెబ్‌సైట్ www.angrau.ac.inలో చూడాలని సూచించారు. కార్యక్రమంలో వర్సిటీ ఇంజినీరింగ్ విభాగం డీన్ భాస్కరరావు, అధికారులు పాల్గొన్నారు.

దుర్గగుడి విశేషాలు



ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: ఇంద్రకీలాద్రిపై దుర్గగుడి అంతరాలయంలో వేకువ జామున 4 నుంచి 5గంటల వరకు జగన్మాత దుర్గమ్మకు ఖడ్గమాల పూజ నిర్వహిస్తారు. స్థలాభావం కారణంగా టికెట్ రుసుం రూ.5,116 చెల్లించిన 12మంది భక్తులను మాత్రమే ఈ పూజకు అనుమతిస్తారు.

★ మల్లికార్జున మహామండపం ఆరో అంతస్తులో ఉదయం 9గంటల నుంచి 11 గంటల వరకు లక్షకుంకుమార్చన, అష్టోత్తరం, సహస్రనామార్చన పూజలు చేస్తారు. ఒకటో అంతస్తులో ఉదయం 9గంటల నుంచి 11 గంటల వరకు గంగా, పార్వతీసమేత దుర్గామల్లేశ్వర స్వామి వార్లకు శాంతి కల్యాణం నిర్వహిస్తారు. ★ దుర్గగుడి అంతరాలయంలో మధ్యాహ్నం 3.30గంటల నుంచి 4.30 గంటల వరకు జగన్మాత దుర్గమ్మకు 102 బంగారు పుష్పాలతో రుత్వికులు స్వర్ణపుష్పపూజ చేస్తారు. స్థలాభావం కారణంగా టికెట్ రుసుం రూ.2,500 చెల్లించిన 12 మంది భక్తులను మాత్రమే ఈ పూజకు అనుమతించనున్నారు.

గన్నవరం నుంచి విమానాలు బయలుదేరే వేళలు

ప్రాంతం	సమయం	ఏ రోజుల్లో
హైదరాబాద్	08:05	ప్రతి రోజు
హైదరాబాద్	8:25	ప్రతి రోజు
హైదరాబాద్	15:35	బుధవారం మినహా
హైదరాబాద్	16:30	బుధవారం మాత్రమే
హైదరాబాద్	17:35	శనివారం మినహా
హైదరాబాద్	18:35	శనివారం మాత్రమే
విశాఖపట్నం	12:30	ప్రతి రోజు
విశాఖపట్నం	18:40	బుధవారం మినహా
విశాఖపట్నం	20:05	బుధవారం మాత్రమే
తిరుపతి	15:30	బుధవారం మినహా
చెన్నై	12:35	ప్రతి రోజు
చెన్నై	15:25	ప్రతి రోజు
బెంగళూరు	7:55	ప్రతిరోజు
బెంగళూరు	8:20	ప్రతి రోజు
బెంగళూరు	20:10	ప్రతి రోజు
ఢిల్లీ	09:05	ప్రతి రోజు
ఢిల్లీ	17:20	ప్రతి రోజు
ఢిల్లీ	20:40	ప్రతి రోజు

- న్యూస్‌టుడే, విమానాశ్రయం (గన్నవరం)

అక్షరానికి నీరాజనం

- సందడిగా పుస్తకమహోత్సవ ప్రాంగణం
- అధిక సంఖ్యలో విద్యార్థుల రాక
- ప్రేక్షకులను ఉర్రూతలూగించిన 'యండమూరి'



పుస్తకాలను తిలకిస్తున్న విద్యార్థినులు

విజయవాడ సాంస్కృతికం, న్యూస్‌టుడే: ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఎంతగా పెరిగినా పుస్తకానికి ఆదరణ తగ్గలేదని స్వరాజ్యమైదానంలో జరుగుతున్న 29వ పుస్తకమహోత్సవం మరోసారి నిరూపించింది. అంతర్జాలాన్ని కాదని అక్షరమే విజేతగా నిలిచింది. వందల సంఖ్యలో విద్యార్థులు బృందాలుగా విచ్చేసి పుస్తకాలను ఆసక్తిగా తిలకించారు. పలు పాఠశాలలు, కళాశాలల యాజమాన్యాలు బస్సుల్లో తమ విద్యార్థులను పుస్తకమహోత్సవానికి తీసుకువచ్చాయి. బుధవారం నాటి ప్రదర్శనను సుమారు 25వేల మంది తిలకించి ఉంటారని అంచనా. మరోపక్క సాహిత్యవేదికపై ప్రసంగ సదస్సులు, పుస్తకావిష్కరణలు స్ఫూర్తిదాయకంగా సాగాయి. తెలుగు విశ్వవిద్యాలయం, ఇగ్నో వంటి సంస్థల కేంద్రాలను విద్యార్థులు ఎక్కువ సంఖ్యలో సందర్శించి, కొత్త కోర్సుల వివరాలను తెలుసుకున్నారు. మొత్తంగా అన్ని వర్గాల వారికి విజ్ఞానదాయకంగా, పుస్తక ప్రపంచ నిలయంగా నిలిచిన పుస్తక మహోత్సవ ప్రాంగణం అక్షరాభ్యుదయానికి వేదికగా నిలిచింది. .

'సాహిత్యాకాశంలో సగం మాదే'

మహిళలకు వర్తమాన సమాజంలో ఎన్నో అవకాశాలు ఉన్నాయి. వాటిని అందిపుచ్చుకుంటే అపారమైన విజయాలు సాధించవచ్చు. ఇప్పటికే అన్నిరంగాల్లో పురుషులతో సమానంగా ఎదిగిన మహిళ ఇక స్వావలంబన దిశగా, స్వయం ప్రేరణతో ఎదగాలంటూ పలువురు వక్తలు అభిప్రాయం వ్యక్తం చేశారు. సి.వి.సాహిత్యవేదికపై బుధవారం తొలికార్యక్రమంగా 'సాహితీ సృజనలో స్త్రీలు' అనే అంశంపై ప్రసంగ సదస్సు జరిగింది. గౌరవ అతిథిగా పాల్గొన్న రచయిత్రి పి.సత్యవతి మాట్లాడుతూ మహిళల పట్ల సమాజంలో జరుగుతున్న అమానవీయ సంఘటనల్ని ఖండించారు. ప్రముఖ రచయిత్రి ఓల్గా మాట్లాడుతూ వర్తమాన సమాజంలో మహిళల స్థానాన్ని, వారి సమస్యల్ని, పరిష్కార మార్గాల్ని ప్రస్తావించారు. అనంతరం జరిగిన ప్రసంగ పరంపరలో 'ఉద్యమ సాహిత్యం - స్త్రీలు' అనే అంశంపై కె.ఎన్.మల్లీశ్వరి, 'అస్తిత్వవాద సాహిత్య సృజనలో స్త్రీలు' అనే అంశంపై షాజహానా, 'కవిత్వ రచనలో స్త్రీలు' అంశంపై విమల, 'నవలా రచన -స్త్రీలు' అంశంపై చంద్రలత ప్రసంగించారు.

రసాభాసగా మారిన సైకాబాబా పుస్తకావిష్కరణ

రచయిత సైకాబాబా రచించిన 'మొఖామి' పుస్తకావిష్కరణ కార్యక్రమం రసాభాసగా మారి, చివరకు రద్దయింది. పత్రికల్లో రాయటానికి వీలు లేని అసభ్య పదజాలంతో ఉన్న కవిత్వాన్ని నలుగురిలో ఎలా ఆవిష్కరిస్తారని, ఆంధ్రజాతినే అవమానిస్తూ సాగిన రచన ఆవిష్కరణ నిషేధించాలని కోరుతూ తొలుత తెదేపా నాయకులు, కార్యకర్తలు పుస్తక మహోత్సవ నిర్వాహకులకు తమ నిరసన తెలిపారు. తమ భావప్రకటన స్వేచ్ఛను అడ్డుకుంటున్నారంటూ సైకాబాబా తన అనుచరులతో వేదిక వద్దకు చేరుకోవటంతో వివాదం మరింత రాజుకుంది. ఈక్రమంలో పుస్తక మహోత్సవ నిర్వాహకులు కూడా తెదేపా నేతలకు మద్దతు పలికి, పుస్తకావిష్కరణను నిలిపివేశారు. అందరూ వేదికమీదకు చేరుకుని తెలుగుతల్లి పేరు మీద జయజయధ్వానాలు చేస్తూ, మా తెలుగు తల్లికి మల్లెపూదండ గీతాన్ని గానం చేశారు. పరిస్థితి విషమించటంతో పోలీసులు రంగప్రవేశం చేసి, ఇరువర్గాలను శాంతింపజేసే ప్రయత్నం చేశారు. చివరకు సైకాబాబాను అదుపులోకి తీసుకోవటంతో వివాదం సద్దుమణిగింది.

అనువాదాలతో భాషాభివృద్ధి సాధ్యం — కేంద్రీయ హిందీ సమితి సభ్యులు ఆచార్య యార్లగడ్డ లక్ష్మీప్రసాద్



తెలుగు భాషా చరిత్ర పుస్తకావిష్కరణ చేస్తున్న లక్ష్మీప్రసాద్ వేదికపై గుమ్మా సాంబశివరావు, సిమ్మన్న తదితరులు

అనువాదాలతోనే భాషాభివృద్ధి సాధ్యమవుతుందని, ఒక భాష నుంచి మరొక భాషలోకి సాహిత్యాన్ని అనువాదం చేసినప్పుడే సాహిత్యస్థాయి పెరుగుతుందని కేంద్రీయ హిందీ సమితి సభ్యులు ఆచార్య యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ అన్నారు. విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్ ప్రచురించిన పలుపుస్తకాల ఆవిష్కరణ కార్యక్రమం పుస్తక మహోత్సవ ప్రాంగణంలోని సి.వి. సాహిత్యవేదికపై బుధవారం జరిగింది. తెలుగు భాషా చరిత్ర పుస్తకాన్ని లక్ష్మీప్రసాద్, శతవసంతాల తెలుగు కథ పుస్తకాన్ని ముప్పాళ్ల నాగేశ్వరరావు, మహాభారత చరిత్రం పుస్తకాన్ని ఆచార్య వెలమల సిమ్మన్న, విశ్వ కథా శతకం పుస్తకాన్ని డాక్టర్ గుమ్మా సాంబశివరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా లక్ష్మీప్రసాద్ మాట్లాడుతూ అద్భుతమైన సాహిత్య విలువలు ఉన్న ఎన్నో తెలుగు పుస్తకాలు అనువాదం కాని కారణంగా జాతీయ స్థాయిలో వెలుగులోకి రాలేకపోతున్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం హిందీ అకాడమీ నెలకొల్పి, తెలుగులో వచ్చిన ఉత్తమ సాహిత్యాన్ని హిందీలోకి అనువాదం చేయించే కార్యక్రమాన్ని వెంటనే చేపట్టాలని సూచించారు. సాహితీవేత్త డాక్టర్ గుమ్మా సాంబశివరావు మాట్లాడుతూ తెలుగు విద్యార్థి లోకానికి తెలుగు భాషా చరిత్ర పుస్తకం విజ్ఞానసర్వస్వంగా నిలుస్తుందన్నారు. ఆచార్య వెలమల సిమ్మన్న మాట్లాడుతూ సాహిత్యం సమాజంలో చైతన్యం తీసుకువస్తుందన్నారు. విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్ ఛైర్మన్ ముప్పాళ్ల నాగేశ్వరరావు, గడ్డం కోటేశ్వరరావు తమ సంస్థ ప్రచురించిన పుస్తకాల విశేషాలను వివరించారు.

రచయితలకు ఆపన్నహస్తం అందించాలి : యార్లగడ్డ

పుస్తక మహోత్సవంలో రచయితలే స్వయంగా నిర్వహిస్తున్న స్టాల్‌ను ఆచార్య యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రచయితలే స్వయంగా కేంద్రాన్ని నిర్వహించటం అభినందనీయమన్నారు. రచయితల కోసం అండగా నిలుస్తున్న కృష్ణాజిల్లా రచయితల సంఘాన్ని ప్రశంసించారు. ఈ సందర్భంగా యార్లగడ్డను జిల్లా రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ జి.వి.పూర్ణచందు, డాక్టర్ గుమ్మా సాంబశివరావు ఆయన్ను సత్కరించారు.

కుటుంబ విలువలకు ప్రాధాన్యమివ్వాలి — మంత్రి కొల్లు రవీంద్ర



'పిల్లల పెంపకం ఒక కళ' పుస్తకావిష్కరణ చేస్తున్న కొల్లు రవీంద్ర. పక్కన రామసుబ్బారెడ్డి, విశాల్, యండమూరి వీరేంద్రనాథ్

ఆధునిక యుగంలో వేగం అంటూ భార్యాభర్తలూ ఉద్యోగాలు చేస్తున్న కారణంగా పిల్లల సంరక్షణ అత్యంత లోపభూయిష్టంగా మారిందని, బిడ్డల ఆలనపాలన మొక్కుబడిగా సాగుతోందని యువజనులు, క్రీడాశాఖ మంత్రి కొల్లు రవీంద్ర ఆవేదన వ్యక్తం చేశారు. కుటుంబ విలువలకు ప్రాధాన్యమిస్తూ, పిల్లల పెంపకంలో తల్లిదండ్రులు బాధ్యతాయుతమైన పాత్ర పోషించాలన్నారు. సుప్రసిద్ధ మానసిక వైద్యనిపుణులు డాక్టర్ ఇండ్ల విశాల్, రచయిత యండమూరి వీరేంద్రనాథ్ రచించిన 'టీన్స్, పిల్లల పెంపకం ఒక కళ' పుస్తకాన్ని సి.వి.సాహిత్యవేదికపై బుధవారం మంత్రి రవీంద్ర ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పెద్దలను గౌరవించటం, నీతినియమాలు పాటించటం వంటి విలువలను పిల్లలకు తప్పనిసరిగా నేర్పించాలన్నారు. తమ కోసం తల్లిదండ్రులు ఉన్నారనే భద్రతాభావాన్ని పిల్లలకు కల్పించాల్సిన బాధ్యత తల్లిదండ్రుల మీద ఉందన్నారు. మానసిక వైద్య నిపుణులు ఇండ్ల రామసుబ్బారెడ్డి మాట్లాడుతూ పిల్లల పెంపకం ఒక కళ అని, సరైన అవగాహన కలిగిఉంటే ఉత్తమ వ్యక్తిత్వం కలిగినవారుగా పిల్లలను పెంచటం సాధ్యమవుతుందన్నారు. రచయిత యండమూరి వీరేంద్రనాథ్ మాట్లాడుతూ పిల్లల్ని ఎలా పెంచాలనే విషయం మీద తనదైన శైలిలో ఛలోక్తులు విసురుతూ ప్రసంగించారు. ప్రేక్షకుల్లో ఉన్న తల్లిదండ్రులు అడిగిన ప్రశ్నలకు యండమూరి విశ్లేషణాత్మకంగా సమాధానాలు చెప్పి, సభను రంజింపజేశారు. డాక్టర్ ఇండ్ల విశాల్ కూడా పాల్గొన్నారు.


వాలీబాల్ పోటీల్లో పీబీ సిద్ధార్థ విజయం



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న సిద్ధార్థ అకాడమీ కార్యదర్శి పాలడుగు లక్ష్మణరావు

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: మొగల్రాజపురంలోని పర్వతనేని బ్రహ్మయ్య సిద్ధార్థ ఆర్ట్స్ అండ్ సైన్స్ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో బుధవారం సిద్ధార్థ అకాడమీ అంతర్ కళాశాలల వాలీబాల్ పోటీల్లో ఆతిథ్య పీబీ సిద్ధార్థ జట్టు విజేతగా నిలిచింది. నాకౌట్ పద్ధతిలో నిర్వహించిన ఈ పోటీల్లో మొత్తం ఎనిమిది కళాశాలల జట్లు తలపడ్డాయి. ప్రథమ స్థానాన్ని పీబీ సిద్ధార్థ జట్టు కైవసం చేసుకోగా.. ద్వితీయ స్థానాన్ని ఉయ్యూరులోని ఏజీ అండ్ ఎస్‌జీ సిద్ధార్థ కళాశాల జట్టు సొంతం చేసుకుంది. ఉదయం సిద్ధార్థ అకాడమీ కార్యదర్శి పాలడుగు లక్ష్మణరావు ముఖ్యఅతిథిగా హాజరై నూతన వాలీబాల్ కోర్టును ప్రారంభించి, క్రీడాకారులను పరిచయం చేసుకొని పోటీలను ప్రారంభించారు. కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం. రమేష్ అధ్యక్షత వహించగా.. కళాశాల డైరెక్టర్ వేమూరి బాబూరావు, డీన్ ఆచార్య రాజేష్ సి. జంపాల హాజరయ్యారు. పోటీలకు కళాశాల వ్యాయామ విద్యా విభాగాధిపతి డాక్టర్ ఎన్. శ్రీనివాసరావు పర్యవేక్షించారు.

పలు ప్రాంతాలకు ప్రత్యేక రైళ్లు



రైల్వేస్టేషన్ (విజయవాడ) న్యూస్‌టుడే: ప్రయాణికుల రద్దీ దృష్ట్యా పలు ప్రాంతాలకు ప్రత్యేక రైళ్లు నడుపుతున్నట్లు రైల్వే అధికారులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

తిరుపతి - విశాఖపట్నం - తిరుపతి (ఏసీ ప్రత్యేక రైలు) : రైలు నెంబరు 07487 ఏసీ ప్రత్యేక రైలు ఈ నెల 7, 14, 21, 28 ఫిబ్రవరి 4, 11, 18, 25 తేదీల్లో తిరుపతిలో రాత్రి 10.30కి బయలుదేరి మరుసటి రోజు ఉదయం 10.45కి విశాఖపట్నం చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో ఇదే రైలు 07488 నెంబరుతో ఈ నెల 8, 15, 22, 29 ఫిబ్రవరి 5, 12, 19, 26 తేదీల్లో విశాఖపట్నంలో రాత్రి 7.20కి బయలుదేరి మరుసటి రోజు ఉదయం 8.10కి తిరుపతి చేరుకుంటుంది. ఈ రైలు రేణిగుంట, నెల్లూరు, ఒంగోలు, విజయవాడ, ఏలూరు, తాడేపల్లిగూడెం, రాజమండ్రి, సామర్లకోట, దువ్వాడ స్టేషన్లలో ఆగుతుంది.

కాచిగూడ - విశాఖపట్నం : రైలు నెంబరు 07016 ప్రత్యేక రైలు ఈ నెల 6, 13, 20, 27 తేదీల్లో కాచిగూడలో సాయంత్రం 6.45కి బయలుదేరి మరుసటిరోజు ఉదయం 7.50కి విశాఖపట్నం చేరుకోనుంది. ఈ రైలు మల్కాజిగిరి, చర్లపల్లి, నల్గొండ, మిర్యాలగూడ, పిడుగురాళ్ల, సత్తెనపల్లి, గుంటూరు, విజయవాడ, ఏలూరు, తాడేపల్లిగూడెం, రాజమండ్రి, సామర్లకోట, అన్నవరం, తుని, అనకాపల్లి, దువ్వాడ స్టేషన్లలో ఆగుతుంది.

విశాఖపట్నం - తిరుపతి : రైలు నెంబరు 07479 ప్రత్యేక రైలు విశాఖపట్నంలో ఫిబ్రవరి 7, 14, 21, 28వ తేదీల్లో రాత్రి 7.05కి బయలుదేరి మరుసటిరోజు ఉదయం 9.25కి తిరుపతి చేరుకుంటుంది. ఈ రైలు దువ్వాడ, అనకాపల్లి, తుని, అన్నవరం, సామర్లకోట, రాజమండ్రి, తాడేపల్లిగూడెం, ఏలూరు, విజయవాడ, తెనాలి, చీరాల, ఒంగోలు, కావలి, నెల్లూరు, గూడూరు, రేణిగుంట స్టేషన్లలో ఆగనుంది.

తిరుపతి - కాచిగూడ : రైలు నెంబరు 07146 ప్రత్యేక రైలు ఈ నెల 8, 15, 22 మార్చి 1వ తేదీల్లో తిరుపతిలో సాయంత్రం 5 గంటలకు బయలుదేరి మరుసటి రోజు ఉదయం 6.30కి కాచిగూడ చేరుకుంటుంది. ఈ రైలు రేణిగుంట, శ్రీకాళహస్తి, గూడూరు, నెల్లూరు, ఒంగోలు, చీరాల, తెనాలి, విజయవాడ, మధిర, ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, ఖాజీపేట, జనగాం స్టేషన్లలో ఆగుతుంది.

హైదరాబాద్ - విశాఖపట్నం - హైదరాబాద్

రైలు నెంబరు 07148 ప్రత్యేక రైలు ఈ నెల 10, 12 తేదీల్లో హైదరాబాద్‌లో సాయంత్రం 5.45కి బయలుదేరి మరుసటిరోజు ఉదయం 8.15కి విశాఖపట్నం చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో ఇదే రైలు 07147 నెంబరుతో ఈ నెల 11, 13 తేదీల్లో విశాఖపట్నంలో సాయంత్రం 6.50కి బయలుదేరి మరుసటి రోజు ఉదయం 9.45కి హైదరాబాద్ చేరుకోనుంది. ఈ రైలు దువ్వాడ, అనకాపల్లి, తుని, సామర్లకోట, రాజమండ్రి, నిడదవోలు, తణుకు, భీమవరం, ఆకివీడు, కైకలూరు, గుడివాడ, విజయవాడ, గుంటూరు, సత్తెనపల్లి, పిడుగురాళ్ల, మిర్యాలగూడ, నల్గొండ, సికింద్రాబాద్ స్టేషన్లలో ఆగుతుంది.

కైకలూరు

రైతుబజార్‌లో కూరగాయల ధరలు (నిన్నటివి)

కైకలూరు (కిలో రూ.ల్లో): టమాట 12, వంకాయ 19, బెండ 24, పచ్చిమిర్చి 21, బీర 24, కాకర 20, క్యాలీఫ్లవర్ 12/10, క్యాబేజ్ 14, క్యారెట్ 43, దొండ 20, బంగాళదుంప 14, ఉల్లిపాయ 38, పొట్ల 10/8, దోస 18, సొర 10/8, గోరు చిక్కుడు 20, మునగ 8/7, చేమదుంప 33, ముల్లంగి 5, అరటి 6/5, కంద 24, కీరదోస 14, బీన్స్ 26, క్యాప్సికం 42, చిక్కుడు 30.

కైకలూరులో
విజయలక్ష్మి: ఎంసీఏ (మిడిల్ క్లాస్ అబ్బాయ్)
మాగంటి: హలో
ముదినేపల్లిలో పూర్ణిమ: హలో

సినిమాలు

ఉపాధ్యాయినులకు సన్మానం



యూటీఎఫ్ ఆధ్వర్యంలో సన్మానం పొందిన ఉపాధ్యాయినులు

ఆటపాక(కైకలూరు), న్యూస్‌టుడే: జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా బుధవారం ఆటపాకలోని బాలికల ఉన్నత పాఠశాలలో యూటీఎఫ్ ఆధ్వర్యంలో మహిళా ఉపాధ్యాయులను సన్మానించారు. మండలంలోని పలు పాఠశాలలకు చెందిన పి.విరలక్‌కుమారి, పద్మావతి, మహాలక్ష్మి, జగదాంబ, రజనీకుమారి, అనురాధాదేవిలను సన్మానించారు. కార్యక్రమంలో ఎంఈవో డి.రామారావు, యూటీఎఫ్ అధ్యక్ష, కార్యదర్శులు ఏసురత్నం, ఎం.రవిశంకర్, పలువురు ఉపాధ్యాయులు, సంఘ నేతలు తదితరులు పాల్గొన్నారు.

హలో ఈనాడు

కైకలూరు : 80085 74687, ముదినేపల్లి: 80085 74693
మండవల్లి: 70329 75435, కలిదిండి: 80086 11400
మీ ప్రాంతంలో సమస్యలను పైనెంబర్లకు ఫోన్ చేసి చెప్పాలి

న్యూస్‌టుడే, కైకలూరు

? గ్రామంలోని బీసీ వసతి గృహం ఎదుట మురుగు కాలువ పూడిక తీయకపోవడం వల్ల దుర్వాసన, దోమలతో చాలా ఇబ్బందిగా ఉంటుంది. **- రాజేష్, వసతి గృహ విద్యార్థి, కైకలూరు**

★ పరిశీలించి మురుగు కాలువ పూడిక తీయించి, దోమల నివారణకు మందు పిచికారి చేయిస్తాం.
- డి.లక్ష్మీనారాయణ, పంచాయతీ ఈవో

? గ్రామంలోని నాగేంద్రస్వామి ఆలయానికి వెళ్లే పుంతలో కొందరు కోడిపందేలను నిర్వహిస్తున్నారు.
- బాబూరావు, ఆచవరం

★ నిఘా ఉంచి కోడిపందేలు ఆడేవారిని పట్టుకుని కేసులు నమోదు చేస్తాం. **- గణేష్‌కుమార్, పట్టణ ఎస్సై**

? బైపాస్ రోడ్డులోని పబ్లిక్ కుళాయిల వద్ద దుస్తులు ఉతుకుతున్నారు. దీంతో మంచినీరు పట్టుకునే వారికి ఇబ్బందిగా ఉంటుంది. **- కొప్పుల సూరిబాబు, కైకలూరు**

★ పరిశీలించి తగు చర్యలు తీసుకుంటాం.
- నల్నపల్లి అప్పారావు, సర్పంచి

గ్యాస్ సమాచారం

కలిదిండి, కైకలూరు, న్యూస్‌టుడే: భారత్ గ్యాస్ (శ్రీనివాస గ్యాస్ ఏజెన్సీ) ఆఫీస్ ఫోన్ 222470, 224033 జనవరి 5న నమోదు చేసుకున్న వారికి జనవరి 18న గ్యాస్ సరఫరా చేస్తారు. ✦ భారత్ గ్యాస్ (కనకదుర్గ గ్యాస్ ఏజెన్సీ) ఆఫీస్ ఫోన్: 222028. జనవరి 5న నమోదు చేసుకున్న వారికి జనవరి 18న సరఫరా చేస్తారు.
✦ మండవల్లి: భారత్ గ్యాస్ (శ్రీవాణి గ్యాస్ ఏజెన్సీ). ఆఫీస్ ఫోన్: 227271. జనవరి 5న నమోదు చేసుకున్న వారికి జనవరి 18న గ్యాసు ఇస్తారు.
✦ ముదినేపల్లి: భారత్ గ్యాస్ (శ్రీనివాస్ గ్యాస్ ఏజెన్సీ) ఆఫీస్ ఫోన్: 94401 56789. జనవరి 5న నమోదు చేసుకున్న వారికి జనవరి 18న గ్యాస్ ఇస్తారు.
✦ కలిదిండి: ఇండియన్ గ్యాస్ (శివశివానీ గ్యాస్ ఏజెన్సీ) ఆఫీస్ ఫోన్: 232579. జనవరి 5న నమోదు చేసుకున్న వారికి జనవరి 18న గ్యాస్ ఇస్తారు. ✦ కైకలూరు, కలిదిండి వినియోగదారులు పౌరసరఫరాల శాఖ డీటీ టీవీ.సుబ్రహ్మణ్యాచారి 81795 13696లో, మండవల్లి వినియోగదారులు ఎ.శివకుమార్, సెల్:77028 22225, ముదినేపల్లి వినియోగదారులైతే డీటీ 94910 36999లో సంప్రదించాలి.

తరగతి గది నుంచి.. సమాజం మదిలోకి!

సేవా కార్యక్రమాల్లో ఎన్ఎస్ఎస్ విద్యార్థులు ★ స్ఫూర్తి పొందుతున్న గ్రామస్థులు


పశువైద్యశాల చుట్టూ ముళ్లకంపలను తొలగిస్తున్న వలంటీర్లు

సొనారుద్రవరం(కలిదిండి), న్యూస్‌టుడే

అధ్యాపకుని మార్గ నిర్దేశకత్వంలో సేవాగుణం కలిగిన విద్యార్థులతో కలిదిండి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఈ జాతీయ సేవా పథక దళం కొనసాగుతోంది. ఇందులో సభ్యుడిగా నమోదైన విద్యార్థి స్వచ్ఛంద సేవకుడిగా గుర్తింపు పొందుతాడు. దసరా, సంక్రాంతి, దీపావళి సెలవులు, వేసవి ప్రారంభంలో ప్రత్యేక శిబిరాల ద్వారా విద్యార్థుల చదువుకు ఆటంకం కలగకుండా ఏదో ఒక గ్రామాన్ని దత్తత తీసుకుని అవకాశమున్నంతమేరకు సమస్యల పరిష్కారానికి తమవంతు బాధ్యతను నెరవేర్చుతున్నారు. ఇందులో భాగంగా కలిదిండి ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు పలుగు, పార చేతపట్టి తరగతి గదులనుంచి జనావాసంలోకి అడుగులు వేశారు. 2014లో పడమటిపాలెం గ్రామాన్ని ఎంపిక చేసుకుని శ్రమదానం చేసిన విద్యార్థులు. 2015లో ఎస్ఆర్పీఅగ్రహారం, 2016లో గుర్వాయిపాలెం లోనూ వివిధ సేవాకార్యక్రమాలను నిర్వహించారు. ఈ ఏడాది సంక్రాంతిని పురస్కరించుకుని సొనారుద్రవరం గ్రామాన్ని దత్తత తీసుకున్నారు. గ్రామంలోని ప్రధాన సమస్యలను గుర్తించి, పరిష్కారానికి నడుం బిగించారు.

తరగతి గదిలో నేర్చుకునే పాఠం ఉపాధినిస్తుంది. సమాజం చెప్పే పాఠం బతుకు నేర్పుతుంది. పాఠ్య పుస్తకాలతో పాటు సమాజాన్ని కూడా చదవగలిగే నేర్పు, ఓర్పు ఉంటే మనిషి.. సమాజ సేవకుడిగా ఎదుగుతారు. 'విద్య కేవలం ఉద్యోగం కోసమే' అన్నట్లుగా కాకుండా విలువలతో కూడిన విద్యను విద్యార్థులకు అందించి, వారిలో సేవా దృక్పథం అలవర్చినప్పుడే వారు ఉత్తమ పౌరులుగా రూపొందుతారు. పుస్తకం చేతపట్టి గిరిగీసుకుని.. తాను, తన కుటుంబం అన్న భావన నుంచి పార, పలుగు చేతపట్టి 'నాతోపాటు ఇంకెంతో ఉంది' అన్న వాస్తవాన్ని తెలుసుకోవడానికి జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ఒకమంచి వేదిక. ఆ వేదికను ఆలంబనగా చేసుకుని.. గ్రామీణులకు స్ఫూర్తిని రగిలించే దిశగా అడుగులు వేస్తున్నారు కలిదిండి ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు.


గ్రామస్థులకు అవగాహన కల్పిస్తూ...

సేవా కార్యక్రమాలివిగో...

అక్షరాస్యత, కొనసాగింపు విద్య, మూఢనమ్మకాలు, ఇంకుడు గుంతల తవ్వకం, స్వచ్ఛభారత్, మరుగుదొడ్ల ఆవశ్యకత, ఎయిడ్స్, నగదు రహితం, జూదాల వల్ల కలిగే నష్టాలు, శిరస్త్రాణం ధరించడం వల్ల కలిగే ప్రయోజనం, ఓటుహక్కు నమోదు- వినియోగం వంటి వాటిపై బృందాలుగా ఏర్పడి ఇంటింటికీ తిరుగుతూ అవగాహన కల్పిస్తున్నారు. గ్రామంలో ర్యాలీలు నిర్వహిస్తూ ప్రజలను చైతన్యపరుస్తున్నారు. ఈ ప్రత్యేక శిబిరంలో 50 మంది విద్యార్థులు తమ సేవలను అందిస్తున్నారు. తాగునీటి చెరువు చుట్టూ ఏపుగా ఎదిగిన ముళ్లపొదలను కత్తులు, గొడ్డళ్లతో తొలగించారు. చెరువు చుట్టూ ఉన్న చెత్త, చెదారాన్ని శుభ్రం చేశారు. మురుగు కాల్వలు శుభ్రం చేయడం, రహదారుల పక్కన వ్యర్థాలను తొలగించడం ద్వారా ప్రజల్లో ఆసక్తి నింపుతున్నారు.

విద్యార్థులతోనే మార్పు సాధ్యం..

- కేశాని రామాంజనేయులు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి



పరిసరాల పరిశుభ్రతపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విస్తృత ప్రచారం చేస్తున్నాయి. ఇప్పటికే ప్రజల్లో చాలా అవగాహన వచ్చింది. ఆచరణలో ఇంకా ప్రగతి సాధించాల్సి ఉంది. వారిలో మరింత చైతన్యం నింపే దిశగా విద్యార్థులు ప్రయత్నిస్తున్నారు. విద్యార్థులతోనే సమాజంలో మార్పు సులభతరం. వారం రోజుల పాటు నిర్వహిస్తున్న ఈ శిబిరంలో ప్రతి పనిని పట్టుదలతో చేస్తున్నారు. ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యార్థులు శ్రమదానం చేస్తున్నారు. సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నప్పుడు గ్రామస్థులు చాలా బాగా ఆదరిస్తున్నారు. ప్రోత్సహిస్తున్నారు. స్ఫూర్తి పొందుతున్నారు.

సమాజంతో స్నేహబంధం

- కలిదిండి సుధారాణి, మహమద్ ఫరిహాతబస్సుం



కష్టపడే స్వభావం ఏర్పడుతుంది. సమాజంలో ఉండే అనేక విషయాలను స్వయంగా తెలుసుకోవడానికి ఇది మంచి అవకాశం. సమాజంతో ఒక విధమైన స్నేహబంధం ఏర్పడుతుంది. గ్రామీణుల జీవనశైలిపై పూర్తి అవగాహన వస్తుంది. ఇది మాకు మున్ముందు ఎంతగానో ఉపయోగపడుతుంది. ప్రజలతో ఎలా మెలగాలో నేర్చుకుంటున్నాం.

ఇది సామాజిక బాధ్యత

- తలగటూరి రాజేశ్, బంటుమిల్లి కాంతరాజు



ఇది ఒక సామాజిక బాధ్యత. ఇంటివద్ద తల్లిదండ్రులు ఏదైనా పని చెబితే చదువుకోవాలి అనే సాకుతో తప్పించుకుంటాం. అటువంటి సంకుచిత భావాలనుంచి బయటపడి, గ్రామంలో సేవలను అందించే స్థాయికి మా ఆలోచనలు మెరుగుపడ్డాయి. చెత్త ఊడ్చడం, డ్రైనేజీలు శుభ్రం చేయడం కూడా కష్టంతో కాకుండా ఇష్టంతో చేస్తున్నాం. చదువు, సమాజం రెండు కళ్లు. పుస్తకాలతో పాటు సమాజాన్ని చదవాలి. అప్పుడే మనిషికి పరిపూర్ణ వ్యక్తిత్వం వస్తుందని అనుభవపూర్వకంగా తెలుసుకుంటున్నాం.



విద్యార్థులకు అభినందనలు.. - దాసరి అనిత, సర్పంచి, సొనారుద్రవరం

ఈ దేశం నాకేమిచ్చిందని కాకుండా దేశానికి నేనేమిచ్చాన్నన్న ఆలోచన అందరిలోనూ రావాలి. దీనికి అనుగుణంగా విశ్వవిద్యాలయాలు, కళాశాలల్లో జాతీయ సేవాపథకం (ఎన్ఎస్ఎస్)ను ఏర్పాటు చేసి సేవాశిబిరాలు నిర్వహించడం స్వాగతించాల్సిన విషయం. సంఘ సేవ ద్వారా గ్రామాభివృద్ధి, గ్రామాల అభివృద్ధి ద్వారా దేశాభివృద్ధి సాధ్యమవుతుంది. మా గ్రామాన్ని దత్తత తీసుకుని సేవలందించినందుకు విద్యార్థులకు, అధ్యాపకులకు అభినందనలు, కృతజ్ఞతలు.

తప్పక ప్రజలు బుద్ధిచెబుతారు: డీఎన్నార్

శ్రీహరిపురం (ముదినేపల్లి), న్యూస్‌టుడే: తెదేపా ప్రభుత్వానికి ప్రజలు త్వరలోనే బుద్ధి చెబుతారని వైకాపా నియోజకవర్గ కన్వీనరు దూలం నాగేశ్వరరావు తెలిపారు. మండలంలోని శ్రీహరిపురం, చేవూరుపాలెంలో బుధవారం వైకాపా రచ్చబండ, పల్లెనిద్ర కార్యక్రమం నిర్వహించారు. ఇందులో ఆయన మాట్లాడుతూ నిధుల దుర్వినియోగానికి పాల్పడుతూ ఆ పార్టీ నాయకులు జేబులు నింపుకొంటున్నారన్నారు. జగన్ అధికారంలోకి రాగానే నవరత్నాలు అమలు చేసి పేదప్రజలకు అండగా నిలుస్తారని తెలిపారు. మండల కన్వీనరు బడుగు భాస్కరరావు, గ్రామ కన్వీనరు పరసా ఏసురాజు ఆధ్వర్యంలో గ్రామంలోని ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంపిణీ చేశారు. అనంతరం పరసా ఏసురాజు నివాసంలో పల్లెనిద్ర చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు బాబు రాజేంద్రప్రసాద్, నిమ్మగడ్డ భిక్షాలు, కరేటి గోవిందరాజులు, బేతపూడి వెంకటరమణ, మరీదు నాగయ్య, నౌడు సాంబశివరావు, దాసరి శ్రీనివాసరావు, ఎండూరి సుబ్రహ్మణ్యం, బండి నాగరాజు, పెద్ది నాగేశ్వరరావు, గౌస్ బేగ్, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వైకాపా కన్వీనరు నాగేశ్వరరావు

కైకలూరు

పంచముఖ ఆంజనేయస్వామి సామూహిక పూజలు

వాడవల్లి (ముదినేపల్లి), న్యూస్‌టుడే: వాడవల్లిలోని ఎస్సీకాలనీలోని రామాలయంలో నిర్వహిస్తున్న ధనుర్మాస పూజలు సందర్భంగా ఆరుద్ర నక్షత్రం, పౌర్ణమి సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం సామూహిక పంచముఖ ఆంజనేయస్వామి పూజలు నిర్వహించారు. ఇందులో ఆలయ అర్చకులు పులఖండం జగదీశ్ శర్మ, గ్రామస్థులు, భక్తులు పాల్గొన్నారు.

గ్రామాల్లో అభివృద్ధే లక్ష్యం: మంత్రి కామినేని



చటాకాయలో జన్మభూమి గ్రామసభలో మాట్లాడుతున్న మంత్రి కామినేని శ్రీనివాస్

చటాకాయ, వదర్లపాడు(కైకలూరు), న్యూస్‌టుడే: నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తున్నానని, రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి చేసి తీరుతానని స్థానిక ఎమ్మెల్యే, వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి కామినేని శ్రీనివాస్ స్పష్టం చేశారు. మండలంలోని చటాకాయ, వదర్లపాడు, గొనేపాడు గ్రామాల్లో బుధవారం ఐదో విడత జన్మభూమి - మావూరు' గ్రామ సభలు నిర్వహించారు. చటాకాయ గ్రామంలో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కైకలూరులో రూ.8 కోట్లతో ఆసుపత్రి భవనం, సీతనపల్లి, కోరుకొల్లు, కొల్లేటికోట, ముదినేపల్లి మండలాల్లోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలు నిర్మిస్తున్నామన్నారు. కొల్లేటికోట వంతెన నిర్మాణం జరుగుతుందన్నారు. చటాకాయ, వదర్లపాడు గ్రామాలకు వచ్చే రహదార్ల అభివృద్ధికి ప్రతిపాదనలు పంపినట్లు చెప్పారు. కొల్లేరు ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు జిరాయితీ, 7,500 ఎకరాల భూముల పంపిణీకి చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇప్పటికే అసెంబ్లీలో తీర్మానించి కేంద్రానికి పంపినట్లు చెప్పారు. కొల్లేటికోట పెద్దింటి అమ్మవారి ఆలయ అభివృద్ధికి రూ. 5 కోట్లు కేటాయించామన్నారు. కైకలూరు మండలంలో 28 కోట్లతో పింఛన్లు, రూ.10 కోట్లతో స్వయం ఉపాధి, 80 కోట్లను డ్వాక్రా సంఘాలకు అనుసంధాన రుణాలు ఇప్పిస్తున్నామని చెప్పారు. ఆయా గ్రామాల్లో జరిగిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ కమ్మిలి విఠల్‌రావు, మార్కెట్ కమిటీ ఛైర్మన్ సామర్ల శివకృష్ణ, ఎంపీపీ బండి సత్యవతి, జడ్పీటీసీ సభ్యురాలు విజయలక్ష్మి, ప్రత్యేక అధికారి ఎన్వీ ఆనందబాబు, తెదేపా నాయకులు పోలవరపు లక్ష్మీరాణి, బంకపల్లి సీతమ్మ, మండల అధ్యక్షుడు త్రినాథరాజు, ఎంపీడీవో దివాకర్, తహసీల్దార్ శ్రీనునాయక్, సర్పంచులు వెంకటసుబ్బరాజు, విజయలక్ష్మి, నరసింహమూర్తి పాల్గొన్నారు.

వడాలి (ముదినేపల్లి), న్యూస్‌టుడే: గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకే జన్మభూమి గ్రామసభలను నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర ఆరోగ్య, వైద్యవిద్యాశాఖ మంత్రి కామినేని శ్రీనివాస్ పేర్కొన్నారు. మండలంలోని వడాలిలో నిర్వహించిన జన్మభూమి -మావూరు గ్రామసభలో ఆయన పాల్గొని మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా అందరికి సంక్షేమ పథకాలు అందాలనే ఉద్దేశంతోనే ప్రభుత్వం జన్మభూమి గ్రామసభలు నిర్వహిస్తోందన్నారు. కుటుంబాలను బలవర్ధకం చేస్తే సమాజం, తద్వారా గ్రామాలు సమర్థవంతమవుతాయని తెలిపారు. కేవలం రూ.15 చెల్లింపుతో పేదలు, అసంఘటిత కార్మికులు ఈ పథకంలో సభ్యులుగా చేరవచ్చన్నారు. ఆపద సమయాల్లో బీమా చేసుకున్న కుటుంబానికి రూ.5 లక్షలు, సభ్యుల సహజ మరణానికి రూ.30 వేలు, ఇద్దరు పిల్లల చదువుకు రూ.1200 చొప్పున ఉపకార వేతనం, బీమా భద్రత అందజేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. వడాలిలో దాదాపు 13 మంది చంద్రన్న బీమా ద్వారా లబ్ధి పొందారని తెలిపారు. గురజలో నిర్వహిస్తున్న మాజీ ఎమ్మెల్యే జయమంగళ వెంకటరమణ పాల్గొన్నారు. వడాలిలో సీఎం సందేశాన్ని ప్రత్యేకంగా టీవీ ఏర్పాటు చేసి చూపించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ కమ్మిలి విఠల్, ఎంపీపీ పోసిన కుమారి, జడ్పీటీసీ సభ్యురాలు భూపతి నాగకల్యాణి, తెదేపా నాయకులు కొత్తూరి విఠల్, వీరమల్లు నరసింహారావు, లింగంనేని భానుప్రసాద్, బొప్పన సుందరరామయ్య, తెలుగు రైతు జిల్లా ఉపాధ్యక్షుడు చలసాని జగన్మోహన్‌రావు, సర్పంచి మరీదు దుర్గశ్రీ, తహసీల్దారు ఎం. సూర్యారావు, ఎంపీడీవో కె.మణికుమార్, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి కుటుంబానికీ లబ్ధి



మూలలంకలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే జయమంగళ

మూలలంక, పడమటిపాలెం (కలిదిండి): పార్టీలకతీతంగా గ్రామంలో ఉన్న ప్రతి కుటుంబానికీ ఏదో ఒక పథకం కింద లబ్ధి చేకూరుతోందని మాజీ ఎమ్మెల్యే జయమంగళ వెంకటరమణ తెలిపారు. మండలంలోని మూలలంక, పడమటిపాలెం గ్రామాల్లో బుధవారం జన్మభూమి-మాఊరు గ్రామ సభలను నిర్వహించారు. ఇందులో భాగంగా జయమంగళ మాట్లాడుతూ అర్హులైన అందరికీ పింఛన్లు, రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. పడమటిపాలెంలో నిర్వహించిన గ్రామసభల్లో పలు సమస్యలను స్థానికులు అధికారుల దృష్టికి తీసువచ్చారు. అనంతరం గర్భిణులకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. ఎంపీపీ బండి లక్ష్మి, జడ్పీటీసీ సభ్యురాలు నున్న రమాదేవి, మార్కెట్ కమిటీ ఛైర్మన్ వల్లభనేని శ్రీనివాసరావు, తెదేపా జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి చిట్టూరి రవీంద్ర, సర్పంచులు చింతపల్లి చంద్రరావు, బందెల వరప్రసాద్, ఎంపీటీసీ సభ్యుడు సూధాబత్తుల నరసింహారావు, మండల ప్రత్యేక అధికారి అశోక్‌కుమార్, నోడల్ అధికారులు వెన్నెల శ్రీను, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



చింతపాడులో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న విద్యార్థులు

ప్రతి పేదవాడికీ మెరుగైన చికిత్స

చింతపాడు(మండవల్లి), న్యూస్‌టుడే: రాష్ట్రవ్యాప్తంగా పేదలు వెళ్లే ప్రభుత్వ ఆసుపత్రుల తీరు మార్చి మెరుగైన వైద్య సేలందించేలా చర్యలు తీసుకున్నట్లు ఆ శాఖ మంత్రి కామినేని శ్రీనివాస్ తెలిపారు. చింతపాడులో నిర్వహించి జన్మభూమి గ్రామసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. పేదప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందన్నారు. చింతపాడులో తాగునీటి సమస్య, కొల్లేరు భూములు, పేదల ఇళ్ల స్థలాల సమస్యలను ప్రజలు లేవనెత్తారు. లోకుమూడిలో నిర్వహించిన జన్మభూమిలో ఇళ్లస్థలాల లబ్ధిదార్ల ఎంపికలో అవకతవకలు జరుగుతున్నాయని ప్రజలు ఆందోళన చేశారు. దీనిపై తహసీల్దారు ఇళ్లస్థలాల పంపిణీకి ఇప్పటి వరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదని వివరణ ఇవ్వడంతో శాంతించారు.. తాగునీరు, పారిశుద్ధ్యం, ఇళ్లస్థలాలు, గృహరుణాలు మంజూరు చేయాలని ప్రజలు కోరారు. కొవ్వాడలంకలో నిర్వహించిన జన్మభూమిలో ఇళ్లస్థలాలు ఇప్పించాల్సిందిగా కోరారు. మాజీ ఎమ్మెల్సీ కమ్మిలి విఠల్‌రావు, సర్పంచ్‌లు లక్ష్మీజయంతి, ఘంటసాల రామ్మోహన్‌రావు, దోనేపూడి బుజ్జి, మండలపార్టీ అధ్యక్షుడు తలారి వెంకటస్వామి ఎంపీపీ సాక జెసింత, మార్కెట్ యార్డు అధ్యక్షుడు సామర్ల శివకృష్ణ, ముదునూరి సీతారామరాజు, చాపరాల దుర్గాప్రసాద్, పాలచర్ల శ్రీనివాస్ చౌదరి, ప్రత్యేక అధికారి నాగలింగాచారి, తహసీల్దారు మధుసూదనరావు, ఎంపీడీవో పూర్ణచంద్రరావు, ఈవోపీఆర్డీ నగేశ్, పెద్దఎత్తున నాయకులు, గ్రామ పెద్దలు, అధికారులు పాల్గొన్నారు.

స్వామి వివేకానంద జీవితం ఆదర్శనీయం



వ్యాసరచన పోటీలను నిర్వహిస్తున్న పట్టణ ఎస్సై గణేష్‌కుమార్

కైకలూరు, న్యూస్‌టుడే: స్వామి వివేకానంద జీవితాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని సీఐ వి.రవికుమార్ తెలిపారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం యువజనోత్సవాలను పురస్కరించుకుని శ్రీరామకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలను నిర్వహించారు. విజేతలకు ఈనెల 12న యువజన దినోత్సవం సందర్భంగా ఎన్జీవోల కాలనీలోని శ్రీరామకృష్ణ సేవా సమితి మందిరంలో బహుమతులు అందజేస్తామని చెప్పారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయిని విఠల్‌కుమారి, పట్టణ ఎస్సై గణేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వికాసం విద్యతోనే సాధ్యం

కైకలూరు, న్యూస్‌టుడే: మనో వికాసం విద్యతో, శారీక వికాసం పోషకాహారంతో సాధ్యమవుతాయని ప్రిన్సిపల్ డి.ఉదయప్రకాశరావు పేర్కొన్నారు. స్థానిక వైవీఎన్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం జన్మభూమి కార్యక్రమంలో భాగంగా కిశోర వికాసంపై విద్యార్థినులకు అవగాహన కల్పించారు. పూర్ణశక్తి జిల్లా కోఆర్డినేటర్ జ్యోతిర్మయి, స్త్రీశిశు సంక్షేమ శాఖ అధికారులు జి.అరుణకుమారీలు కిశోర బాలికల్లో రక్తహీనతను వివరించి, తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు ఉండే ఆహారాన్ని తీసుకోవాల్సిన అవసరాన్ని వివరించారు. బాలికలకు విద్య చాలా అవసరమని, ఇల్లాలి చదువు ఇంటిని వెలిగిస్తుందని కళాశాల అధ్యాపకులు, ఉమెన్ సెల్ కన్వీనరు ఉదయలక్ష్మి వివరించారు. కార్యక్రమంలో అధ్యాపకులు లావణ్య, సుజాత, జ్ఞానప్రసూనాంబ, నాగపరమేశ్వరి, కమల, సుభాషిత తదితరులు పాల్గొన్నారు.

చదువుతోనే పేదరికం దూరం

గుర్వాయిపాలెం(కలిదిండి), న్యూస్‌టుడే: విద్య ద్వారానే పేదరికం దూరం అవుతుందని, మంచి భవిష్యత్తు లభిస్తుందని ప్రధానోపాధ్యాయిని బి.ప్రసన్నకుమారి తెలిపారు. మండలంలోని గుర్వాయిపాలెం ప్రాథమికోన్నత పాఠశాలలో విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు వీవీ మురళీకృష్ణ తన కుమారుడు వెంకట మణిమాధవ్ జ్ఞాపకార్థం పాఠశాల పేరున రూ.10 వేలను బుధవారం ఫిక్స్‌డ్ డిపాజిట్ చేశారు. దీనిపై వచ్చిన వడ్డీసొమ్మును ఏటా బాలల దినోత్సవానికి వెచ్చించాలని సూచించారు. దీంతో పాటు రూ.2,500 విలువైన టైలు, బెల్టులు విద్యార్థులకు అందించారు. పాఠశాల అభివృద్ధి కమిటీ ఛైర్మన్ సత్యనారాయణ, ఉపాధ్యాయులు డీవీ నాగేశ్వరరావు, బి.దుర్గాభవాని, బి.స్వామి, జి.విమల, వి.సుధారాణి తదితరులు పాల్గొన్నారు.

'సీఎంకు కృతజ్ఞతలు చెప్పండి బావా!'

ఆటపాక(కైకలూరు), న్యూస్‌టుడే: ఎన్ని ప్రభుత్వాలు మారినా హిజ్రాలను పట్టించుకోని తరుణంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రంలోని హిజ్రాలకు పింఛన్ ఇవ్వడంతో పాటు అనేక అవకాశాలు కల్పిస్తున్నట్లు చేసిన ప్రకటనతో తాము సంతోషపడుతున్నామని, సీఎంకు కృతజ్ఞతలు చెప్పాలని హిజ్రాలు పేర్కొన్నారు. మండలంలోని ఆటపాకలోని మాజీ ఎమ్మెల్యే, తెదేపా నియోజకవర్గ ఇన్ఛార్జి జయమంగళ వెంకటరమణ కార్యాలయంలో బుధవారం ఉదయం వారు వచ్చి 'ముఖ్యమంత్రి చంద్రబాబుకు మా కృతజ్ఞతలు చెప్పాలి రమణ బావా' అంటూ చెప్పారు. చంద్రబాబు మళ్లీ అధికారంలోకి రావాలని కోరుకున్నారు. అవకాశం కల్పిస్తే గుడివాడ ప్రాంతంలోని హిజ్రాలు మొత్తం సీఎంని కలుస్తామని చెప్పారు. దీంతో జయమంగళ వీడియోలు, ఫొటోలు, ఇతర మెసెజ్‌ల ద్వారా సీఎంకు విషయాన్ని తెలియజేస్తానని వారితో చెప్పారు.



మాజీ ఎమ్మెల్యే జయమంగళ వెంకటరమణతో హిజ్రాలు

ఒలింపియాడ్‌లో శ్రీచైతన్య హవా

రెండో స్థాయికి 95 మంది విద్యార్థులకు అర్హత



రెండో స్థాయికి అర్హత సాధించిన శ్రీచైతన్య విద్యార్థులు

ఆటపాక (కైకలూరు) : జాతీయ స్థాయి ఒలింపియాడ్ పోటీల్లో శ్రీచైతన్య విద్యార్థులు హవాను సాగించారని ప్రిన్సిపల్ ఎన్.బలరామ్ తెలిపారు. మండలంలోని ఆటపాక శ్రీచైతన్య పాఠశాలలో బుధవారం జరిగిన కార్యక్రమంలో ఇటీవల ఇన్‌సో (ఇండియన్ నేషనల్ టాలెంట్ సెర్చ్ ఒలింపియాడ్) ఆర్గనైజేషన్ నిర్వహించిన పోటీ పరీక్షల్లో చైతన్య విద్యార్థులు పలు విభాగాల్లో పాల్గొని రెండోస్థాయి పోటీకి అర్హత సాధించారన్నారు. ఎంటీఎస్‌వోలో 18, ఈటీఎస్‌వోలో 19 మంది, టీఎస్‌వోలో 11మంది ఇలా 98 మంది వివిధ స్థాయిలో అర్హత సాధించినట్లు చెప్పారు. డీన్ వెంకటేశ్వరరావు, ఒలింపియాడ్ పరీక్షల ఇన్ఛార్జి శ్రీకిరణ్, ప్రైమరి ఇన్ఛార్జి అమంత, ఏఈవో పి. దానయ్య, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదాల నివారణకు సహకరించండి



ఆటో డ్రైవర్లకు ప్రమాదాల నివారణపై జాగ్రత్తలు తెలియజేస్తున్న పోలీసులు

కైకలూరు, న్యూస్‌టుడే: రహదారి ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని సీఐ వి.రవికుమార్ తెలిపారు. స్థానిక పట్టణ పోలీసు స్టేషన్‌లో బుధవారం స్టేషన్ పరిధిలోని తొమ్మిది గ్రామాల సర్పంచులు, ఆటోలు, టాక్సీ, లారీ యూనియన్ల నాయకులు, డ్రైవర్లతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ప్రొజెక్టర్ల ద్వారా ప్రమాదాలు జరుగుతున్న తీరు, కారణాలను వీడియోల ద్వారా చూపించారు. సర్పంచులు ఆయా గ్రామాల్లోని రహదార్లపై వీధిలైట్లు, పిచ్చిచెట్లు తొలగించడం, సీసీ కెమెరాల ఏర్పాటు వంటి విషయాల్లో సహకరించాలన్నారు. గుర్తు తెలియని వ్యక్తులు, వాహనాలు నిలిపి ఉంచితే సమాచారం ఇవ్వాలని తెలిపారు. పట్టణ ఎస్సై గణేష్‌కుమార్, ఆయా గ్రామాల సర్పంచులు, యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పెడన

సినిమాలు

శ్రీనటరాజ్- **ప్రాజెక్ట్**, రేవతి- **మళ్లీరావా**, మినీరేవతి- **జూలియట్ లవర్ ఆఫ్ ఇడియట్**
శ్రీవినాయక్- **2 కంట్రీస్**, సిరికృష్ణ- **ఒక్కక్షణం**
సిరివెంకట్- **ఎమ్‌సీఏ**, వెంకటేశ్వర- **జూమంజి**
రాంశాంతి- **సీత రాముని కోసం**
రామరాజు- **హలో**
బృందావన్- **తొలిపరిచయం**

104 సమాచారం

గూడూరు మండల పరిధిలోని పిండివారిపాలెం, ఆకులమన్నాడు గ్రామాల్లో గురువారం 104 వాహనం ద్వారా రోగులకు వైద్య సేవలు అందిస్తారు. ఆయా గ్రామాల ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని వైద్యులు కోరారు.

-న్యూస్‌టుడే, గూడూరు

రేషన్ కార్డులపై పంచదార పంపిణీ

పెడన, న్యూస్‌టుడే: సంక్రాంతి పురస్కరించుకొని ప్రభుత్వం రేషన్ కార్డులపై పంచదార పంపిణీ చేస్తోందని తహసీల్దారు ఎంవీ సత్యనారాయణ తెలిపారు. పెడన మండలంలోని 47 రేషన్ దుకాణాల ద్వారా పంపిణీ ప్రారంభమైందన్నారు. తెల్ల రేషన్ కార్డుదారులకు అరకిలో, అంత్యోదయ అన్నయోజన కార్డుదారులకు కిలో వంతున ఇస్తామని పేర్కొన్నారు. తెల్ల కార్డుదారులు అరకిలో రూ.10, అంత్యోదయ కార్డుదారులు కిలో రూ.13.50 చొప్పున చెల్లించాలని సూచించారు. వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. పెడన పట్టణం, మండలంలో మొత్తం 21 వేల కుటుంబాలకు పంచదార పంపిణీ చేస్తున్నట్లు వివరించారు.

చెత్త నుంచి సంపద పనిలో కార్యకర్తలు



కంపోస్టు యార్డులో చెత్తను వేరు చేస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలు

బంటుమిల్లి, న్యూస్‌టుడే: ఆత్మగౌరవ దీక్షలో భాగంగా పంచాయతీ కార్యదర్శి దాసరి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కార్యకర్తలు బుధవారం చెత్త నుంచి సంపద యూనిట్లో పనిచేశారు. సేకరించిన చెత్తలో పొడి, తడి చెత్తను వేరు చేసి కుండీల్లో వేశారు. అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆర్.వెంకటరమణమ్మ, ఎన్.సువర్ణకుమారి, కె.కుమారి, ముషీరాబేగం తదితరులు పాల్గొన్నారు.

వైజ్ఞానిక ప్రదర్శనలో ప్రతిభ

పోసినవారిపాలెం (గూడూరు) : పోసినవారిపాలెం మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులు సీహెచ్ రాఘవ, బి.రాజేష్ రూపొందించిన ప్రయోగ ప్రదర్శన రాష్ట్రస్థాయికి ఎంపికయ్యింది. ఆరోగ్యకర ఆహారం-యోగాసనాల ఆవశ్యకత అనే అంశం నెల్లూరులో జరగనున్న రాష్ట్రస్థాయి ప్రదర్శనకు అర్హత సాధించడంపై ఎంపీపీ కాసగాని శ్రీనివాసరావు, జడ్పీటీసీ సభ్యుడు చిలుకోటి గోపాలకృష్ణగోఖలే, సర్పంచి పోసిన రమాదేవి, ఎమ్మీవో తోట వెంకటేశ్వరరావు, శ్రీరామ్మూర్తి తదితరులు అభినందనలు తెలిపారు. విద్యార్థులతోపాటు వారిని ప్రోత్సహించిన ఉపాధ్యాయని ఇందిరాకుమారిని అభినందించారు.



రూపొందించిన నమూనాతో విద్యార్థులు

'సహాయత' సేవలు స్ఫూర్తిదాయకం

పెడన, న్యూస్‌టుడే: పెడన నియోజకవర్గంలో సహాయత ట్రస్టు అందిస్తున్న సేవలు ఆదర్శంగా నిలుస్తున్నాయని మాజీ డిప్యూటీ స్పీకర్, తెదేపా రాష్ట్ర నాయకుడు బూరగడ్డ వేదవ్యాస్ అన్నారు. బుధవారం పెడన మండలం ఉప్పలకలవగుంటలో పేద మహిళలకు చీరలు, రగ్గులను ట్రస్టు తరఫున పంపిణీ చేశారు. ఇలాంటి సామాజిక కార్యక్రమాలు మానవతా విలువల్ని పెంపొందిస్తాయని ఆయన తెలిపారు. ట్రస్ట్ అధ్యక్షుడు వెలివెల చినబాబును ఆయన అభినందించారు. రాజులపాటి కోటేశ్వరరావు, గుడిశేవ నవీన్, పుప్పాల నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

చదువు... సేవ..!

వారంతా ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థినులు సామాజిక బాధ్యతగా తమ వంతు సేవా కార్యక్రమాల్లో పాలు పంచుకుంటూ ప్రత్యేకత చాటుకుంటున్నారు. సాధారణంగా విద్యార్థులు సెలవుల్లో సరదాగా గడిపేందుకో, ఇతర ప్రదేశాలకు వెళ్లేందుకో ఆసక్తి చూపుతుంటారు. కానీ మచిలీపట్నంలోని లేడీ యాంప్తిల్ కళాశాల విద్యార్థినులు మాత్రం సెలవులను సామాజిక సేవకు వినియోగిస్తున్నారు. ఇందుకు పట్టణం వదిలి పల్లె ప్రాంతాలకు వెళ్తున్నారు.

- ✦ సామాజిక కార్యక్రమాల్లో విద్యార్థినులు
- ✦ స్వచ్ఛ భారత్‌పై అవగాహన



కోకనారాయణపాలెంలో పరిశుభ్రతపై కరపత్రాలు పంపిణీ చేస్తున్న విద్యార్థులు

న్యూస్‌టుడే - గూడూరు

కళాశాల జాతీయ సేవా పథకం విభాగంలో వలంటీర్లుగా చేరిన విద్యార్థినులు కొన్నేళ్లుగా మండల పరిధిలోని రాయవరం, నారికేడలపాలెం, కోకనారాయణపాలెంలో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ప్రస్తుతం పోలవరం, ఐదుగుళ్లపల్లి గ్రామాల్లో పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. స్వచ్ఛభారత్ సాధించాలంటే ఏంచేయాలో గ్రామంలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న చెత్తాచెదారాన్ని తొలగించి చేసి చూపిస్తున్నారు. పలుగ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి బహిరంగ మల విసర్జన మంచిది కాదని చెబుతున్నారు. మరుగుదొడ్లు నిర్మించుకోవడమేగాక, వాటిని తప్పనిసరిగా వినియోగించుకోవాలని అవగాహన కల్పిస్తున్నారు. మరుగుదొడ్డి వినియోగించడం ద్వారా పలు రోగాలకు దూరంగా ఉండవచ్చని విద్యార్థులు చెబుతున్న తీరు స్థానికులను ఆకట్టుకుంటోంది. పరిశుభ్రతకు సంబంధించిన వివిధ అంశాలపై ముద్రించిన కరపత్రాలను ప్రజలకు పంపిణీ చేస్తున్నారు. ప్రభుత్వ పథకాలపై అవగాహన, పర్యావరణ పరిరక్షణ, నీటిపొదుపు తదితర అంశాలపై వారు అవగాహన కల్పిస్తున్నారు. సేవా కార్యాక్రమాల్లో వారు పరిశీలించిన అంశాలతోపాటు అవగాహన కల్పించిన విధానం తదితర అంశాలపై వారేమంటున్నారో చూద్దాం.

మరుగుదొడ్డి వినియోగించుకునేలా...





అందరి ఇళ్లలో మరుగుదొడ్లు ఉన్నప్పటికీ, అక్కడక్కడా కొంత మంది ఇంకా బహిరంగ మలవిసర్జనకు వెళ్తున్నట్లు గుర్తించాం. అలా వెళ్లే వారంతా పురుషులే. వారు కూడా తప్పనిసరిగా మరుగుదొడ్డి వినియోగించుకునేలా చూడాలని గ్రామాల్లో ఇళ్లకు వెళ్లి మహిళలకు వివరించాం. ప్రతి ఒక్కరూ మరుగుదొడ్డి వినియోగిస్తే సాధ్యమైనంతవరకు ఆసుపత్రులకు దూరంగా ఉండవచ్చని చెబుతున్నాం. మేము చెప్పిన అంశాలను వారు ఆసక్తిగా విన్నారు. కచ్చితంగా అందరూ మరుగుదొడ్డి వినియోగిస్తారని ఆశిస్తున్నాం.

- కె.శృతిపరిమళ



పోలవరంలో బస్ షెల్టర్ వద్ద శుభ్రం చేస్తున్న వలంటీర్లు

మొక్కలు పెంచాలని...



మేము పర్యటించిన గ్రామాల్లో రహదారుల వెంట, పాఠశాలలు ఇతర ప్రాంతాల్లో నాటిన మొక్కల్లో కొన్ని ఎండిపోతున్నట్లు గమనించాం. ఆయా ప్రాంతాల ప్రజలందరినీ మొక్కల సంరక్షణలో భాగస్వాములను చేస్తే మంచి ఫలితం వస్తుందని భావించి పచ్చదనాన్ని పెంచాల్సిన ఆవశ్యకతను వివరించాం. మనవి కాదనే భావన వీడి రహదారుల పక్కన ఉన్న మొక్కలను కూడా సంరక్షించాలని అవగాహన కల్పిస్తున్నాం. మెక్కలను సంరక్షిస్తే అవి మనందరినీ రక్షిస్తాయని చెబుతున్నాం.

- వై.హేమలత

అవగాహన కల్పిస్తున్నాం...



ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక పథకాలు ప్రవేశపెడుతున్నా కొంత మందికి తెలియడంలేదు. ఇంటిపక్కన వాళ్లకు రుణం లేదా పింఛను, మరేదో లబ్ధి చేకూరినప్పుడే తెలుసుకుంటున్నారు. మనకి కూడా వస్తుందేమోనన్న భావనతో అప్పుడు సర్పంచి వద్దకో, పంచాయతీ కార్యదర్శి వద్దకో వెళ్తున్నారు. అందుకే సేవా కార్యక్రమాల్లో భాగంగా ప్రభుత్వ పథకాలను గురించి కూడా ప్రజలకు వివరిస్తున్నాం. నీటిపొదుపు, పంట కుంటలు తదితర అంశాలపైనా అవగాహన కల్పిస్తున్నాం.

- ఎండీ హజారా

పరిశుభ్రతలో మాతోపాటు...



పరిసరాల పరిశుభ్రత పాటిస్తే అందరూ ఆరోగ్యంగా ఉండవచ్చు. అందుకే ప్రభుత్వం కూడా పరిశుభ్రత అంశాన్ని ప్రత్యేకంగా తీసుకుని ప్రజల్లో అవగాహన కల్పించేందుకు చర్యలు చేపట్టింది. పరిశుభ్రత ఆవశ్యకత తెలియజేసేలా ర్యాలీలు నిర్వహిస్తున్నాం. ఇకముందు చేపట్టే కార్యక్రమాల్లో కూడా ర్యాలీలతోపాటు ఇంటింటికీ వెళ్లి అవగాహన కల్పించాలని నిశ్చయించుకున్నాం. మేమంతా స్థానికుల ఇళ్లముందు ఉన్న రహదారులను శుభ్రం చేస్తుంటే కొంత మంది మాతోపాటు కలిసి పాల్గొనడం సంతోషం అనిపించింది. ఈ స్ఫూర్తిని వారు ముున్ముందు కొనసాగిస్తే గ్రామం పరిశుభ్రతగా మారుతుంది.

- ఎస్.నాగమౌనికసాయి

సామాజిక స్పృహ అవసరం

విద్యార్థులకు చదువుతోపాటు సామాజిక అంశాలపై కూడా అవగాహన అవసరం. సేవా కార్యక్రమాల్లో పాల్గొనడం ద్వారా మంచి వ్యక్తిత్వం అలవడుతుంది. ఆయా అంశాలపై అవగాహన పెంపొందడంతో జీవితంలో ఎదురయ్యే ఒడుదొడుకులను సులువుగా పరిష్కరించుకోగలుగుతారు. మండలంలోని ఏగ్రామంలో సేవా కార్యక్రమాలు నిర్వహించినా సర్పంచులు, గ్రామస్థులు సహాయ సహకారాలు అందిస్తున్నారు. విద్యార్థులు కూడా ఆయా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నారు.

- లంకిశెట్టి హరనాధ్‌బాబు,
ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి

'ఆదర్శప్రాయుడు బాలరాజు'

బంటుమిల్లి, న్యూస్‌టుడే: ఇటీవల మరణించిన చినతుమ్మిడి ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు డి.ఎస్.బాలరాజు ఆదర్శప్రాయుడని ఎంఈవో ప్రసాద్ కొనియాడారు. బుధవారం సాయంత్రం స్థానిక ఎమ్మార్సీ భవనంలో జరిగిన బాలరాజు సంతాప సభలో ఆయన పాల్గొన్నారు. మంచి ఉపాధ్యాయుడిని మండలం కోల్పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. బాలరాజు సతీమణి, చోరంపూడి పాఠశాల ప్రధానోపాధ్యాయని ఏసుమరియమ్మ, బాలరాజు కుమారులు భూపాల్ రాజు, భువన రాజు, ఉపాధ్యాయులు కె.జె.మల్లేశ్వరరావు, షౌకత్, శేషగిరి, జోన్స్ కుమార్, కమలాకర ప్రసాద్, రమేష్, జోగి శ్రీనివాసరావు, విశ్వనాథం, రేణుకారావు, తదితరులు పాల్గొన్నారు.



ఉపాధ్యాయుడు బాలరాజు సంతాప సభలో మాట్లాడుతున్న ఎంఈవో ప్రసాద్

భక్తిశ్రద్ధలతో లక్ష్మీగణపతి హోమం

ముంజులూరు (బంటుమిల్లి), న్యూస్‌టుడే: గ్రామంలో పునర్నిర్మించిన రామాలయంలో బుధవారం లక్ష్మీగణపతి, నవగ్రహ హోమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కేశన దేవచంద్రరాజు, ప్రియాంక దంపతులు పాల్గొని పూజలు చేశారు. పునర్వసు నక్షత్రాన్ని పురస్కరించుకొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మచిలీపట్నానికి చెందిన సాయి, ఆలయ అర్చకుడు జానకీరామయ్యలు పూజలు జరిపించారు. రాత్రి అయ్యప్పల ఆధ్వర్యంలో పడి భజన నిర్వహించారు.



హోమాలు నిర్వహిస్తున్న భక్తులు

పెడన



రైతుబజారు కూరగాయల ధరలు (నిన్నటివి)

కిలో రూ.ల్లో... వంగ 20, బెండ 22, దొండ 14, టమాట 10, సొర 10, 08, దోస 20, బంగాళదుంప 13, పచ్చిమిర్చి 20, బీర 26, బీట్‌రూట్ 24, బీన్స్ 34, అలసందలు 25, చిలకడదుంప 22, క్యాబేజీ 13, అరటికాయ 5, 6, మునగ 10, 08, చామ 33, కాకర 20, కంద 26, కీరదోస 16, క్యాప్సికం 44, ఉల్లిపాయలు 38, క్యారెట్ 44, కొత్తిమీర 07, 03, గోరుచిక్కుడు 22. గురువారం ఉదయం 7 గంటల వరకు మాత్రమే ఈ ధరలు వర్తిస్తాయి. ఫిర్యాదులుంటే ఎస్టేట్ అధికారి బలిచక్రవర్తి ల్యాండ్ ఫోన్ నంబరు 220100కు చేసి సంప్రదించవచ్చు.

మహత్తర కార్యక్రమం... జన్మభూమి

తెదేపా ప్రభుత్వానికే సాధ్యం ★ ఎమ్మెల్యే కాగిత వెంకట్రావు


నందమూరులో సంక్రాంతి కానుకలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కాగిత. పక్కన ప్రజాప్రతినిధులు

పెడన, న్యూస్‌టుడే: ప్రజాప్రతినిధులు, అధికారులను ప్రజల వద్దకు తీసుకొచ్చి సమస్యలను తెలుసుకొని పరిష్కరించేందుకు నిర్వహిస్తున్న జన్మభూమి-మాఊరు కార్యక్రమం మహత్తరమైనదని ఎమ్మెల్యే కాగిత వెంకట్రావు అన్నారు. నియోజకవర్గంలోని పెడన మండలం నందమూరు, బంటుమిల్లి మండలం మణిమేశ్వరంలో బుధవారం నిర్వహించిన జన్మభూమి గ్రామ సభల్లో ఆయనతోపాటు ఎంపీపీ రాజులపాటి అచ్యుతరావు, తెదేపా రాష్ట్ర కార్యదర్శి కొనకళ్ల జగన్నాథరావు, ఎమ్మెల్యే తనయుడు కృష్ణప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. మార్కెట్ కమిటీ ఛైర్మన్ గుడిశేవ రామారావు, తెదేపా మండల ప్రధాన కార్యదర్శి శలపాటి ప్రసాద్, ఇన్‌ఛార్జి ఎంపీడీవో ఎన్.హరినాథబాబు, సర్పంచి పరసా రాంబాబు తదితరులు పాల్గొన్నారు. అనంతరం మడక, పుల్లపాడు గ్రామాల్లో గ్రామసభలు జరిగాయి. రేషన్ కార్డులు, పట్టాదారు పాసుపుస్తకాల మంజూరులో రెవెన్యూ శాఖలో అవకతవకలకు పాల్పడుతున్నారని ఈ రెండు గ్రామాల్లో ప్రజలు ఆరోపించారు. ప్రధానంగా వీఆర్వోలపై నిరసనలు వెల్లువెత్తాయి. ప్రధాన శాఖల అధికారులు మినహా ఇతర శాఖల అధికారులు గ్రామసభలకు హాజరు కావడం లేదు. కొంతమంది వచ్చి రిజిస్టరులో సంతకం చేసిన అనంతరం వెనుదిరగటం రెండు రోజులుగా కన్పించింది.

పట్టణంలో... పెడన 3, 4, 5 వార్డుల్లో జన్మభూమి గ్రామసభలు జరిగాయి. 4, 5 వార్డుల్లో జరిగిన కార్యక్రమాలకు మచిలీపట్నం ఆర్డీవో జె.ఉదయభాస్కరరావు హాజరై ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. నాలుగో వార్డులో జరిగిన గ్రామసభ సందర్భంగా అక్కడి కౌన్సిలర్, మున్సిపల్ వైస్ ఛైర్మన్ అబ్దుల్ ఖయ్యూం అదే వార్డు పరిధిలో డంపింగ్ యార్డు సమస్యను వెలుగులోకి తీసుకొచ్చారు. ఈ స్థలంలో ప్రభుత్వ గృహాలు (జీ+2) నిర్మించాలని ప్రతిపాదించగా మున్సిపల్ ఛైర్మన్ ఆనందప్రసాద్ అవరోధాలు కల్పిస్తున్నారని విమర్శించారు. దీనిపై స్పందించిన ఛైర్మన్ మాట్లాడుతూ జీ+2 తరహా నివాసాలు నిర్మిస్తే చేనేత వృత్తి చేసుకొనే కుటుంబాలకు పనికిరావన్న కారణంగానే వెనుకంజ వేస్తున్నామని వివరించారు. వ్యక్తిగత నివాసాలు నిర్మిస్తే ఉపయుక్తంగా ఉంటాయని అన్నారు. ఇలా ఇద్దరి మధ్యా కొద్దిసేపు వాదోపవాదాలు జరిగాయి. మున్సిపల్ కమిషనర్ టి.నాగేశ్వరరావు. డిప్యూటీ తహసీల్దారు కుమార్, కౌన్సిలర్లు బూసం ఆనందరావు, మెహరున్నీసా, పట్టణ తెదేపా అధ్యక్షుడు యక్కల శ్యామలయ్య పాల్గొన్నారు.

మల్లవోలు (గూడూరు): ప్రతి గ్రామాన్ని ప్రగతిపథంలో పయనింపచేసే దిశగా ప్రభుత్వం కృషి చేస్తుందని మాజీ ఉపసభాపతి బూరగడ్డ వేదవ్యాస్ అన్నారు. జన్మభూమి కార్యక్రమంలో భాగంగా బుధవారం రామరాజుపాలెం, ఆకుమర్రు, మల్లవోలు గ్రామాల్లో సభలు నిర్వహించారు. ప్రజల వద్దకే పాలన అందించే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందని ఆయన తెలిపారు. ఎంపీపీ కాసగాని శ్రీనివాసరావు మాట్లాడారు. రేషన్ కార్డులు, పింఛన్లు, చంద్రన్న కానుకలు పంపిణీ చేశారు. ఎంపీడీవో పి.పద్మ అధ్యక్షతన జరిగిన సభల్లో ఆయా గ్రామాల సర్పంచులు గంజాల వెంకటేశ్వరమ్మ, బొల్లా అంకాలరావు, పర్ణం అరుణశ్రీ, జడ్పీటీసీ మాజీ సభ్యుడు అంబటి కాంతారావు, మండల ప్రత్యేక అధికారి పీఎస్సార్ ప్రసాదు, తదితరులు ప్రసంగించారు.

ఒక తడికి నీరివ్వండి : మల్లవోలుతోపాటు వివిధ ప్రాంతాల్లో రైతులు వేరుశనగ సాగు చేస్తున్నారని, దీంతోపాటు అపరాలకు కూడా ఒకతడి నీరు అందిస్తే మంచి దిగుబడులు సాధించడానికి అవకాశం ఉంటుందని ఆయాప్రాంతాల రైతులు కోరారు. ఈ విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి నీళ్లు వదిలేలా చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు.

నిడమర్రు (కృత్తివెన్ను గ్రామీణం): నిడమర్రు (కృత్తివెన్ను), న్యూస్‌టుడే: సమస్యల పరిష్కార వేదిక జన్మభూమి కార్యక్రమమని ఎస్సీ కార్పొరేషన్ ఈడీ, మండల ప్రత్యేక అధికారి ఎన్.వి.వి.సత్యనారాయణ అన్నారు. నిడమర్రు పంచాయతీ పెదగొల్లపాలెం పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచి బస్వాని బంగార్రాజు అధ్యక్షతన నిర్వహించిన జన్మభూమి గ్రామసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. రేషన్ కార్డులు, చంద్రన్న కానుకలు పంపిణీ చేశారు. ఎంపీపీ వలవల సత్యనారాయణ, జడ్పీటీసీ సభ్యుడు ఒడుగు తులసీరావు, ఏఎంసీ ఛైర్మన్ గుడిశేవ మహాలక్ష్మి, వైస్ ఎంపీపీ తమ్ము మురళీకృష్ణ, ఎంపీటీసీ సభ్యురాలు జల్లా విజయలక్ష్మి, నీటి సంఘం అధ్యక్షుడు బొర్రా ఏడుకొండలు, ఉపసర్పంచి బోయిన సత్యనారాయణ, తహసీల్దారు విజయ్‌భరత్‌రెడ్డి, ఏపీవో సుభాషిణి, ఎంఈవో సుబ్రహ్మణ్యేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి నాగబాబు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు, డ్వాక్రా మహిళలు, తదితరులు పాల్గొన్నారు.


రామరాజుపాలెం సభలో మాట్లాడుతున్న వేదవ్యాస్


పెడన నాలుగో వార్డులో మహిళకు రేషన్ కార్డు అందజేస్తున్న ఛైర్మన్ ఆనందప్రసాద్, వైస్‌ఛైర్మన్ ఖయ్యూం తదితరులు

ప్రతి పేదవానికి సంక్షేమ ఫలాలు

మణిమేశ్వరం (బంటుమిల్లి), న్యూస్‌టుడే: ప్రతి పేదవానికి సంక్షేమ ఫలాలు అందే విధంగా రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుందని శాసనసభ్యుడు కాగిత వెంకట్రావు అన్నారు. బుధవారం మణిమేశ్వరం గ్రామంలో నిర్వహించిన జన్మభూమి - మా ఊరు గ్రామసభలో ఆయన పాల్గొన్నారు. పార్టీలతో సంబంధం లేకుండా పేదరికమే కొలమానంగా కుటుంబ అవసరాలనుబట్టి సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామన్నారు. శాసనసభ మాజీ ఉపసభాపతి బూరగడ్డ వేదవ్యాస్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కష్టించి పనిచేస్తూ అందరినీ అదే బాటలో నడిపిస్తున్నారని అన్నారు. గ్రామసభలో పింఛన్లు, సంక్రాంతి చంద్రన్న కానుక, రేషన్ కార్డులను లబ్ధిదారులకు ఆయన అందజేశారు. ఎంపీడీవో కళావతి గ్రామసభను నడిపించగా, సర్పంచి దింటకుర్తి మధుసూదనరావు, బంటుమిల్లి మండల పరిషత్ మాజీ అధ్యక్షుడు పంచకర్ల శివశంకరరావు, జడ్పీటీసీ సభ్యురాలు సభ్యురాలు కరుణజ్యోతి, జడ్పీటీసీ మాజీ సభ్యుడు అంబటి కాంతారావు, బూరగడ్డ శ్రీకుమార్, తెదేపా మండల అధ్యక్షుడు ఇల్లూరి లీలాకృష్ణ, తెలుగు రైతు అధ్యక్షుడు బొర్రా కాశీ, జొన్నలగడ్డ కొండ పలువురు అధికారులు పాల్గొన్నారు. ఉదయం కొర్లపాడులో నిర్వహించిన గ్రామసభలో సర్పంచి బోడావుల గాంధీ పాల్గొన్నారు.


పెదగొల్లపాలెం పంచాయతీ కార్యాలయం వద్ద అధికారులు, ప్రజాప్రతినిధులు

ఇళ్ల మంజూరులో అన్యాయమంటూ నిలదీత


హౌసింగ్ ఏఈ విజ్జేశ్వరరావును ప్రశ్నిస్తున్న ప్రజలు

పెదతుమ్మిడి (బంటుమిల్లి): ఇళ్ల మంజూరులో నిబంధనలు పక్కనపెట్టి ఇష్టారాజ్యంగా వ్యవహరించారంటూ పెదతుమ్మిడి జన్మభూమి సభలో పలువురు ఆరోపించారు. నిబంధనల మేరకు మంజూరయ్యాయంటూ హౌసింగ్ ఏఈ విజ్జేశ్వరరావు ఇచ్చిన సమాధానంతో ప్రజలు సంతృప్తి చెందలేదు. సిఫార్సుల మేరనే ఇచ్చారంటూ సీపీఎం నాయకులు ఆరోపించారు. ఇళు కట్టుకునేందుకు ముందుకు వచ్చిన వారికే మంజూరు చేశామని ఏఈ పేర్కొన్నారు. గ్రామంలో పదేళ్లుగా తాగు నీటి సమస్య ఉందని, చెరువు సామర్థ్యం సరిపోవటం లేదని, పూర్తిస్థాయిలో నీరందటం లేదని సర్పంచి సంపూర్ణ ఆందోళన వెలిబుచ్చారు. అంగన్‌వాడీ కేంద్రాలకు సరఫరా చేసిన వంటపాత్రలను అధిక ధరలకు కొనుగోలు చేశారంటూ గ్రామసభలో ఆరోపణలు వచ్చాయి. దరఖాస్తులు చేసుకున్నవారిలో ఇద్దరు మినహా అందరికీ రేషన్ కార్డులు మంజూరయినట్లు తహసిల్దారు శేఖర్ తెలిపారు. బంగారుతల్లి పథకంలో నగదు అందటం లేదని ఫిర్యాదులురాగా ఐసీడీఎస్ అధికారులు సమాధానం చెప్పలేకపోయారు. గ్రామంలో 14 వర్మీకంపోస్టు యానిట్లు నిర్మించామంటూ ఎన్‌ఆర్‌ఈజీఎస్ సాంకేతిక సలహాదారు శ్రీనివాస్ పేర్కొనగా, ఒక్క యూనిట్టు చూపిండండంటూ ప్రజలు నిలదీశారు. బండ్లగూడెం రొడ్డు వేసి అంచుల్లో గ్రావెల్ వేయకపోవడం వల్ల ప్రమాదం జరిగి ఒక వ్యక్తి మరణించాడంటూ గ్రామస్థులు సభ దృష్టికి తీసుకువచ్చారు. మండల ప్రత్యేక అధికారిణి నాగమణి, ఎంపీపీ వనవలమ్మ, బొల్లా వెంకన్న, ఎంఈవో ప్రసాద్ పాల్గొన్నారు.

విభిన్నంగా ఆలోచిస్తే విజయఫలం

జడ్పీ హైస్కూలు విద్యార్థులకు వ్యక్తిత్వ వికాస సదస్సు


విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న చక్రవర్తి

పెడన, న్యూస్‌టుడే: ఒక విషయాన్ని విభిన్నకోణంలో ఆలోచిస్తే జీవితంలో విజయఫలాలను అందుకోవటం సులభతరం అవుతుందని కౌన్సెలింగ్ సైకాలజిస్ట్ విడియాల చక్రవర్తి అన్నారు. పెడనలోని కొత్తపేట భట్ట జ్ఞానకోటయ్య జిల్లా పరిషత్తు హైస్కూలు విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసంపై అవగాహన కల్పించారు. పెడనకు చెందిన బళ్ల రోహిత్ సాయి సూర్యకాంత్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ సదస్సులో చక్రవర్తి పాల్గొని విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. లక్ష్యం, దశ, దిశలను నిర్ణయించుకోవటంలో ఆలోచన సమగ్రంగా ఉండాలన్నారు. లక్ష్యాన్ని ఎంచుకొని సంకల్పంతో ముందుకు సాగితే విజయం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. విద్యార్థులను ప్రోత్సహిస్తే మాత్రం విజయం సాధించటం ఖాయమని చెప్పారు. విద్యార్థులు చెడు ఆలోచనలకు దూరంగా ఉండాలని, ఆధ్యాత్మిక చింతనను కూడా నిర్లక్ష్యం చేయవద్దని సూచించారు. చదువుకు సంబంధించి ముందంజలో ఉండాలంటే ప్రతి నిమిషాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఒక వ్యక్తి జీవితంపై 8 అంశాలు ప్రభావితమవుతాయని, కఠోర శ్రమ, ప్రణాళిక విజయానికి సోపానమని స్పష్టం చేశారు. హెచ్‌ఎం జ్యోతి, అగస్త్యేశ్వరస్వామి దేవస్థానం అధ్యక్షుడు బళ్ల ప్రసాద్, కౌన్సిరల్ యర్రా నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థి దశ నుంచే సేవాభావం పెంపొందించుకోవాలి


సమావేశంలో మాట్లాడుతున్న చలమలశెట్టి నరసింహారావు

పోలవరం (గూడూరు), న్యూస్‌టుడే: విద్యార్థి దశనుంచే సేవాభావం పెంపొందించుకోవాలని కృష్ణా విశ్వవిద్యాలయ ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త డాక్టరు సీఎం వినయ్‌కుమార్ అన్నారు. మచిలీపట్నం లేడియాంప్తిల్ కళాశాల జాతీయ సేవా పథక విభాగం ఆధ్వర్యంలో పోలవరం, ఐదుగుళ్లపల్లి గ్రామాల్లో సేవా శిబిరాలను బుధవారం ప్రారంభించారు. ప్రతి ఒక్కరూ సేవాతత్పరత అలవరచుకోవాలన్నారు. గ్రామ ప్రముఖుడు చలమలశెట్టి నరసింహారావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తోటివారికి సాయం అందించడం తమవంతు బాధ్యతగా గుర్తించాలన్నారు. కళాశాల ప్రిన్సిపల్ తలశిల దామోదర్ అధ్యక్షత వహించిన కార్యక్రమంలో సర్పంచులు కారుపర్తి రత్నం, యక్కటి రవికుమార్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి లంకిశెట్టి హరనాధ్‌బాబు తదితరులు ప్రసంగించారు. తొలిరోజు విద్యార్థులు ఆయా గ్రామాల్లో స్వచ్ఛత కార్యక్రమాలు నిర్వహించారు.

సినిమాల

విస్సన్నపేట:
వెంకటేశ్వర : ఎంసీఏ (మిడిల్ క్లాస్ అబ్బాయి)
శ్రీనివాస : 2కంట్రీస్

తిరువూరు: న్యూప్యాలెస్ - 2 కంట్రీస్
శ్రీవెంకట్రామ- ఎంసీఏ (మిడిల్ క్లాస్ అబ్బాయి)
శ్రీవెంకటేశ్వర- హలో **శ్రీశ్రీకృష్ణ-** ఒక్కక్షణం

తిరువూరు

గ్యాస్ సమాచారం

ఏజెన్సీ పేరు	బుకింగ్‌తేదీ	డెలివరీ తేదీ	వెయిటింగ్
రఘు ఇండేన్ (తిరువూరు) గ్యాస్ ఏజెన్సీ, 08673 252208	03	04	524
వాసవీ ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ (విస్సన్నపేట) ఫోన్ నెం.: 08673 272977	03	10	14

ఆరోపణలు.. సవాళ్లు

జన్మభూమి సభలో పాలక,ప్రతిపక్ష సభ్యుల మధ్య వాగ్వాదం



వినగడప సభలో ఎమ్మెల్యే రక్షణనిధి, ఎంపీపీ శ్రీనివాసరావు మధ్య వాగ్వాదం

వినగడప(గంపలగూడెం), న్యూస్‌టుడే: ఈసారి చంద్రబాబునాయుడు పాలన బాగోలేదని తిరువూరు ఎమ్మెల్యే రక్షణనిధి చేసిన ఆరోపణలపై పాలకపక్షం, ప్రతిపక్షం సభ్యుల మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. పరస్పరం తీవ్ర ఆరోపణలు చేసుకుంటూ సవాళ్లు విసురుకున్నారు. మండలంలోని వినగడపలో బుధవారం నిర్వహించిన ఐదో విడత జన్మభూమి గ్రామసభలో ఎమ్మెల్యే రక్షణనిధి పాల్గొని మాట్లాడుతూ గంపలగూడెం మండలంలో ఇసుక అక్రమ రవాణా యథేచ్ఛగా సాగుతోందని, ప్రభుత్వ పథకాల అమల్లో వివక్ష పాటిస్తున్నారని ఆరోపించారు. దీనికి ఆగ్రహించిన ఎంపీపీ కె.శ్రీనివాసరావు విచారణకు తాను సిద్ధమేనని సవాల్ విసరడంతో ఎమ్మెల్యే తీవ్రంగా స్పందించారు. గంపలగూడెం మండలంలో ఇసుక అక్రమ రవాణా యథేచ్ఛగా సాగుతోందని, ఆధారాలతో రుజువు చేస్తానని రక్షణనిధి అన్నారు. ఎమ్మెల్యేగా తాను నియోజకవర్గానికి చెందిన 30 మందికి సిఫారసు చేస్తే ఒక్కరికి పైసా ఇవ్వలేదని, తెదేపా వారు సిఫారసు చేస్తే వెంటనే ఆర్థిక సాయం విడుదల చేస్తుండటం వివక్ష కాదా అని ఆయన ప్రశ్నించారు. తెదేపా మండల అధ్యక్షులు రేగళ్ల వీరారెడ్డి జోక్యం చేసుకుని వైఎస్.రాజశేఖర్‌రెడ్డి పాలనలోనూ అవినీతి చోటుచేసుకుందని విమర్శించారు ఇళ్లు, మరుగుదొడ్ల నిర్మాణాల్లో గత ప్రభుత్వం దోచుకుందని తెదేపా నాయకులు ఆరోపించగా, ఇప్పుడు పథకాల అమల్లో తెదేపా నాయకులు వివక్ష పాటిస్తున్నారని వైకాపా వర్గీయులు ప్రత్యారోపణ చేశారు. పరస్పరం పథకాల అమలుపై సవాళ్లు విసురుకున్నారు. డీసీఎంఎస్ డైరెక్టర్ సీహెచ్.రాజేశ్వరరావు, ఎన్నెస్పీ పీసీ అధ్యక్షుడు వై.పుల్లయ్యచౌదరి జోక్యం చేసుకుని సర్దిచెప్పారు.

చర్యలు తీసుకోండి

ప్రభుత్వం అమలు చేస్తున్న గృహాలు, వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకునే పేదలకు నిరభ్యంతరంగా ఇసుక అందించాలని ఎమ్మెల్యే రక్షణనిధి స్పష్టం చేశారు. వ్యాపారాల కోసం అక్రమంగా ఇసుక తరలించే వారిపై చర్యలు తీసుకోవాలని తహసీల్దారు షాకీరున్నీసాబేగం, ఎస్సై శివ రామకృష్ణకు ఆయన సూచించారు. జడ్పీటీసీ సభ్యుడు డి.వెంకటకృష్ణారావు, వివిధ శాఖల అధికారులు మాట్లాడారు. సీడీపీవో లలితకుమారి ఆధ్వర్యంలో నిర్వహించిన గర్భిణులకు సీమంతం, చిన్నారులకు బోగిపండ్లు పోసిన వేడుకల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

కొత్తపల్లి, లింగాలలో సమస్యలపై ఆరా

మండలంలోని కొత్తపల్లి, లింగాల గ్రామాల్లో నిర్వహించిన జన్మభూమి గ్రామసభల్లో ఎమ్మెల్యే రక్షణనిధి పాల్గొని సమస్యలపై ఆరాతీశారు. శాఖలవారీగా గ్రామాల్లో అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలపై సమీక్షించారు. సర్పంచి ఎన్.వెంకట్రావమ్మ, తెదేపా జిల్లా కార్యదర్శి వై.నాగమల్లేశ్వరరావు, మండల అధ్యక్షుడు వీరారెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు జి.వెంకటేశ్వరరెడ్డి, కొత్తపల్లి ఆనంద్‌స్వరూప్ పాల్గొన్నారు. లింగాలలో ఇన్‌ఛార్జి సర్పంచి జి.అంజమ్మ, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.



మారేపల్లిలో మాట్లాడుతున్న తహసీల్దార్ సురేష్‌కుమార్

సద్వినియోగం చేసుకోవాలి

మారేపల్లి (ఎ.కొండూరు), న్యూస్‌టుడే: ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమపథకాలను సద్వినియోగం చేసుకొని అభివృద్ధి పథంలోకి రావాలని తహసీల్దార్ ఎం. సురేష్‌కుమార్ సూచించారు. మండలంలోని మారేపల్లిలో బుధవారం జన్మభూమి-మాఊరు గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామస్థులు తమ సమస్యలను లిఖిత పూర్వకంగా తమకు తెలియజేస్తే సమస్యను బట్టి పరిష్కారానికి తగు చర్యలు తీసుకుంటామని చెప్పారు. సర్పంచి ఇండ్ల రమాదేవి, ఉప ఎంపీపీ గొల్లపూడి శ్రీదేవి, తాళ్లూరి నాగేశ్వరరావు, అధికారులు ఈవోపీఆర్డీ ఝాన్సీరాణి, వీఆర్వోలు మధుబాబు, డేవిడ్‌రాజు, కుమార్, నాగుల్‌మీరా, తదితరులు పాల్గొన్నారు.



తిరువూరు గ్రామసభలో మాట్లాడుతున్న జయప్రకాశ్‌నారాయణ



వామకుంట్లలో రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్న ఎంపీపీ వెంకటేశ్వరరావు, జడ్పీటీసీ సభ్యురాలు విజయబిందు

రాష్ట్రాభివృద్ధికి నిరంతర కృషి

తిరువూరు, న్యూస్‌టుడే: దేశంలోనే ఆంధ్రప్రదేశ్‌ను తలమానికంగా నిలిపేందుకు సీఎం చంద్రబాబు నిరంతరం కృషి చేస్తున్నారని కల్లుగీత కోఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్ తాతా జయప్రకాశ్‌నారాయణ తెలిపారు. పట్టణంలో మూడోవార్డు, మండలంలోని వావిలాలలో బుధవారం జరిగిన జన్మభూమి గ్రామసభల్లో ఆయన పాల్గొన్నారు. మాజీ ఎమ్మెల్యే నల్లగట్ల స్వామిదాసు, ఏఎంసీ మాజీ ఛైర్మన్ తాళ్లూరి రామారావు, ఛైర్‌పర్సన్ ఎం.కృష్ణకుమారి, ఫ్లోర్‌లీడర్ రామవరపు లక్ష్మణరావు, ఎంపీపీ గద్దె వెంకటేశ్వరరావు, జడ్పీటీసీ సభ్యురాలు కిలారు విజయబిందు తదితరులు ప్రసంగించారు. కార్యక్రమంలో నోడల్ అధికారి వెంకటేశ్వరరావు, కమిషనర్ బి.శ్రీనివాసరావు, తహసీల్దార్ విజయ్‌కుమార్, ఎంపీడీవో వెంకటరమణ కౌన్సిలర్లు, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.



కొండపర్వలో డ్వాక్రా రుణాల చెక్కును మహిళలకు అందజేస్తున్న అధికారులు



సభలో వివాదం లేకుండా సముదాయిస్తున్న తెదేపా నాయకులు రాజేశ్వరరావు, పుల్లయ్యచౌదరి

'త్వరలో నివేశన స్థలాల కేటాయింపు'

వామకుంట్ల (తిరువూరు): మండల పరిధిలో లబ్ధిదారులకు నివేశన స్థలాలను త్వరలో కేటాయించటానికి సన్నాహాలు చేస్తున్నట్లు ఎంపీపీ గద్దె వెంకటేశ్వరరావు తెలిపారు. వామకుంట్లలో బుధవారం జన్మభూమి గ్రామసభలో ఆయన పాల్గొన్నారు. జడ్పీటీసీ సభ్యురాలు కిలారు విజయబిందు, జడ్పీ కోఆప్షన్ సభ్యుడు పుష్పరాజ్, మండల తెదేపా అధ్యక్షుడు దొడ్డా లక్ష్మణరావు, సర్పంచి గోదా మంగమ్మ, ఎంపీటీసీ సభ్యుడు బండి పార్థసారథి, తదితరులు పాల్గొన్నారు.

పారదర్శక పాలనకు ప్రభుత్వం శ్రీకారం

కొండపర్వ (విస్సన్నపేట), న్యూస్‌టుడే: పారదర్శక పాలనను ప్రజల ముందు ఉంచేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని పలువురు అధికారులు తెలిపారు. కొండపర్వ పంచాయతీ కార్యాలయం, చంద్రుపట్ల ఆర్సీఎం పాఠశాల ప్రాంగణాల్లో జన్మభూమి గ్రామసభల్లో పాల్గొన్న అధికారులు పలుపథకాల గురించి ప్రజలకు వివరించారు. కొండపర్వలో పశువైద్యుని నియామకం, నిలిచిపోయిన వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం తదితర సమస్యలను ప్రజలు ప్రస్తావించారు. పశువైద్య సేవలు గ్రామంలో అందుబాటులో ఉంచుతామని పశువైద్యాధికారి స్వప్న, వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలన్నీ పూర్తి చేయించేందుకు చొరవ తీసుకుంటామని ఎంపీడీవో జి.రాణి హామీ ఇచ్చారు. మండల ప్రత్యేకాధికారి వరప్రసాదరావు అధ్యక్షతన జరిగిన ఈ సభల్లో జడ్పీటీసీ సభ్యురాలు మట్టా ధనలక్ష్మి, ఎంపీపీ భూక్యా రాణి, ఆయా గ్రామాల సర్పంచులు మట్టా సుజాత, కాటూరి మరియమ్మ, తహసీల్దారు డి.రాజ్యలక్ష్మి, సీడీపీవో కె.ఇందిరాకుమారి, గ్రామీణాభివృద్ధి అధికారి శంకర్రావు తదితరులు పాల్గొన్నారు. మండల తెదేపా అధ్యక్షుడు శ్రీనివాసరావు, మాజీ ఎంపీపీ మాగంటి కృష్ణమోహన్, జిల్లా తెదేపా నాయకులు పాల్గొన్నారు.



చంద్రుపట్ల గ్రామసభలో మాట్లాడుతున్న తహసీల్దారు రాజ్యలక్ష్మి

మహిళలకు ప్రాధాన్యమివ్వాలి

పోలిశెట్టిపాడు(ఎ.కొండూరు),న్యూస్‌టుడే: ప్రభుత్వం నిర్వహించే ప్రతి కార్యక్రమంలో మహిళలకు ప్రాధాన్యమివ్వాలని ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యురాలు నల్లగట్ల సుధారాణి సూచించారు. మండలంలోని పోలిశెట్టిపాడులో బుధవారం జన్మభూమి- మాఊరి గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళా సాధికారతే ధ్యేయంగా ప్రభుత్వం కృషి చేస్తూ మహిళలకు పెద్ద పీటవేస్తోందన్నారు. ఎంపీపీ వాసం మునియ్య, తెదేపా మండల అధ్యక్షుడు అలవాల రమేష్‌రెడ్డిలు మాట్లాడుతూ తెదేపా ప్రభుత్వం అధికారం చేపట్టినప్పటి నుంచి పలు సంక్షేమ పథకాలను విజయవంతంగా అమలుచేస్తోందన్నారు. ఐసీడీసీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో చిన్నారులకు పుట్టినరోజు వేడుకలు, బోగిపళ్లు, గర్భిణులకు సీమంతాలు చేసి వారికి చీర, సారె అందజేశారు. కార్యక్రమంలో సర్పంచి వి. యశోద, ఎంపీటీసీ సభ్యురాలు బి.గ్రేసమ్మ, పీఏసీఎస్ అధ్యక్షులు ఎ.శ్రీనివాసరెడ్డి, గడ్డి కృష్ణారెడ్డి, ఎ.చెన్నారెడ్డి, జన్మభూమి కమిటీ సభ్యులు జి.రాంప్రసాద్‌రెడ్డి, అధికారులు ఎంపీడీవో ఏఎన్‌వీ నాంచారరావు, మండల ప్రత్యేకాధికారి కిషన్‌సింగ్, తదితరులు పాల్గొన్నారు.



గర్భిణులకు సీమంతం చేస్తున్న సుధారాణి, ప్రజాప్రతినిధులు అధికారులు

చిన్నారులకు భోజన వసతి

రాజుపేట(తిరువూరు), న్యూస్‌టుడే: లయన్స్‌క్లబ్ వ్యవస్థాపకుడు మెల్విన్‌జోన్స్, అంతర్జాతీయ అధ్యక్షుడు నరేశ్‌అగర్వాల్ పుట్టినరోజు సందర్భంగా జిల్లా గవర్నర్ సాయివరప్రసాద్ పిలుపు మేరకు తిరువూరు లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో 13 వరకు జరిగే సామాజికసేవా కార్యక్రమాలను బుధవారం ప్రారంభించారు. దీనిలో భాగంగా స్థానిక ఐడియాస్ సేవా సంస్థ ఆశ్రమంలో ఆశ్రయం పొందుతున్న చిన్నారులకు మొదటి రోజు భోజన వసతి కల్పించారు. భగవాన్ రమణ మహర్షి ఆశ్రమానికి చెందిన వృద్ధులు, వికలాంగులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో క్లబ్ ప్రతినిధులు రాధాకృష్ణ, భాస్కరరావు, కృష్ణమోహన్, రాజారావు, ప్రకాశరావు, రాములు తదితరులు పాల్గొన్నారు.

వృద్ధాశ్రమానికి వితరణ

ఊటుకూరు(గంపలగూడెం), న్యూస్‌టుడే: మండలంలోని ఊటుకూరుకు చెందిన వాసవీ, వనిత, కన్యకా క్లబ్బుల సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం రాజులదేవరపాడు అమ్మానాన్న వృద్ధాశ్రమానికి రూ.2వేల విలువైన నిత్యావసర వస్తువులు వితరణగా అందించారు. పి.నరసింహారావు 26 రకాల వంట వస్తువులు అందజేశారు. క్లబ్బుల ప్రతినిధులు సర్వేశ్వరరావు, నాగేంద్రరావు, స్వాతి, యుగంధర్, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

బస్సు ఢీకొని ఒకరికి గాయాలు

పాతతిరువూరు(తిరువూరు): స్థానిక భగత్‌సింగ్‌నగర్ సమీపంలో బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి తీవ్రంగా గాయపడ్డారు. మండలంలోని చిట్టేలకు చెందిన గుర్రం నరసింహారావు పట్టణంలో పనిముగించుకుని తిరిగి ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా ఆర్టీసీ బస్సు ఢీకొంది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన నరసింహారావును చికిత్స నిమిత్తం ప్రాంతీయ వైద్యశాలకు తరలించారు. ఈ మేరకు సెక్టార్-1 ఎస్సై పి.లోవరాజు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

సీపీఎస్ రద్దు చేయాలని వినతి

పోలిశెట్టిపాడు(ఎ.కొండూరు), న్యూస్‌టుడే: సీపీఎస్‌ను రద్దు చేసి పాత పింఛన్ విధానాన్ని అమలు చేయాలని కోరుతూ యూటీఎఫ్ ఆధ్వర్యంలో ప్రజాప్రతినిధులకు వినతిపత్రం అందజేశారు. బుధవారం సానిక జడ్పీపాఠశాలలో జన్మభూమి-మాఊరు గ్రామసభకు హాజరైన ఎంపీపీ వాసం మునియ్యకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ నాయకులు బి.సూర్య, ఇసాక్ తదితరులు పాల్గొన్నారు.

తిరువూరు

బెల్లం అక్రమ రవాణాపై పోలీసుల దాడులు



బెల్లం అక్రమంగా తరలిస్తూ పట్టుబడిన నిందితులు

✦ 766 కిలోల బెల్లం, నాటుసారా తయారీ సామగ్రి స్వాధీనం
✦ ఐదుగురి అరెస్టు

విస్సన్నపేట, న్యూస్‌టుడే: విస్సన్నపేట పోలీసులు మంగళవారం రాత్రి వివిధ రహదారుల్లో నిర్వహించిన సోదాల్లో మూడు వాహనాల్లో అక్రమంగా తరలిస్తున్న బెల్లం, నాటుసారా తయారీ సామగ్రిని స్వాధీనం చేసుకుని, ఐదుగురు వ్యక్తులపై కేసులు నమోదు చేశారు. ఎస్ఐ బి.తులసీధర్ తెలిపిన వివరాలివీ... స్థానిక ఎ.కొండూరు రోడ్డులో నిర్వహించిన తనిఖీల్లో అంబేడ్కర్ కూడలి నుంచి ఎన్టీఆర్ కాలనీవైపు సుమారు 666 కిలోల బెల్లం, నాటుసారా తయారీకి సంబంధించిన అమ్మోనియా, పటిక వంటి పదార్థాలతో వెళుతున్న ఆటోను గుర్తించామన్నారు. నూజివీడు మండలం పోతురెడ్డిపల్లికి చెందిన ఆటో డ్రైవర్ యలమద్ది విజయబాబును, బెల్లం విక్రయదారు విస్సన్నపేటకు చెందిన వాగు సతీష్‌చంద్రను అరెస్టు చేశామన్నారు. వీరి నుంచి సుమారు రూ.35 వేల విలువైన నాటుసారా తయారీ సామగ్రిని కూడా స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. విస్సన్నపేట నుంచి పుట్రేల మీదుగా తిరువూరు వెళ్లే రహదారిలో నిర్వహించిన సోదాల్లో ఒక మోపెడ్, ఒక ద్విచక్ర వాహనం ద్వారా 50 కిలోలు చొప్పున బెల్లం తరలిస్తున్న ఇద్దరిని అరెస్టు చేశామన్నారు. ఇందులో ఎ.కొండూరు మండలం పడమటి మాధవరం గ్రామానికి చెందిన భూక్యా కృష్ణమూర్తి, ధారావతు పండు, విస్సన్నపేటకు చెందిన సాదు ఆనందరావును అరెస్టు చేసినట్లు ఆయన తెలిపారు. వీరి నుంచి మరో రూ.5 వేల విలువైన నాటుసారా తయారీ సామగ్రిని కూడా స్వాధీనం చేసుకున్నామన్నారు. పండుగ సందర్భంగా నాటుసారా తయారీ, విక్రయాలకు పాల్పడేందుకు అవకాశాలున్నందున ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్నామని చెప్పారు. నాటుసారా తయారీకి, విక్రయాలకు పాల్పడితే చట్టప్రకారం కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.



బెల్లం, నాటుసారా తయారీ పరికరాలతో పట్టుబడిన నిందితులను చూపుతున్న ఎస్ఐ తులసీధర్

ముగిసిన వాసవీమాత పారాయణం



వాసవీమాత పారాయణంలో పాల్గొన్న మహిళలు

ఊటుకూరు(గంపలగూడెం), న్యూస్‌టుడే: మండలంలోని ఊటుకూరు కోదండ రామాలయంలో గత 41 రోజులుగా నిర్వహిస్తున్న వాసవీమాత పారాయణం బుధవారంతో ముగిసింది. గ్రామానికి చెందిన వాసవీ వనితా క్లబ్ మహిళలు వాసవీ మాత పారాయణం భక్తిశ్రద్ధలతో ఆలపించారు. ముగింపు సందర్భంగా వాసవీమాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎన్.స్వాతి, జ్యోతి, రమాదేవి తదితరుల ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు. వృద్ధ దంపతులకు సత్కారం చేశారు.

ఇల్లు దహనం చేశారంటూ ఫిర్యాదు

గంపలగూడెం, న్యూస్‌టుడే: గంపలగూడెంలో తన ఇంటికి నిప్పంటించి దహనం చేశారని విశ్రాంత ఉపాధ్యాయులు గట్టిగుండే ప్రకాశం బుధవారం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ సంఘటన సోమవారం చోటు చేసుకోగా ఇందులో కొందరు వ్యక్తులపై అనుమానం ఉందంటూ ఫిర్యాదులో పేర్కొన్నారు. స్థల వివాదం నేపథ్యంలోనే తన ఇంటిని దహనం చేశారని ఫిర్యాదులో తెలిపారు.

బాధితులను ఆదుకుంటాం

ఎ.కొండూరు: అగ్ని ప్రమాద బాధితులను ఆదుకోవాలని ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యురాలు నల్లగట్ల సుధారాణి విజ్ఞప్తి చేశారు. గ్రామానికి చెందించిన పులిచర్ల పుల్లారావు, బండి వీరమ్మల పూరిల్లు, బడ్డీ కొట్టు అగ్నిప్రమాదంలో కాలిపోయి నష్ట వాటిల్లింది. ప్రమాదంలో పూర్తి నిరాశ్రయులుగా మారిన బాధితులను బుధవారం ఆమె పరామర్శించి ప్రభుత్వ పరంగా సహాయం అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

వాసవీ క్లబ్ నూతన కార్యవర్గం



సూర్య ప్రకాషరావు

గోసవీడు(గంపలగూడెం), న్యూస్‌టుడే: మండలంలోని గోసవీడులో బుధవారం నిర్వహించిన వాసవీక్లబ్ సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా నేరెళ్ల సూర్య ప్రకాషరావు, కార్యదర్శిగా ఎస్.శ్రీనివాసరావు, కోశాధికారిగా ఎన్.నగేష్ మరో 27 మంది సభ్యులుగా ఎన్నికయ్యారు. క్లబ్ డిప్యూటీ గవర్నర్ కె.ప్రసాదరావు, ప్రాంతీయ అధ్యక్షులు నూకల లక్ష్మణరావు, ఆర్యవైశ్య సంఘం నాయకులు కె.రామకృష్ణ, వజినేపల్లి వెంకటేశ్వరరావు, సముద్రాల నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.



తిరువూరులో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి నివాళులు



విస్సన్నపేట: ఉపాధ్యాయునులకు సన్మానం



తిరువూరు బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో..

మహిళల విద్యావ్యాప్తికి సావిత్రిబాయి పూలే కృషి

లక్ష్మీపురం, మల్లేల (తిరువూరు), న్యూస్‌టుడే: తొలి ఉపాధ్యాయనిగా గుర్తింపు తెచ్చుకున్న సావిత్రిబాయి పూలే మహిళల విద్యా వ్యాప్తికి ఎనలేని కృషి చేశారని బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు రామడుగు రామకోటాచారి తెలిపారు. స్థానిక కార్యాలయంలో బుధవారం సావిత్రిబాయిపూలే జయంతి వేడుకలు నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. నాయకులు కాలసాని నాగేశ్వరరావు, నాయుడు రామకృష్ణ, చిల్లపల్లి నరసింహారావు, టి.ఆంజనేయులు, మందా రామకృష్ణ, ఆర్.రాజేంద్రప్రసాద్, ఎం.నాగేంద్ర, బత్తుల శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు. మండలంలోని లక్ష్మీపురం, మల్లేల, అక్కపాలెం, వామకుంట్ల, చిట్టేల, మునుకుళ్ల, ముష్టికుంట్ల, తిరువూరు పాఠశాలల్లో మహిళా ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించారు. పాఠశాలల్లో ఉపాధ్యాయనులకు పుష్పగుచ్ఛాలు అందజేసి, శాలువాలు కప్పి సన్మానించారు. మహిళల హక్కులు, సామాజిక సమస్యలపై మహిళల్లో చైతన్యం తీసుకువచ్చేందుకు మహిళా సంఘాన్ని సావిత్రిబాయి స్థాపించారని వక్తలు తెలిపారు. మహిళల సాధికారత కోసం కృషి చేసిన సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

గంపలగూడెం: ప్రముఖ సంఘ సంస్కర్త, తొలి మహిళా ఉపాధ్యాయని సావిత్రీబాయి పూలే జయంతి కార్యక్రమాలను పీఆర్‌టీయూ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. మండల పరిధిలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, జడ్పీ ఉన్నత, ఎయిడ్ పాఠశాలల్లో పనిచేస్తున్న 113 మంది మహిళా ఉపాధ్యాయనులను శాలువలతో సత్కరించారు. ఊటుకూరులో డీసీఎంఎస్ డైరెక్టర్ చెరుకూరి రాజేశ్వరరావు, వినగడపలో మండలాధ్యక్షుడు కోటగిరి శ్రీనివాసరావు, సత్యాలపాడులో ఎన్నెస్పీ పీసీ అధ్యక్షుడు యనమద్ది పుల్లయ్యచౌదరి, గంపలగూడెంలో జడ్పీటీసీ సభ్యుడు దిరిశాల వెంకటకృష్ణారావు పాల్గొని పీఆర్‌టీయూ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో ఉపాధ్యాయనులను సత్కరించారు. ఉపాధ్యాయ సంఘం నాయకులు బూరుగు జమలయ్య, వనం శ్రీనివాసరావు, వి.శేషిరెడ్డి, గోదా వెంకట్రామయ్య, ఎన్.సంజీవరెడ్డి, చిమటా గిరధర్‌గోపాల్, అచ్చం శ్రీనివాసరావు, ఎం.రమేష్, ఎ.సుధాకరరెడ్డి, ఎన్.వి.మురళీకృష్ణ, శ్రీనివాసరెడ్డి తదితరుల ఆధ్వర్యంలో సావిత్రీబాయి పూలే చిత్రపటాలకు నివాళులర్పించి, ఉపాధ్యాయనులకు సన్మాన కార్యక్రమాలు నిర్వహించారు.

పెదకొమిర (గంపలగూడెం): మండలంలోని పెదకొమిర శివారు తోటమూలలో యూటీఎఫ్ ఆధ్వర్యంలో బుధవారం సావిత్రీబాయి పూలే జయంతి నిర్వహించారు. పలువురు ఉపాధ్యాయనులను సత్కరించారు. సంఘం నాయకులు పి.వసంతరావు, ఎం.రవీంద్ర, పి.కష్ణయ్య, కె.వి.రత్నకుమార్, కె.శ్రీను, ఎన్.ధర్మరాజు తదితరులు పాల్గొని సావిత్రీబాయి పూలే చిత్రపటానికి నివాళులర్పించారు.

విస్సన్నపేట, న్యూస్‌టుడే: దేశంలో తొలి ఉపాధ్యాయని సావిత్రీబాయి పూలే జయంతిని విస్సన్నపేటలో పలుచోట్ల నిర్వహించారు. కొండపర్వ ఎంపీయూపీ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఇ.జయరాం ఆధ్వర్యంలో సావిత్రీబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. తెల్లదేవరపల్లి ఎంపీయూపీ (మెయిన్) పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు రంగా ఆధ్వర్యంలో ఉపాధ్యాయనులు వై.సరోజినిదేవి, జి.ధనలక్ష్మి, కె.సునీతను ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయులు కె.కమలాకర్, ప్రసాద్‌బాబు, గ్రామ ప్రముఖుడు గంగవెల్లి చలపతిరావు పాల్గొన్నారు.



ఊటుకూరులో సత్కారం అందుకున్న మహిళా ఉపాధ్యాయనులతో రాజేశ్వరరావు, పీఆర్‌టీయూ నాయకులు

నియోజకవర్గంలో నేడు

కోడూరు(ఎ.కొండూరు),న్యూస్‌టుడే: జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భాగంగా గురువారం మండలంలోని కోడూరు, గోపాలపురాల్లో గ్రామసభలు జరుగుతాయని ఎంపీడీవో ఏఎన్‌వీ నాంచారరావు తెలిపారు.

తిరువూరు, న్యూస్‌టుడే: తిరువూరు 7, 8వ వార్డులు, మండలంలోని మునుకుళ్ల, అక్కపాలెంలో గురువారం జన్మభూమి మా ఊరు గ్రామసభలు జరుగుతాయి.

✦ తిరువూరు పట్టణ, మండల పరిధిలో ఆత్మగౌరవ దీక్షల్లో భాగంగా గురువారం పిల్లలు, మహిళలు, యువతకు వేర్వేరుగా పోటీలు జరుగుతాయి.

పుట్రేల(విస్సన్నపేట) : పుట్రేల పంచాయతీ కార్యాలయం వద్ద ఉదయం 9గంటల నుంచి జన్మభూమి మాఊరు గ్రామసభ జరుగుతుందని విస్సన్నపేట ఎంపీడీవో జి.రాణి తెలిపారు. గ్రామంలోని ప్రజలంతా ఈ సభకు హాజరై, ప్రభుత్వం కల్పిస్తున్న సంక్షేమ పథకాల వివరాలను తెలుసుకోవాలని ఆమె సూచించారు.

గంపలగూడెం, న్యూస్‌టుడే: మండలంలోని మేడూరు వీరాంజనేయస్వామి ఆలయంలో భక్తులు హుండీల ద్వారా సమర్పించిన కానుకలను గురువారం లెక్కిస్తామని ఆలయ అధికారి జె.రాంబాబు తెలిపారు.

✦ మండలంలోని నెమలి, ఉమ్మడిదేవరపల్లి గ్రామాల్లో గురువారం జన్మభూమి గ్రామసభలు నిర్వహిస్తారు.

✦ గంపలగూడెం శివాలయంలో గురువారం అయ్యప్ప దీక్షాపరులకు ఇరుముడి కార్యక్రమం నిర్వహిస్తారు.

✦ గోసవీడు, అమ్మిరెడ్డిగూడెంలో గురువారం సంచార పశువైద్య శిబిరాలు నిర్వహిస్తారు.

రైతుబజార్‌లో కూరగాయల ధరలు (నిన్నటివి)

కైకలూరు (కిలో రూ.ల్లో): టమాట 12, వంకాయ 19, బెండ 24, పచ్చిమిర్చి 21, బీర 24, కాకర 20, క్యాలిఫ్లవర్ 12/10, క్యాబేజి 14, క్యారెట్ 43, దొండ 20, బంగాళదుంప 14, ఉల్లిపాయ 38, పొట్ల 10/8, దోస 18, సొర 10/8, గోరు చిక్కుడు 20, మునగ 8/7, చేమదుంప 33, ముల్లంగి 5, అరటి 6/5, కంద 24, కీరదోస 14, బీన్స్ 26, క్యాప్సికం 42, చిక్కుడు 30,

సినిమాలు

కైకలూరులో
విజయలక్ష్మి: ఎంసీఏ (మిడిల్ క్లాస్ అబ్బాయ్)
మాగంటి: హలో
ముదినేపల్లిలో **పూర్ణిమ:** హలో

ఉపాధ్యాయినులకు సన్మానం



యూటీఎఫ్ ఆధ్వర్యంలో సన్మానం పొందిన ఉపాధ్యాయినులు

ఆటపాక(కైకలూరు), న్యూస్‌టుడే: జాతీయ మహిళ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా బుధవారం ఆటపాకలోని బాలికల ఉన్నత పాఠశాలలో యూటీఎఫ్ ఆధ్వర్యంలో మహిళ ఉపాధ్యాయులను సన్మానించారు. మండలంలోని పలు పాఠశాలలకు చెందిన పి.విఠల్‌కుమారి, పద్మావతి, మహాలక్ష్మి, జగదాంబ, రజనీకుమారి, అనురాధాదేవిలను సన్మానించారు. కార్యక్రమంలో ఎంఈవో డి.రామారావు, యూటీఎఫ్ అధ్యక్ష, కార్యదర్శులు ఏసురత్నం, ఎం.రవిశంకర్, పలువురు ఉపాధ్యాయులు, సంఘ నేతలు తదితరులు పాల్గొన్నారు.

హలో ఈనాడు

కైకలూరు : 80085 74687, ముదినేపల్లి: 80085 74693
మండవల్లి: 70329 75435, కలిదిండి: 80086 11400
మీ ప్రాంతంలో సమస్యలను పైనెంబర్లకు ఫోన్ చేసి చెప్పాలి

న్యూస్‌టుడే, కైకలూరు

? గ్రామంలోని బీసీ వసతి గృహం ఎదుట మురుగు కాలువ పూడిక తీయకపోవడం వల్ల దుర్వాసన, దోమలతో చాలా ఇబ్బందిగా ఉంటుంది. **- రాజేష్, వసతి గృహ విద్యార్థి, కైకలూరు**

★ పరిశీలించి మురుగు కాలువ పూడిక తీయించి, దోమల నివారణకు మందు పిచికారి చేయిస్తాం.
- డి.లక్ష్మీనారాయణ, పంచాయతీ ఈవో

? గ్రామంలోని నాగేంద్రస్వామి ఆలయానికి వెళ్లే పుంతలో కొందరు కోడిపందేలను నిర్వహిస్తున్నారు.
- బాబూరావు, ఆచవరం

★ నిఘా ఉంచి కోడిపందేలు ఆడేవారిని పట్టుకుని కేసులు నమోదు చేస్తాం. **- గణేష్‌కుమార్, పట్టణ ఎస్సై.**

? బైపాస్ రోడ్డులోని పబ్లిక్ కులాయిల వద్ద దుస్తులు ఉతుకుతున్నారు. దీంతో మంచినీరు పట్టుకునే వారికి ఇబ్బందిగా ఉంటుంది. **- కొప్పుల సూరిబాబు, కైకలూరు**

★ పరిశీలించి తగు చర్యలు తీసుకుంటాం.
- నర్సిపల్లి అప్పారావు, సర్పంచి

గ్యాస్ సమాచారం

కలిదిండి, కైకలూరు, న్యూస్‌టుడే: భారత్ గ్యాస్ (శ్రీనివాస గ్యాస్ ఏజెన్సీ) ఆఫీస్ ఫోన్ 222470, 224033 జనవరి 5న నమోదు చేసుకున్న వారికి జనవరి 18న గ్యాస్ సరఫరా చేస్తారు. ✦ భారత్ గ్యాస్ (కనకదుర్గ గ్యాస్ ఏజెన్సీ) ఆఫీస్ ఫోన్: 222028. జనవరి 5న నమోదు చేసుకున్న వారికి జనవరి 18న సరఫరా చేస్తారు.

✦ మండవల్లి: భారత్ గ్యాస్ (శ్రీవాణి గ్యాస్ ఏజెన్సీ). ఆఫీస్ ఫోన్: 227271. జనవరి 5న నమోదు చేసుకున్న వారికి జనవరి 18న గ్యాసు ఇస్తారు.

✦ ముదినేపల్లి: భారత్ గ్యాస్ (శ్రీనివాస్ గ్యాస్ ఏజెన్సీ) ఆఫీస్ ఫోన్: 94401 56789. జనవరి 5న నమోదు చేసుకున్న వారికి జనవరి 18న గ్యాస్ ఇస్తారు.

✦ కలిదిండి: ఇండియన్ గ్యాస్ (శివశివానీ గ్యాస్ ఏజెన్సీ) ఆఫీస్ ఫోన్: 232579. జనవరి 5న నమోదు చేసుకున్న వారికి జనవరి 18న గ్యాస్ ఇస్తారు. ✦ కైకలూరు, కలిదిండి వినియోగదారులు పౌరసరఫరాల శాఖ డీటీ టీవీ.సుబ్రహ్మణ్యాచారి 81795 13636లో, మండవల్లి వినియోగదారులు ఎ.శివకుమార్, సెల్:77028 22225, ముదినేపల్లి వినియోగదారులైతే డీటీ 94910 36999లో సంప్రదించాలి.

తరగతి గది నుంచి.. సమాజం మదిలోకి!

సేవా కార్యక్రమాల్లో ఎన్ఎస్ఎస్ విద్యార్థులు ★ స్ఫూర్తి పొందుతున్న గ్రామస్థులు



పశువైద్యశాల చుట్టూ ముళ్లకంపలను తొలగిస్తున్న వలంటీర్లు

తరగతి గదిలో నేర్చుకునే పాఠం ఉపాధినిస్తుంది. సమాజం చెప్పే పాఠం బతుకు నేర్పుతుంది. పాఠ్య పుస్తకాలతో పాటు సమాజాన్ని కూడా చదవగలిగే నేర్పు, ఓర్పు ఉంటే మనిషి.. సమాజ సేవకుడిగా ఎదుగుతారు. 'విద్య కేవలం ఉద్యోగం కోసమే' అన్నట్లుగా కాకుండా విలువలతో కూడిన విద్యను విద్యార్థులకు అందించి, వారిలో సేవా దృక్పథం అలవర్చినప్పుడే వారు ఉత్తమ పౌరులుగా రూపొందుతారు. పుస్తకం చేతపట్టి గిరిగీసుకుని.. తాను, తన కుటుంబం అన్న భావన నుంచి పార, పలుగు చేతపట్టి 'నాతోపాటు ఇంకెంతో ఉంది' అన్న వాస్తవాన్ని తెలుసుకోవడానికి జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ఒకమంచి వేదిక. ఆ వేదికను ఆలంబనగా చేసుకుని.. గ్రామీణులకు స్ఫూర్తిని రగిలించే దిశగా అడుగులు వేస్తున్నారు కలిదిండి ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు.



గ్రామస్థులకు అవగాహన కల్పిస్తూ...

సానారుద్రవరం(కలిదిండి), న్యూస్‌టుడే

అధ్యాపకుని మార్గ నిర్దేశకత్వంలో సేవాగుణం కలిగిన విద్యార్థులతో కలిదిండి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఈ జాతీయ సేవా పథక దళం కొనసాగుతోంది. ఇందులో సభ్యుడిగా నమోదైన విద్యార్థి స్వచ్ఛంద సేవకుడిగా గుర్తింపు పొందుతాడు. దసరా, సంక్రాంతి, దీపావళి సెలవులు, వేసవి ప్రారంభంలో ప్రత్యేక శిబిరాల ద్వారా విద్యార్థుల చదువుకు ఆటంకం కలగకుండా ఏదో ఒక గ్రామాన్ని దత్తత తీసుకుని అవకాశమున్నంతమేరకు సమస్యల పరిష్కారానికి తమవంతు బాధ్యతను నెరవేర్చుతున్నారు. ఇందులో భాగంగా కలిదిండి ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు పలుగు, పార చేతపట్టి తరగతి గదులనుంచి జనావాసంలోకి అడుగులు వేశారు. 2014లో పడమటిపాలెం గ్రామాన్ని ఎంపిక చేసుకుని శ్రమదానం చేసిన విద్యార్థులు. . 2015లో ఎస్ఆర్పీఅగ్రహారం, 2016లో గుర్వాయిపాలెంలోనూ వివిధ సేవాకార్యక్రమాలను నిర్వహించారు. ఈ ఏడాది సంక్రాంతిని పురస్కరించుకుని సానారుద్రవరం గ్రామాన్ని దత్తత తీసుకున్నారు. గ్రామంలోని ప్రధాన సమస్యలను గుర్తించి, పరిష్కారానికి నడుం బిగించారు.

సేవా కార్యక్రమాలివిగో...

అక్షరాస్యత, కొనసాగింపు విద్య, మూఢనమ్మకాలు, ఇంకుడు గుంతల తవ్వకం, స్వచ్ఛభారత్, మరుగుదొడ్ల ఆవశ్యకత, ఎయిడ్స్, నగదు రహితం, జూదాల వల్ల కలిగే నష్టాలు, శిరస్త్రాణం ధరించడం వల్ల కలిగే ప్రయోజనం, ఓటుహక్కు నమోదు- వినియోగం వంటి వాటిపై బృందాలుగా ఏర్పడి ఇంటింటికీ తిరుగుతూ అవగాహన కల్పిస్తున్నారు. గ్రామంలో ర్యాలీలు నిర్వహిస్తూ ప్రజలను చైతన్యపరుస్తున్నారు. ఈ ప్రత్యేక శిబిరంలో 50 మంది విద్యార్థులు తమ సేవలను అందిస్తున్నారు. తాగునీటి చెరువు చుట్టూ ఏపుగా ఎదిగిన ముళ్లపొదలను కత్తులు, గొడ్డళ్లతో తొలగించారు. చెరువు చుట్టూ ఉన్న చెత్త, చెదారాన్ని శుభ్రం చేశారు. మురుగు కాల్వలు శుభ్రం చేయడం, రహదారుల పక్కన వ్యర్థాలను తొలగించడం ద్వారా ప్రజల్లో ఆసక్తిని నింపుతున్నారు.

విద్యార్థులతోనే మార్పు సాధ్యం..

- కేశగాని రామాంజనేయులు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి



పరిసరాల పరిశుభ్రతపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విస్తృత ప్రచారం చేస్తున్నాయి. ఇప్పటికే ప్రజల్లో చాలా అవగాహన వచ్చింది. ఆచరణలో ఇంకా ప్రగతి సాధించాల్సి ఉంది. వారిలో మరింత చైతన్యం నింపే దిశగా విద్యార్థులు ప్రయత్నిస్తున్నారు. విద్యార్థులతోనే సమాజంలో మార్పు సులభతరం. వారం రోజుల పాటు నిర్వహిస్తున్న ఈ శిబిరంలో ప్రతి పనిని పట్టుదలతో చేస్తున్నారు. ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యార్థులు శ్రమదానం చేస్తున్నారు. సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నప్పుడు గ్రామస్థులు చాలా బాగా ఆదరిస్తున్నారు. ప్రోత్సహిస్తున్నారు. స్ఫూర్తి పొందుతున్నారు.

సమాజంతో స్నేహబంధం

- కలిదిండి సుధారాణి, మహమద్ ఫరిహాతబస్సుం



కష్టపడే స్వభావం ఏర్పడుతుంది. సమాజంలో ఉండే అనేక విషయాలను స్వయంగా తెలుసుకోవడానికి ఇది మంచి అవకాశం. సమాజంతో ఒక విధమైన స్నేహబంధం ఏర్పడుతుంది. గ్రామీణుల జీవనశైలిపై పూర్తి అవగాహన వస్తుంది. ఇది మాకు మున్ముందు ఎంతగానో ఉపయోగపడుతుంది. ప్రజలతో ఎలా మెలగాలో నేర్చుకుంటున్నాం.

ఇది సామాజిక బాధ్యత

- తలగటూరి రాజేశ్, బంటుమిల్లి కాంతరాజు



ఇది ఒక సామాజిక బాధ్యత. ఇంటివద్ద తల్లిదండ్రులు ఏదైనా పని చెబితే చదువుకోవాలి అనే సాకుతో తప్పించుకుంటాం. అటువంటి సంకుచిత భావాలనుంచి బయటపడి, గ్రామంలో సేవలను అందించే స్థాయికి మా ఆలోచనలు మెరుగుపడ్డాయి. చెత్త ఊడ్చడం, డ్రైనేజీలు శుభ్రం చేయడం కూడా కష్టంతో కాకుండా ఇష్టంతో చేస్తున్నాం. చదువు, సమాజం రెండు కళ్లు. పుస్తకాలతో పాటు సమాజాన్ని చదవాలి. అప్పుడే మనిషికి పరిపూర్ణ వ్యక్తిత్వం వస్తుందని అనుభవపూర్వకంగా తెలుసుకుంటున్నాం.

విద్యార్థులకు అభినందనలు.. - దాసరి అనిత, సర్పంచి, సానారుద్రవరం



ఈ దేశం నాకేమిచ్చిందని కాకుండా దేశానికి నేనేమిచ్చానన్న ఆలోచన అందరిలోనూ రావాలి. దీనికి అనుగుణంగా విశ్వవిద్యాలయాలు, కళాశాలల్లో జాతీయ సేవాపథకం (ఎన్ఎస్ఎస్)ను ఏర్పాటు చేసి సేవాశిబిరాలు నిర్వహించడం స్వాగతించాల్సిన విషయం. సంఘ సేవ ద్వారా గ్రామాభివృద్ధి, గ్రామాల అభివృద్ధి ద్వారా దేశాభివృద్ధి సాధ్యమవుతుంది. మా గ్రామాన్ని దత్తత తీసుకుని సేవలందించినందుకు విద్యార్థులకు, అధ్యాపకులకు అభినందనలు, కృతజ్ఞతలు.

తప్పక ప్రజలు బుద్ధిచెబుతారు: డీఎన్నార్

శ్రీహరిపురం (ముదినేపల్లి), న్యూస్‌టుడే: తెదేపా ప్రభుత్వానికి ప్రజలు త్వరలోనే బుద్ధి చెబుతారని వైకాపా నియోజకవర్గ కన్వీనరు దూలం నాగేశ్వరరావు తెలిపారు. మండలంలోని శ్రీహరిపురం, చేవూరుపాలెంలో బుధవారం వైకాపా రచ్చబండ, పల్లెనిద్ర కార్యక్రమం నిర్వహించారు. ఇందులో ఆయన మాట్లాడుతూ నిధుల దుర్వినియోగానికి పాల్పడుతూ ఆ పార్టీ నాయకులు



మాట్లాడుతున్న వైకాపా కన్వీనరు నాగేశ్వరరావు

జేబులు నింపుకొంటున్నారన్నారు. జగన్ అధికారంలోకి రాగానే నవరత్నాలు అమలు చేసి పేదప్రజలకు అండగా నిలుస్తారని తెలిపారు. మండల కన్వీనరు బడుగు భాస్కరరావు, గ్రామ కన్వీనరు పరసా ఏసురాజు ఆధ్వర్యంలో గ్రామంలోని ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంపిణీ చేశారు. అనంతరం పరసా ఏసురాజు నివాసంలో పల్లెనిద్ర చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు బాబు రాజేంద్రప్రసాద్, నిమ్మగడ్డ భిక్షాలు, కరేటి గోవిందరాజులు, బేతపూడి వెంకటరమణ, మరీదు నాగయ్య, నౌడు సాంబశివరావు, దాసరి శ్రీనివాసరావు, ఎండూరి సుబ్రహ్మణ్యం, బండి నాగరాజు, పెద్ది నాగేశ్వరరావు, గౌస్ బేగ్, తదితరులు పాల్గొన్నారు.

పెడన

సినిమాలు

శ్రీనటరాజ్- **ప్రోజెక్ట్**, రేవతి- **మళ్లీరావా**, మినీరేవతి- **జూలియట్ లవర్ ఆఫ్ ఇడియట్**
శ్రీవినాయక్- **2 కంట్రీస్**, సిరికృష్ణ- **ఒక్కక్షణం**
సిరివెంకట్- **ఎమ్‌సీఏ,** వెంకటేశ్వర- **జూమంజి**
రాంశాంతి- **సీత రామునికోసం**
రామరాజు- **హలో**
బృందావన్- **తొలిపరిచయం**

104 సమాచారం

గూడూరు మండల పరిధిలోని పిండివారిపాలెం, ఆకులమన్నాడు గ్రామాల్లో గురువారం 104 వాహనం ద్వారా రోగులకు వైద్య సేవలు అందిస్తారు. ఆయా గ్రామాల ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని వైద్యులు కోరారు.

-న్యూస్‌టుడే, గూడూరు

రేషన్ కార్డులపై పంచదార పంపిణీ

పెడన, న్యూస్‌టుడే: సంక్రాంతి పురస్కరించుకొని ప్రభుత్వం రేషన్ కార్డులపై పంచదార పంపిణీ చేస్తోందని తహసీల్దారు ఎంవీ సత్యనారాయణ తెలిపారు. పెడన మండలంలోని 47 రేషన్ దుకాణాల ద్వారా పంపిణీ ప్రారంభమైందన్నారు. తెల్ల రేషన్ కార్డుదారులకు అరకిలో, అంత్యోదయ అన్నయోజన కార్డుదారులకు కిలో వంతున ఇస్తామని పేర్కొన్నారు. తెల్ల కార్డుదారులు అరకిలో రూ.10, అంత్యోదయ కార్డుదారులు కిలో రూ.13.50 చొప్పున చెల్లించాలని సూచించారు. వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. పెడన పట్టణం, మండలంలో మొత్తం 21 వేల కుటుంబాలకు పంచదార పంపిణీ చేస్తున్నట్లు వివరించారు.

చెత్త నుంచి సంపద పనిలో కార్యకర్తలు



కంపోస్టు యార్డులో చెత్తను వేరు చేస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలు

బంటుమిల్లి, న్యూస్‌టుడే: ఆత్మగౌరవ దీక్షలో భాగంగా పంచాయతీ కార్యదర్శి దాసరి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కార్యకర్తలు బుధవారం చెత్త నుంచి సంపద యూనిట్లో పనిచేశారు. సేకరించిన చెత్తలో పొడి, తడి చెత్తను వేరు చేసి కుండీల్లో వేశారు. అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆర్.వెంకటరమణమ్మ, ఎన్.సువర్ణకుమారి, కె.కుమారి, ముషీరాబేగం తదితరులు పాల్గొన్నారు.

వైజ్ఞానిక ప్రదర్శనలో ప్రతిభ

పోసినవారిపాలెం (గూడూరు) : పోసినవారిపాలెం మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులు సీహెచ్ రాఘవ, బి.రాజేష్ రూపొందించిన ప్రయోగ ప్రదర్శన రాష్ట్రస్థాయికి ఎంపికయ్యింది. ఆరోగ్యకర ఆహారం-యోగాసనాల ఆవశ్యకత అనే అంశం నెల్లూరులో జరగనున్న రాష్ట్రస్థాయి ప్రదర్శనకు అర్హత సాధించడంపై ఎంపీపీ కాసగాని శ్రీనివాసరావు, జడ్పీటీసీ సభ్యుడు చిలుకోటి గోపాలకృష్ణగోఖలే, సర్పంచి పోసిన రమాదేవి, ఎమ్మీవో తోట వెంకటేశ్వరరావు, శ్రీరామ్మూర్తి తదితరులు అభినందనలు తెలిపారు. విద్యార్థులతోపాటు వారిని ప్రోత్సహించిన ఉపాధ్యాయని ఇందిరాకుమారిని అభినందించారు.



రూపొందించిన నమూనాతో విద్యార్థులు

చదువు... సేవ..!

వారంతా ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థినులు సామాజిక బాధ్యతగా తమ వంతు సేవా కార్యక్రమాల్లో పాలు పంచుకుంటూ ప్రత్యేకత చాటుకుంటున్నారు. సాధారణంగా విద్యార్థులు సెలవుల్లో సరదాగా గడిపేందుకో, ఇతర ప్రదేశాలకు వెళ్లేందుకో ఆసక్తి చూపుతుంటారు. కానీ మచిలీపట్నంలోని లేడీ యాంప్తిల్ కళాశాల విద్యార్థినులు మాత్రం సెలవులను సామాజిక సేవకు వినియోగిస్తున్నారు. ఇందకు పట్టణం వదిలి పల్లె ప్రాంతాలకు వెళ్తున్నారు.

- ✦ సామాజిక కార్యక్రమాల్లో విద్యార్థినులు
- ✦ స్వచ్ఛ భారత్‌పై అవగాహన



కోకనారాయణపాలెంలో పరిశుభ్రతపై కరపత్రాలు పంపిణీ చేస్తున్న విద్యార్థులు

న్యూస్‌టుడే – గూడూరు

కళాశాల జాతీయ సేవా పథకం విభాగంలో వలంటీర్లుగా చేరిన విద్యార్థినులు కొన్నేళ్లుగా మండల పరిధిలోని రాయవరం, నారికేడలపాలెం, కోకనారాయణపాలెంలో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ప్రస్తుతం పోలవరం, ఐదుగుళ్లపల్లి గ్రామాల్లో పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. స్వచ్ఛభారత్ సాధించాలంటే ఏంచేయాలో గ్రామంలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న చెత్తాచెదారాన్ని తొలగించి చేసి చూపిస్తున్నారు. పలుగ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి బహిరంగ మల విసర్జన మంచిది కాదని చెబుతున్నారు. మరుగుదొడ్లు నిర్మించుకోవడమేగాక, వాటిని తప్పనిసరిగా వినియోగించుకోవాలని అవగాహన కల్పిస్తున్నారు. మరుగుదొడ్డి వినియోగించడం ద్వారా పలు రోగాలకు దూరంగా ఉండవచ్చని విద్యార్థులు చెబుతున్న తీరు స్థానికులను ఆకట్టుకుంటోంది. పరిశుభ్రతకు సంబంధించిన వివిధ అంశాలపై ముద్రించిన కరపత్రాలను ప్రజలకు పంపిణీ చేస్తున్నారు. ప్రభుత్వ పథకాలపై అవగాహన, పర్యావరణ పరిరక్షణ, నీటిపొదుపు తదితర అంశాలపై వారు అవగాహన కల్పిస్తున్నారు. సేవా కార్యాక్రమాల్లో వారు పరిశీలించిన అంశాలతోపాటు అవగాహన కల్పించిన విధానం తదితర అంశాలపై వారేమంటున్నారో చూద్దాం.



పోలవరంలో బస్ షెల్టర్ వద్ద శుభ్రం చేస్తున్న వలంటీర్లు

మరుగుదొడ్డి వినియోగించుకునేలా...





అందరి ఇళ్లలో మరుగుదొడ్లు ఉన్నప్పటికీ, అక్కడక్కడా కొంత మంది ఇంకా బహిరంగ మలవిసర్జనకు వెళ్తున్నట్లు గుర్తించాం. అలా వెళ్లే వారంతా పురుషులే. వారు కూడా తప్పనిసరిగా మరుగుదొడ్డి వినియోగించుకునేలా చూడాలని గ్రామాల్లో ఇళ్లకు వెళ్లి మహిళలకు వివరించాం. ప్రతి ఒక్కరూ మరుగుదొడ్డి వినియోగిస్తే సాధ్యమైనంతవరకు ఆసుపత్రులకు దూరంగా ఉండవచ్చని చెబుతున్నాం. మేము చెప్పిన అంశాలను వారు ఆసక్తిగా విన్నారు. కచ్చితంగా అందరూ మరుగుదొడ్డి వినియోగిస్తారని ఆశిస్తున్నాం.

- కె.శృతిపరిమళ

మొక్కలు పెంచాలని...



మేము పర్యటించిన గ్రామాల్లో రహదారుల వెంట, పాఠశాలలు ఇతర ప్రాంతాల్లో నాటిన మొక్కల్లో కొన్ని ఎండిపోతున్నట్లు గమనించాం. ఆయా ప్రాంతాల ప్రజలందరినీ మొక్కల సంరక్షణలో భాగస్వాములను చేస్తే మంచి ఫలితం వస్తుందని భావించి పచ్చదనాన్ని పెంచాల్సిన ఆవశ్యకతను వివరించాం. మనవి కాదనే భావన వీడి రహదారుల పక్కన ఉన్న మొక్కలను కూడా సంరక్షించాలని అవగాహన కల్పిస్తున్నాం. మెక్కలను సంరక్షిస్తే అవి మనందరినీ రక్షిస్తాయని చెబుతున్నాం.

- వై.హేమలత

అవగాహన కల్పిస్తున్నాం...



ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక పథకాలు ప్రవేశపెడుతున్నా కొంత మందికి తెలియడంలేదు. ఇంటిపక్కన వాళ్లకు రుణం లేదా పింఛను, మరేదో లబ్ధి చేకూరినప్పుడే తెలుసుకుంటున్నారు. మనకి కూడా వస్తుందేమోనన్న భావనతో అప్పుడు సర్పంచి వద్దకో, పంచాయతీ కార్యదర్శి వద్దకో వెళ్తున్నారు. అందుకే సేవా కార్యక్రమాల్లో భాగంగా ప్రభుత్వ పథకాలను గురించి కూడా ప్రజలకు వివరిస్తున్నాం. నీటిపొదుపు, పంట కుంటలు తదితర అంశాలపైనా అవగాహన కల్పిస్తున్నాం.

- ఎండీ హజారా

పరిశుభ్రతలో మాతోపాటు...



పరిసరాల పరిశుభ్రత పాటిస్తే అందరూ ఆరోగ్యంగా ఉండవచ్చు. అందుకే ప్రభుత్వం కూడా పరిశుభ్రత అంశాన్ని ప్రత్యేకంగా తీసుకుని ప్రజల్లో అవగాహన కల్పించేందుకు చర్యలు చేపట్టింది. పరిశుభ్రత ఆవశ్యకత తెలియజేసేలా ర్యాలీలు నిర్వహిస్తున్నాం. ఇకముందు చేపట్టే కార్యక్రమాల్లో కూడా ర్యాలీలతోపాటు ఇంటింటికీ వెళ్లి అవగాహన కల్పించాలని నిశ్చయించుకున్నాం. మేమంతా స్థానికుల ఇళ్లముందు ఉన్న రహదారులను శుభ్రం చేస్తుంటే కొంత మంది మాతోపాటు కలిసి పాల్గొనడం సంతోషం అనిపించింది. ఈ స్ఫూర్తిని వారు మున్ముందు కొనసాగిస్తే గ్రామం పరిశుభ్రతగా మారుతుంది.

- ఎస్.నాగమౌనికసాయి

సామాజిక స్పృహ అవసరం

విద్యార్థులకు చదువుతోపాటు సామాజిక అంశాలపై కూడా అవగాహన అవసరం. సేవా కార్యక్రమాల్లో పాల్గొనడం ద్వారా మంచి వ్యక్తిత్వం అలవడుతుంది. ఆయా అంశాలపై అవగాహన పెంపొందడంతో జీవితంలో ఎదురయ్యే ఒడుదొడుకులను సులువుగా పరిష్కరించుకోగలుగుతారు. మండలంలోని ఏగ్రామంలో సేవా కార్యక్రమాలు నిర్వహించినా సర్పంచులు, గ్రామస్థులు సహాయ సహకారాలు అందిస్తున్నారు. విద్యార్థులు కూడా ఆయా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నారు.

- లంకిశెట్టి హరనాధ్‌బాబు,
ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి

'సహాయత' సేవలు స్ఫూర్తిదాయకం

పెడన, న్యూస్‌టుడే: పెడన నియోజకవర్గంలో సహాయత ట్రస్టు అందిస్తున్న సేవలు ఆదర్శంగా నిలుస్తున్నాయని మాజీ డిప్యూటీ స్పీకర్, తెదేపా రాష్ట్ర నాయకుడు బూరగడ్డ వేదవ్యాస్ అన్నారు. బుధవారం పెడన మండలం ఉప్పలకలవగుంటలో పేద మహిళలకు చీరలు, రగ్గులను ట్రస్టు తరఫున పంపిణీ చేశారు. ఇలాంటి సామాజిక కార్యక్రమాలు మానవతా విలువల్ని పెంపొందిస్తాయని ఆయన తెలిపారు. ట్రస్ట్ అధ్యక్షుడు వెలివెల చినబాబును ఆయన అభినందించారు. రాజులపాటి కోటేశ్వరరావు, గుడిశేవ నవీన్, పుప్పాల నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

'ఆదర్శప్రాయుడు బాలరాజు'

బంటుమిల్లి, న్యూస్‌టుడే: ఇటీవల మరణించిన చినతుమ్మిడి ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు డి.ఎస్.బాలరాజు ఆదర్శప్రాయుడని ఎంఈవో ప్రసాద్ కొనియాడారు. బుధవారం సాయంత్రం స్థానిక ఎమ్మార్సీ భవనంలో జరిగిన బాలరాజు సంతాప సభలో ఆయన పాల్గొన్నారు. మంచి ఉపాధ్యాయుడిని మండలం కోల్పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. బాలరాజు సతీమణి, చోరంపూడి పాఠశాల ప్రధానోపాధ్యాయని ఏసుమరియమ్మ, బాలరాజు కుమారులు భూపాల్ రాజు, భువన రాజు, ఉపాధ్యాయులు కె.జె.మల్లేశ్వరరావు, షౌకత్, శేషగిరి, జోన్స్ కుమార్, కమలాకర ప్రసాద్, రమేష్, జోగి శ్రీనివాసరావు, విశ్వనాధం, రేణుకారావు, తదితరులు పాల్గొన్నారు.



ఉపాధ్యాయుడు బాలరాజు సంతాప సభలో మాట్లాడుతున్న ఎంఈవో ప్రసాద్

భక్తిశ్రద్ధలతో లక్ష్మీగణపతి హోమం

ముంజులూరు (బంటుమిల్లి), న్యూస్‌టుడే: గ్రామంలో పునర్నిర్మించిన రామాలయంలో బుధవారం లక్ష్మీగణపతి, నవగ్రహ హోమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కేశన దేవచంద్రరాజు, ప్రియాంక దంపతులు పాల్గొని పూజలు చేశారు. పునర్వసు నక్షత్రాన్ని పురస్కరించుకొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మచిలీపట్నానికి చెందిన సాయి, ఆలయ అర్చకుడు జానకీరామయ్యలు పూజలు జరిపించారు. రాత్రి అయ్యప్పల ఆధ్వర్యంలో పడి భజన నిర్వహించారు.



హోమాలు నిర్వహిస్తున్న భక్తులు



రైతుబజారు కూరగాయల ధరలు (నిన్నటివి)

కిలో రూ.ల్లో... వంగ 20, బెండ 22, దొండ 14, టమాట 10, సొర 10, 08, దోస 20, బంగాళదుంప 13, పచ్చిమిర్చి 20, బీర 26, బీట్‌రూట్ 24, బీన్స్ 34, అలసందలు 25, చిలకడదుంప 22, క్యాబేజీ 13, అరటికాయ 5, 6, మునగ 10, 08, చామ 33, కాకర 20, కంద 26, కీరదోస 16, క్యాప్సికం 44, ఉల్లిపాయలు 38, క్యారెట్ 44, కొత్తిమీర 07, 03, గోరుచిక్కుడు 22. గురువారం ఉదయం 7 గంటల వరకు మాత్రమే ఈ ధరలు వర్తిస్తాయి. ఫిర్యాదులుంటే ఎస్టేట్ అధికారి బలిచక్రవర్తి ల్యాండ్ ఫోన్ నంబరు 220100కు చేసి సంప్రదించవచ్చు.

పెడన

మహత్తర కార్యక్రమం... జన్మభూమి

తెదేపా ప్రభుత్వానికే సాధ్యం ★ ఎమ్మెల్యే కాగిత వెంకట్రావు



నందమూరులో సంక్రాంతి కానుకలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కాగిత. పక్కన ప్రజాప్రతినిధులు

పెడన, న్యూస్‌టుడే: ప్రజాప్రతినిధులు, అధికారులను ప్రజల వద్దకు తీసుకొచ్చి సమస్యలను తెలుసుకొని పరిష్కరించేందుకు నిర్వహిస్తున్న జన్మభూమి-మాఊరు కార్యక్రమం మహత్తరమైనదని ఎమ్మెల్యే కాగిత వెంకట్రావు అన్నారు. నియోజకవర్గంలోని పెడన మండలం నందమూరు, బంటుమిల్లి మండలం మణిమేశ్వరంలో బుధవారం నిర్వహించిన జన్మభూమి గ్రామ సభల్లో ఆయనతోపాటు ఎంపీపీ రాజులపాటి అచ్యుతరావు, తెదేపా రాష్ట్ర కార్యదర్శి కొనకళ్ల జగన్నాథరావు, ఎమ్మెల్యే తనయుడు కృష్ణప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. మార్కెట్ కమిటీ ఛైర్మన్ గుడిశేవ రామారావు, తెదేపా మండల ప్రధాన కార్యదర్శి శలపాటి ప్రసాద్, ఇన్‌ఛార్జి ఎంపీడీవో ఎన్.హరినాథబాబు, సర్పంచి పరసా రాంబాబు తదితరులు పాల్గొన్నారు. అనంతరం మడక, పుల్లపాడు గ్రామాల్లో గ్రామసభలు జరిగాయి. రేషన్ కార్డులు, పట్టాదారు పాసుపుస్తకాల మంజూరులో రెవెన్యూ శాఖలో అవకతవకలకు పాల్పడుతున్నారని ఈ రెండు గ్రామాల్లో ప్రజలు ఆరోపించారు. ప్రధానంగా వీఆర్వోలపై నిరసనలు వెల్లువెత్తాయి. ప్రధాన శాఖల అధికారులు మినహా ఇతర శాఖల అధికారులు గ్రామసభలకు హాజరు కావడం లేదు. కొంతమంది వచ్చి రిజిస్టరులో సంతకం చేసిన అనంతరం వెనుదిరగటం రెండు రోజులుగా కన్పించింది.

పట్టణంలో... పెడన 3, 4, 5 వార్డుల్లో జన్మభూమి గ్రామసభలు జరిగాయి. 4, 5 వార్డుల్లో జరిగిన కార్యక్రమాలకు మచిలీపట్నం ఆర్డీవో జె.ఉదయభాస్కరరావు హాజరై ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. నాలుగో వార్డులో జరిగిన గ్రామసభ సందర్భంగా అక్కడి కౌన్సిలర్, మున్సిపల్ వైస్ ఛైర్మన్ అబ్దుల్ ఖయ్యూం అదే వార్డు పరిధిలో డంపింగ్ యార్డు సమస్యను వెలుగులోకి తీసుకొచ్చారు. ఈ స్థలంలో ప్రభుత్వ గృహాలు (జీ+2) నిర్మించాలని ప్రతిపాదించగా మున్సిపల్ ఛైర్మన్ ఆనందప్రసాద్ అవరోధాలు కల్పిస్తున్నారని విమర్శించారు. దీనిపై స్పందించిన ఛైర్మన్ మాట్లాడుతూ జీ+2 తరహా నివాసాలు నిర్మిస్తే చేనేత వృత్తి చేసుకొనే కుటుంబాలకు పనికిరావన్న కారణంగానే వెనుకంజ వేస్తున్నామని వివరించారు. వ్యక్తిగత నివాసాలు నిర్మిస్తే ఉపయుక్తంగా ఉంటాయని అన్నారు. ఇలా ఇద్దరి మధ్యా కొద్దిసేపు వాదోపవాదాలు జరిగాయి. మున్సిపల్ కమిషనర్ టి.నాగేశ్వరరావు. డిప్యూటీ తహసీల్దారు కుమార్, కౌన్సిలర్లు బూసం ఆనందరావు, మెహరున్నీసా, పట్టణ తెదేపా అధ్యక్షుడు యక్కల శ్యామలయ్య పాల్గొన్నారు.

మల్లవోలు (గూడూరు): ప్రతి గ్రామాన్ని ప్రగతిపథంలో పయనింపచేసే దిశగా ప్రభుత్వం కృషి చేస్తుందని మాజీ ఉపసభాపతి బూరగడ్డ వేదవ్యాస్ అన్నారు. జన్మభూమి కార్యక్రమంలో భాగంగా బుధవారం రామరాజుపాలెం, ఆకుమర్రు, మల్లవోలు గ్రామాల్లో సభలు నిర్వహించారు. ప్రజల వద్దకే పాలన అందించే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందని ఆయన తెలిపారు. ఎంపీపీ కాసగాని శ్రీనివాసరావు మాట్లాడారు. రేషన్ కార్డులు, పింఛన్లు, చంద్రన్న కానుకలు పంపిణీ చేశారు. ఎంపీడీవో పి.పద్మ అధ్యక్షతన జరిగిన సభల్లో ఆయా గ్రామాల సర్పంచులు గంజాల వెంకటేశ్వరమ్మ, బొల్లా అంకాలరావు, పర్ణం అరుణశ్రీ, జడ్పీటీసీ మాజీ సభ్యుడు అంబటి కాంతారావు, మండల ప్రత్యేక అధికారి పీఎస్సార్ ప్రసాదు, తదితరులు ప్రసంగించారు.

ఒక తడికి నీరివ్వండి : మల్లవోలుతోపాటు వివిధ ప్రాంతాల్లో రైతులు వేరుశనగ సాగు చేస్తున్నారని, దీంతోపాటు అపరాలకు కూడా ఒకతడి నీరు అందిస్తే మంచి దిగుబడులు సాధించడానికి అవకాశం ఉంటుందని ఆయాప్రాంతాల రైతులు కోరారు. ఈ విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి నీళ్లు వదిలేలా చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు.

నిడమర్రు (కృత్తివెన్ను గ్రామీణం): నిడమర్రు (కృత్తివెన్ను), న్యూస్‌టుడే: సమస్యల పరిష్కార వేదిక జన్మభూమి కార్యక్రమమని ఎస్సీ కార్పొరేషన్ ఈడీ, మండల ప్రత్యేక అధికారి ఎన్.వి.వి.సత్యనారాయణ అన్నారు. నిడమర్రు పంచాయతీ పెదగొల్లపాలెం పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచి బస్వాని బంగార్రాజు అధ్యక్షతన నిర్వహించిన జన్మభూమి గ్రామసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. రేషన్ కార్డులు, చంద్రన్న కానుకలు పంపిణీ చేశారు. ఎంపీపీ వలవల సత్యనారాయణ, జడ్పీటీసీ సభ్యుడు ఒడుగు తులసీరావు, ఏఎంసీ ఛైర్మన్ గుడిశేవ మహాలక్ష్మి, వైస్ ఎంపీపీ తమ్ము మురళీకృష్ణ, ఎంపీటీసీ సభ్యురాలు జల్లా విజయలక్ష్మి, నీటి సంఘం అధ్యక్షుడు బొర్రా ఏడుకొండలు, ఉప సర్పంచి బోయిన సత్యనారాయణ, తహసీల్దారు విజయ్‌భరత్‌రెడ్డి, ఏపీవో సుభాషిణి, ఎంఈవో సుబ్రహ్మణ్యేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి నాగబాబు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు, డ్వాక్రా మహిళలు, తదితరులు పాల్గొన్నారు.



రామరాజుపాలెం సభలో మాట్లాడుతున్న వేదవ్యాస్



పెడన నాలుగో వార్డులో మహిళకు రేషన్ కార్డు అందజేస్తున్న ఛైర్మన్ ఆనందప్రసాద్, వైస్‌ఛైర్మన్ ఖయ్యూం తదితరులు

ప్రతి పేదవానికి సంక్షేమ ఫలాలు

మణిమేశ్వరం (బంటుమిల్లి), న్యూస్‌టుడే: ప్రతి పేదవానికి సంక్షేమ ఫలాలు అందే విధంగా రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుందని శాసనసభ్యుడు కాగిత వెంకట్రావు అన్నారు. బుధవారం మణిమేశ్వరం గ్రామంలో నిర్వహించిన జన్మభూమి - మా ఊరు గ్రామసభలో ఆయన పాల్గొన్నారు. పార్టీలతో సంబంధం లేకుండా పేదరికమే కొలమానంగా కుటుంబ అవసరాలనుబట్టి సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామన్నారు. శాసనసభ మాజీ ఉపసభాపతి బూరగడ్డ వేదవ్యాస్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కష్టించి పనిచేస్తూ అందరినీ అదే బాటలో నడిపిస్తున్నారని అన్నారు. గ్రామసభలో పింఛన్లు, సంక్రాంతి చంద్రన్న కానుక, రేషన్ కార్డులను లబ్ధిదారులకు ఆయన అందజేశారు. ఎంపీడీవో కళావతి గ్రామసభను నడిపించగా, సర్పంచి దింటకుర్తి మధుసూదనరావు, బంటుమిల్లి మండల పరిషత్ మాజీ అధ్యక్షుడు పంచకర్ల శివశంకరరావు, జడ్పీటీసీ సభ్యురాలు సభ్యురాలు కరుణజ్యోతి, జడ్పీటీసీ మాజీ సభ్యుడు అంబటి కాంతారావు, బూరగడ్డ శ్రీకుమార్, తెదేపా మండల అధ్యక్షుడు ఇల్లూరి లీలాకృష్ణ, తెలుగు రైతు అధ్యక్షుడు బొర్రా కాశీ, జొన్నలగడ్డ కొండ పలువురు అధికారులు పాల్గొన్నారు. ఉదయం కొర్లపాడులో నిర్వహించిన గ్రామసభలో సర్పంచి బోడావుల గాంధీ పాల్గొన్నారు.



పెదగొల్లపాలెం పంచాయతీ కార్యాలయం వద్ద అధికారులు, ప్రజాప్రతినిధులు

ఇళ్ల మంజూరులో అన్యాయమంటూ నిలదీత



హౌసింగ్ ఏఈ విజ్జేశ్వరరావును ప్రశ్నిస్తున్న ప్రజలు

పెదతుమ్మిడి (బంటుమిల్లి): ఇళ్ల మంజూరులో నిబంధనలు పక్కనపెట్టి ఇష్టారాజ్యంగా వ్యవహరించారంటూ పెదతుమ్మిడి జన్మభూమి సభలో పలువురు ఆరోపించారు. నిబంధనల మేరకు మంజూరయ్యాయంటూ హౌసింగ్ ఏఈ విజ్జేశ్వరరావు ఇచ్చిన సమాధానంతో ప్రజలు సంతృప్తి చెందలేదు. సిఫార్సుల మేరనే ఇచ్చారంటూ సీపీఎం నాయకులు ఆరోపించారు. ఇళు కట్టుకునేందుకు ముందుకు వచ్చిన వారికే మంజూరు చేశామని ఏఈ పేర్కొన్నారు. గ్రామంలో పదేళ్లుగా తాగు నీటి సమస్య ఉందని, చెరువు సామర్థ్యం సరిపోవటం లేదని, పూర్తిస్థాయిలో నీరందటం లేదని సర్పంచి సంపూర్ణ ఆందోళన వెలిబుచ్చారు. అంగన్‌వాడీ కేంద్రాలకు సరఫరా చేసిన వంటపాత్రలను అధిక ధరలకు కొనుగోలు చేశారంటూ గ్రామసభలో ఆరోపణలు వచ్చాయి. దరఖాస్తులు చేసుకున్నవారిలో ఇద్దరు మినహా అందరికీ రేషన్ కార్డులు మంజూరయినట్లు తహసిల్దారు శేఖర్ తెలిపారు. బంగారుతల్లి పథకంలో నగదు అందటం లేదని ఫిర్యాదులురాగా ఐసీడీఎస్ అధికారులు సమాధానం చెప్పలేకపోయారు. గ్రామంలో 14 వర్మీకంపోస్టు యూనిట్లు నిర్మించామంటూ ఎన్‌ఆర్‌ఈజీఎస్ సాంకేతిక సలహాదారు శ్రీనివాస్ పేర్కొనగా, ఒక్క యూనిట్టు చూపిండండంటూ ప్రజలు నిలదీశారు. బండ్లగూడెం రొడ్డు వేసి అంచుల్లో గ్రావెల్ వేయకపోవడం వల్ల ప్రమాదం జరిగి ఒక వ్యక్తి మరణించాడంటూ గ్రామస్థులు సభ దృష్టికి తీసుకువచ్చారు. మండల ప్రత్యేక అధికారిణి నాగమణి, ఎంపీపీ వనవలమ్మ, బొల్లా వెంకన్న, ఎంఈవో ప్రసాద్ పాల్గొన్నారు.

విభిన్నంగా ఆలోచిస్తే విజయఫలం

జడ్పీ హైస్కూలు విద్యార్థులకు వ్యక్తిత్వ వికాస సదస్సు



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న చక్రవర్తి

పెడన, న్యూస్‌టుడే: ఒక విషయాన్ని విభిన్నకోణంలో ఆలోచిస్తే జీవితంలో విజయఫలాలను అందుకోవటం సులభతరం అవుతుందని కౌన్సెలింగ్ సైకాలజిస్ట్ విడియాల చక్రవర్తి అన్నారు. పెడనలోని కొత్తపేట భట్ట జ్ఞానకోటయ్య జిల్లా పరిషత్తు హైస్కూలు విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసంపై అవగాహన కల్పించారు. పెడనకు చెందిన బళ్ల రోహిత్ సాయి సూర్యకాంత్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ సదస్సులో చక్రవర్తి పాల్గొని విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. లక్ష్యం, దశ, దిశలను నిర్ణయించుకోవటంలో ఆలోచన సమగ్రంగా ఉండాలన్నారు. లక్ష్యాన్ని ఎంచుకొని సంకల్పంతో ముందుకు సాగితే విజయం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. విద్యార్థులను ప్రోత్సహిస్తే మాత్రం విజయం సాధించటం ఖాయమని చెప్పారు. విద్యార్థులు చెడు ఆలోచనలకు దూరంగా ఉండాలని, ఆధ్యాత్మిక చింతనను కూడా నిర్లక్ష్యం చేయవద్దని సూచించారు. చదువుకు సంబంధించి ముందంజలో ఉండాలంటే ప్రతి నిమిషాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఒక వ్యక్తి జీవితంపై 8 అంశాలు ప్రభావితమవుతాయని, కఠోర శ్రమ, ప్రణాళిక విజయానికి సోపానమని స్పష్టం చేశారు. హెచ్‌ఎం జ్యోతి, అగస్త్యేశ్వరస్వామి దేవస్థానం అధ్యక్షుడు బళ్ల ప్రసాద్, కౌన్సిరల్ యర్రా నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థి దశ నుంచే సేవాభావం పెంపొందించుకోవాలి



సమావేశంలో మాట్లాడుతున్న చలమలశెట్టి నరసింహారావు

పోలవరం (గూడూరు), న్యూస్‌టుడే: విద్యార్థి దశనుంచే సేవాభావం పెంపొందించుకోవాలని కృష్ణా విశ్వవిద్యాలయ ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త డాక్టరు సీఎం వినయ్‌కుమార్ అన్నారు. మచిలీపట్నం లేడియాంప్తిల్ కళాశాల జాతీయ సేవా పథక విభాగం ఆధ్వర్యంలో పోలవరం, ఐదుగుళ్లపల్లి గ్రామాల్లో సేవా శిబిరాలను బుధవారం ప్రారంభించారు. ప్రతి ఒక్కరూ సేవాతత్పరత అలవరచుకోవాలన్నారు. గ్రామ ప్రముఖుడు చలమలశెట్టి నరసింహారావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తోటివారికి సాయం అందించడం తమవంతు బాధ్యతగా గుర్తించాలన్నారు. కళాశాల ప్రిన్సిపల్ తలశిల దామోదర్ అధ్యక్షత వహించిన కార్యక్రమంలో సర్పంచులు కారుపర్తి రత్నం, యక్కటి రవికుమార్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి లంకిశెట్టి హరనాథ్‌బాబు తదితరులు ప్రసంగించారు. తొలిరోజు విద్యార్థులు ఆయా గ్రామాల్లో స్వచ్ఛత కార్యక్రమాలు నిర్వహించారు.

సినిమాలు

తిరువూరు: న్యూప్యాలెస్ - 2 కంట్రీస్
శ్రీవెంకట్రామ- ఎంసీఏ (మిడిల్ క్లాస్ అబ్బాయి)
శ్రీవెంకటేశ్వర- హలో శ్రీశ్రీకృష్ణ- ఒక్కక్షణం

విస్సన్నపేట:
వెంకటేశ్వర : ఎంసీఏ (మిడిల్ క్లాస్ అబ్బాయి)
శ్రీనివాస : 2కంట్రీస్

తిరువూరు

ఏజెన్సీ పేరు	బుకింగ్‌తేదీ	డెలివరీ తేదీ	వెయిటింగ్
రఘు ఇండేన్ (తిరువూరు) గ్యాస్ ఏజెన్సీ, 08673 252208	03	04	524
వాసవీ ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ (విస్సన్నపేట) ఫోన్ నెం.: 08673 272977	03	10	14

గ్యాస్ సమాచారం



వినగడప సభలో ఎమ్మెల్యే రక్షణనిధి, ఎంపీపీ శ్రీనివాసరావు మధ్య వాగ్వాదం

ఆరోపణలు.. సవాళ్లు

జన్మభూమి సభలో పాలక,ప్రతిపక్ష సభ్యుల మధ్య వాగ్వాదం



సభలో వివాదం లేకుండా సముదాయిస్తున్న తెదేపా నాయకులు రాజేశ్వరరావు, పుల్లయ్యచౌదరి

వినగడప(గంపలగూడెం), న్యూస్‌టుడే: ఈసారి చంద్రబాబునాయుడు పాలన బాగోలేదని తిరువూరు ఎమ్మెల్యే రక్షణనిధి చేసిన ఆరోపణలపై పాలకపక్షం, ప్రతిపక్షం సభ్యుల మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. పరస్పరం తీవ్ర ఆరోపణలు చేసుకుంటూ సవాళ్లు విసురుకున్నారు. మండలంలోని వినగడపలో బుధవారం నిర్వహించిన ఐదో విడత జన్మభూమి గ్రామసభలో ఎమ్మెల్యే రక్షణనిధి పాల్గొని మాట్లాడుతూ గంపలగూడెం మండలంలో ఇసుక అక్రమ రవాణా యథేచ్ఛగా సాగుతోందని, ప్రభుత్వ పథకాల అమల్లో వివక్ష పాటిస్తున్నారని ఆరోపించారు. దీనికి ఆగ్రహించిన ఎంపీపీ కె.శ్రీనివాసరావు విచారణకు తాను సిద్ధమేనని సవాల్ విసరడంతో ఎమ్మెల్యే తీవ్రంగా స్పందించారు. గంపలగూడెం మండలంలో ఇసుక అక్రమ రవాణా యథేచ్ఛగా సాగుతోందని, ఆధారాలతో రుజువు చేస్తానని రక్షణనిధి అన్నారు. ఎమ్మెల్యేగా తాను నియోజకవర్గానికి చెందిన 30 మందికి సిఫారసు చేస్తే ఒక్కరికి పైసా ఇవ్వలేదని, తెదేపా వారు సిఫారసు చేస్తే వెంటనే ఆర్థిక సాయం విడుదల చేస్తుండటం వివక్ష కాదా అని ఆయన ప్రశ్నించారు. తెదేపా మండల అధ్యక్షులు రేగళ్ల వీరారెడ్డి జోక్యం చేసుకుని వైఎస్.రాజశేఖర్‌రెడ్డి పాలనలోనూ అవినీతి చోటుచేసుకుందని విమర్శించారు ఇళ్లు, మరుగుదొడ్ల నిర్మాణాల్లో గత ప్రభుత్వం దోచుకుందని తెదేపా నాయకులు ఆరోపించగా, ఇప్పుడు పథకాల అమల్లో తెదేపా నాయకులు వివక్ష పాటిస్తున్నారని వైకాపా వర్గీయులు ప్రత్యారోపణ చేశారు. పరస్పరం పథకాల అమలుపై సవాళ్లు విసురుకున్నారు. డీసీఎంఎస్ డైరెక్టర్ సీహెచ్.రాజేశ్వరరావు, ఎన్నెస్పీ పీసీ అధ్యక్షుడు వై.పుల్లయ్యచౌదరి జోక్యం చేసుకుని సర్దిచెప్పారు.

చర్యలు తీసుకోండి

ప్రభుత్వం అమలు చేస్తున్న గృహాలు, వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకునే పేదలకు నిరభ్యంతరంగా ఇసుక అందించాలని ఎమ్మెల్యే రక్షణనిధి స్పష్టం చేశారు. వ్యాపారాల కోసం అక్రమంగా ఇసుక తరలించే వారిపై చర్యలు తీసుకోవాలని తహసీల్దారు షాకీరున్నీసాబేగం, ఎస్సై శివరామకృష్ణకు ఆయన సూచించారు. జడ్పీటీసీ సభ్యుడు డి.వెంకటకృష్ణారావు, వివిధ శాఖల అధికారులు మాట్లాడారు. సీడీపీవో లలితకుమారి ఆధ్వర్యంలో నిర్వహించిన గర్భిణులకు సీమంతం, చిన్నారులకు భోగిపండ్లు పోసిన వేడుకల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

కొత్తపల్లి, లింగాలలో సమస్యలపై ఆరా

మండలంలోని కొత్తపల్లి, లింగాల గ్రామాల్లో నిర్వహించిన జన్మభూమి గ్రామసభల్లో ఎమ్మెల్యే రక్షణనిధి పాల్గొని సమస్యలపై ఆరాతీశారు. శాఖల వారీగా గ్రామాల్లో అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలపై సమీక్షించారు. సర్పంచి ఎన్.వెంకట్రావమ్మ, తెదేపా జిల్లా కార్యదర్శి వై.నాగమల్లేశ్వరరావు, మండల అధ్యక్షుడు వీరారెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు జి.వెంకటేశ్వరరెడ్డి, కొత్తపల్లి ఆనంద్‌స్వరూప్ పాల్గొన్నారు. లింగాలలో ఇన్‌ఛార్జి సర్పంచి జి.అంజమ్మ, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.



తిరువూరు గ్రామసభలో మాట్లాడుతున్న జయప్రకాశ్‌నారాయణ



వామకుంట్లలో రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్న ఎంపీపీ వెంకటేశ్వరరావు, జడ్పీటీసీ సభ్యురాలు విజయబిందు

సద్వినియోగం చేసుకోవాలి

మారేపల్లి (ఎ.కొండూరు), న్యూస్‌టుడే: ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమపథకాలను సద్వినియోగం చేసుకొని అభివృద్ధి పథంలోకి రావాలని తహసీల్దార్ ఎం. సురేష్‌కుమార్ సూచించారు. మండలంలోని మారేపల్లిలో బుధవారం జన్మభూమి-మాఊరు గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామస్థులు తమ సమస్యలను లిఖిత పూర్వకంగా తమకు తెలియజేస్తే సమస్యను బట్టి పరిష్కారానికి తగు చర్యలు తీసుకుంటామని చెప్పారు. సర్పంచి ఇండ్ల రమాదేవి, ఉప ఎంపీపీ గొల్లపూడి శ్రీదేవి, తాళ్లూరి నాగేశ్వరరావు, అధికారులు ఈవోపీఆర్డీ ఝాన్సీరాణి, వీఆర్వోలు మధుబాబు, డేవిడ్‌రాజు, కుమార్, నాగుల్‌మీరా, తదితరులు పాల్గొన్నారు.



కొండపర్వలో డ్వాక్రా రుణాల చెక్కును మహిళలకు అందజేస్తున్న అధికారులు

రాష్ట్రాభివృద్ధికి నిరంతర కృషి

తిరువూరు, న్యూస్‌టుడే: దేశంలోనే ఆంధ్రప్రదేశ్‌ను తలమానికంగా నిలిపేందుకు సీఎం చంద్రబాబు నిరంతరం కృషి చేస్తున్నారని కల్లుగీత కోఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్ తాతా జయప్రకాశ్‌నారాయణ తెలిపారు. పట్టణంలో మూడోవార్డు, మండలంలోని వావిలాలలో బుధవారం జరిగిన జన్మభూమి గ్రామసభల్లో ఆయన పాల్గొన్నారు. మాజీ ఎమ్మెల్యే నల్లగట్ల స్వామిదాసు, ఏఎంసీ మాజీ ఛైర్మన్ తాళ్లూరి రామారావు, ఛైర్‌పర్సన్ ఎం.కృష్ణకుమారి, ఫ్లోర్‌లీడర్ రామవరపు లక్ష్మణరావు, ఎంపీపీ గద్దె వెంకటేశ్వరరావు, జడ్పీటీసీ సభ్యురాలు కిలారు విజయబిందు తదితరులు ప్రసంగించారు. కార్యక్రమంలో నోడల్ అధికారి వెంకటేశ్వరరావు, కమిషనర్ బి.శ్రీనివాసరావు, తహసీల్దార్ విజయ్‌కుమార్, ఎంపీడీవో వెంకటరమణ కౌన్సిలర్లు, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

'త్వరలో నివేశన స్థలాల కేటాయింపు'

వామకుంట్ల (తిరువూరు): మండల పరిధిలో లబ్ధిదారులకు నివేశన స్థలాలను త్వరలో కేటాయించటానికి సన్నాహాలు చేస్తున్నట్లు ఎంపీపీ గద్దె వెంకటేశ్వరరావు తెలిపారు. వామకుంట్లలో బుధవారం జన్మభూమి గ్రామసభలో ఆయన పాల్గొన్నారు. జడ్పీటీసీ సభ్యురాలు కిలారు విజయబిందు, జడ్పీ కోఆప్షన్ సభ్యుడు పుష్పరాజ్, మండల తెదేపా అధ్యక్షుడు దొడ్డా లక్ష్మణరావు, సర్పంచి గోదా మంగమ్మ, ఎంపీటీసీ సభ్యుడు బండి పార్థసారథి, తదితరులు పాల్గొన్నారు.

పారదర్శక పాలనకు ప్రభుత్వం శ్రీకారం

కొండపర్వ (విస్సన్నపేట), న్యూస్‌టుడే: పారదర్శక పాలనను ప్రజల ముందు ఉంచేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని పలువురు అధికారులు తెలిపారు. కొండపర్వ పంచాయతీ కార్యాలయం, చంద్రుపట్ల ఆర్సీఎం పాఠశాల ప్రాంగణాల్లో జన్మభూమి గ్రామసభల్లో పాల్గొన్న అధికారులు పలుపథకాల గురించి ప్రజలకు వివరించారు. కొండపర్వలో పశువైద్యుని నియామకం, నిలిచిపోయిన వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం తదితర సమస్యలను ప్రజలు ప్రస్తావించారు. పశువైద్య సేవలు గ్రామంలో అందుబాటులో ఉంచుతామని పశువైద్యాధికారి స్వప్న, వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలన్నీ పూర్తి చేయించేందుకు చొరవ తీసుకుంటామని ఎంపీడీవో జి.రాణి హామీ ఇచ్చారు. మండల ప్రత్యేకాధికారి వరప్రసాదరావు అధ్యక్షతన జరిగిన ఈ సభల్లో జడ్పీటీసీ సభ్యురాలు మట్టా ధనలక్ష్మి, ఎంపీపీ భూక్యా రాణి, ఆయా గ్రామాల సర్పంచులు మట్టా సుజాత, కాటూరి మరియమ్మ, తహసీల్దారు డి.రాజ్యలక్ష్మి, సీడీపీవో కె.ఇందిరాకుమారి, గ్రామీణాభివృద్ధి అధికారి శంకర్రావు తదితరులు పాల్గొన్నారు. మండల తెదేపా అధ్యక్షుడు శ్రీనివాసరావు, మాజీ ఎంపీపీ మాగంటి కృష్ణమోహన్, జిల్లా తెదేపా నాయకులు పాల్గొన్నారు.

మహిళలకు ప్రాధాన్యమివ్వాలి

పోలిశెట్టిపాడు(ఎ.కొండూరు),న్యూస్‌టుడే: ప్రభుత్వం నిర్వహించే ప్రతి కార్యక్రమంలో మహిళలకు ప్రాధాన్యమివ్వాలని ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యురాలు నల్లగట్ల సుధారాణి సూచించారు. మండలంలోని పోలిశెట్టిపాడులో బుధవారం జన్మభూమి- మాఊరి గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళా సాధికారతే ధ్యేయంగా ప్రభుత్వం కృషి చేస్తూ మహిళలకు పెద్ద పీటవేస్తోందన్నారు. ఎంపీపీ వాసం మునియ్య, తెదేపా మండల అధ్యక్షుడు అలవాల రమేష్‌రెడ్డిలు మాట్లాడుతూ తెదేపా ప్రభుత్వం అధికారం చేపట్టినప్పటి నుంచి పలు సంక్షేమ పథకాలను విజయవంతంగా అమలుచేస్తోందన్నారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో చిన్నారులకు పుట్టినరోజు వేడుకలు, బోగిపళ్లు, గర్భిణులకు సీమంతాలు చేసి వారికి చీర, సారె అందజేశారు. కార్యక్రమంలో సర్పంచి వి. యశోద, ఎంపీటీసీ సభ్యురాలు బి.గ్రేసమ్మ, పీఏసీఎస్ అధ్యక్షులు ఎ.శ్రీనివాసరెడ్డి, గడ్డి కృష్ణారెడ్డి, ఎ.చెన్నారెడ్డి, జన్మభూమి కమిటీ సభ్యులు జి.రాంప్రసాద్‌రెడ్డి, అధికారులు ఎంపీడీవో ఏఎన్‌వీ నాంచారరావు, మండల ప్రత్యేకాధికారి కిషన్‌సింగ్, తదితరులు పాల్గొన్నారు.



గర్భిణులకు సీమంతం చేస్తున్న సుధారాణి, ప్రజాప్రతినిధులు అధికారులు



మారేపల్లిలో మాట్లాడుతున్న తహసీల్దార్ సురేష్‌కుమార్



చంద్రుపట్ల గ్రామసభలో మాట్లాడుతున్న తహసీల్దారు రాజ్యలక్ష్మి

చిన్నారులకు భోజన వసతి

రాజుపేట(తిరువూరు), న్యూస్‌టుడే: లయన్స్‌క్లబ్ వ్యవస్థాపకుడు మెల్విన్‌జోన్స్, అంతర్జాతీయ అధ్యక్షుడు నరేశ్‌అగర్వాల్ పుట్టినరోజు సందర్భంగా జిల్లా గవర్నర్ సాయివరప్రసాద్ పిలుపు మేరకు తిరువూరు లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో 13 వరకు జరిగే సామాజికసేవా కార్యక్రమాలను బుధవారం ప్రారంభించారు. దీనిలో భాగంగా స్థానిక ఐడియాస్ సేవా సంస్థ ఆశ్రమంలో ఆశ్రయం పొందుతున్న చిన్నారులకు మొదటి రోజు భోజన వసతి కల్పించారు. భగవాన్ రమణ మహర్షి ఆశ్రమానికి చెందిన వృద్ధులు, వికలాంగులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో క్లబ్ ప్రతినిధులు రాధాకృష్ణ, భాస్కరరావు, కృష్ణమోహన్, రాజారావు, ప్రకాశరావు, రాములు తదితరులు పాల్గొన్నారు.

వృద్ధాశ్రమానికి వితరణ

ఊటుకూరు(గంపలగూడెం), న్యూస్‌టుడే: మండలంలోని ఊటుకూరుకు చెందిన వాసవీ, వనిత, కన్యకా క్లబ్బుల సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం రాజులదేవరపాడు అమ్మానాన్న వృద్ధాశ్రమానికి రూ.2వేల విలువైన నిత్యావసర వస్తువులు వితరణగా అందించారు. పి.నరసింహారావు 26 రకాల వంట వస్తువులు అందజేశారు. క్లబ్బుల ప్రతినిధులు సర్వేశ్వరరావు, నాగేంద్రరావు, స్వాతి, యుగంధర్, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

బస్సు ఢీకొని ఒకరికి గాయాలు

పాతతిరువూరు(తిరువూరు): స్థానిక భగత్‌సింగ్‌నగర్ సమీపంలో బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి తీవ్రంగా గాయపడ్డారు. మండలంలోని చిట్టేలకు చెందిన గుర్రం నరసింహారావు పట్టణంలో పనిముగించుకుని తిరిగి ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా ఆర్టీసీ బస్సు ఢీకొంది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన నరసింహారావును చికిత్స నిమిత్తం ప్రాంతీయ వైద్యశాలకు తరలించారు. ఈ మేరకు సెక్టార్-1 ఎస్సై పి.లోవరాజు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

సీపీఎస్ రద్దు చేయాలని వినతి

పోలిశెట్టిపాడు(ఎ.కొండూరు), న్యూస్‌టుడే: సీపీఎస్‌ను రద్దు చేసి పాత పింఛన్ విధానాన్ని అమలు చేయాలని కోరుతూ యూటీఎఫ్ ఆధ్వర్యంలో ప్రజాప్రతినిధులకు వినతిపత్రం అందజేశారు. బుధవారం సానిక జడ్పీపాఠశాలలో జన్మభూమి-మాఊరు గ్రామసభకు హాజరైన ఎంపీపీ వాసం మునియ్యకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ నాయకులు బి.సూర్య, ఇసాక్ తదితరులు పాల్గొన్నారు.

తిరువూరు

బెల్లం అక్రమ రవాణాపై పోలీసుల దాడులు



బెల్లం అక్రమంగా తరలిస్తూ పట్టుబడిన నిందితులు

✦ 766 కిలోల బెల్లం, నాటుసారా తయారీ సామగ్రి స్వాధీనం
✦ ఐదుగురి అరెస్టు



బెల్లం, నాటుసారా తయారీ పరికరాలతో పట్టుబడిన నిందితులను చూపుతున్న ఎస్‌ఐ తులసీధర్

విస్సన్నపేట, న్యూస్‌టుడే: విస్సన్న పేట పోలీసులు మంగళవారం రాత్రి వివిధ రహదారుల్లో నిర్వహించిన సోదాల్లో మూడు వాహనాల్లో అక్రమంగా తరలిస్తున్న బెల్లం, నాటుసారా తయారీ సామగ్రిని స్వాధీనం చేసుకుని, ఐదుగురు వ్యక్తులపై కేసులు నమోదు చేశారు. ఎస్‌ఐ బి.తులసీధర్ తెలిపిన వివరాలివీ... స్థానిక ఎ.కొండూరు రోడ్డులో నిర్వహించిన తనిఖీల్లో అంబేద్కర్ కూడలి నుంచి ఎన్టీఆర్ కాలనీవైపు సుమారు 666 కిలోల బెల్లం, నాటుసారా తయారీకి సంబంధించిన అమ్మోనియా, పటిక వంటి పదార్థాలతో వెళుతున్న ఆటోను గుర్తించామన్నారు. నూజివీడు మండలం పోతురెడ్డిపల్లికి చెందిన ఆటో డ్రైవర్ యలమద్ది విజయబాబును, బెల్లం విక్రయదారు విస్సన్న పేటకు చెందిన వాగు సతీష్‌చంద్రను అరెస్టు చేశామన్నారు. వీరి నుంచి సుమారు రూ.35 వేల విలువైన నాటుసారా తయారీ సామగ్రిని కూడా స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. విస్సన్న పేట నుంచి పుట్రేల మీదుగా తిరువూరు వెళ్లే రహదారిలో నిర్వహించిన సోదాల్లో ఒక మోపెడ్, ఒక ద్విచక్ర వాహనం ద్వారా 50 కిలోలు చొప్పున బెల్లం తరలిస్తున్న ఇద్దరిని అరెస్టు చేశామన్నారు. ఇందులో ఎ.కొండూరు మండలం పడమటి మాధవరం గ్రామానికి చెందిన భూక్యా కృష్ణమూర్తి, ధారావతు పండు, విస్సన్న పేటకు చెందిన సాధు ఆనందరావును అరెస్టు చేసినట్లు ఆయన తెలిపారు. వీరి నుంచి మరో రూ.5 వేల విలువైన నాటుసారా తయారీ సామగ్రిని కూడా స్వాధీనం చేసుకున్నామన్నారు. పండుగ సందర్భంగా నాటుసారా తయారీ, విక్రయాలకు పాల్పడే దుకు అవకాశాలున్నందున ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్నామని చెప్పారు. నాటుసారా తయారీకి, విక్రయాలకు పాల్పడితే చట్టప్రకారం కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

ఇల్లు దహనం చేశారంటూ ఫిర్యాదు

గంపలగూడెం, న్యూస్‌టుడే: గంపలగూడెంలో తన ఇంటికి నిప్పంటించి దహనం చేశారని విశ్రాంత ఉపాధ్యాయులు గట్టిగుండే ప్రకాశం బుధవారం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ సంఘటన సోమవారం చోటు చేసుకోగా ఇందులో కొందరు వ్యక్తులపై అనుమానం ఉందంటూ ఫిర్యాదులో పేర్కొన్నారు. స్థల వివాదం నేపథ్యంలోనే తన ఇంటిని దహనం చేశారని ఫిర్యాదులో తెలిపారు.

బాధితులను ఆదుకుంటాం

ఎ.కొండూరు: అగ్ని ప్రమాద బాధితులను ఆదుకోవాలని ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యురాలు నల్లగట్ల సుధారాణి విజ్ఞప్తి చేశారు. గ్రామానికి చెందిందిన పులివర్తి పుల్లారావు, బండి వీరమ్మల పూరిల్లు, బడ్డీ కొట్టు అగ్నిప్రమాదంలో కాలిపోయి నష్ట వాటిల్లింది. ప్రమాదంలో పూర్తి నిరాశ్రయులుగా మారిన బాధితులను బుధవారం ఆమె పరామర్శించి ప్రభుత్వ పరంగా సహాయం అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

ముగిసిన వాసవీమాత పారాయణం



వాసవీమాత పారాయణంలో పాల్గొన్న మహిళలు

ఊటుకూరు(గంపలగూడెం), న్యూస్‌టుడే: మండలంలోని ఊటుకూరు కోదండ రామాలయంలో గత 41 రోజులుగా నిర్వహిస్తున్న వాసవీమాత పారాయణం బుధవారంతో ముగిసింది. గ్రామానికి చెందిన వాసవీ వనితా క్లబ్ మహిళలు వాసవీ మాత పారాయణం భక్తిశ్రద్ధలతో ఆలపించారు. ముగింపు సందర్భంగా వాసవీమాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎన్.స్వాతి, జ్యోతి, రమాదేవి తదితరుల ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు. వృద్ధ దంపతులకు సత్కారం చేశారు.

వాసవీ క్లబ్ నూతన కార్యవర్గం



సూర్య ప్రకాశరావు

గోసవీడు(గంపలగూడెం), న్యూస్‌టుడే: మండలంలోని గోసవీడులో బుధవారం నిర్వహించిన వాసవీక్లబ్ సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా నేరెళ్ల సూర్య ప్రకాశరావు, కార్యదర్శిగా ఎస్.శ్రీనివాసరావు, కోశాధికారిగా ఎన్.నగేష్ మరో 27 మంది సభ్యులుగా ఎన్నికయ్యారు. క్లబ్ డిప్యూటీ గవర్నర్ కె.ప్రసాదరావు, ప్రాంతీయ అధ్యక్షులు నూకల లక్ష్మణరావు, ఆర్యవైశ్య సంఘం నాయకులు కె.రామకృష్ణ, వజినేపల్లి వెంకటేశ్వరరావు, సముద్రాల నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.



తిరువూరులో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి నివాళులు



విస్సన్నపేట: ఉపాధ్యాయినులకు సన్మానం



తిరువూరు బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో..

మహిళల విద్యావ్యాప్తికి సావిత్రిబాయి పూలే కృషి

లక్ష్మీపురం, మల్లేల (తిరువూరు), న్యూస్‌టుడే: తొలి ఉపాధ్యాయినిగా గుర్తింపు తెచ్చుకున్న సావిత్రిబాయి పూలే మహిళల విద్యా వ్యాప్తికి ఎనలేని కృషి చేశారని బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు రామడుగు రామకోటాచారి తెలిపారు. స్థానిక కార్యాలయంలో బుధవారం సావిత్రిబాయిపూలే జయంతి వేడుకలు నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. నాయకులు కాలసాని నాగేశ్వరరావు, నాయుడు రామకృష్ణ, చిల్లపల్లి నరసింహారావు, టి.ఆంజనేయులు, మందా రామకృష్ణ, ఆర్.రాజేంద్రప్రసాద్, ఎం.నాగేంద్ర, బత్తుల శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు. మండలంలోని లక్ష్మీపురం, మల్లేల, అక్కపాలెం, వామకుంట్ల, చిట్టేల, మునుకళ్ల, ముష్టికుంట్ల, తిరువూరు పాఠశాలల్లో మహిళా ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించారు. పాఠశాలల్లో ఉపాధ్యాయినులకు పుష్పగుచ్ఛాలు అందజేసి, శాలువాలు కప్పి సన్మానించారు. మహిళల హక్కులు, సామాజిక సమస్యలపై మహిళల్లో చైతన్యం తీసుకువచ్చేందుకు మహిళా సంఘాన్ని సావిత్రిబాయి స్థాపించారని వక్తలు తెలిపారు. మహిళల సాధికారత కోసం కృషి చేసిన సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

గంపలగూడెం: ప్రముఖ సంఘ సంస్కర్త, తొలి మహిళా ఉపాధ్యాయిని సావిత్రీబాయి పూలే జయంతి కార్యక్రమాలను పీఆర్‌టీయూ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. మండల పరిధిలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, జడ్పీ ఉన్నత, ఎయిడ్ పాఠశాలల్లో పనిచేస్తున్న 113 మంది మహిళా ఉపాధ్యాయినులను శాలువలతో సత్కరించారు. ఊటుకూరులో డీసీఎంఎస్ డైరెక్టర్ చెరుకూరి రాజేశ్వరరావు, వినగడపలో మండలాధ్యక్షుడు కోటగిరి శ్రీనివాసరావు, సత్యాలపాడులో ఎన్నెస్పీ పీసీ అధ్యక్షుడు యనమద్ది పుల్లయ్యచౌదరి, గంపలగూడెంలో జడ్పీటీసీ సభ్యుడు దిరిశాల వెంకటకృష్ణారావు పాల్గొని పీఆర్‌టీయూ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో ఉపాధ్యాయినులను సత్కరించారు. ఉపాధ్యాయ సంఘం నాయకులు బూరుగు జమలయ్య, వనం శ్రీనివాసరావు, వి.శేషిరెడ్డి, గోదా వెంకట్రామయ్య, ఎస్.సంజీవరెడ్డి, చిమటా గిరధర్‌గోపాల్, అచ్చం శ్రీనివాసరావు, ఎం.రమేష్, ఎ.సుధాకరరెడ్డి, ఎన్.వి.మురళీకృష్ణ, శ్రీనివాస రెడ్డి తదితరుల ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే చిత్రపటాలకు నివాళులర్పించి, ఉపాధ్యాయినులకు సన్మాన కార్యక్రమాలు నిర్వహించారు.



ఊటుకూరులో సత్కారం అందుకున్న మహిళా ఉపాధ్యాయినులతో రాజేశ్వరరావు, పీఆర్‌టీయూ నాయకులు

పెదకొమిర (గంపలగూడెం): మండలంలోని పెదకొమిర శివారు తోటమూలలో యూటీఎఫ్ ఆధ్వర్యంలో బుధవారం సావిత్రిబాయి పూలే జయంతి నిర్వహించారు. పలువురు ఉపాధ్యాయినులను సత్కరించారు. సంఘం నాయకులు పి.వసంతరావు, ఎం.రవీంద్ర, పి.కష్టయ్య, కె.వి.రత్నకుమార్, కె.శ్రీను, ఎస్.ధర్మరాజు తదితరులు పాల్గొని సావిత్రిబాయి పూలే చిత్రపటానికి నివాళులర్పించారు.

విస్సన్నపేట, న్యూస్‌టుడే: దేశంలో తొలి ఉపాధ్యాయని సావిత్రిబాయి పూలే జయంతిని విస్సన్న పేటలో పలుచోట్ల నిర్వహించారు. కొండపర్వ ఎంపీయూపీ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఇ.జయరాం ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. తెల్లదేవరపల్లి ఎంపీయూపీ (మెయిన్) పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు రంగా ఆధ్వర్యంలో ఉపాధ్యాయినులు వై.సరోజినిదేవి, జి.ధనలక్ష్మి, కె.సునీతను ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయులు కె.కమలాకర్, ప్రసాద్‌బాబు, గ్రామ ప్రముఖుడు గంగవెల్లి చలపతిరావు పాల్గొన్నారు.

నియోజకవర్గంలో నేడు

కోడూరు(ఎ.కొండూరు),న్యూస్‌టుడే: జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భాగంగా గురువారం మండలంలోని కోడూరు, గోపాలపురంల్లో గ్రామసభలు జరుగుతాయని ఎంపీడీవో ఏఎన్‌వీ నాంచారావు తెలిపారు.

తిరువూరు, న్యూస్‌టుడే: తిరువూరు 7, 8వ వార్డులు, మండలంలోని మునుకుళ్ల, అక్కపాలెంలో గురువారం జన్మభూమి మా ఊరు గ్రామసభలు జరుగుతాయి.

✦ తిరువూరు పట్టణ, మండల పరిధిలో ఆత్మగౌరవ దీక్షల్లో భాగంగా గురువారం పిల్లలు, మహిళలు, యువతకు వేర్వేరుగా పోటీలు జరుగుతాయి.

పుట్రేల(విస్సన్నపేట) : పుట్రేల పంచాయతీ కార్యాలయం వద్ద ఉదయం 9గంటల నుంచి జన్మభూమి మాఊరు గ్రామసభ జరుగుతుందని విస్సన్నపేట ఎంపీడీవో జి.రాణి తెలిపారు. గ్రామంలోని ప్రజలంతా ఈ సభకు హాజరై, ప్రభుత్వం కల్పిస్తున్న సంక్షేమ పథకాల వివరాలను తెలుసుకోవాలని ఆమె సూచించారు.

గంపలగూడెం, న్యూస్‌టుడే: మండలంలోని మేడూరు వీరాంజనేయస్వామి ఆలయంలో భక్తులు హుండీల ద్వారా సమర్పించిన కానుకలను గురువారం లెక్కిస్తామని ఆలయ అధికారి జె.రాంబాబు తెలిపారు.

✦ మండలంలోని నెమలి, ఉమ్మడిదేవరపల్లి గ్రామాల్లో గురువారం జన్మభూమి గ్రామసభలు నిర్వహిస్తారు.

✦ గంపలగూడెం శివాలయంలో గురువారం అయ్యప్ప దీక్షా పరులకు ఇరుముడి కార్యక్రమం నిర్వహిస్తారు.

✦ గోసవీడు, అమ్మిరెడ్డిగూడెంలో గురువారం సంచార పశువైద్య శిబిరాలు నిర్వహిస్తారు.